తాళ్లపాక పదసాహిత్యం - సంపుటం - 22

# శృంగార సంకీర్తనలు

(తాళ్లపాక అన్నమాచార్య విరచితములు)


పరిష్కర్త

కీ॥ శే॥ గౌరిపెద్ది రామసుబ్బశర్మ



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

1998

T.T.D. Religious Series - 554

ప్రథమ ముద్రణ : 1980
ద్వితీయ ముద్రణ : 1998

© తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ప్రతులు : 2,000

వెల : రు. 27-00

ప్రచురణ :
శ్రీ M.K.R. వినాయక్, I.A.S.
కార్యనిర్వాహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

ముద్రణ :
త్రివేణి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
14/264, ఈడేపల్లి
మచిలీపట్నం - 1
ఆంధ్రప్రదేశ్

# విన్నపము

*ఇందరికి అభయంబు లిచ్చు చేయి*
*కందువగు మంచిబంగారు చేయి ॥*

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుని వైభవాన్ని, మాహాత్మ్యాన్ని, తత్త్వాన్ని 32,000 అధ్యాత్మ, శృంగార సంకీర్తనలుగా రచించినవాడు తాళ్లపాక అన్నమాచార్యులు. ఇందులో మనకు సుమారు 13,000 సంకీర్తనలు మాత్రమే లభించాయి. వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు పదకవులే ! తాళ్లపాక కవులు క్రీ॥శ॥ 15-16 శతాబ్దాలకు చెందినవారు. వీరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా రాజంపేట తాలూకా తాళ్లపాకగ్రామం.

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో వైష్ణవమత ప్రచారం కోసం తిరుమలను కేంద్రంగా చేసుకొని శ్రీ వేంకటేశ్వరాంకితంగా వేలకొలది సంకీర్తనలను, ఇతర సాహిత్య ప్రక్రియలను రచించినవారు తాళ్లపాకకవులు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవలో తరించిన ధన్యమూర్తులు.

తాళ్లపాక పదకవిత్రయంగా కీర్తిగడించిన తాళ్లపాక అన్నమాచార్యుల, తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్యల సంకీర్తనల రాగిరేకులు తిరుమలలో శ్రీవారి ఆలయంలో 'తాళ్లపాక అర'లో లభించాయి.

తాళ్లపాక కవుల సంకీర్తనల భాండాగారం గూర్చిన మొదటి శాసనం క్రీ॥శ॥ 1530 సంవత్సరంలో కనిపిస్తుంది. తదుపరి క్రీ॥శ॥ 1545, 1547, 1554, 1558 సంవత్సరాల నాటి శాసనాల్లోను సంకీర్తనభాండాగారం గూర్చిన ప్రస్తావన కనిపిస్తుంది. ఇవి తిరుమల తిరుపతి దేవస్థానాల శాసనాలు.

తిరుమల తిరుపతి దేవస్థానములవారు క్రీ॥శ॥ 1922 సంవత్సరం నుండి తాళ్లపాక కవుల సంకీర్తనల ముద్రణకు పూనుకొన్నారు. క్రీ॥శ॥ 1922 సంవత్సరం నుండి క్రీ॥శ॥ 1992 సంవత్సరం వరకు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాల ముద్రణలో వివిధ దశలు కనిపిస్తాయి.

1922 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానాలవారు రాగిరేకుల్లోని తాళ్లపాక కవుల సంకీర్తనలను వ్రాతప్రతుల్లో వ్రాయించటానికి పూనుకొన్నారు.

1935-38 సంవత్సరాల్లో తాళ్లపాక లఘుకృతులు, తాళ్లపాక కవుల సంకీర్తనలు సంపుటాలుకొన్ని వెలువడ్డాయి.

1947-65 సంవత్సరాల్లో తాళ్లపాక కవుల అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు కొన్ని సంపుటాలు ముద్రించబడ్డాయి.

1947-1965 సంవత్సరాల మధ్యకాలంలో నిరాఘాటంగా కొనసాగిన తాళ్లపాక పదకవుల సంకీర్తనల ముద్రణ తరువాత ఒక దశాబ్దంపాటు కొనసాగలేదు.

1975-1986 సంవత్సరాల మధ్యకాలంలో తాళ్లపాక పదకవుల సంకీర్తనలు కొన్ని సంపుటాలు వరకు, మరియు అధ్యాత్మ సంకీర్తనలు కొన్ని సంపుటాలు పునర్ముద్రింపబడ్డాయి.

తదుపరి 1992 సంవత్సరంలో ఒక సంపుటం ముద్రింపబడినది.

ఇంతేకాక తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర, తాళ్లపాక కవుల ఇతర సాహిత్య ప్రక్రియలను ఈ దశల్లోనే తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించింది.

ఈ వివిధ దశల్లో తాళ్లపాక పదకవుల సంకీర్తనలను రాగిరేకులనుండి పరిష్కరించిన మహాపండితులు కీ॥శే॥ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, పండిత విజయరాఘవాచార్య, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పి.టి. జగన్నాథరావు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీయుతులు ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారలు.

తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించినప్పటినుండి తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనలకు దేశవ్యాప్తంగా విశేషవ్యాప్తి ఏర్పడింది. తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు సాహితీవేత్తలకు, సంగీత విద్వాంసులకు వరకవిత్వ వాణీవీణా నినాదాలైనాయి. ఈ సంకీర్తనలు భక్తులకు మోక్ష మార్గాన్ని తెలిపే విశిష్టరచనలు. పరిశోధకులకు, సాహిత్యచరిత్రకారులకు కొంగుబంగారమై విలసిల్లుతున్నాయి. తాళ్లపాక కవుల సంకీర్తనలకు సంగీత, సాహిత్య, భక్తలోకంలో నేడువున్న ఆదరణ ఎనలేనిది.

ఈ ఆవశ్యకతను గుర్తించి వివిధ దశల్లో పరిష్కరింపబడి, ముద్రించబడిన తాళ్లపాకకవుల సంకీర్తనలను ఒక్కసారిగా సమగ్రరీతిలో ముద్రించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాల యాజమాన్యం సంకల్పించింది.

ప్రథమతః తాళ్లపాక కవుల సంకీర్తనలను సమగ్రంగా 29 సంపుటాలుగా లోకానికి అందిస్తున్నాం.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళిక రూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త) విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందం గారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) డా॥ ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరెక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A.,Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు అర్పిస్తున్నాము.

దీని తర్వాత తాళ్లపాక కవుల లఘుకృతులు, ఇతర కావ్యాలు వెలువరించడానికి ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం.

ప్రస్తుతం వెలువడుచున్న తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షంచే భక్తజనామోదం పొందగలవని విశ్వసిస్తున్నాం.

**M.K.R. వినాయక్**

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు

# నివేదిక

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో భక్తి ప్రపత్తి దేహాత్మేశ విచారాదులను తెలిపే అధ్యాత్మసంకీర్తనలు;
జీవాత్మ, పరమాత్మల ఐక్యాన్నిచాటే అమలిన దివ్య శృంగార సంకీర్తనలు రచించినవారు తాళ్లపాక
కవులు. సకల దేవతా స్వరూపమైన శ్రీ వేంకటేశ్వరస్వామి తత్త్వాన్ని ఎన్నోవేల సంకీర్తనలద్వారా
లోకవిదితంచేసి ఆత్మకల్యాణంతోపాటు లోక కల్యాణం సాధించిన వారు తాళ్లపాక అన్నమాచార్యులు,
వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు. శ్రీ
వేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించి ఉభయ విభూతినాయకుడైన ఆ స్వామి కల్యాణగుణాలను
ఎన్నోవేల సంకీర్తనల్లో కీర్తించారు. శరణాగతి తత్త్వాన్ని ప్రబోధించారు.

క్రీ॥ శ॥ 15వ శతాబ్దంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి నందకాంశ సంభూతుడుగా తాళ్లపాక
అన్నమాచార్యులు జన్మించాడు. తన పదహారవయేట శ్రీ వేంకటేశ్వరుని సాక్షాత్కారం పొంది స్వామి
ఆదేశంతో సంకీర్తనరచనకు శ్రీకారం చుట్టి ఆనాటినుండి జీవితాంతంవరకు దినమునకు ఒక్క
సంకీర్తనకు తక్కువ కాకుండా సంకీర్తన రచన సాగించాడు. పల్లవి, చరణాలతో కూడిన సంకీర్తన
రచనకితడు మార్గదర్శకుడై 'పదకవితాపితామహుడ'ని కీర్తి గడించాడు. అన్నమయ్య పదాలలో
సంగీతం, సాహిత్యం, భగవద్భక్తి త్రివేణీ సంగమంలా మేళవించాయి.

శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వమూర్తిగానే కాకుండా వివిధ ఆగమ సంప్రదాయాల్లో వినుతుడైన
వైభవమూర్తిగా కూడా అన్నమయ్య కీర్తించాడు. ఆంధ్రవాగ్గేయకారుల్లో అనేక వైష్ణవ క్షేత్రాలను
సందర్శించి ఆయాక్షేత్ర మూర్తులపై వివిధ సంకీర్తనలను రచించిన ఘనత తాళ్లపాక అన్నమాచార్యులదే!

అన్నమయ్య భగవత్తత్త్వాన్ని అనేక జానపద గేయరీతుల్లో రచించి సామాన్యులకు అందించే
ప్రయత్నంచేశాడు. అన్నమయ్య గ్రాంథిక, శిష్టవ్యావహారిక, వ్యావహారిక భాషాశైలులలో సంస్కృతాంధ్ర
సంకీర్తనల్ని రచించాడు. జానపదుల జీవద్భాషను సర్వతంత్ర స్వతంత్రంగా వాడి సంకీర్తనల
రచనాశైలిలో తర్వాతి వాగ్గేయకారులకి మార్గదర్శకుడైనాడు.

అన్నమయ్య పదాలు శ్రీ వేంకటేశ్వరముద్రాంకితాలు. వీరి బాటను అనుసరించిన వారు
తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, తాళ్లపాక చినతిరుమలాచార్యులు.

ఇహపర శ్రేయోదాయకమైన తాళ్లపాక అన్నమాచార్యులు, ఇతర తాళ్లపాకకవుల సంకీర్తనలను
భక్తజనానికి అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో సంకల్పించి
అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించింది. అప్పటినుండి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే గానంచేయబడిన
తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాక, ఆంధ్రేతర
రాష్ట్రాలలో కూడా బహుళ ప్రచారం, ప్రాచుర్యం పొందాయి.

అన్నమాచార్య ప్రాజెక్ట్ తాళ్లపాక అన్నమాచార్య, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనల ప్రచారం-
పరిశోధన -రికార్డింగ్ శాఖల సమన్వయంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అన్నమాచార్య
ప్రాజెక్ట్ కళాకారులచే వేలకొలదిగా సంగీత సభలు, పరిశోధకులచే సాహితీసమావేశాలు నిర్వహించింది.
మరియు తాళ్లపాక కవుల సంకీర్తనలను ఆడియో క్యాసెట్లుగా విడుదలచేసి బహుజనామోదం
పొందింది.

తిరుమల తిరుపతి దేవస్థానంచే 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అన్నమాచార్య
వర్ధంతి ఉత్సవాలు, 1978 సంవత్సరం నుండి అన్నమాచార్య జయంతి ఉత్సవాలు జయప్రదంగా నేటికీ
నిర్వహింప బడుచున్నవి. మరియు అన్నమాచార్య సంకీర్తనోత్సవాలు కుగ్రామ స్థాయినుండి
మహానగరాలస్థాయివరకు జరుగుచున్నాయి. అన్నమాచార్య ప్రాజెక్ట్ వివిధ విశ్వవిద్యాలయాల

సమన్వయంతో తాళ్లపాక కవుల సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం 1978సం॥ నుండి తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సాహిత్యంపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేసేవారికి ఉపకారవేతనం ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఈ ప్రణాళిక క్రింద ఇప్పటివరకు దాదాపు 50 సిద్ధాంతవ్యాసాలు సమర్పింపబడ్డాయి.

తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలపట్ల వానాటికీ పెరుగుచున్న ప్రజాదరణ, మరియు 1935వ సంవత్సరం నుండి వివిధ దశల్లో ముద్రింపబడిన తాళ్లపాక అన్నమయ్య, తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్య సంకీర్తనల సంపుటాలు ఏనాడో చెల్లిపోయిన కారణంగా నేడు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు సమగ్రంగా పునర్ముద్రించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

పూర్వముద్రణ సంపుటాల్లోని పూర్వపరిష్కర్తల పీఠికలు యథాతథంగా ముద్రింపబడుచున్నాయి. పరిష్కర్తచే పీఠికలో సూచింపబడిన సంపుటాల సంఖ్యలు పూర్వముద్రణకు సంబంధించినవి. తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రితమవుతున్నందువల్ల ముద్రణ, పాఠకుల సౌకర్యార్థం క్రమపద్ధతిలో వుండాలనే వుద్దేశ్యంతో పూర్వముద్రణ సంపుటాల సంఖ్యలు మార్చబడినవి. సంపుటాల సంఖ్యల మార్పులు ప్రత్యేకంగా పట్టికలో చూపబడింది.

తిరుమల తిరుపతి దేవస్థానానికి రాగిరేకుల్లో లభించిన తాళ్లపాక కవుల సంకీర్తనలు మొత్తం నేడు ముద్రించబడుచున్నందువల్ల సమగ్రమనే పదం సూచికంగా వాడబడింది.

భక్తిభావ విలసితాలైన తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలను సమగ్రంగా ముద్రించుటకు ఆమోదించిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి అధ్యక్షులు శ్రీకలిదిండి రామచంద్రరాజుగారికి, మరియు ధర్మకర్తృత్వమండలి సభ్యులకు మా హార్దిక కృతజ్ఞతాంజలి.

ఈ సంపుటాల ముద్రణకు ఆధికారికమైన ఆమోదాన్ని తెలిపిన తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.కె.ఆర్.వినాయక్ I.A.S. గారికి కృతజ్ఞతాంజలి.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళికరూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త), విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందంగారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A., Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) మా హార్దిక కృతజ్ఞతాంజలులు.

ఈ సంపుటాల ముద్రణలో సాంకేతికపరమైన సహకారాన్ని అందించిన తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాధికారి శ్రీ ఎం. లక్ష్మణరావుగారికి, వారి సిబ్బందికి, తి.తి.దే పౌరసంబంధ శాఖాధికారి శ్రీ పి. సుభాష్‌గౌడ్ గారికి కృతజ్ఞతాంజలులు.

డా॥ మేడసాని మోహన్ M.A., Ph.D
డైరక్టర్
అన్నమాచార్య ప్రాజెక్ట్
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తేది : 10-2-98

# తాళ్లపాక పదకవుల సంకీర్తనల సంపుటాలు

## సంఖ్యా వివరణ పట్టిక - 1998

| ంపుటాలు | మునుపటి సంఖ్య | ఇప్పటి సంఖ్య | సంకీర్తనాచార్యుని పేరు |
|---|---|---|---|
| [illegible] కీర్తనలు | 1 | 1 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| [illegible] కీర్తనలు | 2 | 2 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ్యాత్మ సంకీర్తనలు | 3 | 3 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ్యాత్మ సంకీర్తనలు | 10+11(1,2భాగాలు) | 4 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ంగార సంకీర్తనలు | 12 | 5 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ంగార సంకీర్తనలు | 4 | 6 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ంగార సంకీర్తనలు | 13 | 7 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| [illegible] లు | 14 | 8 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ంగార సంకీర్తనలు | 15 | 9 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ్యాత్మ శృంగార సంకీర్తనలు | 16 | 10 | తాళ్లపాక చినతిరుమలాచార్యులు |
| ంగార సంకీర్తనలు | 17 | 11 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| గార సంకీర్తనలు | 18 | 12 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| గార సంకీర్తనలు | 19 | 13 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| గార సంకీర్తనలు | 20 | 14 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ్యాత్మ సంకీర్[illegible] | 21 | 15 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| గార సంకీ[illegible]లు | 22 | 16 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ార సంకీర్తనలు | 23 | 17 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| ార సంకీర్తనలు | 24 | 18 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ార సంకీర[illegible] | 25 | 19 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ార సం[illegible] | 26 | 20 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ర సంకీర్త[illegible]లు | 27 | 21 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ర సంకీర్తనలు | 28 | 22 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| ర సంకీర్తనలు | 29 | 23 | తాళ్లపాక అన్నమాచార్యులు |

| | | | |
|---|---|---|---|
| శృంగార సంకీర్తనలు | 30 | 24 | తాళ్లపాక అన్నమాచా |
| శృంగార సంకీర్తనలు | 31 | 25 | తాళ్లపాక అన్నమాచా |
| శృంగార సంకీర్తనలు | 32 | 26 | తాళ్లపాక అన్నమాచా |
| *శృంగార సంకీర్తనలు | 33 | 27 | తాళ్లపాక అన్నమాచా |
| *శృంగార సంకీర్తనలు | 34 | 28 | తాళ్లపాక అన్నమా |
| *శృంగార సంకీర్తనలు | 35 | 29 | తాళ్లపాక అన్నమాచా |

* తాళ్లపాక పదసాహిత్యం మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రణ బడుచున్నది. ఈ సందర్భంగా సంకీర్తనల సంపుటాల సంఖ్యలు క్రమఫ ఉండాలనే వుద్దేశ్యంతో మార్పులు చేయబడి, పై పట్టికలో చూపబడినవి. పై పట్టి మునుపటి సంఖ్య వరుసలో సూచింపబడిన 33, 34, 35 సంపుటాలు ఇంత ముద్రింపబడలేదు. ఇప్పుడు ప్రథమంగా ప్రచురింపబడుతున్నాయి. అయిన ప్రస్తుతం 1998 సం॥లో క్రొత్తగా 1వ సంపుటం నుండి ఇవ్వబడిన క్రమ సంఖ్య ప్రథమ ముద్రణ సంపుటాలకు చేర్చబడినవి. వివిధ దశలలో 5, 6, 7, 8, 9 సంప ప్రస్తుతం 1, 2, 3 సంపుటాలుగా గ్రహింప వినతి. వివరములకు ఆయా సం: పీఠికలు చదువగలరు. ఈ మార్పును సహృదయ పాఠకులు గమనించగలరు

# పీఠిక

శృంగారాధ్యాత్మ కల్లోల భక్తిసారస్వతాంబుధౌ ।
శబ్దరశ్మి ర్మణి ర్యస్య భాషాంధ్రీ తముపాస్మహే ॥

1201 నుండి 1300వరకుగలనూరురేకులలోని 540 శృంగార భక్తిసంకీర్తనలుగలసంపుట మిది. వీనిలో 1271 నుండి 1280 దాక 10 రేకులు లేవు.

తాళ్లపాకకవులసారసత్వము ఆంధ్రభాషామర్మములకు గని. అందునను అన్నమాచార్యులు చాల స్వతంత్రుడు. ఈతడెంత రసికుడో అంతభక్తుడు. ఎంతభక్తుడో అంతకంటె భాషావిదుడు కూడ. శాస్త్రముగాని లోకవ్యవహారముగాని తనప్రయోగము లందు వ్రేలుచూపరాదు; అంతెంత తెగువ కలవాడు.

27 వ సంపుటమున సమాసములనుగూర్చి సంగ్రహముగ చర్చించితిని. ఇపుడు ఆసమాసములకు దగ్గరిచుట్టములగు కృత్తద్ధితములను గూర్చియు, మరియు నామధాతువులను గూర్చియు చర్చింప దలచితిని.

ఏభాషాశరీరమునందైనను కృదంతతద్ధితాంతములైన పదములు కాలుసేతులవలె సర్వోపకారకములుగ కనపడుచుండును. అవి లేనిదే భాష నడువజాలదు; ఏపనీ చేయలేదు అన్నంతగా ఇవి యిమిడియున్నవి. సంస్కృతమునందు అన్నిశబ్దములు (సుబంతములు) 'సర్వే శబ్దాః ధాతుజన్యాః' అను నియమముతో కృదంతములుగనే చలామణి యగుచున్నవి, 'కరోతి ఇతి కృత్' అని దీనివ్యుత్పత్తి. 'కరోతి=ధాతుః సుబంతస్వరూపేణ ప్రయోగార్హం కరోతి' అనుట ఈవ్యుత్పత్తికి అర్థము.

మరి ఈ సుబంతములపైన ఆయావిశిష్టార్థములలో విధింపబడినప్రత్యయములే తద్ధిత ప్రత్యయములు. వీనిని కలిగినవియే తద్ధితప్రత్యయాంతములు. "తద్ధితమూఢో వైయాకరణః" అన్నంతవరకు పెరిగినది. ఈ తద్ధిత ప్రత్యయాంత శబ్దాలు. 'వైయాకరణోఽపి తద్ధితేషు మూఢ ఏవ' అనీ, 'తద్ధితమూఢః యది సః అవైయాకరణః ఏవ' అనీ దీనిని వ్యాఖ్యానించుచుందురు.

ధాతవులపై, కాలములను ఆశీరాద్యర్థములను చెప్పెడి ప్రథమ పురుషాదిప్రత్యయములు కాక, కర్త్రర్థ కర్మార్థ భావార్థాదులందు వచ్చెడిప్రత్యయములకు కృత్ప్రత్యయములని వ్యవహారము.

అట్లే "తేభ్యః హితాః తద్ధితాః" అను వ్యుత్పత్తితో తేభ్యః = ముందుచెప్పబడినఆ సుబంతములపై హితాః = భావ జాతి అపత్యాద్యర్థములలో విధింపబడినప్రత్యయములు తద్ధితప్రత్యయములని సంస్కృతమున వ్యవహారముగలదు. ఆ కృదంత తద్ధితాంతశబ్దములే తెనుగునకును దిగుమతియైనవి. కృత్ప్రత్యయములు కానీ, తద్ధిత ప్రత్యయములు కాని సంస్కృతమందువలె తెనుగున అన్నివిశేషార్థములను తెలియచేయుట లేదు. తెలుగులోనిక్క తద్ధితప్రత్యయములు ఈ భాషాసంప్రదాయముననుసరించి కొన్నినిమితార్థములనుమాత్రమే తెలియపరచుచున్నవి. వ్యాకరణశాస్త్రము చెప్పిన ప్రత్యయములకంటె అర్థములుకంటెగూడ ప్రయోగములందు చాలప్రత్యయములు చాల అర్థములు కనుపడుచున్నవి. అయినను సంస్కృతమునకంటె చాల తక్కువే. సంస్కృతములోని కృత్తద్ధితాంతపదములు తత్సమములై తెనుగులోనికి ప్రవేశించుచున్నవి. ఆ విషయము సంస్కృతవ్యాకరణమే చూచుకొనగలదు.

భిన్నార్థకములైన రెండుపదములు విశేషణవిశేష్యాది భావముతో ఏకార్థీభావమును పొంది, ఒకే పదముగా కుదురుకున్నచో సమాసమనియు, విడివిడిగ రెండర్థములుకలిగిన రెండుశబ్దములలో

పూర్వపదముమాత్రము ఉండి, రెండవ పదముయొక్క అర్థమున ఒకప్రత్యయముమాత్రము వచ్చి, ఆపూర్వపద ఉత్తరపదార్థప్రత్యయములకు ఏకార్థీభావ సామర్థ్యముతో ఏకపదత్వ మేర్పడినచో అది తద్ధితవృత్తి. ఇక్కడ వృత్తి అనగా శబ్దవ్యాపారము రెండవదిగానున్న ప్రత్యయమే ఒక పదము యొక్క అర్థమును చెప్పగలిగివుండుట ఇక్కడి శబ్దవ్యాపారవిశేషము ఉదాహరణము: 'దశరథస్య అపత్యం పుమాన్' అను స్థలములో 'అపత్య' శబ్దమునకు బదులుగా 'ఇ' ప్రత్యయము వచ్చి దాశరథిః = దశరథునికొడుకు (రాముడు)అని అర్థమగుచున్నది. ఇట్లే ద్రౌణిః, రావణిః ఇత్యాది పులింగశబ్దములు, పార్వతీ, కైకేయీ వంటిస్త్రీలింగశబ్దములు ఉత్పన్నములగు చున్నవి. ఈఅపత్యార్థకప్రత్యయములు తెలుగు బాసలో లేవు.

'చాకిత' = చాకలిజాతికి చెందిన స్త్రీ. ఇక్కడ 'చాకి' శబ్దము చాకలి జాతిని చెప్పగా 'త' వర్ణకము ఆ జాతిస్త్రీని చెప్పుచున్నది. ఇట్లే 'ముట్టుత, మిండత' వగైరాలు. ఇక కలిగినది, కలగినవాడు అనుఅర్థములందు సంస్కృతమున 'మతుప్' ప్రత్యయమువచ్చి గుణవతీ, ధనతీ, ధీమవతీ వంటిస్త్రీలింగ శబ్దములు, 'గుణవాన్, ధనవాన్, ధీమాన్' మొదలగు పులింగ శబ్దములు, గుణవత్, ధనవత్, దీమత్వంటి నపుంసకలింగశబ్దములూ ఉత్పన్నములగు చున్నవి.

అట్లే తెలుగున, కలిగినది కలిగినవాడు అను అర్థములందు ఆ కత్తె కత్తియ ప్రత్యయములు స్త్రీలింగమున, ఆ, ఈ, కా, అరి ప్రత్యయములు పులింగమున వచ్చి, క్రమముగ వగలాండి, నేరుపుకత్తె, నేరుపుకత్తియ వంటిస్త్రీలింగశబ్దములు, వగలాండు, మనీ్షండు, అందగాండు వంటి పుంలింగశబ్దములును, పూజరి - మాలరి వంటి ఉభయలింగశబ్దములును పుట్టుచున్నవి. కృదంతశబ్దములన్నియు

సుబంతములేకావున, వానిపై మరల తద్ధితములు వచ్చుట సహజమే. 'కాచు' ధాతువుపై భావార్థమున 'పు' ప్రత్యయము వచ్చి 'కాపు' కాగా, దానిపై మతుబర్థమున 'అరి' వర్ణము వచ్చి 'కాపరి' అగుచున్నది. అట్లే 'చూచు' ధాతువుపై భావార్థమున 'పు' వచ్చి 'చూపు' కృదంతము కాగా, చూడదగినవాడుఅను-నర్థమున 'అరి' తద్ధితప్రత్యయము వచ్చి 'చూపరి', అట్లే చూపు కలవాడు (చూచువాడు) అనునర్థమునకూడ 'అరి' తద్ధితప్రత్యయమువచ్చి 'చూపరి' అనియు నగుచున్నది. నామవాచకములను గూడ ధాతువులుగ మార్చుప్రక్రియ ఒకటి సంస్కృతమున గలదు. ఇది కృదంతమునకు విపరీతము. క్యచ్, క్యఙ్, క్యష్ మొదలగు ప్రత్యయములు వచ్చి సుబంతములు ధాతువులుగ మారుచున్నవి. పుత్రీయతి, 'పుత్ర ఇవ ఆచరతి' (పుత్రునివలె ఉపయోగపడుచున్నాడు), కర్పూరతి=కర్పూర ఇవ ఆచరతి (కర్పూరమువలె ఉపయోగపడుచున్నది.) ఇత్యాదిగ అర్థములు చెప్పుచున్నారు. అదే ప్రక్రియ మనతెలుగునందు కూడ గలదు. నామవాచకముపై (సుబంతములపై) ధాతుత్వద్యోతకముగ ఇంచుగాగమము ఘటించి సమకూర్చుచున్నారు.

పయనము + ఇంచు = పయనించు.

శయనము + ఇంచు = శయనించు ఇత్యాదులు.

ఈప్రసంగమంతయు తెలుగులోనిక్క తద్ధితనామధాతుస్వరూపములను తెలుపుటకై వ్రాసితిని.

మాఅన్నమయ్య, ఈ భాషలో పూర్వకవిప్రయోగముందు కానరానివీ, అపురూపములునైనక్క తద్ధితప్రత్యయములను గూర్చి తత్స్వాతంత్ర్యమును చాటుచున్నాడు అవిషయమే ఇకపై ఇందు ముఖ్యముగ ప్రస్తావింపదగినవి.

1. చేఁతలాఁడి :

సారెసారె నవ్వితేనే చనవరివైతివా
తోరపుఁగొప్పు వెట్టితే దొరవైతివా
చేరి యంటుకొంటేనే చేఁతలాఁడి వైతివా
దారకాని దక్కఁగొనఁదగుఁగాక పతిని ॥ ఊర ॥

(సం - 24 పాట 104.)

వగలు కలది 'వగలాఁడి' కాగా, 'చేయు' ధాతువుపై వచ్చిన 'చేఁత' అను దానిబహువచనమగు 'చేఁతలు' పై, 'ఆఁడ్' ప్రత్యయమువచ్చి ''చేఁతలాఁడి' అని ప్రయోగించినాడు. అట్లే 'వేసాలాఁడి' (సంపు 28. పాట 499)

2. అరజేఁడు : అరజము + ఈఁడు

"ఓరుపుతో చట్టువలె నుండుఁగాక
అరజేఁడై నవానికి నొఁగాము లేదవి ॥ పల్లవి ॥

(రేకు 1717. సంపు 33, పాట 101.)

అరజేఁడు=పాపము, మోసము కలవాడు అని అర్థము.

3. మొత్తగాఁడు :

వెలయ సీసరికలు వినపటవయ్యా
పలుకులు పానఁబట్టేపంతగాఁడవు
నిలువునీ సింగారము నేఁడు గంటిమయ్యా
మొలకనవ్వులపెను మొత్తగాఁడవు ॥ చెవి ॥

(సంపు 24 పాట 549)

మొత్తము + కాఁడు = మొత్తము కలవాఁడు. ఇది వింత. అందగాఁడు శాస్త్రీయము కాగా, మొత్తగాని కేమిలోపమని అన్నమయ్యదృష్టి.

4. వైపరివి :

వోపనన వేమిటికి వొద్ద నెవ్వరుండినాను
యేపనైనాఁ జేసేవు ఇది మేలయ్యా
వైపరివి ఇటువంటివాఁడవు గాకుండితేను
దాఁపుల నిన్నిందరును రసికుఁడవందురా ॥ కోరి ॥

(సంపు 27. పాట 167.)

వైపు + అరి = వైపుకలిగినవాడు. ఇది అపురూపము.

5. మొక్కలికాఁడు :

కొప్పేల దువ్వేవు కొంగేల పట్టేవు
దప్పిదేరేకాఁకలదాయ గాఁడా
తెప్పక యేల చూచేవు తవనలేల పెట్టేవు
ముప్పిరిఁ గళలురేఁచే మొక్కలికాఁడా ॥ పచి ॥

(రేకు 1671. సంపు 32. పాట 420)

మొక్కలము + ఇ = మొక్కలి

మొక్కలి + కాఁడు = మొక్కలికాఁడు

తద్ధితముపై ఏకార్థకమైనతద్ధితప్రత్యయము. "నతద్ధితాత్తద్ధితః" అనుశాస్త్రము ఏమూల నున్నదో. మాఅన్నమయ్య కద్దపడలేదు.

6. తరువరి :

గాలిగొట్టై తిరిగినగామిడివాఁ డోయమ్మ
గోలవలె నుండుఁగాని కోడెకాఁడమ్మా
తాలిమి యించుకాలేనితరువరివాఁడమ్మ
అలరీఁడు నీబిడ్డఁ డదె బుద్ధి చెప్పరో" ॥ ఓయ ॥
(సంపు 28. పాట 69.)

తరువు + అరి = ఉత్తరువు కలవాఁడు. ఉత్తరువులతో లేక ఆత్రముతో నితరుల నుపద్రవ పరచువాడని భావము. ఇదియు నపురూపమే

7. వెక్కసి :

"తక్కినవారి కింత తగునా నేఁడు
వెక్కా(క్క ?)సి గనక విన్న వేమారు దూరిని ॥ పల్లె ॥
(రేకు 1665. సంపు 32 పాట 338)

వెక్కసము + ఇ = వెక్కసి
అట్లే వెక్కసము + ఈఁడు = వెక్కసీఁడు.

8 నెఱతనీఁడు :

గుఱుతైనయట్టి నీకొలనిలోచేఁతలు
వెఱవక నిన్ను వెలివేసెఁగా ఆపె
తెఱవల మింతేసి తెగువకుఁ జాలము
నెఱతనీఁడ విన్నిటా నీకు నవ్వవచ్చుఁగా ॥ ...... ॥
(సంపు 26, పాట 515)

నెఱతనము + ఈఁడు = నెఱతనము కలవాఁడు.

ఇక్కడ 'నెఱతనము' అను భావార్థకతద్ధితప్రత్యయాంత-ముపై 'ఈఁడు' అనుమతుబర్థకతద్ధితప్రత్యయము. ఇది శాస్త్ర సహజమే. అయినా, 'నెఱతనీఁడు' వింత.

## కృదంతములు

మా అన్నమయ్య ఇతరులకంటె విశిష్టముగ చూపినకృదంత ములు మాత్రమే నాచర్చకు పాత్రములు. కృదంతములలో ఆయన పరిమితముగనే స్వతంత్రించినాడు.

"పిలువా నేరుతువు బిగియా నేరుతువు
పలికినపాటే చాలుఁ బట్టకువయ్య
చలమో పలమో చనవిమనవు లింకఁ
గలిగినపాటే చాలుఁ గానీవయ్యా ॥తన॥

(రేకు 1602, సంపు 32, పాట, 7.)

'మను' ధాతువునకుపైన కృత్ప్రత్యయము 'వి' వచ్చి ధాత్వవయవ 'ఉ'కారమునకు అత్వము వచ్చి మను+వి=మనవి అగుచున్నది. అన్నమయ్య ప్రయోగములలో 'చను+వి' అను దానిపై పైనచెప్పినట్లు అత్వము వచ్చి 'చనవి' అగుచున్నది 'చను' ధాతువుపై 'చనవు' లోకములో సహజము. 'మనవి' సామ్యశ్యముతో 'చనవి' పర్పడుట అపురూపము. ఇట్లే మరికొన్ని.

## నామధాతువులు

"మనసెట్టు గలిగెనో మమకరించి నీవు
యెనసితి విటు నన్ను ఇంతలోననె

అమపై శ్రీవేంకటేశ ఆపపడి నేనుండితి
తవిపే వందుండే యపుడు తవిసిశివా ॥ నేఁడు ॥

(రేకు 1695. సంపు : 32 పాట 565.)

'మమకారః' అను సంస్కృతశబ్దము 'మమకారము'గా తద్భవమగుట సహజము. కాని మా అన్నమయ్య మమకార శబ్దము 'మమకరః'గా చేసి దానిపై నామధాతురూపము 'మమకర' + ఇంచు=మమకరించు' అని ప్రయోగించి యున్నాడు. కనికరించు సాదృశ్యముతో పుట్టియుండవచ్చు. ఇట్లే భండారః (బొక్కసము) అని సంస్కృతము. దానిపై గూడ భండార + ఇంచు =భండారించు' అని నామధాతువుగా కల్పించుటయు వింతే. ఇట్టివి మరికొన్నిగూడ ఈతని స్వాతంత్ర్యమునకు గుర్తుగ చూప వచ్చు. పైపై పాఠములు పరిశోధనముచేయుసహృదయులు ఆపద రాశినంతటిని చర్చింపగలరు.

ఈ తాళ్లపాకకవులవాఙ్మయసేవకు కావలసిన సౌకర్యములను కల్గించుటలో తరగనిఆదరము చూపుచున్న తి తి. దేవస్థానముల కమిటీచేర్మన్ శ్రీ యుతులు శ్రావణకుమార్ ఐ. ఏ. యస్. గారికీ, అనుకొన్న పనులను కాలవిలంబము లేక నడపించుఓర్పు నేర్పు-తీర్పులుగల తి. తి. దే. కార్యనిర్వాహణాధికారులు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్. ఐ. ఏ. యస్.; గారికి నా కృతజ్ఞతాభివాదములు. ఈ అచ్చుపని సాగించుటయందు మాకెంతో అండదండగా ఉన్న తి. తి. దే. ప్రెస్ మేనేజరు శ్రీ ఎమ్. విజయకుమార రెడ్డి గారికినీ, ఈ అన్ని పనులపైన తొలగని మెలకువచూపుచున్న పౌర సంబంధశాఖాధికారి (పి. ఆర్. ఒ.) శ్రీ ఆర్. సూర్యనారాయణ మూర్తి యమ్. ఏ. గారికి, మాకు వలసిన పరికరములకు అడుగడుగున తోడుపడుచు చేయూతనిచ్చుచున్న సప్తగిరిసంపాదకులు శ్రీ కె. సుబ్బారావు యమ్. ఏ. గారికిని నాధన్యవాదములు.

ఈ పరిష్కరణ కార్యమందు నాకు సహాయకుడుగ నియమింపబడి శ్రద్ధా సామర్థ్య విధేయతలతో పనినడపుచున్న చి॥ జె. బాలసుబ్రహ్మణ్యం యమ్. ఏ; కును, వీలైనంత నిర్దుష్టముగ ముద్రణ కార్యము నెరవేర్చుచున్న అచ్చుకూర్పరులకును నా మంగళాశాసనములు. నా యోగ్యతకు తగినంతగ జరిగిన ఈ పరిష్కరణమున దోషము లేవైనకనబడినచో తెలిపి, మమ్ము సవరింపగల పండితసహృదయులకు నా కృతజ్ఞతాంజలి. ముద్రణ కార్యమునందు ఎంత మెలకువయున్నను చిల్లరమల్లరదోషములు సంభవించుట సహజమే. అట్టి అల్పమైన వానిని స్వయముగ సవరించుకొనగలరసికులకు మా [illegible]హార్లు.

అపపాఠపరిక్లిన్నా గీర్వాణాంధ్రసరస్వతీ ।
యత్సంస్కారకృతోచ్ఛ్వాసా తం వందే కృష్ణదేశికమ్ ॥

ఇట్లు విధేయుడు,
గౌరిపెద్ది రామసుబ్బశర్మ,
స్పెషలాఫీసరు,
తాళ్లపాక వాఙ్మయ పరిష్కరణశాఖ,
అన్నమాచార్య ప్రాజెక్టు,
తి. తి. దేవస్థానములు.

తిరుపతి.
24-4-80

శ్రీరస్తు

శ్రీ తాళ్ళపాక

# అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౩౪౬ అగు నేఁటి క్రోధిసంవత్సరమందు, తాళ్లపాక అన్నమాచార్యులు అవతరించిన- పదారయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను. అదిమొదలుగాను శాలివాహన శకవరుషంబులు ౧౪౨౪ అగు నేఁటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ విరు*వావకు, తిరువేంగళనాథునిమీఁదను అంకితముగాను తాళ్లపాక అన్నమాచార్యులు విన్నపముచేసిన శృంగారసంకీర్తనలు.

రేకు 1201. సామంతం

విన్నవించవలెనా వీరూ వారు నిఁదులకు
పన్నినమీకంకణాలే పదిలాలు గాక ॥ పల్లవి ॥

వాసులెంచనేఁటికి వలసినచోటికి
యీసునఁ గోపించినాను ఇంపులేకాక
వేసరఁగఁ బనిలేదు వేఁయైనా మీకె పోదు
సేసతోఁ బెండ్లాడినట్టిచెలియకుఁ బతికి ॥ విన్న ॥

* ఈశబ్దము 'విరోధ' 'విరుద్ధ' శబ్దములకు వ్యావహారికరూపముగా గావచ్చుచున్నది. అర్థగింపు, అవధి అని యర్థము. అనాడు కడపటిదినమని తాత్పర్యము. కీ॥ శే॥ ప్రభాకరశాస్త్రిగారూహించిన "సరియగు" అనునర్థము తాత్పర్యార్థము గావచ్చును. 'అవధి' అనునర్థములో "ఈ విరుద్ధమునకుఁ గుఱలంబు మాకు" అను తరిగొండ వెంగమాంబగారిప్రయోగము దీనికి సహాయపడుచున్నది. సాహిత్య అకాడమీవారి 'విష్ణుపారిజాతము' 55 పుట. నే పీ॥ప్రయోగ మివ్వగా శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణ- శర్మగారు, "విఱుత్తం" అనుఅరవపదముకూడ 'విఱువు' అనునర్థముతో దీనికి సహాయపడునవిరి.

కోపగించనొద్దు వొద్దు కొనకెక్కె నదె పొద్దు
చేపట్టినప్పుడే మీకుఁ జెల్లెఁగాక
మోపులాయఁ బులకలు ముంచినసిగ్గులు వోయ
యేపున నేర్పరులు మీ కింతగద్దా చలము ॥విన్న॥

కూడితిరి చాలను గుణములు మేలును
యీడుజోడు లెంచనేల ఇంతటిమీఁద
వేడుకలు తుదకెక్కె వింతకళలెల్లా నెక్కె
యీడనె శ్రీవేంకటేశ ఇందిరకు నీకును ॥విన్న॥ 1

పాడి

పట్టినదే తనకిది పంతముగాదా
నెట్టన నీరువట్టితే నేత నద్ది దీరునా ॥పల్లవి॥

తనకేలే నావిరహతాపమునకు వగవ
ననుపున చిరునవ్వు నవ్వుఁగాక
వినయములే చాలు వెనకకె అన్నిఁ జేసె
మును గోపగించి చెవులు మూసితే నమరునా ॥పట్టి॥

పదవే నే నుసురంటే భావము దయవుట్టినా
ఇది ఇందరితోఁ జెప్పునెమ్మెతోఁ గాక
కదియక అడనుండే కతలేల చెప్పెవి
కెదటుచు [1]నేటావలిగిలిగింత లంటునా ॥పట్టి॥

కాఁగిట నే నలమితే కాతరాలు మానీనా
చేఁగదేర మీకు విన్నిఁ జెప్పితిఁగాక
ఆఁగి కూడె శ్రీవేంకటాధిపుఁ డింతలో నన్ను
పాఁగినరతి నంగడిఁ బచరించవచ్చునా ॥పట్టి॥ 2

క్రిగీతలు గలవి చిలుముతో నష్టములు. 1. ఏటి + అవలి.

వేళాపళి

అందుకేమి దోసమా ఆతనితో నిట్లనరే
పొఁ(పొం?)దైననాతోడ బొంకవద్దుగాక ॥ పల్లవి ॥

పిలిచితే దోసమా ప్రియముతో నోరార
వలవంతఁ గేఁకరించవద్దుగాక
విలిచితే దోసమా విన్వేరగుతో నెదుట
నలువంకఁ జెలులతో నవ్వవద్దుగాక ॥ అందు ॥

వూఁకొంటే దోసమా వొంటి సుద్దులు చెప్పఁగా
వాఁకపుగోళ్లు చిమ్మవద్దుగాక
వీఁకఁ బట్టితే దోసమా వేడుకఁ బొందైనవారు
సోఁకుచు కెఁ(కెం?)గంట్లఁ బారఁజూడవద్దుగాక ॥ అందు ॥

కూడితేనే దోసమా గుట్టుతో దంపతులకు
వాడికసిగ్గులు వడవద్దుగాక
యీడనె శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
యేడనైన మోవిచూపేయెమ్మె వద్దుగాక ॥ అందు ॥ 3

దేసాళం

ఊరకుండవే ఆతనివొరపు లెంచఁగనొద్దు
మేరమీరేపని కాపె మెచ్చుసేసీఁగాని ॥ పల్లవి ॥

మనకేలే అమాట మతిలోనే మఱవవే
కనుఁగొన్నప్పుడే ఆకె కాదనీఁగాని
కొనకేల పారేవే గుట్టున నుండ మతని-
చనవుమిగుల నాకె చంకఁబెట్టీఁగాని ॥ ఊర ॥

---

శ్రీగీతలు గలవి చిలుముతో నస్పష్టములు

తగదేలే పగ చాట తక్కి యాతఁడెవ్వతితో
నగితే ఆకె చూచి తెగడీఁగాని
తగవు గాదననేలే దగ్గరివున్నది యాకె
వెగటేమిగలిగినా విడిపించీఁగాని ॥ ఊర ॥

జాతులేలే యాతనితో జాగుసేసినందు కాపె
ఆతనిఁ గాఁగిటిలోనే అణఁచీఁగాని
యేతుల శ్రీవేంకటేశుఁ డింతి నింతసేసి కూడె
బాఁతిపడి మేనెల్లాఁ బచ్చిసేసీఁగాని ॥ ఊర ॥ 4

## ముఖారి

మాకేల దాఁచేవే మగువ నీమోహము
ఆకడ నీమాటకు నే మడ్డమాడేమా ॥ పల్లవి ॥

నిండినచెమటనీరు నీచెక్కుల నుండఁగ
యెండనేలే నీమోవి యెదురెదుర
రెండురెంటా వేయనేలే రీతులై ననీచన్నులు
వుండనుండేఁ గానవచ్చె నువిద నీసుద్దులు ॥ మాకే ॥

యెక్కువనీమేవికాఁక యెండలుగాయఁగాను
ముక్కులై పులకలేల మోసులొత్తినే
చిక్కువినెరిఁగురు ల చీఁకటేల చల్లేవే
తెక్కులనే తేటపడె తేజపునీగుణము ॥ మాకే ॥

భారపునిట్టూర్పుగాలి పచ్చిదేర విసరఁగా
గాఁవానఁ గోవిలలు గళము చేరె
కోరి శ్రీవేంకటపతిఁ గూడితివిగాఁబోలు
ఆరితేరె నీగుట్టు అంతయు మాయెదుట ॥ మాకే ॥ 5

వసంతవరాళి

చెప్పకురే అంత మీరు చెలువునిగుణములు
తిప్పరానిమగవానితీరు లివేకాక ॥ పల్లవి ॥

అతిమోహమే కలితే ఆతికకు వెఱచునా
చతురునిప్రియమెల్ల సటలుగాక
యితవే కలిగితేను యెగ్గులకు లోఁగునా
మతకాన నివి గొన్ని మాయలుగాక ॥ చెప్ప ॥

మనసులే యేకమైతే మాఱుమాట లాడునా
వినయములెల్లాను వేసాలుగాక
తనతమే నిజమైతే తనివి గలుగునా
ననుపుగా నాఁటకము నడపేఁగాక ॥ చెప్ప ॥

తానే నన్నేలకుండితే దగ్గరి పూరకుండునా
నానఁబెట్టి యిందరిలో నవ్వులుగాక
యీనెపాన శ్రీవేంకటేశుఁ డిట్టె నన్నుఁ గూడె
కానవచ్చెఁ దొంటివెల్లాఁ గల లింతేకాక ॥ చెప్ప ॥ 6

రేకు 1202

ముఖారి

నిమనసు కోమలము నేనెఱుఁగుదును నీవు
భామచేఁతలకు వేరేపదరేవుసుమ్మీ ॥ పల్లవి ॥

సగము గోపించి సతి సగము నవ్వె నీవు
మొగిఁ బయ్యదంటితి నీమోము చూడఁగా
పగ పాదిగాదు నీతోఁ బరిహా(యా?)చకము గాదు
యెగసక్కెమని ఇది యెగ్గువట్టేవుసుమ్మీ ॥ నీమ ॥

పేరుకొని విన్నుఁ దిట్టి ప్రియముచెప్పెను చెలి
గోర విన్న నెచ్చరించి కుంగి మొక్కఁగా
బారిజగడము గాదు పంతమిచ్చుటాఁ గాదు
వైరమాయనని పొందు వదలేవుసుమ్మీ ॥ నీమ ॥

ఆకడిమోహై ఇంతి ఆయమంటి విన్నుఁ గూడె
జోకగా రతిబంధము చూపఁగా నీవు
కైకొనకుండుట గాదు కడుఁదమకము గాదు
యేకమై శ్రీవేంకటేశ యెడ నేవుసుమ్మీ ॥ నీమ ॥ 7

భైరవి

అక్కలాల అమ్మలాల ఆయఁబో పని
వెక్కసాన నేడనైనా వింటిరా యీతగవు ॥ పల్లవి ॥

చెక్కునొక్కి మెచ్చఁబోతే చేతిగోరు దాఁకెననీ
మక్కళించి తన్నొరయ మానటేఁడనా
మక్కువపురుషుఁడట మానిని నేఁ దవకట
ఇక్కడ మాతల వేగె నిటువంటిపనులు ॥ అక్క ॥

ఇల్లిదె యాకుమడిచి యీఁగా నోరు వొక్కెననీ
చెల్లఁబో యెగసక్కెము నేసేదాననా
బల్లిదానఁ బాపమంటాఁ బాలువోయఁబోతేను
[1]వొల్ల నోకిలించెనన్నవూహ నిజమాయఁగా ॥ అక్క ॥

కదిసి కాలుదొక్కనఁ గళదాఁకె నిదెయనీ
పదపద యెంత నేరుపరినా నేను
యెదుట శ్రీవేంకటేశుఁ డింత నేసి విన్నుఁ గూడె
యిదివో అన్నియుఁ జెల్లె నికనేలే మాటలు ॥ అక్క ॥ 8

1. ఒల్లవె + ఓకిలించె.

## పాడి

ఇంకవేలే అనుమాన మింతటాఁ దెగువేకాక
కొంకువాపితే వలపు కొనకెక్కవలెను ॥ పల్లవి ॥

మది నింత విచారించ మంచముకిందే నుయ్యి
కదిసివంతటిమీఁదఁగా పనులు
కొదలేక కొనగోరఁ గుమ్మిననాచేఁతలెల్ల
చెదరక ఆకె చూచి సిగ్గువడవలెను ॥ ఇంక ॥

యెంత లేదు పదవే వేయింటిపై జవ్వాదికొమ్ము
అంతక వచ్చితేఁగా ఆపనులు
కంతలుగా తనమోవి గంటివడఁజేసితేను
చింతతోడ నాకె చూచి చిన్నఁబోవవలెను ॥ ఇంక ॥

కాసిలేవే మంజేతికంకణమున కద్దమా
ఆవివరతులవేళఁగా పనులు
పూని శ్రీవేంకటపతిఁ బొంది వలపించితిని
పావిపట్టి యాకె చూచి భ్రమయఁగవలెను ॥ ఇంక ॥ 9

## వసంతం

ముగుద ముగుదతనమునఁ బుచ్చేఁ గాలమెల్ల
తగిలి నీకాఁగిటిలో దగదేరు టెన్నఁడో ॥ పల్లవి ॥

తళుకున విన్నుఁ జూచి తలుపుమాటున కేఁగె
కలికిసిగ్గుల కేఁక కడ యెన్నఁడో
యిల నీవు మాటాడ నిటు కాలిగోర వ్రాసెఁ
దలవంచి యిఁక మారుత్తర మెన్నఁడో ॥ ముగు ॥

పాడిపాడి నీవు రాఁగాఁ బక్కనఁ దానము గుక్కె
తోడనే యీసిబ్బితి కిఁక తుద యెన్నఁడో
కూడఁ జెలితో నవ్వఁగ గొబ్బున నీవు నవ్వితి
గోడచిత్తరువు చూచీఁ గొంతుదేఁ బెన్నఁడో ॥ ముగు ॥

పానుపుమీఁదికిఁ దీసి పచ్చిగాఁ గూడఁగాను
మేనిలోనే జునిఁగీ మేల మెన్నఁడో
మానక శ్రీవేంకటేశ మంతనాన నుండఁగాను
తా నూరకే వుండీ దంటతన మెన్నఁడో ॥ ముగు ॥ 10

ఆహిరి

అందులోనే విన్నపము లన్నియు నున్నవి నాకు
మందలించ ఇంతకంటె మరి నేరననరే ॥ పల్లవి ॥

వద్దువద్దు తనతోడివాదులకు నేనోప
పొద్దువొద్దు వాసులకే పొరలఁబట్టె
కద్దుగద్దు నామీఁదఁ గడుమోహము దనకు
ముద్దుముద్దువలె నిట్టె మొక్కితి నే ననరే ॥ అందు ॥

వాలుఁజాలు చలములు సాదించఁ దరిగాదు
యేల యేల తనసుద్దు లిదె వింటిసి
వేళవేళ గాచికాచి వేగిరించితి నిందాఁక
మేలుమేలు దనపొందు మెచ్చితి నే ననరే ॥ అందు ॥

సారెసారె బొమ్మలను జంకించఁ బనిలేదు
తీరెఁదీరెఁ గోపమెల్లాఁ దేటపడెను
చేరెఁజేరెఁ గాఁగిటిలో శ్రీవేంకటేశ్వరుఁడు
పేరెఁబేరెఁ దేనెలెల్ల పెదవుల ననరే ॥ అందు ॥ 11

సామంతం

కడుఁబెలుచుగుణములదిగదె యమ్మ యీకొమ్మ
యెడలేక ఇఁక నెంత యేలునో పతిని ॥పల్లవి॥

పొదలఁ జుక్కలటినిండ పొలితి తములము నించి
పెదవులను మాటాడెఁ బ్రియునితోడ
పుదుటుగర్వము మించ నొక్కచెలిపై నొరగి
కదలుఁగన్నుల నవ్వెఁగదె మరియుఁ బతిని ॥కడుఁ॥

అచటఁ బావాలు వొయ్యారముగ మెట్టుకొని
పచరించె మాటలనె పంత మితని
కుచము లెడఁ బయ్యెఁటకొంగు వల్లెవాటు గొని
రచన నొకచే మొక్కె రాజసానఁ బతికి ॥కడుఁ॥

కొప్పుపూవులు వీడి కొంతగొంత రాలఁగాఁ
గప్పుచు శ్రీవేంకటేశుఁ గాఁగిలించెను
దప్పిదేరుమోవితోడ తనిసీఁదనియనిరతుల
యిప్పుదే వురమెక్కె నెనయుచుఁ బతిని ॥కడు॥ 12

రేకు 1203 సామంతం

వెనకఁ జేతువుగాని వేసాలప్రియములెల్లా
కనుసన్న సేయుచు మి కావి గానవచ్చీని ॥పల్లవి॥

కుంగి యంత మొక్కుకుమీ కొప్పుపూ లటు రాలీ
కొంగుజార వేడుకోకు గురి గానవచ్చీని
చెంగట చేయివేయకు చెమటలు రాగిదేరీ
వుంగిటి యెదురు రాకు వూర్పులు రేఁగీని ॥వెన॥

పలువినయములు చెప్పుతు మోవి బయలయ్యీ
వెలయ విసరకు నీవింతతావి వచ్చీని
కలసి పెనఁగకుము గండాలు చిట్లీని
అలవిమీరఁ బొగడ కలపుదోఁచీని ॥ వెన ॥

ఆకుమడిచియ్యరాకు ఆకెవుంగరాలే మించీ
యేకతమాడనే రాకు యెచ్చినకళలు దోఁచీ
పైకొని శ్రీవేంకటేశ బలిమి నన్నుఁ గూడితి
యేకతము సేయకు మంత యెచ్చుకొఁ(కుం?)దయ్యీని ॥ వెన ॥ 13

శ్రీరాగం

అవుఁగాము లెరిఁగించు మంతేచాలు
వువిద వొక్కమతితో నుండేము నేము ॥ పల్లవి ॥

పిలిచినా రావు ప్రియమూఁ జేసేవు
యెలమి రెండూ నడపే విదియేఁటిదే
అలరి యమ్మేదొకటి యపిమలఁ (లం?)దొకటాయ
చెలి యాతవి కేమని చెప్పుదుమే నేము ॥ అవుఁ ॥

అదె చలము సాదించే వాదరమూ నించేవు
యెదుట రెండూ నడపే విదియేఁటిదే
యిది యేలే చంక దుడ్డూ నింతలోనే శరణార్ది(ర్థి?)
పొదిగి యాడ కెట్లఁబోదుమే నేము ॥ అవుఁ ॥

వింతరతిఁ గూడేవు విఱ(ఱ్ఱ?)వీఁగి భ్రమసేవు
యింతలో రెండూ నడపే విదియేఁటిదే
అంతటిశ్రీవేంకటేశుఁ డాదరించి నన్నుఁ గూడె
మంతనాన మెచ్చ కెట్టు మానుదుమే నేము ॥ అవుఁ ॥ 14

### దేసి

నాటకము లివి గొన్ని నడపీఁగాక
కూటమిఁ గపటమట కోరిక చవౌనా ॥పల్లవి॥

మనసొక్కటైతేఁగా మాట లొక్కటయ్యేది
యెనయనిపొందులకు నేఁటిమాటలే
చనవు గలిగితేఁగా సరసా లింపయ్యేది
మునుపనే కోపమట మొక్కులు చవౌనా ॥నాట॥

నగవు గలితేఁగా నయములు వొదలేది
యెగసక్కెమైనందు కేఁటిమాటలే
మొగమోట గలితేఁగా ముచ్చటలు చెల్లేది
బిగువులే తనకట ప్రేమము చవౌనా ॥నాట॥

గోరికొన సోఁకితేఁగా గుబ్బెల్ల వదలేది
యీరుదియ్యఁ బేమువచ్చీ నేఁటిమాఁటలే
ఆరితేరి శ్రీవేంకటాధిపుఁడు నన్నుఁ గూడె
నేరుపులే నిండెనట నీటులు చవౌనా ॥నాట॥ 15

### ఆహిరి

ఇంకా నీచిత్తముకొలఁ దిన్నియు విన్నవించితి
వంకలప్రాయము నీకే వ్రతమువట్టినాఁడే ॥పల్లవి॥

తరుణికొప్పువిరులు తనమీఁద రాలఁ దాఁకా
విరులు ముడువనంటా విభుఁడు నేమము సేసె
సురతగంధము మేన చోఁడుముట్టినదాఁకా
గరిమఁ బరిమళాలగంధము మైఁ బూయఁడే ॥ఇంకా॥

పడఁతి నీవూరుపులు పైఁబారనందాఁకా
విడిచి మేన సురటి విసరించుకోఁడే
తడిసి నీచెమటలు తనమీఁద చిందునాఁకా
యెడసి కేళాకూళికి యేఁగఁగ నొల్లఁడే ॥ఇంకా॥

పానుపుపై నీవు గూడి పచ్చిమాట లాడుదాఁకా
మోనమున యెవ్వరితో ముచ్చటలు నాడఁడే
అని శ్రీవేంకటపతి నట్టె పొందితిగాన
పూనినపరవశాన వొంటి నింకఁ బాయఁడే ॥ఇంకా॥ 16

బౌళి

తామొకరి నాడుదురు తమనేరా లెంచుకోరు
భూమిలో నిట్లఁ గాఁగానేపో కౌను సమనె ॥పల్లవి॥

కాదనేటిదాననా కడు నీవు నవ్వితేను
సోదించి నీమోవి నీవే చూచుకోరాదా
యీదెస నీభావ మయ్యో యెదుటిచందురుకందు
నాదిఁచేకన్నులు తననలుపు లెంచీనా ॥తామొ॥

వేసరేటిదాననా వెంగేలు నీ వాడితేను
యీసు నీగుణము నీవే యెంచుకోరాదా
మోసాన జలనిధిని మునినోరియెంగిలనే-
పూసివాసినోరు తనవొద్దియెంగి లెంచీనా ॥తామొ॥

వంతులెంచేదాననా వచ్చి నీవు గూడఁగాను
ఇంతలో నావరుఁ నీవెంచుకోరాదా
పంతపుశ్రీవేంకటేశ పైకొని కూడితి నన్ను
దొంతి తనీడ తోడువాసి వుండునా ॥తామొ॥ 17

బౌళి

ఇప్పుడును గల్ల నిఁక మేరుపడ దిది మాకు
కొప్పుపువ్వులు రాలెఁ గొసరు పైననఁగా ॥ పల్లవి ॥

కాంత నీనెన్నుదుటికమ్మఁగస్తురిబొట్టు
పంతమునఁ జెలుల నిటు భ్రమయించెనే
కంతుసమరము గెల్చి కడనాఱెఁ బగదీర
ఇంత నెత్తురున బొట్టిడుకొనినగతిని ॥ ఇప్పు ॥

పడఁతి నీవురముపై పచ్చపగడపుదండ
బడిబడినే మమ్ము నిటు భ్రమయించెనే
కడలేనిచలిగాలిఁ గలనిలోపల గెల్చి
వెడఁ బేగుంజంధ్యములు వేసితివోయనఁగ ॥ ఇప్పు ॥

చెలియ నీమెయిఁ బొడముచెమటము త్రైపుసరము
పలుమారు మమ్ము నిటు భ్రమయించెనే
వలచి శ్రీవేంకటేశ్వరుఁ గూడి చందురుని
బలిగొనుచు వెన్నెలలు పైఁగురిసితనఁగా ॥ ఇప్పు ॥ 18

రేకు 1204 దేశాక్షి

విన నేమిదప్పిపోయ వెనకముందు వాసింతే
మానిని నెక్కుడుసేనేమన్న నింతే కలది ॥ పల్లవి ॥

పంతము విడువనిదె పడఁతికి వుచితము
చెంతనుండి యేల గాసిసేసేవయ్యా
వంతుకువంతుకు సరివలపులు మీలోన
ఇంతితో ముందు మాటాడు టిదియే కలది ॥ విన ॥

చలము సాదించుకొంటే సతులకు వుచితము
పలుకుఁబంతానకేల పారేవయ్య
బలిమి మీఇద్దరికి పాయ మొక్కకొలఁదే
యెలజవ్వని నవ్వించు టెక్కుడింతే కలది ॥ విన ॥

సిగ్గువడివుండేది చెలియకు నుచితము
యెగ్గుదప్పు లిందేల యెంచేవయ్య
కగ్గనిశ్రీవేంకటేశ కాఁగి లిద్దరి కొక్కటే
వెగ్గళ మాకెకుఁ జేసేవిభవమే కలది ॥ విన ॥ 19

హిజ్జిజి

ఎవ్వరెట్టుండిన నేమి యేమైనా నేమి
నవ్వుచుఁ దనసుకము నడచీఁ జాలదా ॥ పల్లవి ॥

వాలిసీనొల్లనిమాట కూఁకొనఁగవలెనా
చెలఁగి మోమెగరవేసేది చాలదా
తలఁపు నాకెట్టుండినా తనకేమి వద్దనుండి
వలసినపనులెల్ల వంతుసేనేఁ జాలదా ॥ ఎవ్వ ॥

ముట్టీముట్టనిపనికి మోము చూడవలెనా
నెట్టన నదానఁ జూచేనీడ చాలదా
దట్టమై నేఁ జిన్నఁబోతే తనకేమే పానుపుపై
వెట్టదీర పాదమొత్తి వేగించేఁ జాలదా ॥ ఎవ్వ ॥

కూడీఁగూడనందుకును కొసరులు వలెనా
వోడక మేనొప్పగించివుంటేఁ జాలదా
యీడనే శ్రీవేంకటేశుఁ డెట్టయిననేమి నన్ను
జోడై కూడఁగాఁ జొక్కితినేఁ జాలదా ॥ ఎవ్వ ॥ 20

రామక్రియ

నిన్ను నేమనఁగలను నీకు సహజ మిదెల్ల
చెన్నగు నావలపింత సేసె ననేఁగాక ॥ పల్లవి ॥

వీడనాడఁజెల్లదా వింతనీమైతావి చూచి
వీడనాడలేని నోరు వీరిడిగాక
చూడకుండఁజెల్లదా సూటి నాకెతో నుండఁగా
చూడఁబోయే చంచలపుచూపుల ననేఁగాక ॥ నిన్ను ॥

అలుగఁజెల్లదా నీపై యాచెమట చూచైనా
అలుగనినాగుణము వెలితిగాక
తలఁచకుండఁజెల్లదా తప్పునీబాసలు చూచి
తలఁచేటినామనసుతమి ననేఁగాక ॥ నిన్ను ॥

తారుకాణించఁజెల్లదా తగునీసుద్దులు విని
తారుకాణించలేని నాదయ గాక
యీరీతి శ్రీవేంకటేశ ఇప్పుడే నన్నేలితివి
ఆరయ వేగిరించేనాఆస ననేఁగాక ॥ నిన్ను ॥ 21

బౌళి

మమ్మునేల యడిగేవు మరి నీయాచారాలు
చిమ్ముల నూరకవుండే నేసినంతఫలము ॥ పల్లవి ॥

అంగము నీకొప్పగించే అఁటదాన నేనింతే
కంగి నిన్నొఁగాదనఁగలనా నేను
అంగడి నెవ్వరినైనా నడుగవయ్య నీగుణ-
ముంగరపువేలనైతే నొక్కమనసౌను ॥ మమ్ము ॥

నేసతోఁ బెండ్లాడినట్టిచెలియ విం(నిం?)తే నేను
గాసి విన్ను దిద్దితీర్పఁగలనా నేను
ఆసల నెవ్వరినైనా నడుగవయ్య సాకిరి
బాసఁ గప్పురపునోటిపలుకు లింపౌను ॥ మమ్ము ॥

ఇమ్ముల నీకాఁగిటిలో యిల్లాల నింతె నేను
కమ్మి నీమై పచ్చి చెప్పఁగలనా నేను
నెమ్మది శ్రీవేంకటేశ నీదచూచుకొనవయ్య
పమ్మి చీఁకటింటనే దీపము గానవచ్చును ॥ మమ్ము ॥ 22

సాళంగనాట

పట్టకురా నాచెఱఁగు బలిమి నీవు
వట్టిమాట లింతయేల వచ్చే విడువరా ॥ పల్లవి ॥

మోవితీపె కడునైతే మొగచాటు గాకుండునా
నీవద్ద నే నుండఁగాను నీకుఁ జవులవునా
తావునఁ బోతావచ్చేతరితీపె మేలుగాక
వావిరి రమ్మన్నప్పుడే వచ్చే విడువరా ॥ పట్ట ॥

చేరి యగ్నిపొంత నుంటే చెమరించకుండునా
సారె నీతోఁ బెనఁగ వేసట మానీనా
తీరక సోఁకీసోఁకవితేఁకువే మేలుగాక
వారక నావరునైతే వచ్చే విడువరా ॥ పట్ట ॥

నిండునీట నుంటేఁ దమ్మి నెగడక మానునా
మెండునీవు నునుఁ గూడి మెచ్చకుండేవా
అండనే శ్రీవేంకటేశ అటు నన్నుఁ గూడితివి
వండ వండనట్టులయ్యీ వచ్చే విడువరా ॥ పట్ట ॥ 23

కన్నడగౌళ

కొంకుకొసరెల్లాఁ దీరె కొట్టి బతుకనీవే
జంకెనలకెల్లా లోను సాదించుకునవే ॥ పల్లవి ॥

ప్రాణమే తనసొమ్మైతే ప్రాయమేమి సేసీనే
ప్రాణేశుఁడట తా నీపాటెఱఁగఁడా
జాణఁడు తనకు నాకు సరికిబేసికి ఇంకె
ఆజ్ఞాజ్ఞకు లోను అట్టే సేయుమనవే ॥ కొంకు ॥

తనువే తనసొమ్మైతే తాపమేమి సేసీనే
తనివిఁబొందించీ సంత తా నెఱఁగఁడా
తనప్రేమ నాప్రేమ తారుకాణలకు వచ్చె
చెనకులకెల్లా లోను సేఁత సేయుమనవే ॥ కొంకు ॥

చిత్తమే తనసొమ్మైతే సిగ్గులేమి సేసీనే
చిత్తజగురుఁడు తా నీచింతెఱఁగఁడా
అత్తి శ్రీవేంకటేశుఁడాతఁడే నన్నుఁ గూడె
కొత్తచేఁతకెల్లా లోను కోరితి నే ననవే ॥ కొంకు ॥ 24

రేకు 1205 సామంతం

మేడిపంటిబోన మింతే మేలు విచ్చిచెప్పఁబోతే
పాడియుఁబంతము చెల్లెఁ బదవే చాలును ॥ పల్లవి ॥

చిత్తములో నామాఁట చెప్ప నోరాడదుగాక
తత్తరపుతనచేఁత తా నెరఁగఁడా
వొత్తుకోలు సేసి యింకా నొడఁబరచఁగనేల
బత్తి గొట్టానఁ బెట్టేమా పదవే చాలును ॥ మేడి ॥

అందుకే నాకన్నుల నీ రాఁపలేనై తీఁగాక
నింద కొాడిగట్ట నంతనేరఁడా తాను
మందమిరియాలు చల్లి మరి తన్ను మేయని-
బందెలు గట్టవచ్చేనా పదవే చాలును ॥ మేది ॥

పంతదీరఁగూడఁ బరవశము నా కాయఁగాక
పంతగాఁడు తన కింత భ్రమయనేలే
యింతితో శ్రీవేంకటేశుఁ డిచ్చినకాఁగిలి. లేదు
బంతియని మొరఁగేనా పదవే చాలను ॥ మేది ॥ 25

సాళంగనాట

పచ్చిగాఁ గానఁగరాదా పైపై ప్రియాలు తన్ను
విచ్చి పరులాడేరనే వెర పింతేకాక ॥ పల్లవి ॥

తలఁపు లేకములైతే తా నాడ నుండునా
వలసీనొల్లము లైనవగలుగాక
వలపులు నిజమైతే వరుసవం తెంచునా
పిలిచిపెండ్లాడినట్టిపేరు కింతేకాక ॥ పచ్చి ॥

మాటలే యేకములైతే మారుత్తర మిచ్చునా
జూటరిమాయల తనసుద్దులుగాక
నాటుఁజూపే కలిగితే నవ్వులు రాకుండునా
మేఁటిబాసయిచ్చినట్టిమేర కింతేకాక ॥ పచ్చి ॥

ప్రాణము లేకములైతే పగలురే యెరుఁగునా
జాణతనములలో నిసటలుగాక
నాణెపు శ్రీవేంకటాద్రినాథుఁ డింత నేసి కూడె
రాణువెల్లా నెరిఁగినరాఁపు కింతేకాక ॥ పచ్చి ॥ 26

భైరవి

పొద్దు వోక విన్ను నింతా పొదిగేఁగాక
చద్దికి వేఁడికి నీతో సాదించవచ్చేనా ॥ పల్లవి ॥

వొత్తి నీకు విన్నవించి వొడఁబరచితిఁబో నీ—
చిత్తములోలేనిమేలు సేసిపెట్టేనా
హత్తుకుండుమని నాపై నాన వెట్టించుకొంటిఁబో
బత్తి గొటానఁ బెట్టితే పాదుపడీనా ॥ పొద్దు ॥

ఆఁగిపట్టి పానుపుపై నలమి నిలిపితిఁబో
కాఁగిటలేనినమపు గడియించేనా
చేఁగదేర విన్ను బాసనేయించుకొంటిఁబో
దాఁగి నీవు రాకుండితేఁ దప్పుగానేనా ॥ పొద్దు ॥

మొడయక రతుల విన్నేసి(లి?)తిఁబో నేఁడు
అడియూసతమకాన కడ్డగించేనా
బడినే శ్రీవేంకటేశ పాయలే మిద్దరమును
కడకూ నీచిత్త మింతే కడకట్టేనా ॥ పొద్దు ॥ 27

ఆహిరి

నీ చేతిలోవిదాన నేను నీసతి నింతే
చీచీ పూచిమానేటినెలవేల యిఁకను ॥ పల్లవి ॥

నొలసి చూడఁగలంతాఁ జూతువుగాక నన్ను
తలవంచ నిఁకనేల దాకొనెఁ బని
మొలచెఁ బులకపైరు ముంచెఁ జెమటనీరు
కలువతూపులు(లా?)వానికశమేల ఇఁకను ॥ నీచే ॥

ఆడెడిసరసమింతా నాడుదువుగాక నాతో
తోడ మొకమోటలేల దూఁగాయఁ బని
పీడెఁ దురుముభారము విరహమింతాఁ గారము
కూడేటిమఱుకొంతాలకొరతేల ఇఁకను || నీచే ||

నవ్వఁగలిగినదెల్లా నవ్వుదువుగాక నీవు
రవ్వలగుట్టిఁకనేల రాఁపాయఁ బని
ఇవ్వల శ్రీవేంకటేశ యెన్నికగాఁ గూడితివి
మవ్వపువెన్నెలచొక్కు మానవేల ఇఁకను || నీచే || 28

ముఖారి

ఎట్టు గడపీనో దైవ మింతికి నీగండ మిఁక
ముట్టివచ్చి ఇరుమేల మోహరించెఁ బనులు || పల్లవి ||

జలజాక్షిమోము వాడె చంద్రుఁడు కళలుగూడె
కలికికన్నులు మూసె కలువలు లాసె
బలువూరుపులు దాఁగె పయ్యరగాలి రేఁగె
కులుకుమాట లణఁగె కోవిలలు గొణఁగె || ఎట్టు ||

చింతఁ జెలిమేను చిక్కె చిగురుకెంజాయ లెక్కె
వింతనవ్వులెల్లాఁ గుంగె వెన్నెలలు పొంగె
దొంతిఁ దురుము విరిసె తుమ్మెదమూఁక మొరసె
మంతనాలు కరవాయ మరుఁడు యెరవాయ || ఎట్టు ||

తనుఁగొం గెడలె పంచశరుపెక్కెము వెడలె
వెనువెంటఁ బులకించె విరులెల్లఁ బొంచె
యెనసి శ్రీవేంకటేశుఁ డింతి నిట్టె కూడఁగాను
ననుపిట్టె నేయఁ దమి నచ్చు గనమాయ || ఎట్టు || 29

శంకరాభరణం

కలివోసినను(నపు?)ట్లాడ యేటె?
తలదోఁక యేరుపడె తగు లింకనేలె ॥పల్లవి॥

యిచ్చె నపుడె విడె మింకనేలె
మచ్చికఁ బిలువనంప మరియేలె
హెచ్చి వాకిట మాఁటాడె నింకనేలే
పచ్చియేకతపువిన్నపము లింకనేలే ॥కలి॥

యెరవై వుపచరించె నింకనేలే
మరిగి నేనే తానేమాఁట లేలే
ఇరవై మెచ్చఁగ మెచ్చె నింకనేలే
సరవాయఁ బనులెల్ల జాగు లింకనేలే ॥కలి॥

యెన్నికగా నన్నుఁ గూడె నింకనేలె
మన్ననలు వద్దనఁగ మరియేలే
ఇన్నిటా జాణతనాలే ఇంకనేలే
పన్ని శ్రీవేంకటపతిఁ బాయ నింకనేలే ॥కలి॥ 30

రేకు 1206 శ్రీరాగం

ఎమ్మెలు సేయఁగఁబోతే నిన్నియు బయటఁ బడె
కొమ్మలెల్లా నిందులకే [1]గోరాదిగానేరు ॥పల్లవి॥

వేడుకకు నవ్వఁబోతే వెన్నెలలు వెళ్లఁజిమ్మీ
తోడనే రేపల్లెవారు తొంగిచూచేరు
ఆడ రాగాలు సేసితే నావులు వచ్చీఁజిమ్మీ
మేదెపుబ్రహ్మాదులెల్లా మింట నున్నారు ॥ఎమ్మె॥

1. గోర+ఆది+కానేరు = ఘోరమైన మనోవ్యాధి పొందుదురు కావచ్చు.

చిత్తగించి చూచితేనే సిగ్గులు రేగఁ గొమ్మ
మొత్తమై గోపికలెల్ల మొక్కఁజున్నారు
మత్తిలి మెయి సోఁకనీకు మాకులు పరిగిపడీ
నొత్తినకంసాదులెల్ల నుప్పతించేరు ॥ ఎమ్మె ॥

పాదమునఁ జిమ్మఁబోతే బండ్లు బండుబండయ్యీ
వీదులవీదులవారు వెరగందేరు
ఆదిగొని శ్రీవేంకటాద్రిపతియుఁడ నన్ను
యీదెసఁ గూడితివి మాయింటివా రాదేరు ॥ ఎమ్మె ॥ 31

సామంతం

పొద్దువోకలకు తనపొందు నేసితిఁగాక
విద్దెపుజాణఁడు దనతో నే నేఁటిడి ॥ పల్లవి ॥

తనువు దనకాఁగిటందు తలఁపు పరిమళమందు
యెనసె నిదె నాలోన నేఁటివలపే
కనుచూపు తనమీఁద కడునాస రతిమీఁద
కొనసరంటలాయ నా గుణమేఁటిదే ॥ పొద్దు ॥

మోవి దనవదనమందు మొదట మునుపములయందు
యీవిలావలను నా కేఁటివలపే
వావి దనమానమునపై వర్తనలు మోమునపై
నావలనఁ గలిగె నాననుపేఁటికే ॥ పొద్దు ॥

నగవు దనచేఁతలందు నాలి మేలములందు
యెగువదిగువలునాయ నేఁటివలపే
వగలో శ్రీవేంకటేశ్వరుఁడు దా ననుఁ గూడె
మొగమెదుటఁ దనకు నామొక్కులేఁటివే ॥ పొద్దు ॥ 32

ఆహిరి

మఱవరే యీమాట మనసొకలాగయ్యీ
యెఱఁగనైతిఁగాక యెరవు సతమౌనా ॥ పల్లవి ॥

చెల్లులేవే యిఁకఁ దాను చేసినచేఁతలెల్లా
మొల్లమిఁ గోలుముందై నే మోహించితిని
ఇల్లిదె యెక్కినవాని కేనుగ గుజ్జనుమాట
పొల్లపునా తన్నూరకె పొదిగే నేఁ గాక ॥ మఱ ॥

తగులేవే ఇఁక నేఁడు తానాడేమాటలెల్లా
వెగటై తా విడిచినా విడువలేను
వగ విరిగినబండివారే వెళ్లులన్నమాఁట?
నెగడియుండఁగా నేనే నెర నింతేకాక ॥ మఱ ॥

మించెలేవే తాఁ జేసినమేకులపినఁడుమెల్లా
కొంచక తనకాఁగిటఁ గూడితి నేను
అంచె శ్రీవేంకటేశుఁ డన్నంటితేఁ [1]తనంతనేట
మంచిదిగాదా నేనే మఱచితిఁగాక ॥ మఱ ॥ 33

సాళంగం

కంతుపిబలఁగము లివివో కైతవ్వా నేమన్నా
సంతంబయ్యీనమీఁదట సందింతువు గాని ॥ పల్లవి ॥

సరుగన దగ్గరిరా కిటు చనుజక్కవ లిటు బెదరీ
అరుదుగ మరేమిగలిగిన నందుండే పలుకు
గరిమలఁ బిలువకు మంతేసి కంచపుమో విదె యదరీ
యిరవుగఁ జేసన్నలనే యెరిఁగింతువుగాని ॥ కంతు ॥

---

1. తనంత + అనేది.

నిలువునఁ జూడకు మంతేసి నెరిఁదుమ్మిద లివె య(యొ?)గసీ
వలపు లవేమి గలిగినా వడిఁ బారఁగఁజల్లు
కలకలనవ్వకు మంతేసి కరములచిగురులు గదలీ
వెలినే నీయెమ్మె లెదుట వెదచల్లుదుగాని ॥ కంతు ॥

కాఁగిట కదుఁబీడించకు కన్నుచకోరము లదిరీ
మాఁగినరతు లేమిగల్లా మన్నించే చూపు
వీఁగక పానుపుపై శ్రీ వేంకటపతినను గూడితి
ఆఁగినవిటూర్పు లడఁచీ అరవాఱతువుగాని ॥ కంతు ॥ 34

దేసాళం

అంతయు నీకే చెల్లు నవులేవయ్యా
అంతర మెఱుఁగుదువు ఔలేవయ్యా ॥ పల్లవి ॥

నేరక నే మీఁదమీఁద నీకు వలపఁగఁబట్టి
ఆరటానఁబెట్టితి నీ వౌలేవయ్యా
ఆరీతి వేరు సేయక అండకు నే రాఁబట్టి
ఆరితేరెఁ బనులెల్లా నౌలేవయ్యా ॥ అంత ॥

యేమీననక నీకె యిచ్చకాలాడఁగఁబట్టి
ఆమాఁటలాడితివి ఔలేవయ్యా
కామించి వొకరివలె గయ్యాళించకుండఁబట్టి
ఆమీఁద నొత్తుకవచ్చే వౌలేవయ్యా ॥ అంత ॥

కాదుగూడదనక నీకై వశముగాఁబట్టి
ఆదరించి కూడితివి ఔలేవయ్యా
యీదెస శ్రీవేంకటేశ యిటు నన్ను మెచ్చఁబట్టి
ఆదెస నవ్వులు నవ్వే వౌలేవయ్యా ॥ అంత ॥ 35

సామంతం

ఏమయ్యీనోకాని యిఁకనోయమ్మా
ప్రేమతో వయసు పెంచితినే ॥ పల్లవి ॥

చల్లఁజూపులు పతి చల్లఁగ నుండె
జల్లురనె నిచ్చట నోయమ్మా
కొల్లగా నవ్వి కొసరఁగ నేను
చెల్లఁబో నాకు చెమరించెనే ॥ ఏమ ॥

పేరుకొని తాను పిలువఁగ
యీరీతిఁ బులకలేలో యమ్మా
వూరకే గోర నొడియఁగ
దారిఁబడి మేలు తలకెక్కెను ॥ ఏమ ॥

మోనమునఁ దాను మొక్కఁగ
నానె సిగ్గు లున్నతి నోయమ్మా
పూని శ్రీవేంకటపతిఁ గూడఁగ
తానే నేనైతి తగుఁదగునే ॥ ఏమ ॥ 36

రేకు 1207 సామంతం

ఏచేఁత కేచేఁత యిందుకేవో వెరగయ్యీ
చేచేతఁ బెనఁగేవు చెక్కునొక్కఁగాను ॥ పల్లవి ॥

పెదవులనే గొణఁగి [1] బెట్టి తిట్టే విదియేమే
చెదరక నే నీకు చేత మొక్కఁగా
కదలుఁగన్నులఁ జూచి కసరే విదియేమే
యెదుట నీ కాకుచుట్టియీరాఁగానో ॥ ఏచే ॥

1. 'బెట్టు' కావచ్చు.

మచ్చరమే పచరించి మారుమోమయ్యే వేమే
విచ్చనవిడి సురటి విసరఁగాను
కొచ్చికొచ్చి ముక్కుననే కోపగించే విదియేమే
యిచ్చగా నెరులఁ జిక్కు లిటు దిద్దఁగాను ॥ ఏచే ॥

నవ్వినవ్వి జగడాలు నటియించే విదియేమే
పువ్వుఁబానుపున నిన్నుఁ బొదుగఁగను
యివ్వలనే శ్రీవేంకటేశుఁడ నేఁ గూడితిని
అవ్వల మైమఱచేవే అధరమీఁగాను ॥ ఏచే ॥ 37

పాడి

దొడ్డదొర దానైతే దోసమాయనా
గొడ్డేరునిష్ఠూరములే కూడాయనా ॥ పల్లవి ॥

కాఁకలఁబెట్టినవాఁడు కన్నుల నవ్వీఁగదే
చీకాకై యాఁడున్న మే చెడఁబోయనా
చేకొని తా రానివాఁడు చెలులా నంపీఁగదే
కాకుసేనేదే తనకుఁ గడమాయనా ॥ దొడ్డ ॥

మోవఁగనాడినవాఁడు మోనాన నున్నాఁడుగదే
దావతితో వలచుటే తప్పాయనా
వావిదెలిపినవాఁడు వగల నేఁచీఁగదే
మావంటివారికన్నా(న్నీ?)రే మనసాయనా ॥ దొడ్డ ॥

పచ్చిగాఁ గూడినవాఁడు పంతము నాడీఁగదే
ముచ్చటలు చెప్పినదే మోసమాయనా
ఇచ్చకుఁడు శ్రీవేంకటేశుఁడు నన్నేలె నిట్టె
పచ్చినాపాయమే తనపాలాయనా ॥ దొడ్డ ॥ 38

వరాళి

ఎక్కడి కేఁగితివని యేమిసేసేవని
చక్కనిసతులు నిన్ను సాదింతురా ॥పల్లవి॥

చిందరవందరలనీచెక్కులచెమట చూచి
ఇందు నెవ్వరైనా నిన్ను ఇదేమనరా
గందపుబేంట్లు చూచి కందినబుజాలు చూచి
మందెమేళమున నను మావించరా ॥ఎక్క॥

కన్నులకావులు చూచి కాఁకలవాదులు చూచి
నిన్ను వాడవారిఁగూడ నిందలెంచరా
చిన్నిపులకలు చూచి చిం(ద్రి)కెమోవి చూచి
సన్నల నిన్నాడవారు సారె నవ్వరా ॥ఎక్క॥

పికుఁ గానరాదుగాక నీమేనిపచ్చి చూచి
మేకొని ఇంటివారు కొడిమెలు గట్టరా
యీకడ శ్రీవేంకటేశ యిటు నన్నుఁ గూడి నీవు
వాకిట నుండినఁ జూచి వదనము వొక్కరా ॥ఎక్క॥ 39

కాంబోది

ఎదుట నున్నాఁడు వీఁడె ఇఁకనేఁటిదే
వుదుదు(టు?)పిగ్గులు దొట్టీ నుపమ యెక్కడిదే ॥పల్లవి॥

సన్నసేసి పిలిచీని సరసుఁడు వాఁడె తొల్లి
యెన్నఁడూ మాటాడుత(టు?)లే దేమందునే
కన్నుల మొక్కులు మొక్కీఁ గప్పురము నా కంపె
యెన్ని ప్రియములు సేసీ నేమిసేతునే ॥ఎదు॥

తోరపునవ్వు నవ్వీ దొంపటివాఁడు తా-
నేరీతిఁ జిత్త మెఱఁగ నిఁకనేఁటికే
నారుకొనఁ జూపు చూచీ నను పెన్నఁడూ లేదు
కోరినరతుల కేఁకఁ గొనమొద లెట్టీదే ॥ ఎదు ॥

పానుపుమీఁదికిఁ దీసీఁ బైఁ దనగుణము గాన
మేనుమేను సోఁకితేను మెచ్చు పేఁటిదే
యీనెపాన శ్రీవేంకటేశుఁ డింతసేసి కూడె
మోనమున వావులెంచి మొఱఁగఁ జోటేదే ॥ ఎదు ॥ 40

శ్రీరాగం

ప్రాణనాయకుఁడు వాఁడె ప్రాణేశ్వరివి నీవు
జాణవు నీ విన్నటాను చలమేఁటికే ॥ పల్లవి ॥

వీడనాడవచ్చుఁగాని వెంక వేఁడుకోరాదు
కూడేరు మీకె పొందు కోప మింతేలే
నీడలు వేరై తోఁచు నీవు వొక్కటేకాదా
యీడనాడ నుండేనంటాయేల నమ్మవే ॥ ప్రాణ ॥

అలుగఁగవచ్చుఁగాని అట్టె కిందుపడరాదు
కలసేరు మీకె పొందు కపటమేలే
పలుకులెన్నైనాఁ దోఁచు బాస వొక్కటేకాదా
పులక లివే వదవంటా పోర్లనేఁటికే ॥ ప్రాణ ॥

తప్పు లెంచవచ్చుఁగాని తారుకాణించరాదు
యెప్పుడు మీకె పొందు యెదవేఁటికే
అప్పఁ డిదే శ్రీవేంకటాధిపుఁడు నిన్నుఁ గూడె
తుప్పళించి నవ్వేనంటా గోరఁ జించనేఁటికే ॥ ప్రాణ ॥ 41

సౌరాష్ట్రం

కలవి లేనివి గొన్ని గడించుకొందువుగాక
పులకించితేనే మేనిపోలికలు దప్పేనా ॥పల్లవి॥

విన్న నవ్వే నీగుణము నే మానిపేని కొంత
కిన్నెరమీటుల గిలిగింతుగాక
పన్నిపచన్నులమీదిపయ్యద దొలగితేనే
తన్నుదానే వాయించేటితాళములు దప్పేనా ॥కల॥

జాణతనాలాడి నిన్ను జంకించేనా మరి కొంత
వీణెలోనే వివరాలు వెళ్లింతుగాక
రాణెముగా జెమరించి నాచీర వడిసితేనే
రాణించి యాలాపనలో రచనలు దప్పేనా ॥కల॥

ఆయములంటి నిన్ను నణచేనా మరికొంత
కాయపుజంత్రాన నన్ను గావింతుగాక
చేయారా శ్రీవేంకటేశ చేకూడగా జొక్కితేనే
వాయించేటితంత్రులలో వరుసలు దప్పేనా ॥కల॥ 42

రేకు 1208 వరాళి

అందుకేమి దోసమా అయిపట్టియ్యగాని
పొందినయప్పుడుగాని పూవు గావరాదురా ॥పల్లవి॥

కోమలపుకృష్ణుడ నీ గొల్లబాలితనమేల
కామునిగరిడిగాని కావరాదురా
బామెల నీవాడుకొన్న బొమ్మవాతవమెల్ల
పామిడిగొల్లెతలందే పచ్చిదేరీ బదరా ॥అందు॥

దిగ్గన మునులతోడ నీవది వేవేదములు
నిగ్గుల గొట్టఁగొనల చేఁగదేరీరా
దగ్గరితే నీకుఁ బెద్దతనములే పోనెల్ల
అగ్గపువెన్నముచ్చువియుంత చూపీఁ (పేఁ?) వదరా ॥అందు॥

తక్కఁగా నీదొడ్డరాసపుదొరతనమెల్ల
తక్కి వాపుపరిపుతతమే చూపీరా
అక్కరై శ్రీవేంకటేశ అయుమంటి కూడితివి
దిక్కుల నేమిసేసినా తేవుఁడ వనేరా ॥అందు॥ 43

సామంతం

వెలఁగే మనకు నెరమంటు దనకు
యేలికా మాఱువాడు నేమిసేతమే ॥పల్లవి॥

చిత్రజుఁ దొక్కఁ డెలుఁగు చిపుఁ డొక్కఁడే యెలుఁగు
ఇత్తలఁ జెలియమనపెట్టుగనేమే
మొత్తపుమోపముతోడ మొక్కినా నూరకున్నది
హత్తి ఁరవాతిమాట లటి యేమాడుదమే ॥వెల॥

అట్టఁ గోవి తెలుంగు మీఱఁగ రాముఁడే యెలుఁగు
ఇట్టె యీ చెలివలు కెట్టు వినేమే
గుట్టువిడిచి నవ్వినా గుణము చెప్పకున్నది
[1]కట్టఁగడపటఁ బతి కన్న దేకానపే ॥వెల॥

చందురుఁ దొక్కఁ డెలుఁగు సరిఁ జకోర మెలుఁగు
పొందు చేసి మోహముకే పొగడేదట్టే
అందమై శ్రీవేంకటేశుఁ డంతకే విచ్చేసి కూడె
ఇందరముఁ దెలిపినట్టె తెల్లవేసేమే ॥వెల॥ 44

1. కొట్టఁగొన, కట్టఁగడ [illegible]

నాధరామక్రియ

పనిగల దింకాఁ బదరకువే
    ఘనుఁ డాతనిగతి గందముగాని ॥ పల్లవి ॥

మనసున నొకటియు మాటల నొకటియు
    ననుపున రెండును నటపకువే
మనుపటికోపము మొక్కినఁ బోయీ
    తినఁదిన వేములు దీపులెకావా ॥ పని ॥

చివ్వలఁ గపటము దగ్గరనఁ గాచి-
    మివ్వల నవ్వల నెంచకువే
నవ్వులపొల్లు నమ్మికఁ బాసీ
    పువ్వఁగఁ బువ్వఁగఁ బూఁపలెకావా ॥ పని ॥

సిగ్గుల మొరఁగులు చింతల వెరగులు
    యొగ్గులు యేతులు యింతనేలే
యిగ్గతి శ్రీవేంకటేశుఁడు గూడెను
    సిగులయుద్ధము నీదకే కాదా ॥ పని ॥ 45

నాట

ఇంతులఁగంటేఁ జాలు నెవ్వరున్నా నెఱఁగవు
    ఇంత కాతరించిపడే వింటికి రా రాదా ॥ పల్లవి ॥

మావరాదా ఇటువంటిమాటలు దోరటివాడ
    నావితేను విన్నవారు నవ్వరో పన్నా
కావిళ్ళు దిప్పేవు కడుఁబెద్దరికాలకు
    మావస్తునా ఇటువంటిమాటోడిపంతము ॥ ఇంతు ॥

పట్టరాదా పాయ మింత పచ్చిచేఁతరాజపు నీ-
యట్టివానందుఁ గలితే నాదరా నిన్ను
మట్టి గోరఁ జెనకేవు మోఁచి యారజముగాను
దిట్టవౌత గంటి నాకె తేరిచూడనేఁటికి ॥ ఇంతు ॥

పుండరాదా కొంతవడి పూరటగా జాణఁడవు
మెండుగాఁ దమకించితే మెత్తురా నిన్ను
కొండల శ్రీవేంకటేశ కూడితివి నన్ను విట్టె
బందుబూతు లేఁకసేల పంతమెక్కె నిపుడు ॥ ఇంతు ॥ 46

బౌళి

నీవు నాకు దాఁచవేల నిజసుద్ది
దేవదేవ వేదములో చెప్పేటిసుద్ది ॥ పల్లవి ॥

వింటెమి లోకములోన నీవు గోపికలనెల్లా
అంతనే బలిమి చేతువన్నసుద్ది
మెండాయ వదివో నీమేనమామఁ జంపి
దండిమధురపతులఁ దగిలినసుద్ది ॥ నీవు ॥

వింటిమి నీతకుఁగాను వేవేలుకోఁతులఁ గూడి
బంట(టు?)తనమున పాటువడ్డసుద్ది
కంటిమి సిగ్గువిడిచి కడుఁ బురసతులకై
గెంటక బిత్తలేతిరిగినసుద్ది ॥ నీవు ॥

నెగడె వరాహమవై నీమేవిరోఁత చూడక
పొగడి భూపతి నీవుపొందినసుద్ది
అగడాయ శ్రీవేంకటాధిప నీ విందిరను
తగ పెదఁగట్టుకొని దైవమైనసుద్ది ॥ నీవు ॥ 47

రామక్రియ

ఇందునే బతుకవయ్య యిన్నాళ్లకైనా నీవు
కందువ గంటివిగా యిక్కడనున్న వేళను ॥ పల్లవి ॥

ముచ్చటాడఁగలిగెఁగా ముదిత నీకొక్కతైనా
కెచ్చురేఁగి నాతోనలిగినవేళను
వచ్చిపోఁగలిగిరిగా వాకిటికి వాడవారు
నచ్చుకొట్టి విన్ను నే మనసుచూచేవేళను ॥ ఇందు ॥

యింత నవ్వఁగలిగెఁగా యిరుగు పొరుగు నీకు
చెంతల నే విన్ను సాదించేవేళను
వొంతనే కలిగిరిగా బుద్ధులుచెప్పేవారు
దొంతులు నే నంటఁగాక తొలఁగున్న వేళను ॥ ఇందు ॥

దగ్గరియుండఁగల్గెఁగా తగినచుట్టాలు నీకు
సిగ్గువడి నేఁ దలవంచినవేళను
అగ్గమై శ్రీవేంకటేశ ఆదరించి కూడితివి
వొగ్గి నేఁ బానుపుమీఁద వొంటినున్న వేళను ॥ ఇందు ॥ 48

రేకు 1209 బౌళి

మా కాపవి గాదు మానినిపైఁ దప్పు లేదు
చేకొన్న నాయకుఁడవు నీకడమేపో ॥ పల్లవి ॥

సిగ్గులవెలితేకాని చేఁతలవెలితి లేదు
యెగ్గువట్టేవుమున్ను నీ వీయింతిని
దిగ్గన నాకెవిప్పితి తెరువ కుండితే నేఁడు
విగ్గుల వింతటిమీఁద నీకడమేపో ॥ మాకా ॥

పంతముచల మేకాని పాయము వెలితి లేదు
వంతువాసు లెంచి మోము వంచేవుసుమ్మీ
చెఁ(చెం?)తల బుజముమీఁద చేయివేసి కుచముల
ఇంతటఁ బట్టకుండితే యీకద మేమో ॥ మాకా ॥

రాఁపైనకడమేకాని రతులవెలితి లేదు
కోపగించెనంటాను కొంకేవుసుమ్మీ
యేపున శ్రీవేంకటేశ ఇంతి నిన్నుఁ దానె కూడె
నీపడఁతి నెడసితే నీకద మేమో ॥ మాకా ॥ 49

సామంతం

వద్దనకురే నన్నునేల వలలఁబెట్టీనే
పొద్దువొద్దునకు నెగపోసీనే రమణుఁడు ॥ పల్లవి ॥

వూరకుండఁగానే వోకటొకచే తలఁపించి
ఆరీతిఁ గొసరి మాటలాడింపించీనే
మేరతోఁ దలవంచితే మిక్కిలిమాయలు నేసి
చేరి తానేమైనఁ జూపించీనే రమణుఁడు ॥ వద్ద ॥

మఱచి నిద్రించేవారిమర్మపుఁగళలు రేఁచి
గిఱిగొన మేను పులకింపించీనే
గుఱిగా నేఁ బాడఁగాను క్రొవగోర గిలిగించి
నఱుజుగా నెలవుల నవ్వింపించీనే ॥ వద్ద ॥

అచ్చపుసాణాన మంచే నఁడనే పానుపు చేరి
పచ్చిచేసి నన్ను సిగ్గుపరపించీనే
యిచ్చల శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడి
ముచ్చటాడి నాచేత మొక్కించుకొనీనే ॥ వద్ద ॥ 50

ముఖారి

అన్నియు మరఁ దెఱుఁగు నౌనే తాను
సన్న సేసి కాననీవిజాణఁడే తాను ॥ పల్లవి ॥

ఆసలాసలఁ బెట్టి అలయించుటాఁగాక
వేసాలకు నవ్వునీ వేళమే తాను
బాసనేసి యింతలోనె పాడిదప్పుటాఁగాక
దోసాన కొడిగట్టిని దొడ్డవాఁడే తాను ॥ అన్ని ॥

పచ్చిమాఁటలాడి నన్ను భ్రమయించుటాఁగాక
నచ్చుకొట్టి కొంతగొంత నవ్వీనే తాను
కుచ్చి నన్ను దగ్గరుచు గోరు దాఁకించుటాఁగాక
పెచ్చుగాఁ బెట్టకుమంటాఁ బెనఁగీనే తాను ॥ అన్ని ॥

గక్కనఁ గాఁగిటిలో నేఁ గరఁగించుటాఁగాక
ముక్కుమీఁద నొంటివేలు మోపీనే తాను
పక్కన రతుల సరి పంతమాడుటాఁగాక
యెక్కుడైనశ్రీవేంకటేశుఁడే తాను ॥ అన్ని ॥ 51

సాళంగం

ఏమిసేయవచ్చుఁ దొల్లి యిటు నోఁచిన(వం?)తేకాక
వోమిననీమాఁట నీకే చెప్పనాయఁగా ॥ పల్లవి ॥

ఆకడనే వుండ వేడుకాయఁగా నీకు నే-
నీకడ నీకు వలచి యిటు లుండఁగా
ఆకెమో[illegible]డే ఘనాయఁగా నీకు నేఁడు
పైకొని [illegible] దప్పకచూడఁగాను ॥ ఏమి ॥

మంతనమందే నీకు మనసాయఁగా నేఁ
చింతతో నీకుఁగా మరి(ది?)చెదరఁగాను
పొంత జాణతనమందే పొద్దువోయఁగా యీడ
వింతనీవిరహాన నే వేగించఁగాను ॥ఏమి॥

తగునాకాఁగిట నాకె తలపోయఁగా నీకు
బిగువుఁగాఁగిట నేఁ బెనచఁగాను
నగుతా శ్రీవేంకటేశ నన్ను భ్రమయించితిగా నేఁ
బిగటురతుల నీతోఁ బంతమాడఁగాను ॥ఏమి॥ 52

శంకరాభరణం

ఆనతియ్యఁగదవయ్య అకడనీకడ నీకు
తానకపుఁగానుకలు దక్కెనో దక్కదో ॥పల్లవి॥

మోవితేనెటోనాలు మోవునవ్వుమోనాలు
ఆవలఁ జెలి యొకతె అంపె నీకదే
కావికంటికుంకుమలు కమ్మవూర్పుసరటులు
యీవల నీ కంపితివి యెక్కెనో యెక్కదో ॥ఆన॥

చేసన్నవీడేలు చిమ్ముగోరిమేడేలు
పోసరించి వేరొకతె పుత్తెంచె నీకు
యీమఁజెమటపన్నీరు యింపుగాఁకలరతులు
వానికి నే నంపితివి వచ్చెనో రాదో ॥ఆన॥

పలుకులకప్పురాలు భావరతిచప్పరాలు
యెలమి శ్రీవేంకటేశ యిచ్చె నెవ్వతో
బలువరసపుమొక్కు పొమ్పుపై కూటమిచొక్కు
తలఁగక నీకిచ్చితి తవిపెనో తవియదో ॥ఆన॥ 53

తెలుఁగుఁగాంభోది

చెలువుఁడ విదె నీచిత్తముకొలఁదిఁగ
వలచినసతి నటు వదలేనా ॥ పల్లవి ॥

యేరీతి నీవిపు దెరవుగ నడచిన
కూరిమి నే నీకుఁ గొసరేనా
పోరచికాంతలపొంపుల దొంకెను
తారుకాణలకుఁ దగిలేనా ॥ చెలు ॥

పాదగునీమై పచ్చిగ వడచిన
వాదులకును నే వచ్చేనా
యేదెసనుండైన యీపొద్దు వచ్చిన
కాదు గూడదని కసరేనా ॥ చెలు ॥

యెంగిలిమేనితో యిటు నన్నుఁ గూడిన
అంగము లంటక అలిగేనా
చెంగటఁ జొక్కితి శ్రీవేంకటేశ్వర
వెంగలినీరతికి వెఱచేనా ॥ చెలు ॥ 54

రేకు 1210 వరాళి

దక్కెనంతే చాలదా తమక మంతేకాల
కక్కసాన యింతలేసి కతలేలే తనకు ॥ పల్లవి ॥

మనసు తన కిచ్చితి మాటలు నే నాడఁ గాని
వినయమేఁటికిఁ జేసీ విడుమనవె
చనవు దనకిచ్చితి సరసములాడఁ గాని
నమపుల యింతలేసి నవ్వులేలె తనకు ॥ దక్కె ॥

---

గీతలుగలవి చిలుముతో నష్టములు-

గక్కనఁ బ్రాణ మిచ్చితి కాయ మంటపియ్యఁ గాని
తక్కవబాస లింతేల తలమ్మనవే
చక్కఁజూడనిచ్చితిని సమకూడరాఁ గాని
వక్కణించి పేరఁ బిలువఁగనేలే తనకు ॥ దక్కె ॥

పేనవెట్టనిచ్చితిని జీరదియ్యనియ్యఁ గాని
వానలెక్కించేపంతము వలదనవే
యీసుదీర శ్రీవేంకటేశుఁ డిట్టె నన్నుఁ గూడె
ఆసల రతికిఁ జొచ్చి అలపేలే తనకు ॥ దక్కె ॥ 55

లలిత

విన్నపించితిమి ముందే వెనక నెఱఁగరాదు
పన్ని మాటదప్పితేనే పచ్చిదేరుసుమ్మీ ॥ పల్లవి ॥

మదనుఁడెక్కెడితేజిమాటలాడే దీచెలియ
వదనము చంద్రునివంటిది
యెదుటఁగోవిలకూఁత దీకెతో [1]నీ వెన్నఁడైనా
పదరి [2]నీ వలిగితేఁ బైవచ్చుఁజుమ్మీ ॥ విన్న ॥

కారుమెఱుఁగులవంటికన్నులమించుల దీకె
తోరపుమేఘమువంటితురుమది
నారసపువిరులలేనవ్వుల దీపెతోడ
చేరి మారుకొంటేమ చిమ్మిరేఁచుఁజుమ్మీ ॥ విన్న ॥

కెలనఁ జుట్టుకొనేతీగెలవంటిచేతులది
పులుకుగాలివంటివూరుపులది
బలిమి శ్రీవేంకటేశ పాలించితి వింతిఁ గూడి
తులదూఁగకువమ్మ తతి దూరునేమఁజుమ్మీ ॥ విన్న ॥ 56

1, 2, పునరుక్తి. ఇది తక్కటక్కడ గలదు.

## సామంతం

మర్మములే వేరుగావి మనసు లొక్కటేపో
కూర్మలే వింతలుగావి గుణము లొక్కటేపో ॥ పల్లవి ॥

రెప్పలే యడ్డముగావి రేపుమాపు మీలోన
కప్పి చూపులు కలసికనిపించుఁటో
అప్పటిఁ గుచగిరులే అ(అః)నేటియడ్డముగావి
వొప్పగుఁగాఁగిలి సదా వొక్కటియాయఁటో ॥ మర ॥

మోపులే యడ్డము గావి సుంపుమోవితీపుతేనె
తోవల నొకటొకటి తొరలించెఁటో
యీవల మేనుమేను ఇవి రెం డింతేకావి
సావధాన మిద్దరికి సమరతే పో ॥ మర్మ ॥

రేకలే పెక్కులుగావి రెట్టించి ఇద్దరికి
యీకడ మరుగురుతు లి వొక్కటేపో
చేకొను శ్రీవేంకటేశు చెంత నలమేలుమంగ
పైకొనుమోహము లనుభావన లొక్కటేపో ॥ మర్మ ॥ 57

## ముఖారి

ఐనవి యాయఁగాక అవుఁగాము లిఁకనేలె
నేనా నేనలు గంటి చెప్పనేలే మాఁట ॥ పల్లవి ॥

కన్నులంకెం పది దేరె కాఁకలనే తెల్లవారె
యెన్నఁగ తనతో నింకా నేలే మాఁట
సన్నపుఁజెమట రేఁగె జాజుఁబులకలు మూఁగె
యిన్నిటికి నోచితి నే విఁకనేలే మాఁట ॥ ఐన ॥

మోమున కళలు మించె మోవి కెంపు లంగమిం(విం?)చె
యేమిటికి తనలో వింకేలే మాఁట
కామునేటు మేనఁ దేలె గంధపుబేంట్లు రాలె
యీమరఁగు వింటిఁ గంటి నీఁకనేలే మాఁట ॥ ఐన ॥

కడసారెఁ గాఁగిలించె కైపశమై నాకుఁ బొంచె
యెడపు తగవు దేరె వేలే మాఁట
అదరి శ్రీవేంకటేశుఁ డాదరించి నన్నుఁ గూడె
యెదమిచ్చి సంతసము లిఁకనేలే మాఁట ॥ ఐన ॥ 58

దేవగాంధారి

పాలుగారీ చెక్కుఁటితే పసిబిడ్డఁడూ చన్నుఁ-
బాలంటే పెదవులు చప్పరించీ బిడ్డఁడూ ॥ పల్లవి ॥

కాచేపూచేమాకులైన కడలకు దొబ్బీవి
చేచేతనె త్తినవారిచేతిబిడ్డఁడు
వాచవికి యిండ్లు చొ చ్చెవ్వరికుండలైనా దొబ్బీ
యేటాయ నేమఱుఁ౬రే యెఱుఁగఁడు బిడ్డఁడు ॥ పాలు ॥

కొరముట్టుబండియైన కూలఁ గాలఁదన్నీని
యిరవై పాములమడు గీఁదఁ ౙొచ్చీని
మరుగ నావులఁగాచి మల్లరాల విరిచీని
సరుగ బుద్ధిచెప్పరే చలమరిబిడ్డఁడు ॥ పాలు ॥

వచ్చివచ్చి వయసెక్క పవితల వలపించీ
కుచ్చిపట్టి కొండ గొడుగుగ నెత్తీని
అచ్చపుశ్రీవేంకటేశుఁ డందరిపాలిటివాఁడు
యిచ్చలాడి మెప్పించరే యీ తులాఁ డీ బిడ్డఁడు ॥ పాలు ॥ 59

రామక్రియ

మాతో మాఁటలు మరి యేలాడేవు
తోతో నీకింక దొరకెఁగా నేఁడు ॥ పల్లవి ॥

విందునిధానము నెంతజఘన మిది
కొండలు కోట్లు గురుకుచంబు లివె
పండినపంటలు పలుకుటధర మిది
అందనె రమణుఁడ అబ్బెఁగా నీకు ॥ మాతో ॥

తమ్మివనంబులు తరుణిపాదములు
తమ్మినకరములు కల్పకశాఖలు
పుమ్మడివయ సిది పూరెడియమృతము
కమ్మర నీకిదె కలిగెఁగా నేఁడు ॥ మాతో ॥

తరుణివదనమఁ (మం?)దపు(ఁ?)దోరణములు
కెరలినకాఁగిలి గృహప్రవేశము
యిరవుగ శ్రీవేంకటేశ [1] నీకు రతి
సిరుల నీకెతోఁ జెల్లెఁగా [2] నీకు ॥ మాతో ॥ 60

రేకు 1211 కాంబోది

మానరమ్మ చెలులాల మరి పను లింకనేం
కానీలేరే వొడఁబా ట్లక్కడ నయ్యీఁగాని ॥ పల్లవి ॥

మనసెనయనిచోట మాటాడిన మాట గాదు
చెనకిన కడుఁగడు చేఁదుగాని
ననుపులేనిచోట నవ్వినా నవ్వు గాదు
వొనరఁగఁ బైఁజల్లేవుడుకులేకాని ॥ మాన ॥

---

1, 2. పునరుక్తులు. ఇట్టి వక్కడక్కడ గలవు.

కూరిమిలేనిచోట కూడినాఁ గూటమి గాదు
ఆరీతి నుండెడిసరితలఁకలుగాని
మోరతోపులైనచోట మొక్కినా మొక్కు గాదు
వేరొక్కజాడతైనవెంగెముగాని ॥ మాన ॥

యింపులేనిచోటి కేమన్నా నెగ్గు గాదు
జంపులమోహములోనిసటలు గాని
తెంపున శ్రీవేంకటాద్రిదేవుఁ డిట్టె నమ్మేఁ గూడె
ముంపులపోరామి గాదు మోహమేకాని ॥ మాన ॥ 61

మేఁచబౌళి

చెప్పినవారిబుద్ధులు వేయునై తిగా
కప్పురపుమోవెల్లఁ గడువాడెఁజుమ్మీ ॥ పల్లవి ॥

దువ్వటపుచంద్రగావి కొప్పదోఁగెఁ జెమటల
నవ్వకుమన్న మానవు నాయకునితో
పువ్వులు గోయకుమంటే పురుషునియెదుటను
చివ్వన మరునమ్ములు చేయినాటకుండునా ॥ చెప్పి ॥

గాఁటపువిట్టార్పులు కపిరితేఁ జతితోడ
మాటలాడమకున్నాను మానవైతిగా
మేఁటితురుమెల్లా జారె మిక్కిలిరమ్మనునితో
వాటపుసరసములు వద్దంటిఁగా ॥ చెప్పి ॥

పూసినకుంకుమపూఁత పులకలఁ బేర్లైతె
ఆసలఁ బ్రాణేశ్వరు నంటుకోఁగాను
మేసులఁ జరవశము మీఁదమీఁద వచ్చె నదె
బాసల శ్రీవేంకటేశుఁ డై కొనితే నంటిఁగా ॥ చెప్పి ॥ 62

సామంతం

అందరి కొక్కటే చాలు ఆఁడ్లకు మొగలకు
ముందపెత్తు వేరె నీతో మోవనాడవలెనా ॥పల్లవి॥

వలపుల యీఁదియీఁది వాసులకే లోఁగిలోఁగి
అలుకలే తవ్వితవ్వి యట్టె నవ్వి
చెలఁగేటివిరహివి చింత మాన్ప నెఱఁగవా
చెలి నింతే నీకు నేను చెప్పిచూపవలెనా ॥అంద॥

బలిమై చేయి చాఁచిచాఁచి పంతాన మెయి దోఁచితోఁచి
పలుకాఁకఁ గందిరంది భామలఁ బొంది
కులుకుజాణఁడవు నాకోర్కి దీర్చనెఱఁగవా
ఇల నే జవ్వని నింతే ఇంతరట్టు వలెనా ॥అంద॥

పలుకులే చల్లిచల్లి పారిపారి మళ్లిమళ్లి
[1]వలరాచపనులకే వయ్యాళ్లి వెళ్లి
తలఁచి శ్రీవేంకటేశ తగ నన్నుఁ గూడితివి
వెలయు నీదేవి నింతే వేఁడుకొనవలెనా ॥అంద॥ 63

బౌళి

పసిఁడిచీరవాఁడవు పాలుదచ్చితివిగాన
పసిఁడిఁబోలినది చేపట్టెను నీకరము ॥పల్లవి॥

తొలుతనే చందురునితోఁడఁబుట్టుగనక
పొలుపుఁజందురుమోముపోలికైనది
కళల చింతామణికందువచెల్లెలుగాన
తళుకుమానికపుదంతములఁ బోలినది ॥పసి॥

1. ఈ పాదములో ముందుమాదిరి అనుప్రాస లేదు.

మంచి యైరావతముతో మగువ పైదోదుగాన
ముంచినకరిగమనముఁ బోలినది
పంచలఁ బారిజాతపుభావపుసోదరిగాన
యెంచఁగ చిగురుఁబోరె నీకెపాదములు ॥ పసి ॥

తామెరతొ౯ట్టెలలోన తగిలి తానుండుఁగాన
తామెరకన్నులఁబోలి తనరినది
యీమేర విన్నిటాఁ బోలి ఇన్నిలక్షణములతో
నీమేన శ్రీవేంకటేశ నెలపై విల్చినది ॥ పసి ॥ 64

గుజ్జరి

ఆఁటదాన నవుట తప్పా అంతేకాదా
ఆటపాటలాయ బదు కంతేకాదా ॥ పల్లవి ॥

కొంగువట్టి తియ్యఁగాను గోరుదాఁకి యిందరిలో
అంగమెల్లాఁ బులకించె నంతేకాదా
వుంగిటిగా మగనాలి కుండరాదా వూరిలోన
అంగభంగాలఁబెట్టేవు అంతేకాదా ॥ ఆఁట ॥

మేరమీరి నగఁగాను మీఁదమీఁదఁ జెక్కులెల్లా
అరితేర చెమరించె నంతేకాదా
వూరకే వోయమ్మ నీకు వుండవయ్య వెఱతుము
అరవితాప మందించే వంతేకాదా ॥ ఆఁట ॥

అకుమడిచి కొమ్మంటా ఆనవెట్టే వందనుంది
ఆకడివారు చూచేరు అంతేకాదా
చేకొవి శ్రీవేంకటేశ చేయిమీరి కూదితివి
ఆకెసుద్దులు చెప్పేవు అంతేకాదా ॥ ఆఁట ॥ 65

---

త్రికీతగంలక్షరత్నలమాపై భాగమున రేకు దుంతపడినది,

కాంబోది

ఉండమండఁ దరితీపు లొగరాయఁగా
పండినవలపులెల్లాఁ బచ్చియాయఁగా ॥ పల్లవి ॥

వాలాయించి మాయింటికే వచ్చేనన్నవాఁడు నేఁడు
లేలే ఆకెయింటి కేఁగె లెస్సాయఁగా
నాలిసేసి నన్ను నింత నమ్మించి యిట్లై తాను
తాలిమిఁ బరాకుసేసీఁ దగవాయఁగా ॥ ఉండ ॥

యీరీతి నేనాడినట్టియేకతపుముచ్చటలు
మేరతో నాకెకుఁ జెప్పె మెచ్చాయఁగా
పారితెంచి తత్తరానఁ బానుపుమీఁదికి వచ్చి
జారువలపులు చల్లీ సంగతాయఁగా ॥ ఉండ ॥

నాకు లోనై యింతలోనే నగుతానే నన్నుఁ గూడి
ఆకెను నాతోనే తిట్టీ నరుదాయఁగా
పైకొని శ్రీవేంకటాద్రిపతిగాన యీమాయలు
జోకతోఁ దనకే చెల్లు నోద్యమాయఁగా ॥ ఉండ ॥ 66

రేకు 1212 లలిత

ఏఁటికి వెరవనేల యిందుకుఁగా నే నీకు
సూటిగా తప్పక నీవు చూతువు గాక ॥ పల్లవి ॥

చలము నీకుఁ జెల్లితే సాదించ నాకుఁ జెల్లదా నీ-
[1]చలమి(వెలమి?) రాజ్యమేలితే ఏలుదు గాక
బలిమి నీకుఁ జెల్లితే పంతము నాకుఁ జెల్లదా
కులి కెంతగోపించిన కోపింతుగాక ॥ ఏఁటి ॥

---

1. ఈ పాదమున యతి భంగము.

గుట్టు నీ కింత చెల్లితే గుంపించ నాకుఁ జెల్లదా
జట్టిగాఁ బగచాటితే చాటుదుగాక
తిట్ట నీకుఁ జెల్లితేను తెగువ నాకుఁ జెల్లదా
పట్టి యెగ్గు నీవెంతైనాఁ బట్టుదుగాక ॥ ఏఁటి ॥

నయము నీ వాడితేను నగ నాకుఁ జెల్లదా
బయలుబందె వట్టితేఁ బట్టుదు గాక
ప్రియమై శ్రీవేంకటేశ బెనఁగి నన్నుఁ గూడితి
క్రియతో కళరేఁచితే రేఁతువుగాక ॥ ఏఁటి ॥ 67

ముఖారి

కోపము గాదు తనతో గుట్టుదెలియకకాని
ప్రోపో యెక్కడిసుద్ది బూటకమా తాను ॥ పల్లవి ॥

మనసు దెలియఁగాక మాటలు నాకొకదొడ్డా
తనవంకనే మోనము తనరె నాకు
అనఁగానే యెదిరికి నలుకై తోఁచె నిది
పనిలేనిపని నాకుఁ బగవాఁడా తాను ॥ కోప ॥

నెలవు వినకేకాక చేఁతలు నాకొకదొడ్డా
చలము దనవంకనే జడిసీ నాకు
యిల నిది యిందరికి నెగసక్కెమై తోఁచీ
వలవని అట్టు గాక వాదువాఁడా తాను ॥ కోప ॥

కాఁక లుండఁగాఁగాక కాఁగిలి నాకొకదొడ్డా
వీఁకలు దనవంకనే వెలసీ నాకు
యేఁకట వాయ శ్రీవేంకటేశుఁ డిట్టె నన్నుఁ గూడె
మాఁకువలె మైమఱచె మాయకాఁడా తాను ॥ కోప ॥ 68

బౌళి

ఓయమ్మ నీలిబిడ్డఁ డోయమ్మ
యీయెడ యశోద నీవెట్టు గంటివమ్మా ॥ పల్లవి ॥

గాలిగొట్టై తిరిగినగా మిదివాఁ డోయమ్మ
గోలవలె నుండుఁగాని కోడెకాఁడమ్మా
తాలిమి యించుకాలేని[1]తరువరివాఁడమ్మ
ఆలరీఁడు నీబిడ్డఁ డదె బుద్ధిచెప్పరో ॥ ఓయ ॥

కడలేనిసాహసాల గట్టు(ట్టి?)వాయివాఁడమ్మ
తిడమారి ఇందిరిలో తాటఁగట్టమ్మ
ముడికారితనముల మునిముచ్చువాఁడమ్మ
బడిబడి నుద్దండపనులు మానుపవో ॥ ఓయ ॥

శ్రీవేంకటాద్రిమీఁదిచేఁతలయేతులవాఁడు
నావాత సుడుగులవడ్డివాఁడు
వేవేలు దూరినాను విడువక మమ్మ నేలె
వోవల మాతప్పులెల్ల నోయుచుకొమ్మనవో ॥ ఓయ ॥ 69

దేసాళం

చెల్లనిచేఁతలు మీకు సేసేరుగాక
గొల్లెతలు హరితోడ గోసనాస యేఁటికే ॥ పల్లవి ॥

బాలుని నవ్వకురమ్మ పాలదొంగ వీఁడంటా
యేలే మీతో పిన్నవాఁడు ఇంతకోపునా
గేలిసేయకురేయమ్మ గిరలు మెయిఁ దీసెనంటా
నీలవర్ణుఁ డిందునెల్లా నేర్చవచ్చెనా ॥ చెల్ల ॥

1. తరువు + అరి అని మత్వర్థతద్ధితము కావచ్చు.

యేడుపించకురేయమ్మ యెంగిలిము ద్దిచ్చేమంటా
 చూడఁ బిన్నవానితోడ సుద్దు లింతేలే
ఆడుకోకురమ్మ సిగ్గు లందరివీఁ జూచెనంటా
 యీడుగానివారితోడ నెగ్గు లింత గలదా ॥ చెల్ల ॥

చెక్కులు గిల్లకురమ్మ చేఁతలెల్లఁ జేసీనంటా
 పెక్కులు నేరుతుమంటాఁ చేలనేఁటికే
యెక్కుడు శ్రీవేంకటేశుఁ దిన్నిటా మిమ్మేలువాఁడు
 చక్కనిబిడ్డని నింత సాదించనేఁటికే ॥ చెల్ల ॥ 70.

## అహిరి

ఎన్నఁడు దానెఱఁగము యింతదడ వీసతిని
 కన్నె నింత గిజిగిజిగాఁ జేతురా ॥ పల్లవి ॥

చెంపల కురులు జారె చెమట నిండా నూరె
 అంపలేవు చెలి నింకా నలవిలేదా
ఇంపున దోమతెరలో నింత దడవునేసితి
 సొంపుల మమ్మీకెమోము చూడనీరాదా ॥ ఎన్నఁ ॥

[1]నిలువెల్లఁ బులకించె విట్టూర్పు వి(చి?)మ్మిరేఁగె
 అలమి పైఁ జేయివేసే వానోదమా
నిలువులమేడమీఁద నిన్నెల్లా నుండితివి
 కలికివి మాఇంటిదాఁకా రానీరాదా ॥ ఎన్నఁ ॥

కన్నుల నిద్దుర దేరీ కందువ పయ్యద జారీ
 అన్నువఁ దొడపైఁ బండే వది యేమయ్య
పన్నిన శ్రీవేంకటాద్రిపతి వింతి నురముపై
 వున్నతి నిడుకొంటివి వొద్ద నుండేమయ్యా ॥ ఎన్నఁ ॥ 71

1. ఈ పాదములో అనుప్రాస పాటింపబడలేదు.

ఆహిరి

చెప్పఁపంప వింత యేలే చెలులచే సారెసారె
యెప్పుడును తనబుద్ధి కెదురాడలేనే ॥పల్లవి॥

తనతో నేఁ గోపగించి తనదిక్కు చూడకున్న
సునిసి తా నున్న మేడ చూడకుండలేనే
మనసిచ్చి తాను నేను మాటలాడకుండినా తా-
ననిపినచెలితో మాటాడకుండలేనే ॥చెప్పి॥

[1]కొంకి తన్నంట నేనని గొప్పవొట్టు వెట్టుకొన్న
అంకె దాఁబందేవరపు అంటకుండలేనే
నంటుచేసి తనతో నే నవ్వది నవ్వకుండినాను
గెంటుఁదనమేవిపచ్చికి నవ్వకుండలేనే ॥చెప్పి॥

సమరతి నలయక చలముదించకుండినా
అ(అ?)మరఁగఁ బరవశమందకుండలేనే
తెమలి శ్రీవేంకటాద్రిదేవుఁ డింత నేసి కూడె
కొమెరవయసునసిగ్గులు మానలేనే ॥చెప్పి॥ 72

రేకు 1213 అమరసింధు

నవ్వువచ్చీ నిన్నుఁజూచి నాకు నేఁడు। యీ-
రవ్వలు నీకే చెల్లు రాజసపుదేవుఁడా ॥పల్లవి॥

సతికుచములు మోవ సాముచేసినటువలె
సతముగా మోచేవు శంఖచక్రములు
మతకాన వేఁదుకొనేమార్గమున నున్నట్టు
తతి నభయహస్తము తప్పవు నీ విపుడు ॥నవ్వు॥

1. ఈ చరణము 1, 2 పాదము లొకప్రాస, 3,4 పాదము లొకప్రాసగా నడచినది. 1వ పాదము 'కొంచె' అని, 2 వ పాదము 'అంటె' అని యుండవచ్చునా?

కామిని నలమిపట్టేగతి అలవాటుగా
యేమరవు కటిహస్త మెంతైనా నీవు
నేమమున ఆకెరాక నిక్కిచూచేమతకాన
కోమలపునీకు నిల్వఁగొలువులే ఇపుడు ॥ నవ్వ ॥

అంకె నుపరిసురత మలవాటు చెడకుండా
వుంకువ శ్రీసతి మోచే వురమునను
అంకపుశ్రీవేంకటేశ అంది మమ్ముఁగాచేటి-
వొంకమున మన్ననచూపులు చల్లే విదిగో ॥ నవ్వ ॥ 73

బౌళి

[1]చెల్లుబడిగలవాఁడు సేసినంతాఁ జెల్లెఁగాక
వొల్లనే రెండూ నడపి వొద్దనేమా నేము ॥ పల్లవి ॥

తప్పకచూచినవాఁడు తలవంచఁ దనకేలే
అప్పుడే యెవ్వరైనాఁ దన్నాడేరా
చెప్పితే గుట్టునేవాఁడు చేరి నవ్వఁ దనకేలే
తప్పులు నెగ్గులు వట్టి తన్ను సొలసేరా ॥ చెల్లు ॥

వేఁడుకొనేవాఁడు తాను పిరుత్తరములేలే
నేఁడే తన కింతలో నీటువోయినా
ఆఁడువారిసాదించువాఁ డందరిఁ దగులనేలే
పోఁడిమిఁ దనగుణము బూమెల్ల నెఱఁగదా ॥ చెల్లు ॥

సారుల బోదించువాఁడు వుప్పరాలెగయనేలే
వోరిమైనగుణముతో నుండరాదా
సిరులమించినతాను శ్రీవేంకటాద్రివాఁడు
కరఁగించి నన్నుఁ గూడె కాదనఁబొయ్యేనా ॥ చెల్లు ॥ 74

1. ఇందు దశావతార సమన్వయము గలదు.

లలిత

[1] అంతకోపుదుమా నేము అవునే తాను
పంతమా నాతో నింత భళా తాను ॥ పల్లవి ॥

రెప్పలెత్తి నన్నుఁజూచె రేసులకే తలవంచె-
నప్పటిని మగనాలి సద్దో తాను
తప్పక మోము గిరిపె తనలోనే తా నవ్వె
ఇప్పుడే తా మానఁడుగా యెవ్వఁడే తాను ॥ అంత ॥

వచ్చివచ్చి వేఁడుకొనీ వద్దంటేఁ గోపగించీ
అచ్చలము నాతోనేల అప్పటిఁ దాను
రచ్చల నెమ్మెలు చూపి రాజనంటాఁ బచ్చిసేసీ
యెచ్చుకుందు తనకు నా కేదకేదే తాను ॥ అంత ॥

బుద్దులు చెప్పఁగ వచ్చి పూఁచినవాకిళ్లు దాఁటి
అద్దమరేతిరికాడ నాయఁగా తాను
దిద్దుచు శ్రీవేంకటాద్రిదేవుఁడు నన్నిటు గూడె
వొద్దనుండి ఇంతసేయ నోపునా తాను ॥ అంత ॥ 75

శ్రీరాగం

కోప మింతలో నేలే యెదురెదురనే వుఁడి కొసరినాఁ గొంతగాక
పైపైనే వున్నాఁడు చెయిపట్టి తియ్యఁగదే పంతగాఁడుగదె నీకంటెను
॥ పల్లవి ॥

మెత్తవిమాఁటలాడేవే అతనితో మేకులైనాఁ గొంతగాక
హొత్తు లేకుండితేవే అతనికి నీకుఁ బండి వోల్లవోయనా వలపు
చిత్తమేల చిన్నఁబోయేవే పైపడి చెనకినఁ గొంతఁగాక
హత్తి యాడనుండెఁగాని తమియెల్ల నీపైనే అతనికి నీకంటెను ॥ కోప ॥

1. సర్వనామపదబాహుళ్యమై విషయవాచకపదములు కొరవడియున్నందున ఈ-
పాటలో విభావలంభావము సుస్పష్టమగుట లేదు. దశావతార ప్రస్తావనయు గలదు.

సారెసారెనేల మొక్కేవే యాతని సాదించినాఁ గొంతగాక
తారి చూడకుండితే నిమిషములోవనే తతిదప్పీనా వయసు
నేరమేల యెంచుకొనేవే పతివద్ద నిండుకున్నాఁ గొంతగాక
కేరికేరి నవ్వేఁగాని అతఁడు దగ్గరితే కిందుపడు నీకంటెను ॥కోప॥

సిగ్గున నీవేల కొంకేవే గోరికొనఁ జిమ్మినాఁ గొంతగాక
వొగ్గి కాఁగిలించితేనే ఆతనినీసంది వుడివోయనా చలము
యెగ్గులేల యిఁకఁ బట్టేనే(వే?)శ్రీవేంకటేశ్వరుఁ డిదె కూడెను
అగ్గపు నీమోవి గంటిసేసె నింతేకాని గుట్టు అతనికి నీకంటెను ॥కోప॥76

సాళంగం

ఇదివో సుద్దులు యీ రేపల్లెను
కదిసి యిందరివీఁ గైకొనవయ్యా ॥పల్లవి॥

పలచనిరెప్పలఁ బగటులు నెరపుచు
సొలసి వొకొకతె చూచెనటా
తళుకులగోళ్ల దండె మీఁటి యదె
పలికి వొకొకతె పాడెనటా ॥ఇది॥

చనవులు నెరపుచు సన్న సేయుచును
నమపున నొక్కతె నవ్వెనటా
చెనకి యొకతె యదె చిగురుగేదఁగుల
వెనకనుండి విను వేసెనటా ॥ఇది॥

అదన నీవు నన్నలమిపట్టఁగా
కొదలి యొకతె గని గొణఁగెనటా
యెదురనె శ్రీవేంకటేశ యొకతె నీ-
చెదరినయలకలు చెరిగెనటా ॥ఇది॥ 77

పాడి

తానే తడవిన తడవేఁగా కిఁక
రానీవే తతి ర(రం?)తిఁకనేలా ॥ పల్లవి ॥

నవ్వనిపతితో నవ్వఁగఁబోతే
యెవ్వరికైనా యింపౌనా
పువ్వులవాసన పూఁపలమొగ్గల
రవ్వగ వెదకిన రచనలఁ గలదా ॥ తానే ॥

పలుకనిపతితో పలుకఁగఁబోతే
చలమున మతికిని చవులౌనా
అలి నామనికాలపుకోవిలగమి
నలుగడ లెప్పుడైనాఁ బలికీనా ॥ తానే ॥

మోహపుపతితో మొరఁగు చూపితే
ఆహా వుచితము లవి యవునా
యీహల శ్రీవేంకటేశుఁడు గూడెను
వూహాజక్కవల కుదయమెకాదా ॥ తానే ॥ 78

రేకు 1214 శంకరాభరణం

చేతులారాఁ జేఁతలేల చెల్లదిఁకను
నాతి యెవ్వతో తన్ను నవ్వఁబాటుచేసెను ॥ పల్లవి ॥

మాటాడకుమనవే మాణిక్యాలు ప్రోవి రాలీ-
నాఁటది యెవ్వతో తన్ను నంత చేసెను
నాఁటఁజూడకుమనవే నవ్వముత్యా లవె రాలి
గాఁటాన నెవ్వతో తన్నుఁ గడు రట్టుచేసెను ॥ చేతు ॥

అడుగిడకుమనవే అంటినగందాలు రాలీ
పడఁతి యెవ్వతో తన్నుఁ బచ్చిచేసెను
కడు మొక్కకుమనవే కామునిఅమ్ములు రాలీ
చిడుముడి యెవ్వతో సేసపెట్టెఁ దనకు ॥ చేతు ॥

అంగ మంటకుమనవే ఆయపుఁగళలు రేఁగీ-
నంగన యెవ్వతో తన్ను నలపరచె
ఇంగితాన శ్రీవేంకటేశుఁ డిట్టె నన్నుఁ గూడె
సంగతాయ నితరాలు చాలించుమనవె ॥ చేతు ॥ 79

సామంతం

నీవంటివారమే నేము నింతకతొల్లి
లేవమ్మ అందుకేమి లెస్సాయనమ్మా ॥ పల్లవి ॥

వలపు పిగ్గెలఁగదు వడి నెట్టివారికైనా
కలిమి నెనకముందు గానరాదు
బలిమి తగవెంచదు పైపై నిందరికి నో-
వెలఁది నీతలనే వేఁగెనటవమ్మా ॥ నీవం ॥

వయసు వెరపెంచునా వాసులే యెక్కించుఁగాక
బియకారికపటము బాసలెంచునా
నయగారిగర్వము వినయమెంచునా యీ-
క్రియలెల్ల నీతలనే కెరలి వచ్చెనటే ॥ నీవం ॥

రతి యలయికెంచునా రారాఁపుచేసుగాక
యితవైనచుట్టరిక మెగ్గులెంచునా
సతిరో శ్రీవేంకటేశుపరుసఁ గూడి నా-
మతి దక్కగొంటివి నీమననెల్ల వచ్చెనా ॥ నీవం ॥ 80

తెలుఁగుఁగాఁబోది

ఔఁగాదనలే మంతటినిఘు నిటు
దాఁగిననీవలపైన తలఁపించదు గా ॥ పల్లవి ॥

విలువునఁ గరఁగి విన్వైరగంది
నెలఁత వున్సురసీ సీకుఁగానే
తలఁచవు తాఁకవు దగ్గరిరా విటు
పెలుచుమరుఁడైనాఁ బెరరేఁచఁడుగా ॥ ఔఁగా ॥

చెమటఁ ఁ దోఁగి చింతల మునిఁగి
తమ ము మీఁదెత్తెఁ చరుణి నీకే
తెమఁ ) తెరలవు దిష్టించిచూడవు
ఐమళిన పసులైన చవిపుట్టించదుగా ॥ ఔఁగా ॥

యెదురుగ నే చి నెడమాటలాడించి
కదిపి నిన్నిఁ లోనే కాఁగిలించీ
చెదరవు బెదర శ్రీవేంకటేశ యీకె
పొదిగినకూటమైనా పోదిసేయదుగా ॥ ఔఁగా ॥ 81

వరాళి

చాలుఁజాలుననవే జాణతనాలు
కోలుముందాయఁ బనులు కొనరింకానేఁటికే ॥ పల్లవి ॥

చిగురుఁజేఁతలు గొన్ని చేఁగలచేఁతలు గొన్ని
నగుతా రెండూ నాతో నడపనేల
మొగములోఁ గానరాదా మోహము తనకు నాపై
వొగరులపులుసులవొట్టు లింకానేఁటికే ॥ చాలు ॥

వెచ్చినమాటలు గొన్ని వేవవిమాటలు గొన్ని
[1] లి(అ?)చ్చముగా నాతో నాడినేలే
ముచ్చటన్నే కానరాదా ముంచినతననిజము
నచ్చుకొట్టి నాతో నవ్వు లింకానేఁటికే ॥ చాలు ॥

[2] పూఁచినసిగ్గులు గొన్ని పువ్వక సిగ్గులు గొన్ని
యేఁచి నాకాఁగిటిలోన యేల చల్లినే
యీహాయ శ్రీవేంకటేశుఁ డింతసేసి నన్నుఁ గూడె
చూచిచూచి నన్నేల చొక్కులఁబెట్టినే ॥ చాలు ॥ 82

మాళవిగౌళ

కొంత విలుపఁగరాదు కొంచేవు వొక్కమారే
యిఁ(యిం?)తాఁ దీరిన మరి యేమిసేసేవే ॥ పల్లవి ॥

కొప్పు వీడినదాఁకా కుచము లదరుదాఁకా
యిప్పుడే అంత నీవు యేలనవ్వేవే
రెప్పలణఁచినదాఁకా రేవులురేవులుగాను
అప్పటిఁ దప్పక నన్ను అదేల చూచేవే ॥ కొంత ॥

పెదవు లెండినదాఁకా చెదరేయేలుఁగుదాఁకా
మదముదొలఁక నేల మాఁటలాడేవే
నిదుర ముంచినదాఁకా నివ్వెరగందినదాఁకా
సదమదమై యేల సరసమాడేవే ॥ కొంత ॥

నిండాఁ జెమరించుదాఁకా నిట్టూర్పు రేఁగినదాఁకా
అండనే రతులనేల అలయించేవే
పండిన శ్రీవేంకటాద్రిపతి నేనే కూడితిని
పందేమంచ మెక్కేదాఁకా పదరనేమిటికే ॥ కొంత ॥ 83

1. ఈ పాదములో "లి—డి" లకు యతిగాదోలు. 'లిచ్చము' న కర్థము మృగ్యము.
2. ఈ "పూఁచు" లో అరసున్న చింత్యము.

శుద్ధవసంతం

దంటమనసుగలతనకేమే వెను-
వెంట నబలఁ గన వెరచీఁ(చేఁ?)గాక ॥ పల్లవి ॥

మరు గురుఁడట తా మరువిరిశరములు
ధరఁ దను నేఁచవు తనకేమే
విరులే కోయుచు వేయుచు ముడిచేటి-
తరుణులముగనక తడవీఁగాక ॥ దంట ॥

వెడశశిబావట వెన్నెలయెండలు
తడవవు తను నీఁకఁ దనకేమే
జడియుచు మోముల చందురుగెలిచేటి-
పడఁతులముగవక పరచీఁగాక ॥ దంట ॥

యేఁకట వాయుజు నేలెఁగనక తనుఁ
దాఁకదు వాయువు దనకేమే
కాఁకదేర శ్రీవేంకటపతి తా నన్నె౽
వేఁకపుగిరికుచఁగన విసరీఁగాక ॥ దంట ॥ 84

రేకు 1215 కేదారగౌళ

ఎగ్గానో తప్పానో యేమీననఁగఁజాల
అగ్గలపునీచిత్త మానతియ్యవయ్యా ॥ పల్లవి ॥

అంటుదునో అంటవద్దో ఆయము సోఁకెననేవో
వెంట వత్తునో వద్దో వెంగెమనేవో
జఁ(జం?)టై వుందునో వద్దో సారె నమ్మలేవ(న?)నేవో
బంట(టు?)పంతాలీఁకనేల పలుకఁగదయ్యా ॥ ఎగ్గా ॥

ఆడుదునో ఆడవద్దో ఆఱడిసేసెననేవో
వీడెమిత్తునో వద్దో వేసటనేవో
కూడఁజింతింతునో వద్దో గుట్టు నేఁ గనేననేవో
యీడనే నీగుణ మింతా నెఱిఁగించవయ్యా ॥ ఎగ్గా ॥

పక్కకు వత్తునో వద్దో బాసదప్పించెననేవో
మొక్కుదునో వద్దో నీవే ముంచేవ(వ?)నేవో
పక్కన శ్రీవేంకటేశ పైపైనే కూడితివి
అక్కున నుండాన బుద్ధు లానతియ్యవయ్యా ॥ ఎగ్గా ॥ 85

వరాళి

సిద్ధరించఁ బొద్దులేదు నిన్నుఁ దలఁచనేపట్టె
సుద్దులనీగుణములనోద్యాలవల్లను ॥ పల్లవి ॥

చిత్తము చంచలమంది చిందువందుగానేపట్టె
బత్తి నీమీఁదఁజేసినఫలమునను
యెత్తినశిరసుతో నీకెదురుచూడనే పట్టె
హత్తిననీవు వచ్చేవనేయాసలాసలను ॥ సిద్ధి ॥

వొడలెల్లఁ జెమరించి వుస్సురననే పట్టె
యెడమాట లాడించేఇందువంక నే
ఆడియుఁగన్నీటితో జాలిఁబడనేపట్టె
తడతాఁకుఁగోరికలతమకానను ॥ సిద్ధి ॥

మిక్కిలిపరవశాన మేను మఱవఁగఁబట్టె
పిక్కటిల్లునీకాఁగిటివిగువునను
గక్కన శ్రీవేంకటేశ చెక్కులు మూయనేపట్టె
యిక్కువల నీవు సేసేయీచేఁతవల్లను ॥ సిద్ధి ॥ 86

శంకరాభరణం

రమణుఁడట రమణినట రతులు నే నెలిగేనా
తమి నేఁ జూచితిఁగాక దగ్గరఁదగవా ॥పల్లవి॥

వెగటుగాఁ బిలిచీని వేగిరించేలే తన-
పగటు చూచితిఁగాక పలుకఁదగవా
మిగుల ననుఁ బైకొనీ మీఁదమీఁద నేఁడు తన-
బిగువు చూచితిఁగాక పెనఁగఁదగవా ॥రమ॥

చెనకుచును సరసములే చిమ్మీని సారెఁ దన-
ననుపు చూచితిఁగాక నవ్వఁదగవా
అనువుగా నా కిచ్చలాడీ నిదేల తన-
చనవు చూచితిఁగాక సతముగాఁ దగవా ॥రమ॥

గొణఁగుచును సన్న సేసి కొసరి మొక్కీని తన-
గుణము చూచితిఁగాక కూడఁదగవా
అణఁగ కిటు శ్రీవేంకటాధిపుఁడు గూడె నను
గణనకెక్కితిఁగాక కరఁగంగఁదగవా ॥రమ॥ 87

శ్రీరాగం

చాలదా దంపతులకు జన్మసాఫల్య మిది
యీలాగు నీనేరుపులే యెందూఁ దలఁతురా ॥పల్లవి॥

పరవుపైఁ బవళించి పచ్చిగానే నిన్నుఁ గూడి
సరుస మోములు చూచి సారెకు నవ్వి
సరుగఁ గెమ్మోవితీపు చవిచూచిచూచి అందు
గురుతులు నేసినఇక్కువలే తలఁతురా ॥చాల॥

పొంచి తూఁగుమంచముపై పొలఁతి చెమలపాటు
చుంచుల నందుకొనుచుఁ జొక్కఁజొక్కి
అంచెఁ బచ్చిమాటలాడి అంతలోనే కళలంటి
కొంచక చొక్కించినదె కోరి తలఁతురా ॥ చాల ॥

సింగారపుఁదోఁటలోన శ్రీవేంకటేశ నీవు
చెంగటనే నన్నుఁ గూడి చెక్కునొక్కి
పొంగేటిరతులలోన బుసకొట్టిబుసకొట్టి
అంగములే చెమరించేఆప లీదఁ దలఁతురా ॥ చాల ॥ 88

పాడి

[1]సుదతులు లేరే శోభనము సేయ
పొదలి మరుగురుఁడు పొడమెను వాఁడె ॥ పల్లవి ॥

శ్రావణబహుళాష్టమి యిదివో
ఆవలఁ జంద్రోదయం బదివో
యీవేళ వదురే యిప్పుడే రోహిణి
దేవకి కొడుకుఁ గనె దేవుఁడు వీఁడె ॥ సుద ॥

సరి వసుదేవునిసంతోష మదివో
మరులుగొల్పేహరిమా యదివో
సిరిపెను కాంతులవెలుఁ గదివో
పురుషోత్తముఁడె పుట్టెను వీఁడె ॥ సుద ॥

వాలుగచేతుల నలి విధివో
మేలిమిపొమ్మలమెఱుఁగు లవె
యీలీల శ్రీవేంకటేశ్వరుఁడు మన-
పాల జనించెను బాలుఁడు వీఁడె ॥ సుద ॥ 89

1. ఇది అధ్యాత్మకీర్తనంలో నుండదగినది.

తెలుఁగుఁ గాంబోది

జవ్వనవనములనందరిఁ బెనగొని
దవ్వుగఁ జూడక తగులవయ్యా ॥ పల్లవి ॥

చెక్కుటిచేతనే చింతలచిగురమ్మ
పొక్కుచు నీయెదుట బోయతి
ముక్కుపై వేలనే మోవిపండ్లమ్మ
అక్కరతో నీ వరుగవయ్యా ॥ జవ్వ ॥

కాయపుఁగాఁకలఁ గలగూరమ్మ
పోయినఁ బోకిటు బోయతి
పాయపువెరగుల [1]పచ్చిగొంటు లమ్మ
చేయూరఁగ వెలసేయవయ్యా ॥ జవ్వ ॥

కసరుల నానాగరబులు నమ్మ
పొసఁగ నీకాఁగిట బోయతి
కసుగందవిచనుఁగవ వెలఁగలు నీ-
వసము శ్రీవేంకటేశ్వర కొనవయ్యా ॥ జవ్వ ॥ 90

రేకు 1216 శ్రీరాగం

తనకు నాకుఁ బనులు తారుకాణించక తీర-
దెవరేనివారఁబాట్లు యిఁకనేమి చెప్పేరే ॥ పల్లవి ॥

మనసులోకోపమెల్ల మాటలాడక తీరదు
తనువుపై వమలెల్ల తగఁ గూడక తీరదు
అనుమానించినచోట ఆనవెట్టక తీరదు
యెవరేనితనపుద్దు లిఁకనేమి చెప్పేరే ॥ తన ॥

1. ఉపోలిక, "శోకంతోడిసామ్యమును బొందకయున్న" కళాపూ. ఆ. ౧. పద్యమును తలపించుచున్నది. పెరిగినతర్వాత వెలఁగలు కావోలు.

సరిబేసిపంతాలు ఁగడించక తీరదు
మరుతంత్రములమెంచు మతి చొక్కక తీరదు
సరుగ మోఁచినచోట సాదించక తీరదు
యెరవు లాతనిగుణా లిఁకనేమి చెప్పేరే ॥తన॥

కొసరి దూరేచోట కుస్తరించక తీరదు
పొసఁగినరతివేళ బుజ్జగించక తీరదు
అసుదై శ్రీవేంకటేశుఁ డంత నేసి నన్నుఁ గూడె
యెసగె నాతని చేఁత లిఁకనేమి చెప్పేరే ॥తన॥ 91

ధన్నాసి

[1]గాదిదె గూయకుండఁ గంసుఁ డెఱఁగకుండ
వేడుక వసుదేవునకు విన్నవించరో ॥పల్లవి॥

దేవతలు ఁజయవెట్ట దేవకి గర్భమునందు
యీవేళ నేనుగబిడ్డఁ డిదె జనించె
పూవులవాన గురిసె భూభారమెల్లఁ దీరె
వేవేగ నొజ్జల్ల వేళ చూడరో ॥గాది॥

అద్దమరాతిరికాడ నటు చంద్రోదయముతో
పొద్దికఁ గృష్ణుఁడు పుట్టె నోచెలులాల
సుద్దులెల్లఁ జెప్పఁబొచ్చెఁ జూపె నాల్గుచేతు లవె
పొద్దున నోలన మిట్టె పొలఁతులు నేయరో ॥గాది॥

సంకుఁజక్రములు వట్టి సాదుల నిందరిఁ గావ
తెంకివే శ్రీవేంకటాద్రిదేవుఁడు పుట్టె
కొంకుఁబనులెల్లాఁ దీరె కోరి తొట్టెలఁ బెట్టరే
లంకె బలభద్రుతోడ లాలనలు వెంచరో ॥గాది॥ 92

1. ఈ పాట వాత్సల్యమునకు మేలు. ఇది అధ్యాత్మ కీర్తనలలో నుండదగినది.
2. ఒజ్జలు, కొడవళ్లుబుడలె యూళ్ళిముపై నమాస్తంబులూచనము మరల-మంటలు వింత.

శంకరాభరణం

ఓయమ్మ శ్రీవిభుఁ డోయమ్మ
కాయము నేఁ గరఁగితే కాఁక చల్లీనే ॥ పల్లవి ॥

యెఱఁగమమ్మ నే నెవ్వరుఁటా నావెనక
తెఱవఁ జూచితినంటాఁ దిట్టాడీని
మఱచితినమ్మ నే మాయపు(?)చనసుద్దులు
గుఱిగా నవ్వితినంటాఁ గొంగువట్టీని ॥ ఓయ ॥

తలఁచనమ్మ నేఁడు తా నాకుఁ బొంచినట్టి(బొంచీనంటా?)
కులికి మాటాడితేనే గోర నొక్కీని
తెలియనమ్మ తాఁ దిరిగి యింత సేసేది
తిలదువ్వి ముడిచితే తగులనాడీని ॥ ఓయ ॥

తడవనమ్మ నేను దగ్గరి శ్రీవేంకటేశు-
కెదమిచ్చితే నొద్ద యిట్టె పండీని
తొడరమమ్మ తానే తొడికి కాఁగిటఁ గూడి
బదలి నే నుండితేనే పంతమిచ్చీని ॥ ఓయ ॥ 93

ముఖారి

దయగలవాఁడవు తప్పనిజాణఁడవు
ప్రియములజగడాలు పెంతురా నీవు ॥ పల్లవి ॥

కన్ను గీఁటినవాఁడవు కైకొక నుండనేల
చిన్నఁబోయీఁ జెలి నింత సేతురా నీవు
వెన్నెలరేకులవలె వెదచల్లెఁ జూపు నీపై
చిన్నదాన నేఁచ నింత చెల్లునా నీకు ॥ దయ ॥

కాలఁ జిమ్మినవాఁడవు కడకు రమ్మననేలే
యీలేమ సిగ్గుపడీ నింతకోపునా
రాలేటిపుప్పొడివలె రాలిచీ ముద్దుమాటలు
గోల నింతనేసేది గుణమా నీకు ॥ దయ ॥

చేయివేసినవాఁడవు చిత్తము పరాకేల
యీయింతి వినీ నవ్వీ నిట్టిదా(డా?) నీవు
చాయల శ్రీవేంకటేశ సతి నిట్టె కూడితివి
పాయపుమగువతోడఁ బంతమా నీకు ॥ దయ ॥ 94

సాళంగనాట

ఆలనట మగఁడట అవుఁగాము లిందునేం
తాలిమితో నే నుండే తరియైనదాఁకను ॥ పల్లవి ॥

ఆయలేవే చాయఁజాలు అప్పటిఁ గొసరనేం
చాయల నేఁ దిలిచితే చనుదెంచీనా
వోయమ్మ కలి వోయ నట్టిదిక్కు చూడనేం
సేయసీవే తనచేఁత చెల్లియయ్యందాఁకను ॥ ఆల ॥

పోపోవె తనతోడి(డ?) పురుఁడు పెట్టుకోనేం
దాపులఁ జిల్లరవొందు తా మానీనా
మాపుదాఁకా దాలు దింటా మలిగం ద్లేరనేం
తీపులఁ దాఁ బడనీవే తెలిసినందాఁకను ॥ ఆల ॥

చాలులేవే తనతోడ సారెసారె వాదులేల
వోలిఁ దారుకాణించితే నొరఁబడీనా
గాలిగలప్పుడే తూర్పుగాక శ్రీవేంకటపతి
యేలి నన్నుఁ గూడె నే నిరవైనదాఁకను ॥ ఆల ॥ 95

మంగళకౌశిక

¹ఆడరో పాడరో అప్స(ప్స?)రోగణము
వీడెము లిందరో విభవము నేఁడు ॥ పల్లవి ॥

కమలారమణువికల్యాణమునకు
తమినదె గరుడధ్వజ మెసఁగె
తెమలుచు మ్రోసెను దివ్యదుందుభులు
గమనించరో దివిఁగలదేవతలు ॥ ఆడ ॥

వెలయఁగ లక్ష్మీవిభునిపెండ్లికివి
బలసి అంకురార్పణ మదివో
కలగొన నిచ్చేరు గంధాక్షత లవె
చెలఁగి కైకొనరో శ్రీవైష్ణవులు ॥ ఆడ ॥

అదె శ్రీవేంకటపతికి శ్రీసతికి
అదరినతలఁబా లందెనిదె
నడచీఁ బరుషలు నానాముఖముల
ముడుపులు చదువరో ముయిగా నరులు ॥ ఆడ ॥ 98

రేకు 1217 ముఖారి

కందుగుందు నందరికిఁ గలిగినదే
అందులకే యలిగితే నంతలో నేమాయనే ॥ పల్లవి ॥

నెలఁత నీమొగము వెన్నెలగాయఁ బొరుగున
అలరుఁదురుము చీఁకటదె తల్లివి
వలచినరమణుఁడు వడి నీతో నొకమాఁటు
అలిగి మాటాడకున్న నందు కేమాయనే ॥ కందు ॥

1. ఇది అధ్యాత్మ కీర్తనలలో నుండదగినది.

మిక్కిలి నీమనసిది మెత్తనై తేఁ బొరుపన
గక్కనఁ జనుఁగొండలు గట్లాయను
చక్కనినీరమణుఁడు సరుస నిన్నొకమాటు
ఇక్కువ గోర నంటితే నిందు కేమాయనే ॥ కందు ॥

నడపుల నేనుగలు నటింపఁ బొరుగున
నడుమ సింహము నీకు నటించీ నదె
అదరి శ్రీవేంకటేశుఁ డటు గాదు నీవుఁ దాను
కొడిఁ జంద్రుఁడుఁగల్వలై కూడినమోమాయనే ॥ కందు ॥ 97

## భైరవి

[1] కొంగువట్ట కంత నీవు గొల్లబోయిఁడా
కుంగక నీకు మొక్కెము గొల్లబోయిఁడా ॥ పల్లవి ॥

పొలసుమాటలగొల్లబోయిఁడా నీ-
కొలము దాఁచకువోయి గొల్లబోయిఁడా
పొలము మేపకు గొల్లబోయిఁడా
కొలువుకంబము చాటుగొల్లబోయిఁడా ॥ కొంగు ॥

పొదవాటికాళ(ళ్ల?)గొల్లబోయిఁడా
గొదవలు మానవోయి గొల్లబోయిఁడా
పొదలమెకముగొల్లబోయిఁడా
గొదగెత్తియాలఁగాచేగొల్లబోయిఁడా ॥ కొంగు ॥

బుద్ధులగొల(లు?)వుగొల్లబోయిఁడా
కొద్దిలేనిదాఁటులగొల్లబోయిఁడా
మద్దులశ్రీవేంకటాద్రి మందబోయిఁడా । నీకు
గుద్దే బాదాలు నే గొల్లబోయిఁడా ॥ కొంగు ॥ 98

1. ఇందు దశావతారసమన్వయము గలదు. ఈపాటలో మూఁడవచరణము మూఁడవపాదమునందుతప్ప కవవర్గలతోనే యతినిర్వాహము జరిగినది.

## గుండక్రియ

ఇది దా నెఱఁగఁడా ఇంపులనారమణుఁడు
హృదయమే యెఱుఁగును యెంచిచెప్పేదేమే ॥ పల్లవి ॥

[1] దవ్వు విచారింతురా తమ్మివలసినవారు
యెవ్వల నుండినాఁ గూడనెంతురుగాక
దవ్వుల సూర్యునికిఁ దరచేఁ దామరలను
యెవ్వరైనాఁ బొందుసేసి యెనయించిరా ॥ ఇది ॥

[2] వెనకముందెంతురా వెక్కసపుపొందువారు
యెనలేనిసాహసము లెంతురుగాక
వినువీథిఁ జంద్రుఁడుండ వెసఁ జంద్రకాంతము-
లెనసి కరఁగుమని యెవ్వరైనాఁ జెప్పిరా ॥ ఇది ॥

వొకరి నడుగుదురా వుల్లములు గలసితే
వొకటై రతులఁ గూడివుండురుగాక
ప్రకటించి శ్రీవేంకటపతి దానె నన్నుఁ గూడె
సకలము లోలోనె సంతమౌటగాక ॥ ఇది ॥ 99

## కాంబోది

ఎగ్గో తప్పోకాని యివివో మాచేఁతలు
అగ్గపురమణుఁడ నే మంతేసి యెఱఁగము ॥ పల్లవి ॥

నీవు నన్ను మన్నించఁగా నిన్నుఁ గొసరితిఁగాక
వేవేగఁ బిలిచేదంటే వేసరించేనా
తావివసంతము రాఁగాఁ గోవిల గూసెఁగాక
వావాత నారునెలలు వాయెత్తెనా ॥ ఎగ్గ ॥

1, 2 చరణములలో వరుసగా, "వికసతి హి పతంగస్యోదయే పుండరీకం ద్రవతి చ హిమరశ్మావుద్గతే చంద్రకాంతః" అనేభవభూతి గుర్తుకు వస్తాడు.

కన్నుల నీవు చూడఁగఁ గాఁకలఁ గోరితిఁగాక
యెన్నిక నీ వెందోవుఁటే నింత వేఁచేనా
వెన్నెలకుఁ జకోరము వేడుకపడెఁగాక
వన్నెల యెండగాయఁగ వచ్చి తలయెత్తీనా ॥ఎగ్గో॥

ఆయము నీ వంటఁగాను జట్టై నేఁ గూడితిఁగాక
బాయిట నల్లంతి నుంటే పైకొనేనా
వేయైన శ్రీవేంకటేశ విరులకుఁ దుమ్మెదలు
మోయుఁగాక చిగురులమోఁకలకు మోసునా ॥ఎగ్గో॥ 100

ఆహిరి

చెలులాల వావిసుద్ది చెప్పకురే నాతోడ
పలుకులవెంగమేల పగ మేలుగాక ॥పల్లవి॥

మనసురానిచోటికి మంతనాలుఁ గొన్నా
మెనకులవాదులైన మేలుగాక
చనవులేనిచోటికి సరసాలు గొన్నా
మునుకొన్న అవ్వలిమోములు మేలుగాక ॥చెలు॥

గుఱుతుమఱచినచో కూటువమొక్కులు గొన్నా
మెఱయనితెరమాటే మేలుగాక
జఱయుచుండేటిచోట చనవులుచూపేవీఁ గొన్నా
కుఱకుఱబీరములగుట్టు మేలుగాక ॥చెలు॥

చిత్తఁకేలిచోటను సిగ్గులునుఁ గొన్నా
యెత్తిన దేహ మొప్పించు టెక్కువగాక
హత్తినశ్రీవేంకటేశుఁ డాదరించి నన్నుఁ గూడె
కొత్తగా వన్నియు నియ్యకొంట మేలుగాక ॥చెలు॥ 101

శుద్ధవసంతం

తానట నేనట తడవేలే
పూనికె చెల్లెను బుద్ధు లిఁకేలే ॥పల్లవి॥

నలుగడ నాతో నవ్వెడివాఁడట
మలసి చెక్కుచెయిమఱఁగేలే
చిలుకులగోళ్లఁ జెనకేటివాఁడట
వెలుపలిలోపలివెలితేలే ॥తాన॥

సూటిగ నాదెస చూచినవాఁడట
చీటికిమాటికి సిగ్గేలే
పీటికిఁ దా నిటు విచ్చేసినాఁడట
నీటున వాకిట నిలువఁగనేలే ॥తాన॥

గుట్టున సమరతిఁ గూడినవాఁడట
పట్టి వూర్పు లణఁపఁగనేలే
యిట్టె శ్రీవేంకటేశుఁడు నాపయిఁ
బెట్టినబాసట పెనఁగఁగనేలే ॥తాన॥ 102

రేకు 1218 కాంబోది

వెలిఁదోఁచే దొకటి వేసము నీలో నొకటి
చలివాయ రమణునిచనవు చేకొనవే ॥పల్లవి॥

గక్కన నవ్వేవుగాని కన్నులకెంపులు వోవు
ఇక్కడ నలుక దీరు పెట్టు నమ్మేది
నిక్కముమాటలాడేవు నిట్టూర్పు లణఁగవు
చక్కనిపతికి నీకు సంతస మెట్లాయనే ॥వెలిఁ॥

పొంచి పీడెమిచ్చేవు బొమ్మముళ్లు నున్న వవె
యెంచఁగ మీమచ్చరము లెట్టు దీరెనే
మంచమెక్కి వుందావవు మానవు నివ్వెరగులు
వంచించ కిద్దరిలోన వాదు లెట్టు దీరెనే ॥ వెలిఁ ॥

కాఁగిట నించే వతనిఁ గాఁకలు మేన నున్నవి
ఆఁగినచేఁత లింకా నవి యేఁటివే
చేఁగదేరఁ గూడితివి శ్రీవేంకటేశు నిట్టె
నాఁగువారె మీగుణాలు నమ్మనెట్టువచ్చునే ॥ వెలిఁ ॥ 103

బౌళి

తననేరుచుబుద్ధి తానే యెఱుఁగుఁగాక
అవి యవిపించుకొను టంత నాకుఁ జెల్లునా ॥ పల్లవి ॥

కప్పురపునోటిమాటే కడువిఁ(నిం?)పైవుండుఁగాక
చప్పనిమానోరిమాట చవులయ్యీనా
యెప్పటిమోహపుకాంత యేమనినా విసుఁగాక
అప్పసమై వున్నదాన నంత నాకుఁ జెల్లునా ॥ తన ॥

వుంగరపువేలిసన్న లోడఁబాటై వుండుఁగాక
సంగడి మాచేసన్న సంగతియౌనా
చెంగట నాకె యేపచ్చిసేసినా నమరుఁగాక
అంగము నే గోర నంట నంత నాకుఁ జెల్లునా ॥ తన ॥

కాటుకవెట్టినకంట కన్నులార్పఁజెల్లుఁగాక
తేటతెల్లవి మాచూపు తేకువయ్యీనా
యేఁటికవి శ్రీవేంకటేశుఁడు గూడెఁగాక
ఆఁటదానఁ దన్ను దూర నంత నాకుఁ జెల్లునా ॥ తన ॥ 104

భైరవి

ముందర నేఁటిదో ముగుదను నేనిదె
విందువంటిపతి విడువఁగఁగలనా ॥ పల్లవి ॥

తలఁపులోనినాతమకఁ(కo?) బెంచిన
వాలికిఁ గన్నీ రొకటొకటి
వెలసిననాపై విరహము చూచిన
వులుకునఁ బులకలు నుదిరీ నిదివో ॥ ముంద ॥

పాయపుమదములపరవశము చెప్పిన
తోయపుచిట్టూర్పు తొట్టీవి
నాయపురమణునినమ్మిక దలఁచిన
రాయడిఁజెమటలు రాలీ నిదివో ॥ ముంద ॥

నెమ్మిఁ బాన్పుపై నేఁ జెయిచాఁచిన
తమ్మిగోరు పతిఁ దాఁకీవి
యిమ్ముల శ్రీవేంకటేశుఁ డితఁడే నన్ను
సమ్మతిఁ గూడఁగ సంతస మిదివో ॥ ముంద ॥ 105

బౌళి

వత్తలూరికేశవా వన్నె లీదఁ జేసేవా
బత్తిగలవాఁడవౌదు పట్టకువయ్యా ॥ పల్లవి ॥

పిల్లఁగోవి వింటిమి బిరుదులు గంటిమి
చల్లలమ్మఁ బోవలెఁ జాలునయ్యా
చెల్లు నీకుఁ జేఁతలు చెక్కులెల్ల రోఁతలు
పల్లదాలు యిఁక నేల వదవయ్యా ॥ వత్త ॥

విందలు వేసితివి నేరమీఁ జేసితివి
మందకుమఁ బోపలె మానవయ్యా
చిందె మోపిఁ దేనెలు పిగ్గులాయ పేమలు
ముందరి కట్టైకావి మొక్కుకువయ్యా ॥పల్ల॥

చీర పివేఁ జిక్కెను చిత్తమెల్లాఁ దొక్కెను
పియుఁగొల సాదవలె నిలవయ్యా
యీరీతి శ్రీవేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
తేరీ పమలేమిగల్లా తెంకికి రావయ్యా ॥పల్ల॥ 106

ముఖారి

అందుకేమే యెదమాటలాడితేనే దోసమా
అంది నేమ మొక్కినందు కటు చూడఁదగదా ॥పల్లవి॥

చేరి తనపంతమే చెల్లితేఁ జాలుఁగాక
నారుకొన వెనకనే నవ్వఁదగవా
నేరమి వాడేకాక నెట్టనఁ దా నేమిసేసు
ఆరీతి నే వలవఁ దా నంతసేయఁదగవా ॥అందు॥

నటనల యెమ్మెలఁ దా నడచితేఁ జాలుఁగాక
చిటుకన గోర నేఁ జిమ్మఁదగవా
నటకాఁడు దనకేమి సొదుగోల నేనేకాక
తటుకన నే రాఁగాఁ దలవంచఁ దగదా ॥అందు॥

మిక్కిలి రతులఁ దానే మీఁదైతేఁ జాలుఁగాక
చొక్కించి తనమోము చూడఁదగనా
చక్కని శ్రీవేంకటేశ్వరుఁడే తా నన్నుఁ గూడె
తక్కక యిన్నిటికి నేఁ దన్ను మెచ్చఁదగదా ॥అందు॥107

భైరవి

సిగ్గరిపెండ్లికొడుక చెలువరాయ । నన్ను
వెగ్గళించ కిఁక నీవు వెసఁ జెలువరాయ ॥పల్లవి॥

చెరువుకో నీతురుము చెలువరాయ । నీవు
శిరసు వంచకు మంత చెలువరాయ
సిరితో నీడులవేఁగే చెలువరాయ । నీ-
వెరవిడివారము చెలువరాయ ॥సిగ్గ॥

చెక్కులేల చెమరించెఁ జెలువరాయ । అట్టె
చిక్కవిటొంటు టొంకేవు చెలువరాయ
చిక్కవడె నీవెరులు చెలువరాయ । నన్నుఁ
జిక్కించేవు మాఁటలనే చెలువరాయ ॥సిగ్గ॥

చెప్పరానితమకపుచెలువరాయ । నన్నుఁ
జిప్పిలఁ గూడితివిగా చెలువరాయ
యిప్పుడే శ్రీవేంకటేశ యేకతము తతపలోఁ
జెప్పితిఁగా అలనాఁడే చెలువరాయ ॥సిగ్గ॥ 108

రేకు 1219 ముఖారి

[1]ఎందుకైనాఁ జెప్పేవటే యెరికెత నీవు నాకు
యెందుకైనా వోపుదువు యెఱుఁగుదుఁ బదరా ॥పల్లవి॥

వానకుఁ జెప్పేవటే వన్నెయెరికెత నీవు
అనె నీమైఁ జెమటవా నదె కదరా
పూవి వంటకుఁ జెప్పేవా టొంటుయెరికెత నీవు
చేవిపంట రామలుగాఁ జేసేవురా మోవిని ॥ఎందు॥

1. ఇది వాకోవాక్యము.

మేలుకుఁ జెప్పేవటే మింతయెఁ కెత నీవు
మేలు సేసితివిరా నమీఁదనె నీవు
యేలుభూమికిఁ జెప్పేవా ఇంకా యెరికెత నీవు
యేలుకొంటి భూమి సిరి సిట తొల్లేకదరా ॥ ఎందు ॥

వచ్చేమీఁదిపని చెప్పేవా యెరికెత నీవు
వచ్చేది నాకాఁగిలేరా వంతుల నీకు
నిచ్చలు నిట్టె చెప్పవే నీటుయెరికెత నాకు
నిచ్చలు శ్రీవేంకటేశ నిన్ను నేఁ గూడితిరా ॥ ఎందు ॥ 109

పాడి

చెప్పనీవే సుద్దులు చేరి చెక్కు నే నొక్కితే
వుప్పుగప్పురమువలె ఒప్పనగావలెను ॥ పల్లవి ॥

మాననీవే తా నన్ను ; మానినా నల్లంతనుండి
సానఁబట్టేచూపులై నాఁ జల్లకుండేనా
నావనీవే వలపులు; నాకుఁ దనకుఁ గోమటి-
మేనరికమైనట్టు మెచ్చుగావలెను ॥ చెప్ప ॥

వుండనీవే ఆడనీడ ; వుండినా నే నిక్కిచూచి
నిండువెన్నెలనవ్వులు నించకుండేనా
పండనీవే కోరికలు పంతాలు తనకు నాకు ;
దండ నేళ్లవెంట చాళ్లై తగులఁగవలెను ॥ చెప్ప ॥

చేయనీవే సన్నలు చేర [1] నేనేఁ గాఁగిలించి
బాయిటనే తన్నుఁ గొంగుపట్టకుండేనా
యీయెడ శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
కాయలే పండ్లయినట్టు కతలు గావలెను ॥ చెప్ప ॥ 110

1. 'నేనేఁ' పక్కన అరమున్న ప్రామాదికము.

సామంతం

మాఁటలనే చలివాప మనకేలే
వాఁటమయ్యీఁ జేఁతలెల్ల వద్దు మనకేలే ॥ పల్లవి ॥

నిందఁబడ్డవాఁడుగాన నిన్నుఁ జూచి మొక్కఁగాను
మందలించి రట్టుసేయ మనకేలే
ఇందునందు నుండెఁగాన యిచ్చకము సేయఁగాను
అందరిలో నణఁకించ నంత మనకేలే ॥ మాఁట ॥

నేరమి గలిగెఁగాన నీయింటికే రాఁగా వే-
మారు వెంగెములాడ మనకేలే
జీరలు మైనిండెఁగాన చెరఁగువఁ గప్పుకోఁగా
తోరముగా నవ్వు నవ్వి దూరమనకేలే ॥ మాఁట ॥

గక్కన సిగ్గువడ్డాఁడుగాన తలవంచితేను
మక్కువఁ బై కొనకుండ మనకేలే
వొక్కటై శ్రీవేంకటేశుఁ డొడఁబడ నిన్నుఁ గూడె
యెక్కడిసుద్దులు నీఁక నెంచ మనకేలే ॥ మాఁట ॥ 111

సాళంగనాట

ఎక్కువతక్కువలేవో యెఱఁగ మిద్దరిలోన
వొక్కటై నీవురముపై వున్న దిదె చెలియ ॥ పల్లవి ॥

ఆకడ జలధి దచ్చి యమృత మిచ్చితి నీవు
ఆకెకైతే మోవిఁ జిందీ నమృతము
పైకపుఁబసిఁడిచీర సరిఁగట్టితివి నీవు
మేకొని యీకెకైతే మేనెల్లఁ బసిఁడే ॥ ఎక్కు ॥

నిగిడి కౌస్తుభపుమాణికము గట్టితి నీవు
మగువకైతే నోరెల్లా మాణికములే
బెగడి యాకసమెల్లాఁ బెద్దనేసి కొలచితి
బిగిసేయీచెలికైతేఁ బిడికెఁడు నడుమే ॥ ఎక్కు ॥

పలుమారు జలధిలోఁ బవళించితివి నీవు
కలికి గుణములోనే ఘనజలధి
యెలమి శ్రీవేంకటేశ ఇప్పుడు గూడితిగాని
జలజాక్షియైతే నిన్ను సన్నలనే కలసె ॥ ఎక్కు ॥ 112

శుద్ధవసంతం

బలుపుకొలఁదియే పో పంతమెల్లాను
వెలఁదారుకాణలతో పిన్నవించఁగలనా ॥ పల్లవి ॥

చెక్కు నొక్కితివిగాని చేతిగోరు నాఁదితేను
ఇక్కడ నొఁగాదనేవారెవ్వరు నిన్ను
ముక్కుమీఁదివేలితోడ మురిగేటిదానఁగాక
పెక్కుమాటలాడి నీతోఁ బెనఁగఁగఁగలనా ॥ బలు ॥

మంచిమాటాడితిగాని మానముపైఁ దిట్టితేను
యెంచి తగవుచెప్పేవారెవ్వరు నీకు
వంచినశిరసుతోడ వగచేటిదానఁగాక
పంచల నీగుట్టులెల్లఁ బచ్చిసేయఁగలనా ॥ బలు ॥

కాలుదొక్కితివిగాని కడచేఁత నేసితేను
పోలదని యెవ్వరైనా బుద్ధిచెప్పేరా
మేలిమిశ్రీవేంకటేశ మెచ్చఁగూడఁగలఁగాక
వేళవేళఁ గూడఁగానే వేగిరించఁగలనా ॥ బలు ॥ 113

నాదరావ(మ?)క్రియ

కన్నదే విన్నదే కందువసుమ్మీ
వున్నతి నీసతిసుమ్మీ వాడఁబా టిద్దరికి ॥ పల్లవి ॥

యేకడ నీవుందినాను యెంతపనిగలిగినా
ఆకెమాటే నామాట అట్టే రమ్మీ
పోకలెన్నైనాఁ గలవు పొందు లెన్నైనాఁ గలవు
సాకిరి యీచెలిసుమ్మీ సరుస నిద్దరికి ॥ కన్న ॥

అలుకెంత గలిగినా అడ్డములే యాడినా
చెలిమొక్కే నామొక్కు చేకొనుమీ
తలఁపెట్టయినాఁగాని తగులెంతయినాఁగాని
తొలుత యీపెసుమ్మీ దూతిక యిద్దరికి ॥ కన్న ॥

యెంతదవ్వువోయినా యేమని పొడచూపినా
యింతిసన్నే నాసన్న యెఱుఁగుకొమ్మీ
యింతేల శ్రీవేంకటేశ యిందాఁకాఁ గూడితివి
సంతతము [1]నీకెసుమ్మీ సాదన మిద్దరికి ॥ కన్న ॥ 114

రేకు 1220 కాంబోది

మానవే మానవే నీమంకుఁదనము
మానరానివిభునితో మరి చలమేఁటికే ॥ పల్లవి ॥

నెలవుల లేఁతనవ్వు చిందఁగానే మాటలాడే—
చెలువునితో నలుక చెల్లునటవే
తెలివివెన్నెలలోనితేటలుగా నిన్నుఁ జూచి
వలచినపతితోడ వట్టిమోనమేఁటికే ॥ మాన ॥

---

1: సంతతమును+ఈకె.

కన్నులమొక్కులతోఁ గట్టెదుర నిలుచుండే-
పన్నినజాణనితోఁ బంత మేఁటికే
సన్నలనే వినయము చల్లేటిరమణునితో
కిన్నెరమీఁటులలో సికేరదములేఁటికే ॥ మాన ॥

చేరి కాఁగిలించుకొనే శ్రీవేంకటేశుతోడ
అరయు లేఁతసిగ్గు లంతయేఁటికే
గారవాన నిన్నుఁగూడి ఘనుఁడైనయతనితో
బీరమాడి పచ్చిసేసి పెనఁగఁగనేఁటికే ॥ మాన ॥ 115

దేసాళం

[1] ఇంతివుపచారపూజ యిందె కలిగె నీకు
వంతులఁ జేకొని నీవు వరమియ్యవయ్యా ॥ పల్లవి ॥

అంగన నిన్నుఁ జూచుటే ఆవాహనము, ఆకెకు
అంగవించి నీవు మతి హత్తినదే ఆసనము,
సంగతి నీపై చింతే సదా ధ్యానము సుమ్మీ,
అంగపుఁజెక్కుచెమట అర్ఘ్యపాద్యాదులు ॥ ఇంతి ॥

సరుసఁ గన్నీళ్లే ఆచమనము జలకము,
అరవిరి పయ్యెదయు అంగపత్రము,
విరతి మైకమ్మఁదావి నీకునిచ్చినగంధాలు,
పరగినపులకలే పలుపూజలు ॥ ఇంతి ॥

దొమ్మివూర్పు విరహాగ్ని ధూపము దీపము నాయ,
సొమ్ములే మైమెఱుఁగులు, సోలి వీఁగేవే దండాలు,
నమ్మిక శ్రీవేంకటేశ నైవేద్యమాయ మోవి,
కమ్మరఁ గాఁగిటినవ్వే కప్పురపువిడేలు ॥ ఇంతి ॥ 116

1. పచ్చిశృంగారమే పరమాత్మపూజగా మారినది.

## ముఖారి

[1] చూడవే నాదిక్కు సుదతి నీవు ఇంకఁ
జూడఁబోతే నన్నియును సోద్యాలేవో ॥ పల్లవి ॥

పలుకవే నాతోడఁ బడఁతి నేఁడు
పలికితే నిందరిలోఁ బలులేదువో
తలఁచవే తొంటిపొద్దులగు లింతెనా । నేఁ
దలఁచితేఁ బనులెల్లాఁ దారుకాణెపో ॥ చూడ ॥

అందుకోవే ఏదెమైనా సతివా । యిట్టె
అందుకొంటెఁ దాఁకుఁబో నీయాయములెల్ల
ముందు నవ్వవే యింక మెచ్చుటదీర
ముందు నే నవ్వితేఁగన మోవి గంటిపడుఁబో ॥ చూడ ॥

మఱవవే కాఁగిటిలో మాటలు చెలి । అంత
మఱచితే కాఁకలెల్ల మక్కళించుఁబో
యెఱఁగవే శ్రీవేంకటేశుఁడ నేను । నాకో —
నెఱఁగికాదా నిన్ను నేకమై కూడితిని ॥ చూడ ॥ 117

## సామంతం

ఎదుటనే వున్నఁదాన యెంతదడవే
అదనుచూచే నింతే అందుకెంతదడవే ॥ పల్లవి ॥

జోకతో నాకట రెంటఁ జూచి వోర్చేఁగాక వాని-
కీ(నీ!)కడిమోము సేసుకో నెంతదడవే
సాకిరివెట్టినదాఁకా చవిసేసుకొంటఁగాక
మైకొని తెగనాడేది మరి యెంతదడవే ॥ ఎదు ॥

1. ఇది వాకోవాక్యము.

మిమ్మెల్ల మెచ్చుదాఁకా మీరఁగాక తనమీఁద
ఇమ్ముల నేరాలువేయ నెంతదడవే
నమ్మికలిచ్చినతననాటకాలు చూచేఁగాక
చిమ్ముల చేఁతకుఁ జేఁత సేయ నెంతదడవే ॥ఎదు॥

మగవాఁడు, తనమీఁదిమచ్చెములు చూచేఁగాక
యెగసక్కెలకు నవ్వ నెంతదడవే
తగుశ్రీవేంకటపతి తా నన్నుఁ గూడఁగఁగాక
నిగిడి నేఁ గాఁగిటిలో నించ నెంతదడవే ॥ఎదు॥ 118

బౌళి

ప్రియమెట్టైనా నుండనీ పెంపగునారమణుని
క్రియ నాచేఁ దగిలెను గెలిచితిఁ జింత ॥పల్లవి॥

పాయమెట్టైనాఁగానీ పంత మెట్టైనాఁగానీ
కాయమిచ్చితిఁ దనకుఁ గలదా చింత
ఛాయలకే నడవనీ సన్నలకే తిరుగనీ
చేయి దనపయినే వేసితి నేల చింత ॥ప్రియ॥

మనసెంద్రైనాఁ బెట్టనీ మాఁట లెంతేశాడనీ
వునికై వొద్దనుండాన నున్నదా చింత
పనులెట్టయినాఁ గానీ భావమేదయినాఁగానీ
చెనకితిఁగాన గోరసేయ నేల చింత ॥ప్రియ॥

చూపు లేదఁ బారనీ సొలపెంత మీరనీ
పైపైఁ గాఁగిలించితిఁ బానెఁగా చింత
యేపున శ్రీవేంకటేశుఁ డెన్నికెగా నన్నుఁ గూడె
తీపుమోవి నాకుఁ జిక్కెఁ దేరె నెల్లచింత ॥ప్రియ॥ 119

నాదరామక్రియ

ఇదియే చాలును నేమి ననకురే
కదిసినప్రాణము కామిని నాకు ॥ పల్లవి॥

మాఁటలలోపలిమర్మము వేరే
గాఁటపుసతి పలుకఁగనీరే
తేటలకన్నుల దిష్టులు వేరే
సూటిగ నెట్టయినఁ జూడఁగనీరే ॥ ఇది ॥

అంగములోపలిఅడుము వేరే
అంగన చేయివేయఁగనీరే
రంగులసరసపురచనలు వేరే
ఱంగిలినవ్వులు చల్లఁగనీరే ॥ ఇది ॥

సన్నలలోపలిచనవులు వేరే
చన్నుల నొరయుచుఁ జననీరే
యిన్నిట శ్రీవేంకటేశుఁడ యీసతి
వున్నది వురమున నుంచఁగనీరే ॥ ఇది ॥ 120

రేకు 1221 సాళంగం

కామినులాల మీకన్నులఁ బట్టఁడా బాలు-
దేమమ్మా నవ్వేరు వీఁ దేమాయనమ్మా ॥ పల్లవి ॥

చూడఁగలవాఁడు [1] చేతఁ జూపఁగలవాఁడు వీఁడు
యేడ నెవ్వరైనాఁ గంటే నెత్తుకోఁదగువాఁడు
జాడతో రూపురేఖా సాదింపరానివాఁడు
యీడనే మాపసిబాలుఁ డేమాయనమ్మా ॥ కామి ॥

1. 'వీఁపుఁ' గావచ్చు.

అఱుగఁదగినవాఁడు అన్నిటా [1]నుదారివాఁడు
పుడిబడి [2]వారి సేలనొల్లనివాఁడు
వడిఁ దానే ఇందరిని వలపించనేర్చువాఁడు
యెడసి ముద్దాడమనే రేమాయనమ్మా ॥ కామి ॥

రచనమాటలవాఁడు రచ్చరాళ్లమీఁదివాఁడు
ఇచట శ్రీవేంకటాద్రిపై నిరవైనాఁడు
పచరించ నేఫనులాఁ బదిఁ బదైనవాఁడు
యెచట నాడి వచ్చినా నేమాయనమ్మా [3] ॥ కామి ॥ 121

## బౌళి

నీపాపమా వోరి నిచ్చఁ గాలమహి మిది
ఆపాటితగవెల్ల నంతేసి కోపుదునా ॥ పల్లవి ॥

కోపము వేళమె వచ్చుఁ గోరి నిజమాడితేను
యేపున శాంతము వచ్చు నిచ్చలాడువారిఁ గంటే
వోప నాదిక్కేమి చూచే వొల్లనొల్లఁ బట్టకురా
నీపాటిదొరతనము నేరఁగాక నేను ॥ నీపా ॥

యేతులు వేళమె వచ్చు నింటనున్నవారిఁ గంటే
జాతివినయాలే వచ్చు సారె వాదవారిఁ గంటే
నీతుల నీగుణమిది నేఁడు గొత్తలా నాకు
రీతి గాదు నవ్వకురా రేయిపొద్దు దోసము ॥ నీపా ॥

బీరాలు వేళమె వచ్చు ప్రియపడ్డసతిఁ గంటే । రతిఁ
దారివ మొక్కులే వచ్చు దండైనసతిఁ గంటే
యేరా శ్రీవేంకటేశ ఇది నేనెఱఁగివదే
కూరిమిఁ గూడితి వికఁ గొంకు నాకుఁ జెల్లదు ॥ నీపా ॥ 122

---

1. ఉదారుఁడు అనుటకు "ఉదారివాఁడు" అనుట వింత 2. వారిన్+ఏలన్
3. ఈ పాటలో దూరార్థముగ దశావతారసమన్వయము గలదు.

ఆహిరి

[1]కానీలేవే అట్టె కానీలేవే అట్టె కానీలేవె
పోనీ చూత మింకఁ దనపొందు వెరచనేల ॥పల్లవి॥

చలమా తనతో నాకు సరవినడపినాఁ గాదనను
వలచి తాఁ జైకొనివచ్చినా వాదులడువనేలా నాకు ॥కానీ॥

పగలా తనకు నాకు బాసచేసినాఁ దగదనను
తగిలి తా రమ్మనునెడ నేఁ దామసించనేలా నాకు ॥కానీ॥

బడి నే శ్రీవేంకటగిరిపైఁ బంతమిచ్చే నిఁక నేమనను
కడపరాయఁడు నను నేలెను కడమ లెంచనేలా నాకు ॥కానీ॥ 123

కాంబోది

ఏమిచేసినాఁ జేసె నేలదూరేరే యతని
ఆముకొన వలచితి నాతఁ డేమిసేసునే ॥పల్లవి॥

కన్నులఁ బతిఁ జూచితేఁ గాయమెల్లాఁ బులకించె
చన్నుల నొత్తితి నింతే జాజుకొనఁ బులకించె
నన్నుల నవ్వితి నింతే జడిచెమటలు నిండె
అన్నిటా నానేర మింతే నాతఁ డేమిసేసునే ॥ఏమి॥

సుద్దులు నే వింటి నింతే చురుకనె నాయములు
వొద్దికి వచ్చితి నింతే వుల్లమెల్ల మఱపాయ
గద్దించి మాటాడఁబోతేఁ గడు మోవిఁ దేనె చిందె
అద్దో నానేర మింతే ఆతఁ డేమిసేసునే ॥ఏమి॥

కాఁగిలించఁబోతి నింతే కళలెల్లాఁ జిమ్మిరేఁగె
తోఁగి సిగ్గువడఁబోతే తొలఁగెఁ బయ్యదకొంగు
పాఁగిన శ్రీవేంకటాద్రిపతి దానె నన్నుఁ గూడె
అఁగిననారతి ఇంతే నతఁ డేమిసేసునే ॥ఏమి॥ 124

1. ఇది చరణమువలెను రెండేసిపాదములపాట.

భైరవి

ఊరకుండవయ్య చాలు నోయయ్య
నేరుపరి వౌదువయ్య నే వెఱతునయ్యా ॥ పల్లవి ॥

అయ్య నీకు దండమయ్య అంతకు నే నోపనయ్య
పయ్యద ముట్టకువయ్య పచ్చిగా నయ్యా
గయ్యాళి నే నౌదునయ్య కల్లలాడేవా అయ్య
వయ్య మెఱఁగితేఁ జాలు దాపు కేమయ్యా ॥ ఊర ॥

బల్లిదుఁడ వౌదువయ్య పలుమాట లేలయ్య
చెల్లునయ్య నీవు నేనే చేఁతలునయ్యా
అల్లనాఁడె కంటిమయ్య అందరును సాకిరయ్య
మల్లడి నీగుణమయ్యా మంచి దానౌనయ్యా ॥ ఊర ॥

ఆనలింకా నేలయ్య అట్టె తనిసితినయ్య
కానికానిపొత్తేల కానీవయ్య
మేనంటి శ్రీవేంకటేశ మెప్పించి కూడితివయ్య
మోనాన నుండేనయ్య మోవి నా కీవయ్యా ॥ ఊర ॥ 125

ఆహిరి

ఉన్నసుద్దు లేమిచెప్పే నుద్దవుఁ డేఁటికి వచ్చె
మిన్నక వలచినమా మేలు దలఁచీనా ॥ పల్లవి ॥

తల్లితోఁ బుట్టినవానిఁ దగ నేమో సేయువాఁడు
గొల్లెతలమీఁద దయ కోరి సేసీనా
మల్లాడి మేనమఱఁదిమాట కలిగినవాఁడు
చల్లువాని(చల్లవారి?)సరసాలు చవులయ్యీనా ॥ ఉన్న ॥

ఆలితోఁబుట్టినవాని నందము సేసి(చెరచి?)నవాఁకు
జోలి క వాని కేఁటిచుట్టరిక మే
లేలే కొతుకువియ్యాల లెన్న తగవు నడపె
నాలిగాక వానితోడినవ్వు లేఁటినవ్వులే ॥ ఉన్న ॥

మేనత్తకొడుకులను మిక్కిలి రక్షించినాఁడు
వూని తనసుద్దులెల్లా నూఁకొనరే
కానీలే శ్రీవేంకటేశుఁ గమ్మరఁ గూడితి మిదే
తానేమనీనో ఇంక దగ్గరి యడుగరే ॥ ఉన్న ॥ 126

రేకు 1222 రామక్రియ

కన్నులనే నిన్నుఁ జూడఁగలవార మింతేకాక
[1] వున్నచలమువారమా వూరకే యంకించను ॥ పల్లవి ॥

యెరవులవారమా యేమన్నా నీతోడ
కెరలి చీటికిమాటికి నలుగను
తరవులవారమా దవ్వన నుండి రాకుంటే
[2] కరికరించి పిలిచి కమ్మటి సాదించను ॥ కన్ను ॥

మెచ్చనివారమా నేము మేకులనీచేఁతలెల్ల
అచ్చటనిచ్చట సారె నాడుకోను
మచ్చరపువారమా హో మాటాడమఱచినా
ఇచ్చటనే మారుమోమై యెచ్చుకుందు లెంచను ॥ కన్ను ॥

పనిలేనివారమా పైకొని నీవు గూడఁగ
తనరి శ్రీవేంకటేశ తప్పించుకోను
తనియఁగఁ గూడితివి తగవు నగవు నీదే
పెఁనగేవారమా నీవు పిలువఁగ నిఁకను ॥ కన్ను ॥ 127

1. 'చలమున్నవారమా' అనుట సహజము. 2. 'కరకరి' శబ్దముపై నామధాతువా?

ముఖారి

ఆఁడుజన్మమే మాకు నాఱడాయనో కాక
    పోఁడిమిఁ దా మగవాఁడు భువిఁ బచ్చిసేతురా ‖ పల్లవి ‖

ముంచుకొని మగవారు ముంగిటనే వుండఁగాను
    మంచము చప్పుడుసేసీ మాకు నిదెక్కడికా(?)కే
    యెంచఁ బొరుగు వినఁగ నేడగొడవమ్మ మాకు
    పొంచి పటుకురనఁగఁ బోఁకఁ గొరికిని ‖ ఆఁడు ‖

చక్కఁ బొద్దుగుంక దిదె సతులెల్లనవ్వఁగాను
    పక్కనఁ దలుపు మూసీఁ బనో మరి
    యెక్కువతోఁ బంటిబిడ్డ లిదె చేయి దిగరు తా-
    నక్కరతోఁ గొంగువట్టీ నానే వెస్పాయను ‖ ఆఁడు ‖

యెలమితో నత్తమామ లెదుటనే వుండఁగాను
    చలాలకే మాటలాడీ సంగతెఱఁగఁడే వీఁడు
    అలరి శ్రీవేంకటేశుఁ డంచరి మొరఁగి కూడె
    తలఁగ కింతేసిరట్టు తగునా ఇల్లాలికి ‖ ఆఁడు ‖ 128

మలహరి

నిచ్చనిచ్చఁ జేకొను నివాళి
    యిచ్చఁ [1]పేరెవరమోబులేశ నివాళి ‖ పల్లవి ‖

సొంపుల వాలుకచూపుల నెత్తేరు
    నెలఁతలు నీకిదె నివాళి
    వలయపుకంకణరవంబుల నెత్తేరు
    నిలువుఁబయ్యెదల నివాళి ‖ నిచ్చ ‖

1. పేరెవరము అను ఊరిలోని ఓబులేశుఁడేమో ? పేరెవారమని ఇంటిపేరు గలదు.

గక్కనను సరసపుకప్పురపునవ్వుల
నిక్కుచు నెత్తేరు నీకు నివాళి
వక్కాణించ మాణికపువన్నెగోళ్ల చేతుల
నెక్కొన(నః) నెత్తేరు నీకు నివాళి ॥ నిచ్చ ॥

ముంచినకాఁగిటిలో నీమోహనవేదమంత్రాల
నించివించి యెత్తేరు నివాళి
పెంచపుశ్రీవేంకటాద్రిపై దైవరపోఁటుశేశ
అంచె నిన్నుఁగూడి యెత్తేరదే నివాళి ॥ నిచ్చ ॥ 129

శంకరాభరణం

ఎంత సింగారించేవే యేమే నీవు
కాంతుఁడు వాకిట వచ్చి కాచుకున్నాఁడు ॥ పల్లవి ॥

చెలులకు వెడవెడసిగ్గులే సింగారము
నెలవులకు నవ్వులే సింగారము
పలచనిమోవికి పలుకులే సింగారము
కలికికన్నులకును సొలపే సింగారము ॥ ఎంత ॥

చక్కనిబొమ్మలకును జంకెనలే సింగారము
చెక్కులకు మురిపెమే సింగారము
పెక్కసపుగోళ్లకు విసరులే సింగారము
చొక్కపుజవ్వనానకు సొంపులే సింగారము ॥ ఎంత ॥

కలికుచన్నులకును కాఁగిలే సింగారము
చెలుఁదొడలకు రతి సింగారము
మలి యలమేలుమంగమగఁడు శ్రీవేంకటేశుఁ-
డెలిఁగి నిన్నిట్టె కూడె నిదే సింగారము ॥ ఎంత ॥ 130

### దేసాళం

చెప్పవయ్య వినేను చెవులపండుగగాను
వొప్పుగా నీవు లెస్సవుండుటే నాలాభము ॥ పల్లవి ॥

అలుకదేరి నీతో నాపె మాటలాడెనా
కళలు మించీ నీచక్కని మొగము
చలముం మాని నీతో సరసములాడెనా
చెలరేఁగి వేడుకతో జిగిమించె నిపుడు ॥ చెప్ప ॥

జంకించక యిట్టె నీతో జారెసారె నవ్వెనా
పొంకపునీబుజము లుబ్బుచునున్నవి
మంకు దలఁచక నీ మనసురాఁ గూడెనా
అంకెల సంతోసాన వలరేవు నీవు ॥ చెప్ప ॥

పెట్టుకొన్న వొట్టెంచక ప్రేమతో మోవిచ్చెనా
మెట్టుక రతిచిన్నలు మేన నున్నవి
యిట్టె శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
గట్టిగా నన్నేలితివి కలిగె నానందము ॥ చెప్ప ॥ 131

### మంగళకౌసిక

పొద్దువోనిఅఁటది బొమ్మల కాటుకవెట్టీ
అద్దుక యేమిచూచేవు అయినాయ రావయ్యా ॥ పల్లవి ॥

వింతవింతచూపులను వెలఁది నిన్నుఁజూచి
దొంతరసిగ్గులతోడఁ దొట్టుకొనీని
యింతవలె నీముందర సారెఁ జేసీ వేసాలు
యెంతలేదు రావయ్య మా యింటికి నీవు ॥ పొద్దు ॥

విరుల నిన్ను వేసి వెడయాస నీకుఁ జూపి
తరగిరినవ్వు నవ్వీఁ దనలోననె
యెరవులకతలాఁడి యెన్ని నేరుచుకొన్నది
అరుదందేవేల రావయ్యా లోపలికిని ॥ పొద్దు ॥

సంగడినే నిలుచుండి చన్నుల నిన్ను నొరసి
అంగపుఁజెమటతోడ నానందించీని
సంగతి నే నలమేలుమంగను శ్రీవేంకటేశ
రంగుగాఁ గూడితి విట్టె రావయ్యా కాఁగిటికి ॥ పొద్దు ॥132

రేకు 1223 సాళంగం

ఇన్నియుఁ దనతోఁగాక ఇఁకమరి కలదా
యెన్నరానిపరవశ మెవ్వరిసొమ్మే ॥ పల్లవి ॥

మాటలాడకుండితేను మానసీవే కొసరఁగ-
నేఁటికే మౌనవ్రత మెవ్వరిసొమ్మే
యీటులేనిమోము చూడకున్న నుండనీవే
కాటుకకన్నులనీటికాలు వెవ్వరిసొమ్మే ॥ ఇన్ని ॥

నవ్వకుండితేఁ బోనీవే నాకు నింకాఁ దనకుఁగా-
నివ్వలఁ జెక్కిటిచే యెవ్వరిసొమ్మే
దవ్వుగాక వద్దనుండి తడవకున్నఁ బోనీవే
చివ్వనఁ బానుపుమీఁద సిగ్గు లెవ్వరిసొమ్మే ॥ ఇన్ని ॥

కూడినరతులవేళ కొంకకున్న లేలెవే
యీడులేనిబుసకొట్టు లెవ్వరిసొమ్మే
జోడై శ్రీవేంకటపతి చొక్కించే నౌనౌనే
పీడెపుమోవిఁ జేసేటివింత లెవ్వరిసొమ్మే ॥ ఇన్ని ॥ 133

ముఖారి.

ఇంతకంటె నేమినేనే వేలరా నీకు నవ్వు
పంతగాఁడవైతివి అప్పటి నానవ్వు ॥ పల్లవి ॥

వుమ్మడి నీతో నలిగి వొంటినుండి నామలగు
నెమ్మదిఁ గాఁగిలించితే నీకేలరా నవ్వు
దిమ్మవట్టి కొనగోరు తీఁటగోఁ గా(కొ?) నిమ్మపండు
ఇమ్మల నాఁటనూఁదితే ఇంతేల నవ్వు ॥ ఇంత ॥

వొట్టు వెట్టుకొంటిఁగాన వొకరితోఁ బలుకక
నెట్టన నేఁ బాడుకొంటే నీకేల నవ్వు
నిట్టనీల్గి నీ వుండఁగా నిద్రరాఁగా గడెవెట్టి
పట్టెమంచానఁ బండితే పైఁజల్లకు నవ్వు ॥ ఇంత ॥

కామించి నీవు గూడఁగా కన్నుమూసి కొంతవడి
నీమనసు చూచితేను నీకేలరా నవ్వు
దోమటి శ్రీవేంకటేశ తొడిఁబడ దక్కఁగొంటి-
నీమతకా లెఱఁగరా యిఁకనేల నవ్వు ॥ ఇంత ॥ 134

సామంతం

చూడరమ్మ సతులాల సుదతిలాగులు నేఁడు
యేడలేవితమకాలఇంపు లెట్టివో ॥ పల్లవి ॥

కన్నులఁ దప్పకచూచు గక్కనను దలవంచు
అన్నిటా విభునిఁ జెలి యంపలేక వేగిలేచి
తన్నుఁదా నాతనిరూపు తలపోసుఁ గన్నుమూసు
యెన్నరానిసతిమోహ మేమిచెప్పేదే ॥ చూడ ॥

మిగిడిమగిడి వచ్చు మంతనాన మాటలాడు
పగటున రమణునిఁ బాయలేక జలజాక్షి
నగుతానే విడెమిచ్చు నాలి నాకుమడిచిచ్చు
సొగిసి యీవలపులాసోద మెట్టివో ॥ చూడ ॥

కమ్మరానుఁ గాఁగిలించు కందువగా మోవి ఇచ్చు
తెమ్మగా శ్రీవేంకటేశుతీపురతులు మరిగి
దొమ్మిసేసి కూటమికి దోమతెరలోని కేఁగు
అమ్మలాల జవ్వనపాయపువేడు కెట్టిదో ॥ చూడ ॥ 135

## రామక్రియ

బలురాజసమైనాను బత్తి నీమీఁదఁ గలఁడు
వలపుఁటెల్లాఁ జల్లవే వచ్చీ నతఁడు ॥ పల్లవి ॥

చేలకొంగు వట్టుకొని చేరి ప్రియములు చెప్పి
వాలాయించి పిలువరే వచ్చీ నతఁడు
తాలిమితో నిలుచుండి దయవుట్ట మొక్కు మొక్కి
వాలుకచూపు చూడవే వచ్చీ నతఁడు ॥ బలు ॥

కదిసి కానుక ఇచ్చి గద్దమువట్టి వేఁడుక
వదనము చూపవే వచ్చీ నతఁడు
పునుటుగుబ్బల నూఁది పొదిగి కాఁగిటఁ బట్టి
వదలక వుండవే వచ్చీ నతఁడు ॥ బలు ॥

వేడుకలు వుట్టించి వెనకటిపొందుం-
వాడికలు సేయవే వచ్చీ నతఁడు
యీడనే శ్రీవేంకటేశు నిఁ(నిం?)తలోనే కూడితివి
వాడలో దినదినము వచ్చీ నతఁడు ॥ బలు ॥ 136

వరాళి

నీవేల సిగ్గువడేవు నేమేమనేము నిన్ను
వావి గూడితేఁజాలు వదలకువయ్య ॥పల్లవి॥

వొల్లనే యిచ్చకమాడి వొడఁబరచీ నిన్ను
వెల్లవిరిగా నీవు వినవయ్య
చల్లుఁజూపులనుఁ జూచి సారెఁ దమకము రేఁచీ
అల్లదే లోనుగావయ్య ఆపెకు నేఁడు ॥నీవే॥

సంగతిగా మోవి చూపి చవులువుట్టించీ నీకు
అంగవించి వేడుకతో నంమకోవయ్య
సింగారించుకవున్నది చిఱునవ్వు నవ్వి నీతో
సంగడిఁబెట్టుక నీవు చనవియ్యవయ్యా ॥నీవే॥

వూరకే నీ కెదురుగా నొద్దుకన్నది గుబ్బలు
నేరుపుతోఁ గాఁగిట నించుకోవయ్యా
యీరీతి శ్రీవేంకటేశ యీ యలమేలుమంగను
చేరి వన్నెలితి వాపెఁ జేసుకోవయ్య ॥నీవే॥ 137

వేళావళి

ఇంకఁ బాయరావుసుమ్మీ యీసంగాతాలు
కంకణదారాలాయఁ గడుసంగాతాలు ॥పల్లవి॥

చల్లలమ్మేవారితోడిసంగాతాలు
చల్లఁజెలమలవూట సంగాతాలు
జల్లెడలోపోఁకలు మాసంగాతాలు
మెల్లవారు నెటిఁగిరి యీసంగాతాలు ॥ఇంక॥

జంగిలిగోపికలసంగాతాలు । నీకు
సంగడి బండికండ్లాయ సంగాతాలు
సంగతాయ పొరుగిండ్లసంగాతాలు
యెంగిలిపొత్తులతోడియీసంగాతాలు ॥ ఇంక ॥

సరిబేసులాయ మనసంగాతాలు
సరుగ మరవరానివంగాతాలు
యిరవై శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
నిరతిఁ గూడఁగఁజేసె నీనాసంగాతాలు ॥ ఇంక ॥ 138

రేకు 1224 సామంతం

ఆడేనంటా వచ్చె నారగించలే దింకా
[1]వాడవారచేడెలాల వనజాక్షుఁ జూపరో ॥ పల్లవి ॥

మందనున్నపసులాల మంచిగోపదాలులాల
కందర్పగురుఁడు వచ్చెఁ గంటిరా మీరు
కెందమ్మివనములాల కృష్ణుఁడు యమునలోన
చిందుల నీఁదాడునట చెప్పరో బుద్ధులు ॥ ఆదే ॥

గొల్లవారిఇండ్లాల గొందిపాలువెన్నలాల
కొల్లలాడేహరి వచ్చెఁ గొండించరో
చల్లలమ్మేసతులాల సరసపురచ్చలాల
ఇల్లిద నేడనున్నాఁడో యెటిఁగించరో ॥ ఆదే ॥

గోవర్ధనముదండ గుంపులపూఁదొవలాల
కోవిదుఁ డేమిసేసీ గుట్టుచూపరో
శ్రీవేంకటాద్రిమీఁదఁ జేరి కంటి మింతలోనె
పూవువలె నెత్తుకొంటి భోగించీ నీఁకను ॥ ఆదే ॥ 139

1. వాడలోని వారచేడెలు విగ్రహము. మధ్య 'వార' శబ్దము సంస్కృతము వింత.

ముఖారి

అందుకేపో నీవద్ది కప్పటనుంటి రాదు
కందువకే పిచ్చేసి కైకొనుమీ చెలివి ॥ పల్లవి ॥

యేకతమాడేనంటా నింతి దగ్గరఁ దిల్చి
కాకుమాటలాడితట కలదా ఇంత
ఆకుమడిచియిమ్మంటా నందుకోఁటోయి గోర
రేక లంటించితివట రీతిగాదుసుమ్మీ ॥ అందు ॥

పాదములొత్తుమీయంటా పడఁతిపైఁ బారఁజాఁచి
యేదెసో మోపితివట ఇది దగునా
పోదిగా నీతురమునఁ బూవులు ముడుపుమంటా
పోదుగ వీఁపున నాకెపై నొరగఁదగునా ॥ అందు ॥

పానుపు వరచుమంటా పడఁతిఁ గాఁగిటఁబట్టి
ఆనెలవుననే కూడి తాయఁగా పని
నేను వచ్చితి నింతలో నెరవుగాఁ గూడితివి
యీవినము శ్రీవేంకటేశ నీకే తగును ॥ అందు ॥ 140

లలిత

చేకొలఁదిమగఁడవు చెల్లింతు వాకెగర్వము
దీకొని ఇంతలో నీవు తిట్టఁగనేమిటికి ॥ పల్లవి ॥

ఇంతవడి నవ్వు నవ్వె నేకతాలు నీతో నాడె
ఇంతకంటె నేమిసేసు నీపె నీతోను
బంతిబోజనాలు నేసె పచ్చిదేర మాటలాడె
కొంత గాఁగిలీకుండితేఁ గొరతాయనా ॥ చేకొ ॥

కెఱలించె నీమోహము కేలెత్తి సన్నలునేసె
మఱి యేమిటఁ గొదువ మగువకును
మెఱయించెఁ దనమేలు మించి నీపై బత్తిచూపె
తఱి మోనాననుండితే తక్కువాయనా ॥ చేకొ ॥

చలివాపె రతులను చన్నులంటఁ బెనఁగెను
వెలితేది యాపెకు శ్రీవేంకటేశుఁడ
అలమేలుమంగపతి వన్నిటా నన్నేలితివి
కలికి లోన నుండితేఁ గడమాయనా ॥ చేకొ ॥ 141

ఆహిరి

ఏమని చెప్పేము నేము ఇందుకు మారుత్తరము
కామించి నీకే తెలుసుఁగాక యీకతలు ॥ పల్లవి ॥

చిక్కనినవ్వులు నవ్వేఁ జెలియ నీమోము చూచి
వక్కణదిగేవు చెప్పవచ్చునా యిందు
మొక్క మొక్కెఁ జేతులెత్తి ముందరనే నన్నుఁ గని
లెక్క లెంచుకొనే విది లెస్సాయనయ్యా ॥ ఏమ ॥

కడలేనివినయాలు కాంత నీకుఁ జేసితేను
వాడివట్టే వందుఁ బెట్ట నౌనగూడునా
వడిగా నీమీఁదట వలపులు చల్లితేను
ముడిచేవు కొంగునను కడుజాణవయ్యా ॥ ఏమ ॥

అలమేలుమంగ నీతో నట్టె మాటలాడఁగాను
కొలచేవు కుంచానఁ జిక్కనా ఇవి
యెలమి శ్రీవేంకటేశ యీకె నిట్టె కూడితివి
వెలవెట్టేవు చన్నులు వేడుకకాఁడవయ్యా ॥ ఏమ ॥ 142

పాడి

ఔనయ్యా మంచివాఁడ వాపె తొల్లె ముద్దరాలు
ఆనలేల పెట్టేవు అంతేసి కోపునా ॥ పల్లవి ॥

చెలి నీతో నవ్వెనంటా చెక్కులేల నొక్కేవు
కలస నీగోళ్లు మిక్కిలివాండ్లు
పలుకుమంటా సారె పయ్యదేల తీసేవు
బలిమికాఁడవు నీతో పంతాల కోపునా ॥ ఔన ॥

జంకించి చూచెనంటా చన్నులేల పట్టేవు
కంకణపునీచేతులు కడుగట్లు
అంకెలఁ బెనఁగుమంటా ఆయములేల ముట్టేవు
సంకెలేనివాఁడవు నీసాములకు నోపునా ॥ ఔన ॥

తొక్కేవు పాదాలంటా తురుమేల యంటేవు
నెక్కొని నీవేళ్లు కిన్నెరమీట్లు
అక్కున శ్రీవేంకటేశ అలమేలుమంగఁ గూడేవు
వెక్కసపుజాణవు నీవినోదాల కోపునా ॥ ఔన ॥ 143

మాళవి

మేలు మేలు సతులెల్లా మెచ్చిరి నిన్ను
వేళతో మావిన్నపాలు వింటివి నీవు ॥ పల్లవి ॥

చతురుఁడవై నందుకు జాణవు నీవై నందుకు
అతివను మన్నించితి వదివో నీవు
కతలు నేర్చినందుకు కడు మేటివై నందుకు
తతెఱిఁగి వచ్చితివి దయతో నీవు ॥ మేలు ॥

సంతోసించుకొన్నందుకు సమ్మతించినందుకు
యింతికిఁ జనవిచ్చితి విపుడే నీవు
ఇంతచుట్టమవై నందు కింపుగలిగినందుకు
పొంతనే లాలించితివి బుజ్జగించి నీవు ॥ మేలు ॥

సలిగె ఇచ్చినందుకు సరసుఁడవైనందుకు
అలమేల్‌మంగఁ గూడితి వన్నిటా నీవు
కలిగినందుకు శ్రీవేంకటపతివైనందుకు
తెలిపితివి నీపొందు దీననే నీవు ॥ మేలు ॥ 144

రేకు 1225 కాంబోది

ఔనయ్య మంచివాఁడ వప్పుడే యెంత నేసితి
[1]పూనెఁ బ్రేమపేరెవరపోటు శౌరి నీకు ॥ పల్లవి ॥

కన్నుల నవ్వులుదేరీ కాంత నేమేమి నేసితో
పన్నినయేకతవేళఁ బానుపుమీఁద
కిన్నెరకాయచన్నులు గిజిగిజాయ నిదివో
కన్నె ఇంతె తొలుసారే కదుఁదచ్చి నేతురా ॥ ఔన ॥

మోవకమోచి నెలవి ముసిముసినవ్వు దేరీ
అవేళ నేమేమిమాటలాడితో నీవు
కావిమోవి తెల్లఁబారి కదునదమదమాయ
పూవువంటిబాల ఇంతభోగముల కోపునా ॥ ఔన ॥

చెక్కులఁ జెమటగారి చెలిపయ్యద దడిసె
గక్కన నెంత మనసు గరఁచితివో
యెక్కువ శ్రీవేంకటేశ యీడఁ బెరియవరాన
వొక్కటఁ గూడితి విట్టె వోబుళేశుఁడవై ॥ ఔన ॥ 145

1. 'పూనె' క్రియకు పరుదు ఇత్యాది కర్మగ అధ్యాహార్యము.

మలహరి

ఒక్కొక్కసతినడుమ నొక్కొక్కరూపు గై కొని
యెక్కువైతి కృష్ణ నిన్నెట్ల నమ్మేదిరా ॥ పల్లవి ॥

మాటలాడే వొకతెతో మళ్ళిచూచే వొకెతను
వోట్లలేక నవ్వు నవ్వే వొకతెతోను
కూటువై గొల్లెతలము గుంపుగూడున్నార మిదే
యేఁటివి నీమోహ మిఁక నెందని నమ్మేదిరా ॥ ఒక్కొ ॥

కన్నుగీఁటే వొకతెకుఁ గాఁగిలించే వొకతెను
వెన్నదిన్న మోవిచ్చేవు వేరొకతెకు
వున్నతి రాసక్రీడ లున్నార మిందరము
ఇన్నిటిలో నీవలపు యెందని నమ్మేదిరా ॥ ఒక్కొ ॥

తమ్మవెట్టే వొకతెకుఁ దగమెచ్చే వొకతెను
[1]సమ్మతించఁజేకొకతెచన్ను లంటేవు
యెమ్మెల శ్రీవేంకటేశ ఇందరి మమ్ముఁ గూడితి-
విమ్మల నే నమ్మితిఁగా కెటుల నమ్మేదిరా ॥ ఒక్కొ ॥ 146

బౌళి

ఆతనికి నీకు నింపులై యుండఁగా
యీతలాతలివారి కెంచఁగనేమిటికి ॥ పల్లవి ॥

మగఁడుమన్నించేదానిమాటలెల్లాఁ జక్కనే
తగువరివనితపంతము చక్కన
నగనేరిచినదానివటనలెల్లాఁ జక్కన
యెగసక్కె(క్కె?)ములాడఁగ యెవ్వరికేమిటికి ॥ ఆత ॥

1. సమ్మతించఁజేసి + ఒకతెచన్నులు.

సిరిగలిగినదానిచేఁతలెల్లాఁ జక్కనే
పొరుగుపోరచికాంతపొందు చక్కన
సరివిచ్చకపుదానిసరసములు చక్కన
దొరకాని యెవ్వరికి దూరఁగనేమిటికే ॥ అత ॥

ప్రాయముగలుగుదానిపగటులెల్లాఁ జక్కనే
చాయయెఱిఁగినసతిజాడ చక్కన
యీయెడ శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
పాయక నన్నేలె తాము [1]పచ్చారనేమిటికే ॥ అత ॥ 147

సౌరాష్ట్రం

పడఁతి నీవునేసినభాగ్య మెట్టిదో
అడరి నీపై నిలిచె నాతనిమోహము ॥ పల్లవి ॥

చాలుకొన నిన్నుఁజూచీ సారెసారె నాతఁడు
కెలత్తి మొక్కఁగదవే కిమ్ములనుండి
అలకించి నీసుద్దులే యంగనలతోఁ జెప్పీని
వేళగాచుక వుండుమీ వేడుకతోను ॥ పద ॥

కాచ్చికాచ్చి సన్నసేసీ కోరికోరి నీకతఁడు
వచ్చేనని చెప్పెంపవే వనిత నీవు
మచ్చికతోఁ దలపోసీ మతిలోనే నీరూపు
యిచ్చోటు వదలకుమీ యీడకే వచ్చీని ॥ పద ॥

నెలవుల నవ్వీ నిన్ను శ్రీవేంకటేశ్వరుఁడు
అలమేల్మంగవు నిదె మటు చూపవే
తలఁపెఱిఁగి మన్నించి తానే వచ్చి నిన్నుఁ గూడె
నెలకొని యిచ్చకమే నించుమీ యీతనికి ॥ పద ॥ 148

1. వచ్చి+అరవ్.

## మాళవిగౌళ

తాను నాతోనన్నమాఁట తా నెఱుఁగును
నానఁబెట్టి సిగ్గులేల నాఁటుకొలిపీని ॥ పల్లవి ॥

నాముందరి కిట్టె వచ్చి నాతో నాడుమనరాదా
యేమిటికిఁ జెప్పిపంపీ నెదమాఁటలు
మోముచూచి నాచేత మొక్కించుకొమ్మనరాదా
రామలకెల్లాఁ జెప్పి రాఁపేల సేసీని ॥ తాను ॥

యెదుటికి వచ్చి వీడెమిప్పించుకొమ్మనరాదా
పదిమారులు లేకలు పంపనేఁటికి
కొదదీరఁ బానుపుపైఁ గూచుండుమనఁగరాదా
వుదుటున ననునెంత వొడఁబఱపించీని ॥ తాను ॥

చేరి నాచేత సేవలు సేయించుకొమ్మనరాదా
యీరీతి దెరమఱఁ గిఁకనేఁటికి
కోరి యలమేలుమంగఁ గూడె శ్రీవేంకటేశుఁడు
వేరులేక నన్ను నెంత వేఁడుకొనీని ॥ తాను ॥ 149

## ఆహిరి

ఏమి చెప్పేమిఁక నీతో వింతకతలు
కామించి నీవే వచ్చి కనుఁగొంటగాక ॥ పల్లవి ॥

వుమ్మగిలునఁ పుల నూరివూరి వానలుగా
కొమ్మమేనఁ జెమటలు గురిసీ నవె
నెమ్మిఁ గోరికలచేత నిగిడివపులకలు
గమ్ముకొని పసిమెక్కెఁ గదుఁ గుచములను ॥ ఏమి ॥

వలగొన్న తలపోఁత వసంతకాలము వచ్చి
వలినాకిచింతల్మననిచీ నవె
తొలఁకేతమకముల తురుములోవివిరులు
జలజలరాలుకొంటా జవ్వనము మించెను ॥ఏమి॥

షంగిటియైనతరితీపు లుప్పతిలి యలమేలు-
మంగమోవిఁ దేనె లామని వచ్చెను
రంగుగ శ్రీవేంకటేశ రతి నీవు గూడఁగాను
సింగారము రాసులై చెలఁగి చూపట్టెను ॥ఏమి॥ 150

రేకు 1226 అహిరి

విన్న నేమీననలేక విన్వైరగండితిఁగాక
యిన్నెపివగలఁబెట్ట ఱతవా నీకు ॥పల్లవి॥

పువ్వులవేసినవారిఁ బూఁచి రాత వేయలేక
నవ్వఁగనే నీతో నే నవ్వేఁగాక
నివ్వటిల్లువలపుల నిట్టూర్పు లివె మించీఁ
జవ్వనాన ననుఁ బాయఁ జలమా నీకు ॥విన్న॥

వెన్నపూసినట్టివారి వెలిమిడి పూయలేక
పన్ని నీవు పలుకఁగఁ బలికేఁగాని
కన్నుల నీళ్ల దొట్టి కాఁకలు మేన నిండె
వన్నెలన న్నింతసేయ వ్రతమా నీకు ॥విన్న॥

చెట్టవట్టి తియ్యఁగాను చేసన్న సేయఁగలేక
గుట్టుతో నీవు గూడఁగఁ గూడితిఁగాని
అట్టె శ్రీవేంకటేశ అరమఱపాయ మేను
చుట్టమై ఇంతసేయ సూడా నీకు ॥విన్న॥ 151

### మాళవిగౌళ

ఈడనేల మాతోనే యింటివాఁడు
వాడవారితోనే పోయి వాదించరాదా ॥ పల్లవి ॥

కొల్లున నే నవ్వితేనే కొంగువట్టేవు రేపల్లె-
నల్లవారు విన్న నవ్వే రందు వోవోయి
చల్లఁగా నేఁ జూచితేనే జంకించేవు పురసతు-
లుల్లసాన నిన్నుఁ జూచే రొద్దనఁగరాదా ॥ ఈడ ॥

ఆఁటదాన వద్దనంటే నాసపడేవు చప్పనాఁటి
ఆఁటదిగాదా నీ వందు వోవోయీ
మేఁటివంటా మొక్కితేనే మేలమాడేవు యింతైతే
నాఁటికొలవినతుల(లు?) వనలు పిడుతురా ॥ ఈడ ॥

గందము పైఁజల్లితేనే కడుఁదిట్టేవు తొల్లి
గందమువారింటిసతిఁ బొందవా వోయి
కందువ శ్రీవేంకటేశ కాఁగిటఁ గూడితి నన్ను
వొందిలి నీకొనగోర నొత్తనింకావలెనా ॥ ఈడ ॥ 152

### పాడి

చెలి విన్నవించవే నేఁ జెప్పేనంటే సిగ్గయ్యీని
బలిమిఁ గాదని తోయఁ బంతగత్తెనా ॥ పల్లవి ॥

నేనెంతటిదానను నెట్టుక వొడఁబరచీ
తానెంతమన్నించినాను తనచిత్తము
వూని యెంతవేఁడుకొనీ నూడిగపుదాన నింతే
కానీవే తనమాట గాదనేనా ॥ చెలి ॥

తనకేమి బాఁతి నేను తఱచుగా నాతో నవ్వీ
నను నెంతలాలించినా నాభాగ్యము
చెనకి యెంతమెచ్చీఁ దాఁ జేసినమానిసి వింతే
తనఇచ్చదానఁగాక తగదనేనా ॥ చెలి ॥

సతులతోఁ బొగడీ నాచక్కఁదన మేమున్నది
రతి నెంతగూడినా సమ్మతమే నాకు
యితవై శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
సతముగా నన్ను నేలె చాలుననేనా ॥ చెలి ॥ 153

## ముఖారి

ఏల పెనఁగులాడేవు ఇందరిలోన
మేలువాఁడవై యాపె నేలుకోరాదా ॥ పల్లవి ॥

వేడుకతోఁ జెలి నీపై వెన్నెలనవ్వులు చల్లె
కోడెకాఁడవు తుడుచుకొనఁగలవా
చూడఁగానే నిన్ను తనచూపులజిగు రంటించె
యీడ విడిపించుకొన వీఁకనోపేవా ॥ ఏల ॥

మక్కువతో నాపె నీకు మాఁటలనే చొక్కువేసె
వుక్కుమీరి లోనుగాక వుండఁగలవా
నిక్కిచూచి కొనగోర నీమర్మములెల్లా నెత్తె
మక్కళించి కూడక మానవచ్చునా ॥ ఏల ॥

కందువ నలమేల్మంగ కాఁగిటనే వలలొడ్డె
మందలించి తగులక మానఁగలవా
ముందె శ్రీవేంకటేశ మోవి నీకు లంచమిచ్చె
చెంది చెప్పినట్టు నీవు నేయకుండఁగలవా ॥ ఏల ॥ 154

## శ్రీరాగం

[1]నీమహిమో నాలోన నిండినవలపుజాడో
యేమిసేతు నన్నెప్పుడు నెడయకువయ్యా ॥ పల్లవి ॥

యెనసి నీతో నేను యెంతవడి మాటాడినా
తనియదు నామనసు తమి యెట్టిదో
వినయముతో రెప్పలువేయక చూచినాను
నినుపులై మమతలు నిచ్చ కొత్తలు ॥ నీమ ॥

చలపట్టి నీతోను సారెసారెఁ బెనఁగిన—
నలయదు నామేను ఆస యెట్టిదో
కొలువులో నీవద్దఁ గూచుండి యెంతనవ్విన
తలఁపులో కోరికలు తరగనిధాన్యాలు ॥ నీమ ॥

కడఁగి యుండఁగా నిన్నుఁ గాఁగిలించుకుండినాను
విడువవు చేతులు వేడుకెట్టిదో
అదరి శ్రీవేంకటేశ యలమేల్మంగను నేను
తొదరి యేలితివి రతులు తరితీపులు ॥ నీమ ॥ 155

## నాదరామక్రియ

ఎఱిఁగించవే నాకునేల దాఁచేవు
గుఱుతులు గానవచ్చీఁ గొంకనేఁటికే ॥ పల్లవి ॥

కామినిరో నీమోమునఁ గళలు దేరీ నేఁడు
నీమగఁడు వచ్చెనా నీవద్దికి
ఆముకొని చెంగలించి యట్టె మాటలాడేవు
యేమైనా నీకుఁ జనవులిచ్చెనటవే ॥ ఎఱిఁ ॥

1. ఈ పాటలో నిభావమే అన్నమయ్యమనస్తత్వము.

సంతోసించుకొందానవు చవులుచూపి యతఁడు
మంతనాన నిన్నప్పుడె మన్నించెనా
వింతలుగా సెలవుల వేడుకతో నవ్వేవు
యింతలో నీకోరికలు యీడేరిచెనటవే ॥ ఎటు ॥

వేవేలుచిన్నలతోడ వెల్లవిరై మెఱసేవు
శ్రీవేంకటేశుఁడు నిన్నుఁజేరి కూడెనా
యీవేళ నలమేల్మంగ విన్నిటాఁ జొక్కి వీతఁడే
చేవమీరినరతులఁ జిమ్మిరేఁచెనటవే ॥ ఎటు ॥ 156

రేకు 1227 శ్రీరాగం

ఇందాఁకాఁ బొరలితివి యేడలేనివిరహాన
కందువ నీపాఁ జిక్కె కాంతుఁడు నేఁడిదివో ॥ పల్లవి ॥

చెలువుఁడు వీఁడె వచ్చెఁ జిత్తగించవే నీవు
కలికికన్నులఁ జూచి కరఁగించవే
పలుకుఁదేనెలు మోవిఁ బైకొన మాటాడవే
పిలుచుకవచ్చితిమి ప్రియములుచెప్పవే ॥ ఇందాఁ ॥

ఆతఁడు విడెమిచ్చీని అందుకొనవె ఇప్పుడు
చేతులెత్తి మనసారా సేసవెట్టవే
యీతల సరుసనుండి ఇట్టె సరసమాడవే
నీతో నొనగూర్చితిమి నిండాఁ గాఁగిలించవే ॥ ఇందాఁ ॥

శ్రీవేంకటేశుఁ దేలెఁ జిరునవ్వు నవ్వవే
మోవితీపు చూపి కేలు మొగిడించవే
యీవేళ నలమేల్మంగ వెనసితి వితనితో
నేవనేసీ నీరతులఁ జేకొని మెప్పించవే ॥ ఇందాఁ ॥ 157

## పాడి

చెప్పితేఁ దెచ్చేముగాక చెలి నెవ్వతెనైనా
వొప్పుగావి పైఁడికత వూఁకానేదెట్టే ॥పల్లవి॥

నివ్వటిల్లఁ దనలోనే నిట్టూర్పు నిగిడించీ
యెవ్వరిపై మోహమౌశా నెట్టు దెలుసు
జవ్వనపుతనమేను జలజలఁ జెమరించీ
పువ్విళ్లూర నేఁటికని వూహించేమే ॥చెప్పి॥

చెక్కుటఁ జేయివెట్టుక చింతించీఁ దనుఁదానె
యెక్కడ నున్నదో చిత్తమేమినేతమే
పక్కన నవ్వులు నవ్వీ పలుదిక్కులనుఁ జూచీ
అక్కర నేముద్దులని యడుగఁగవచ్చునే ॥చెప్పి॥

వింతవింతకళలెల్ల వెస నెమ్మోమున నిండె
యెంతసంతోసమో గుఱుతెట్టు వెట్టేమే
ఇంతటిశ్రీవేంకటేశుఁడే నలమేలుమంగను
పొంతనుండి నన్నుఁ గూడె పొగడేదేమే ॥చెప్పి॥ 158

## సామంతం

నీమన సెఱుఁగుదుము నెలఁతపై దయ గద్దు
కామించి ఇంటికివచ్చి కనుసన్నలేఁటికి ॥పల్లవి॥

మక్కువసేసినవారి మన్నించనేవలెఁగాక
పెక్కులాగులను జోలిఁబెట్టనేఁటికి
చక్కెరమోవి యిచ్చితే చవిగొనవలెఁగాక
తక్కుఁబెట్టేటివట్టితరితీపు లేఁటికి ॥నీమ॥

చుట్టాలయినవారిఁ జూచి చోటీవలెఁగాక
అట్టె రట్టుసేసేటియాఱడేఁటికి
గట్టిచన్నుల నొత్తితే కరఁగఁగవలెఁగాక
గుట్టున గుబ్బతిలించేగోరబు లింతేఁటికి ॥నీమ॥

అలి నాసపడ్డవారి లాలించవలెఁగాక
సెలవినవ్వుల జాగుసేయనేఁటికి
అలమేలుమంగపతివైనశ్రీవేంకటేశ్వం
కలసితివి చెలివి కల లిఁకనేఁటికి ॥నీమ॥ 159

బౌళి

ఎవ్వరికిఁ దెలుసును ఇటువంటిమీగుట్లు
యివ్వల వెల్లవిరైన దిపు డింతేకాక ॥పల్లవి॥

యెఱఁగుదుమా తొల్లి యాపె నీకు దేవులౌట
చిఱుతనవ్వుల నీపైఁ జిందఁగాఁగాక
గుఱుతు గానవచ్చునా కోరినమీపొందులకు
వుఱక నీవద్ద బాయకుండఁగాఁగాక ॥ఎవ్వ॥

చెప్పితిరా మీరు మాకు నేసుకొన్నపెండ్లి
కప్పి యాపె నవ్వఁగానే కంటిమిగాక
వొప్పి చూచుకున్నారమా వుడివోనిమీరతులు
చిప్పిలఁ దా నిందరితోఁ జెప్పుకోఁగాఁగాక ॥ఎవ్వ॥

పుట్టైనా యెక్కడనైనా పొంచి మీచుట్టరికాలు
బట్టబయ లాపె సిగ్గువడఁగాఁగాక
గట్టిగ నలమేలుమంగకాఁగిటశ్రీవేంకటేశ
ఇట్టె నన్నేలితి వీకె విరవాయఁగాక ॥ఎవ్వ॥ 160

దేశి

అటని విన్నవించరే యాతనితోను
తటుకన మిమ్మునేల తగవడిగీని ॥ పల్లవి ॥

కూడినమందె మేళాన కొమ్మ లెంతగొసరినా
వేడుకపడుటేకాని వేసరరాదు
వాడికైనచోట నెంతవడి యలయించినాను
యీడుజోడై యుంటగాని యెడయఁగరాదు ॥ అట ॥

చనవులుచేసుకొని సతు లెంతసాదించినా
తనివిఁబొందుటఁగాని తలఁకరాదు
పెనఁగులాడేటిచోట బిరుదు లెంతాడుకొన్నా
నవిచి లోనౌటగాని నంటువాయరాదు ॥ అట ॥

కూరిమితో వనితలు గుబ్బల నెంతవొత్తినా
వోరుచుకుండుటగాని వొదుగరాదు
యీరీతి శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
సారె నన్నేలుటేకాని జడియఁగరాదు ॥ అట ॥ 161

గౌళ

బెరసి పెండ్లి వచ్చి పెరట విడిసె నీకు
సొరిదిఁ బెండ్లాడవయ్య సోబానఁ బాడేము ॥ పల్లవి ॥

పొట్టఁబొరుగుననుండి పొంచి నీకు మోము చూపె
గుట్టుతోఁ దాఁ బందేఇంటిగురుతు చెప్పె
దట్టపుపోరణగండ్లతలుపుఁ దెరచి ఇచ్చె
చుట్టమవైతి వాపెకు సుద్దు లిఁకనేఁటికి ॥ బెర ॥

యెఱఁగ త్తి పాటవాడి యెచ్చరికె సేసి నీకు
కలపీఁ బరిమళాలు గాలివైపున
వెలిఁ బావురమువేసి పిలిచీ నిన్ను సన్నల
చెలిమి చేటఁడు గగ్గె చెప్పనిఁకనేఁటికి ॥ బెర ॥

ఆకె సింగారించుకొని అట్టె నిన్నుఁ దొఁగిచూచె
వాకునఁ దాఁగలసినవావి దెలిపె
పైకొని యలమేల్మంగపతివి శ్రీవేంకటేశ
యీకడ నన్నేలితివి యేమీనవనేఁటికి ॥ బెర ॥ 162

రేకు 1228 రామక్రియ

ఇంతవలచినవారి నెఱఁగమమ్మ
కాంతలు గుట్టునసుండేగతులా యివి ॥ పల్లవి ॥

ఆఁపలేవు నీమనసు ఆతవిఁబాసి ఇంచుక
కాఁపురాలు సేసేవారికతలా యివి
చూపుల నాతని విట్టె చూచేవు రెప్పవేయక
పూఁపవయసువారికి బుద్ధులా ఇవి ॥ ఇంత ॥

మంతనాన నీమనసు మగనితోఁ జెప్పేవు
పంతగత్తెలైనవారిపగటా ఇది
సంతతము నీకునీవే చవులుచూపేవు మోవి
వంతువాసులవారికి వైపులా యివి ॥ ఇంత ॥

మేరవేసు కురముపై మిక్కిలి తావుకొంటివి
నేరుపరులైనవారినేర్పులా ఇవి
చేరి యలమేల్మంగవు శ్రీవేంకటేశుఁ గూడితి
వూరివారికెల్లాను చౌనగూడునా యివి ॥ ఇంత ॥ 163

బౌళి

ఎందాఁకా నవ్వులు నవ్వే వీపెతోను
 ఇందరిలోనాఁ జనవులియ్యవయ్య ఇపుడు పల్లవి ॥

మూఁచక మునుకలాయ మొదఁ నీపై వలపు
 పెంచకే పెద్దలాయను పెనుచన్నులు
 మంచినీటిచెలమాయ మరియును తేనెమోవి
 నించరాదా నీకరుణ నెలఁతపై నీఁకను ॥ ఎందాఁ ॥

కూడఁగూడఁ గుప్పలాయ కొప్పులోని కీనెరులు
 వాడనిచిగురువలె వచ్చె వయసు
 వూడుచరానితగులై వున్నది నీనేస్తము
 వేడుకఁ గూడఁగరాదా వెలఁది నింతటను ॥ ఎందాఁ ॥

చెప్పఁజెప్పఁ గొత్తలాయ చెంతనే సింగారము
 అప్పటి పెండ్లిచవితాయఁ గాఁగిలి
 చిప్పిల నేలుకొంటివి శ్రీవేంకటేశ్వర
 మెప్పించరాదా యలమేల్మంగను రతుల ॥ ఎందాఁ ॥ 164

లలిత

ఎక్కడఁ దెచ్చితివయ్య యీపెను నీవు
 వెక్కసముగా నీకు విడేలిచ్చీని ॥ పల్లవి ॥

పట్టపగలే నీకు పాదాలు గుద్దుతాను
 చుట్టరికములు చెప్పీ సుదతి
 వట్టవదుమఁ గూచుండి నవ్వులు నవ్వుకొంటాను
 వట్టి వూడిగాలు సేసీ పలుమారు నీకు ॥ ఎక్క ॥

పూని పట్టుకొని వచ్చి పువ్వులు ముడిచేనంటా-
నానుక చన్నుల నొత్తీ నంగన
తానే మొగము చూచి తగ సిగ్గువడుకొంటా
మోనమునఁ దేనెలూరేమోవి చూపీ నీకు ॥ఎక్క॥

పైపైఁ దెరవేసుక పాఁతపెండ్లికూఁతురై
కాఁపురము నేసీ నీకుఁ గలికి
ఆఁపక శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
నాపొందు సేయఁగఁ దానూ నాఁటుకొనీ నీకు ॥ఎక్క॥ 165

గౌళ

ఎంత లేదు లేలే మాయింటికి రావయ్య నీవు
చింతలెల్లఁ బాయ నీకుఁ జెప్పేఁగాని బుద్దులు ॥పల్లవి॥

చేసూటి నాపె నీకుఁ జెప్పినట్టెల్లాఁ జేసేవు
చేసుకొంటి బాస లాచెలికి నీకు
యేసతులు చెనకిన సిట్టే నేమము చూపేవు[1]
వా(వ్రా?)సుకొన్నపత్రాలా వనితకు నీకును ॥ఎంత॥

వోడక మాటాడితేను వున్నాఁడవు మోనముతో
ఆడుకొన్నమాటలా ఆపెకు నీకు
యీడుజోడై యేపొద్దు ఇల్లువాయకున్నాఁడవు
వోడఁగట్టినదూలమా వువిదకు నీకును ॥ఎంత॥

ముట్టి నే విన్నుఁ గూడితే మోము చూచితి వాపెను
కట్టినదే కంకణమా కాంత నీకును
అట్టె శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
పట్టినదే పంతమా పడఁతి నీకును ॥ఎంత॥ 166

1. ఈపాదాంతమున గీత లేదు.

ముఖారి

నేను నీవు గూచుండఁగా నీతో సరసమాడి
తానూ నొకతె గలిగెఁ దగులుకోవయ్యా ॥ పల్లవి ॥

చెక్కుటఁ జేయివెట్టి సిగ్గుల నానఁబెట్టి
చక్కనినీమోము చూచీ సకియ
మొక్కవ నీకుఁ జేసి మాటలమందులు వూ(నూ?)రి
చక్కెరమోవి చూపీఁ జవిగొనవయ్యా ॥ నేను ॥

నెమ్మి మొక్కెఁ జేతులెత్తి నీకుఁ జూపె తనబత్తి
కమ్మటిఁ బొందుకు లాచీఁ గలికి
కుమ్మరించి తమి వెంచి గుబ్బల నిన్నుఁ దాఁకించి
చిమ్మీఁ గొనగోర నీవూఁ జేరి కూడవయ్యా ॥ నేను ॥

నెలవుల నవ్వు నవ్వి చెలరేఁగి కొప్పుదువ్వి
బలిమిఁ గుచ్చి నిన్నుఁ బదఁతి
యెలమి శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
అలమితివి వన్నెఁక నాపెను నేలవయ్యా ॥ నేను ॥ 167

మాళవి

సింగారించుకోనీరాదా వెనకే యిప్పుడే వచ్చి
అంగన నీచేఁతలకు నోఁగాదనఁజాలదు ॥ పల్లవి ॥

సుదతి యద్దము చూచి చుక్కబొట్టు వెట్టుకోఁగా
వుదుటున నిప్పుడే వొడివట్టేవు
పొదిగి కొప్పువిండా పూవులు ముడుచుకోఁగా
చదురులాడుత వచ్చి చన్నులంటేవు ॥ సింగా ॥

కామిని కనుఁగొనల కాటుక పెట్టుకోఁగా
ప్రేమముతోఁ దిమ్మురము పెట్టవచ్చేవు
దోమటి గంధమునుఁ గస్తూరి యంటుకోఁగా
కామించి యంతలోనే కాఁగిలించేవు ॥ సింగా ॥

పక్కన నలమేల్మంగ పట్టుచీర గట్టుకోఁగా
మొక్కలాన వేడుకతో మోవి యానేవు
ఇక్కువ శ్రీవేంకటేశ యీకె తెరవేసుకోఁగా
చిక్కించుక మన్నించి చిమ్మిరేఁచేవు ॥ సింగా ॥ 168

రేకు 1229 వరాళి

ఆకెకు నీకుఁ దెలుసు నాసుద్దులు
చేకొని తగవులెట్టు చెప్పేమయ్య మీకు ॥ పల్లవి ॥

సొలసిసొలసి విన్నుఁ జూచిచూచి మాటలాడీ
యెలమి నాపె నీతో నేఁటికోకాని
తలుపుమాటున నుండి తనివోక నవ్వీని
చెలరేఁగి తను నేమిసేసితివోకాని ॥ ఆకె ॥

సన్నల చాయల విన్ను జరసీని పలుమారు
ఇన్నిటా నీవొద్దఁబాటు లెట్టివోకాని
యెన్నిమారులైనఁ జేతులెత్తియెత్తి మొక్కీని
పన్ననతారుకాణ లేపగిదివోకాని ॥ ఆకె ॥

కూటమితో సారెసారె కొలువునేసీ నీకు
పాటించి మీకెట్టిమాటపట్లోకాని
నీటున శ్రీవేంకటేశ నే వలమేలుమంగను
వాఁటాన నన్నేలితి వాపెవరువేదో కాని ॥ ఆకె ॥ 169

### కాంబోది

ఏమని చెప్పఁగవచ్చు నింతిభావము
కామించి నీకుఁగానే కరఁగీని మనసు ॥ పల్లవి ॥

బత్తితో జవరాలు పాదాలు పిసుకఁగాను
చిత్తడిచెమట గారీఁ జేతులవెంట
వొత్తివొత్తి నీకుఁ గడుపూడిగాలు సేయఁగాను
హత్తి నిట్టూర్పులచేత నాఱడాయఁ జెలియ ॥ ఏమ ॥

మవ్వపుఁగూరిమి నీతో మాటలాడిమాటలాడి
నివ్వెరగుతోడుత నిలుచున్నది
చివ్వన మోముచూచి చిరునవ్వు నవ్వఁగాను
పువ్వెళ్లారేఆసలతో సుమ్మగిలీఁ జెలియ ॥ ఏమ ॥

గుఱుతుగాఁ గాఁగిట గుబ్బల నిన్నొత్తఁగాను
నెఱిఁ గళ లుప్పతిల్లీ నెమ్మోమున
మఱి నిన్నుఁ గూడఁగ నెమ్మది శ్రీవేంకటేశుఁడ
మెఱసీ నీతో నలమేలుమంగ చెలియ ॥ ఏమ ॥ 170

### పాడి

చిత్తజగుణముతోడఁ జెనకీ నిన్ను
హత్తుక అడుగవయ్య ఆపెపేరు నీవు ॥ పల్లవి ॥

ఇద్దరముఁ బండుండఁగ యెవ్వతో సోరణగండ్ల
వొద్దికఁ దామరకామ నొరసీ నిన్ను
కొద్దిమీరఁగా చిమ్మనఁగోవిఁ బన్నీరు నించి
అద్దుకొనఁ జిమ్మవయ్య ఆపెమీఁద నీవును ॥ చిత్తి ॥

నెయ్యపువేడుకతో నీవు నేను మాటాడఁగ
పయ్యాడి అవ్వలనుండి పాటవాడీని
కొయ్యతనపుమాటలఁ గూరిమితో నొట్టువెట్టి
నెయ్యానఁ బిలువనయ్య నీవు నీద కాపెను ॥ చి త్తి ॥

అలుమేలుమంగపతివై తో నే నవ్వఁగా
తలుపు దెరువుమని తట్టీఁ జేతుల
యెలమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
కలయవయ్య ఆమెను కామించివున్నది ॥ చి త్తి ॥ 171

శుద్ధవసంతం

ఇప్పు డెట్టు వస్తివే మాయింట నాతఁ డుండఁగాను
తప్పక కొలువునేయ నప్పు దేమరితివా ॥ పల్లవి ॥

అమ్మరో నీవరుసనాఁ డాతనికి బత్తినేసి
నెమ్మదిఁ బాదా లొత్తనేరవైతివా
సమ్మతి నీతోడ సరసమాడేటివేళ
నిమ్మలాన మోము చూడ నీవు మఱచితివా ॥ ఇప్పు ॥

కందువ నాతఁడు నీకాఁగిటలో నున్నపుడు
అంది నవ్వక పరాకులై వుంటివా
పొందులు నేసి భోగించె తఱివాత
ముందుముందే మాటాడక మోనపోయివుంటివా ॥ ఇప్పు ॥

పానుపుపై నీతఁ డిట్టె పక్క నీకు నుండఁగాను
వూని వూడిగాలునేయ నొల్లవైతివా
అనుక శ్రీవేంకటేశుఁ డాతఁడే వచ్చి నన్నేలె
యేనలమేలుమంగ నన్నెంచుకోవైతివా ॥ ఇప్పు ॥ 172

లలిత

అప్పటనుండి నీవు ఆపెతోనే మాటాడేవు
చొప్పుగ నీచరితలు చూచి వెరగయ్యీని ॥ పల్లవి ॥

చెలికత్తె నీకుఁ జేసె నేననేవవిన్నపాలు
వెలయ నీచెవులార వింటివా నీవు
పిలువనంపిననీవలపులదెవులఁ
దలఁచుకొంటివా లెస్స తాలిమితోడుతను ॥ అప్ప ॥

ఇక్కువ నాకెయిచ్చినయెజ్జనిమ్మపండులు
అక్కరతోడుత నీ వందుకొంటివా
చక్కఁగ నాపెయేలికసానిపరిణామము
అక్కజముగా సారెకు నడిగితివా ॥ అప్ప ॥

దొరకొని నీకుఁజేసేదూతికలవినయాలు
సిరులఁ గైకొని యట్టె నేసితివా
పరగ నలమేలె(లు?)మంగపతివి శ్రీవేంకటేశ
అరసి వన్నెలితి వల్లాపెనుఁ గూడితివా ॥ అప్ప ॥ 173

నాదరామక్రియ

ఎంతచిత్తినో యిది పేయిత వెటువంటిదో
చెంతనున్నచెలులెల్లా శిరసులు వంచేరు ॥ పల్లవి ॥

చిన్నచేతుల నీకొప్పు చెలరేఁగి దువ్వుతాను
చన్నుల విన్ను నొత్తీ జవరాలు
పన్నుక నీవద్దనుండి పాదాలు గుద్దుతాను
నన్నలనే పొందొదల సాముచేసీవి ॥ ఎంత ॥

యేపొద్దు చూచిన నీతో యేకతాలాడుతాను
రాపుగ నీబుజము లొరసుకొనీని
తీపులనీమాటలకు తేరకొన నిన్నుఁ జూచి
ఆఁపరాక మెచ్చిమెచ్చి అలముకొనీని ॥ఎంత॥

చెలరేఁగి నీమేనల్లా పింగారించుకొంటా
సొలసి మర్మము లిచ్చె సోఁకించీని
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
యెలమి నన్నేలఁగాఁ దా నిచ్చీని విడెము ॥ఎంత॥ 174

రేకు 1230 భైరవి

తరుణిభాగ్యము మరి తలవాతిపనులెల్లా
నెరవేరిచి యేలేది నీచేతి దిఁకను ॥పల్లవి॥

సారె నీమొగము చూచె జలజాక్షి గొంతవడి
కూరిమితే చల్లె నీపైఁ గొంతవడి
చేరి నీసుద్దులు చెప్పెఁ జెలులతోఁ గొంతవడి
నేరుపు లిందాఁకాఁ జూపె నీచేతి దిఁకను ॥తరు॥

అక్కడక్కడనే వుండి ఆసచేసెఁ గొంతవడి
గుక్కగుక్క నవ్వు నవ్వెఁ గొంతవడి
మొక్కెను చేతులెత్తి మునుకొని కొంతవడి
నెక్కొని మన్నించేది నీచేతి దిఁకను ॥తరు॥

చెలఁగి వద్దికి వచ్చి చెక్కునొక్కెఁ గొంతవడి
కొలువులు సేసె నీకుఁ గొంతవడి
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
నెలఁత నేలితి ఎంతా నీచేతి దిఁకను ॥తరు॥ ॥175॥

సాళంగం

సరిమేలు గలిగితే సంతోషించఁగఁ బాడి
గరిమ నీకేల సిగ్గు కడుమెచ్చవయ్యా ॥పల్లవి॥

కలికి నిన్నుఁ జూచి కందువలకు లాచి
వెలయ నీరతులకు వేళగాచీని
పలుకులనుఁ గొసరి పయ్యదకొంగు విసరి
చెలఁగి యెన్నిచేఁతలు నేసీ మెచ్చవయ్యా ॥సరి॥

చన్నులు నీపై మోపి చవు లంతలోనె రేఁపి
మన్నుమున్నుగానే నీకు మోవి చూపీని
కిన్నెరమీటులు మీటి కెలసి వలపు చాటీ
యెన్నేసి నేరుచుకొన్న దీపెను మెచ్చవయ్యా ॥సరి॥

నిక్క రతులకుఁ బొంచి నీకు నిచ్చకమే పెంచి
గక్కన వినయములు కడు నించీని
అక్కున శ్రీవేంకటేశ అలమేలుమంగపతివి
చిక్కి నన్నేలితి వీకెఁ జేకొని మెచ్చవయ్యా ॥సరి॥ 176

సాళంగనాట

ఎన్నాళ్లనుండి కాచేవో యిందుకుఁగాను
వన్నెలఁ జూడవచ్చినవారిఁ జుట్టుకొనేవు ॥పల్లవి॥

కన్నుల నవ్వెన దాపె గయ్యాళించెను దాపె
నన్ను నీవు గోరనేల నాఁటించేవు
ఎన్ని జూదాలాడె నాపె పంచెలువేసె నాపె
చన్నులంటి నాపయ్యద జారనేల తీసేవు ॥ఎన్నా॥

వాఁడిపట్టితీసె నాపె వుదుటులు చూపె నాపె
నడుమఁ బువ్వులనేల నన్ను వేసేవు
వెడపంతాలాడె నాపె వేసెను నీసారె లాపె
జడవట్టి నన్ను నేల సరిఁ జెనకేవు ॥ ఎన్నా ॥

చేముట్టి పెనఁగె నాపె చేఁతరెల్లాఁ జేసె నాపె
నా మొగముచూచేల సన్నలు నేసేవు
[1]ఆనుక శ్రీవేంకటేశ అలమేలుమంగపతివి
కామించి నన్నేలి యంత కడు రట్టుసేసేవు ॥ ఎన్నా ॥ 177

సామంతం

కొత్తగా వచ్చినాపె నీగుణ మేమి నెఱఁగదు
బత్తినేసి లాలించితే పనికివచ్చీని ॥ పల్లవి ॥

చిగురుమోవి దెరచి చెలి యేమో విన్నవించీ
వెగటులేక నీవు వినవయ్య
జిగిమించి యంతలోనే సిగ్గువడియున్న దేమో
అగడుగాకుండాఁ గూర్మి నడుగవయ్యా ॥ కొత్త ॥

నెలఁత వినయముతో నీవద్ది కేఁటికో వచ్చీ
చెలరేఁగి యాపనులు నేయవయ్యా
యెలమి నీయెదుటను ఇచ్చక మేలో నెరపి
నెలవుగా ఆచనవు చెల్లించవయ్యా ॥ కొత్త ॥

వొయ్యన కదిపి యేమో వూడిగాలు నేసీని
ఇయ్యెడ నీ వాపెచేఁ జేయించుకోవయ్య
అయ్య శ్రీవేంకటేశ్వర అలమేల్మంగపతివి
నెయ్యాన నన్నేలితివి నీ వాకెఁ గూడవయ్యా ॥ కొత్త ॥ 178

1. ప్రావతంగము. 'ఆమని' లేక 'ఆముక' అని యుండవచ్చు.

గౌళ

ఔనయ్య మంచివాఁడ వంగనతో నేమనేవు
తానుకలిచ్చితేనే గక్కన నేలితివి ॥పల్లవి॥

యెలమి దేవులుండఁగా నెదమాటలాడేటి -
చెలికత్తెయలనేల చెనకేవు
కలిగినమేలెల్ల కాఁగిటిలో సుండఁగాను
చెలఁగి దొంతులకేల చేతులు చాఁచితివి ॥ఔన॥

బెరసినాపె వుండఁగా పేరటముపచ్చిన -
పొరుగువారినేల పొదిగేవు
యిరవైనచుట్టరిక మింటిలో నుండఁగాను
గరుసు దాఁటి వావులు కలయఁబెట్టితివి ॥ఔన॥

జాడతోడ నేసలు చల్లుతా నాపె వుండఁగా
తోడఁ బెండ్లికూఁతులతో మాఁటాడేవు
పీడ కలమేల్మంగ శ్రీవేంకటేశ నీకుండఁగా
వూడిగపువారి నెంత వోవలఁబెట్టితివి ॥ఔన॥ 179

శంకరాభరణం

విన్నాతఁడు మన్నించఁగా నేను వలదంటినా
సన్నల చాయల నీవు సాదింతరాదా ॥పల్లవి॥

మేలిమిసొమ్ములు నాకు మించి యాతఁ డిచ్చెనంటా
యీలాగుల నందరితో నేమిచెప్పేవే
చాలుకొని నాతోనే సరసమాడీనంటా
కోలుముందుగానేల గుబ్బతిలేవే ॥విన్నా॥

పలుమారు నాతఁడు నాపై బత్తిసేసెనంటా
 చెలఁగి వన్నెంత దిష్టించి చూచేవే
పిలిచి నాపై నతఁడు ప్రియములు చల్లెనంటా
 వెలయ మోమె(మెం?)త వెలవెలఁజేసుకొనేవే ॥విన్నా॥

అక్కరై శ్రీవేంకటేశుఁ డాసతో నన్నేలెనంటా
 చెక్కుచెమటలతోనేల సిగ్గువడేవే
యిక్కడనే విన్నునేలె యే నలమేలుమంగను
 యిక్కువ నన్నంటెనంటా నెంత యేఁకరేవే ॥విన్నా॥ 180

రేకు 1231 నాదరామక్రియ

వేడుకకాఁడవౌదు నీవింతలెల్లాఁ గంటిమి
 యీడుతోడాయ వలపు లిదిగో నీభాగ్యము ॥పల్లవి॥

కంకణసూడిగాలాపె కస్తూరినామము వెట్టి
 కుంకుమ గందము పూసి గుబ్బలు సోఁక
వంకరగోళ్లతోడ వడిఁ గొప్పుముడిచీని
 ఇంక నేమిచెప్పేది ఇదివో నీభాగ్యము ॥వేడు॥

మొలనూలిగంటలాపె ముంచి నీపాదాలు గుద్ది
 తలగడవెట్టి మోముతావి వలయ
పలుకుఁదేనెలు గారఁ బాటవాడీ నీయెదుట
 ఇలపై నెవ్వికకెక్కె విదివో నీభాగ్యము ॥వేడు॥

అందెలసూడిగాలాపె అందనుండి విడెమిచ్చి
 అందిఇచ్చి కొనవేళ్ల నాకుమడిచి
చెంది యలమేల్మంగమ శ్రీవేంకటేశుఁడ నీ
 ఇందు విట్టె వన్నెలితి విదివో నీభాగ్యము ॥వేడు॥ 181

లలిత

ఒక్కమనసున నిట్టె వుండఁగదవే
చెక్కటఁ జేయిపెట్టక సింగారించుకొనవే ॥పల్లవి॥

విన్నపాలు విన్నవాఁడు వేగ నింటికి వచ్చీనే
కన్నుల నవ్వినవాఁడు కరుణించీనే
సన్నలుసేసినవాఁడు సరసములాడీనే
యెన్నఁగరానిసగినాలు యెందాఁకఁ జూచేవే ॥ఒక్క॥

కానుకందుకొన్నవాఁడు కడు నిన్ను మన్నించీనే
పూసికెఱఁగినవాఁడు బుజ్జగించీనే
తానే ఇయ్యకొన్నవాఁడు తగిలి కాఁగిలించీనే
తానకమై సగినా లెందాఁకాఁ జూచేవే ॥ఒక్క॥

విందులియ్యకొన్నవాఁడు వేడుక నీకుఁ జేసీనే
చెంది వాకిట నున్నవాఁడు చేరి నవ్వీనే
అందపుశ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
ఇందుల నిన్నేలె సగినా లెందాఁకాఁ జూచేవే ॥ఒక్క॥ 182

బౌళి

నీవాదేసరసము నిన్ను నింత సేసెను
యీవేళ నలమేల్మంగ కియ్యవయ్య పంతము ॥పల్లవి॥

పొలఁతి నీకంపినపూవులచెండు దీసుక
చెలికత్తెనే వేసేవు చెలరేఁగి
కలికి దవ్వులనుండి కంటివంటా నిమ్మపంట
కొలువులోననే నీకొప్పుదాఁక వేసెను ॥నీవా॥

వీడెము నీకంపితేను వేగమే తైకొని యాపె -
వూడిగపుసతినోర నొగి వించఁగా
ఆదనే వుండి వీడేవు అందుకుఁ దనవుక్కిటి -
వీడెము నీకొంగున వెస మూఁట గట్టెను ॥ నీవా ॥

కాతరాన నీవంపినకానికపంచదార
దూతికకుఁ జవిచూపి తొరలించఁగా
యీతల శ్రీవేంకటేశ ఇల్లాలు మోవితేనె
వాతెర నంటించి నిన్ను వలపించుకొనెను ॥ నీవా ॥ 183

రామక్రియ

నీవు నేసినభాగ్యము నే మేమని పొగడేమే
యేవేళ నిన్నుఁ బాయఁడు యెంతబత్తో ఇతఁడు ॥ పల్లవి ॥

నేయఁగలసింగారాలు నేసుక నీవుండఁగాను
సోయగపుఁగన్నులనుఁ జూచీ నాతఁడు
పాయపుమదములు నీపై తొలఁకఁగాను
ఆయములెరిఁగి నిన్ను నదె మెచ్చీ నితఁడు / ॥ నీవు ॥

కొమ్మలు నీవు విట్టె కొలువులో నుండఁగాను
చిమ్మిరేఁగి కడు సంతోసించీ నితఁడు
సమ్మతించి నీవు పొరె సరసములాడఁగాను
ఇమ్ముల నిన్నిటికిఁ దా నిచ్చగించీ నితఁడు ॥ నీవు ॥

వాలుకొని మోవితేనె చవులు నీవు చూపఁగా
మేలు మేలనుచు నిన్ను మెచ్చీ నితఁడు
యేలినలమేలుమంగ ఇట్టె నీవు సేవించఁగా
వేళావేళతో శ్రీవేంకటేశుఁ డితఁడు[1] ॥ నీవు ॥ 184

1. క్రియ అభ్యాకోత్కృతము.

నాట

వెగ్గళపుఁగూరిములు విభునికిఁ జూపవే
సిగ్గులు నెరపితేను చిత్తము గరఁగునా ॥ పల్లవి ॥

వెంగెమాడి కొసరితే వేడుకలుపుట్టుఁగాక
సంగడి నూరకుండితే చప్పనేకాదా
యెంగిలిమోవితేనెలు ఇంపులు రేఁచుఁగాక
ముంగిటిఆచారాలు మోహములు రేఁచునా ॥ వెగ్గ ॥

చీరమునఁ బెనఁగితే ప్రియములు విందుఁగాక
సారె వట్టివినయాలు చౌకలుగావా
గోరికొన దాఁకించితే గురుతులై వుండుఁగాక
దాతకపుశాంతాలు తరితీపు రేఁచునా ॥ వెగ్గ ॥

కొమరెగుబ్బ లూఁదితే కోరిక గోరించుఁగాక
సముకపుఁగొలువులు జాగులుగావా
అమర శ్రీవేంకటేశుఁ డలమేలుమంగ నిన్నేలె
అమితపుగోంతనా లాపలెల్లా రేఁచునా ॥ వెగ్గ ॥ 185

ఆహిరి

ఇంక నీచిత్తమేకాని యాపెకడ మేమి లేదు
అంకెల నీకెగుణమేలర నేవు నీవు ॥ పల్లవి ॥

పవళించి వుండితే నీపాదా లొత్తనేరుచు
ఇవలఁ గూచుండి విడెమియ్యనేరుచు
నవకమై లాలించితే నవ్వులు నవ్వనేరుచు
వివరి ఇంకా నేమైనా నేరుపు మీకెఱుక ॥ ఇంక ॥

మచ్చిక నీవు సేసితే మాటలాడనేరుచు
ఇచ్చగించితే వీణె వాయించనేరుచు
పచ్చిగా మన్నించితే పక్కనుండనేరుచు
విచ్చనిచ్చ యేమైనా నేరుపు మీకెఱుసు ॥ఇంక॥

కానిమ్మనివుంటే మతి గరఁగించనేరుచు
మేనంటి నీవు గూడితే మెచ్చనేరుచు
నే నలమేలుమంగను నన్నేలితి శ్రీవేంకటేశ
నీనేరుపు లేమైనా నేరుపు మీకెఱుసు ॥ఇంక॥ 186

రేకు 1232 గౌళ

తలఁచుకోవలదా తరుణివినయములు
పిలిపించుకొందురా ప్రేమగలచోటను ॥పల్లవి॥

కప్పురపువాసనలకమ్మనినోరఁ జెలియ
చెప్పరానిప్రియములు చెప్పెఁగా నీకు
తొప్పఁదోఁగ నొసలికస్తూరి బోఁటులు రాల
ముప్పిరిగొన సారెకు మొక్కెఁగా నీకు ॥తలఁ॥

గారవించి యాసతోడఁ గంకణాలచేతుల
గోరఁ జెక్కునొక్కి వేఁడుకొనెఁగా నిన్ను
కూరిమి నెందుకోకాని కుంకుమగుబ్బల నొత్తి
నేరుపుతోఁ గాఁగిట వించెఁగా నిన్ను ॥తలఁ॥

సోయగపుఁగన్నుల సొలసిసొలసి చూచి
నేయరానిచెలిమిలు సేసెఁగా నీతో
యీయెడ శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
ఆయమంటి కూడి ముదమందెఁగా నీతో ॥తలఁ॥ 187

బౌళి

ఎంతని పొగడవచ్చు విద్దరిమీనేరుపులు
సంతోసములాయ సతులకెల్లాను ॥పల్లవి॥

చనవు గలిగితేను చవులు దానె పుట్టు
మనసు లెనసితేను మర్మములంటు
మొనసివుండితేను ఇంపులును దైవారు
తనుఁగొంటె మీయందే కలిగె నీగుణాలు ॥ఎంత॥

మచ్చికలు సతమైతే మమతలు నెలకొను
ముచ్చటలాడినచోట మోహాలు రేఁగు
కుచ్చికుచ్చి పెనఁగితే గుబ్బతిలుఁ చమకము
మెచ్చులుగా యీసుద్దులు మీయందే వింటిమి ॥ఎంత॥

విందు లొనగూడితేను వేడుకలు వెలవెట్టు
కందువ సమరతులు కడుఁజొక్కించు
చెంది యలమేల్మంగవు శ్రీవేంకటేశుఁ డితఁడు
పొందులు మీయందే యిపుడు దెలిసితిమి ॥ఎంత॥ 188

పాడి

చిత్తగించవయ్య యేల సిగ్గులతో నవ్వేవు
బత్తిగలవారిమీఁద పరాకు గావచ్చునా ॥పల్లవి॥

కిన్నెరమీటులలోనే కెరలికెరలి నీకు
విన్నపాలు నేసీని వెలఁది
సన్నలాను చాయలాను జారినపయ్యదలోని-
చన్నులనే కానికలు పారెకుఁ జూపీని ॥చిత్త॥

నేనేటిరాగాలలోనే చెలరేఁగిచెలరేఁగి
నేసలుచల్లీ వలపుచెలియ
మూసినముత్తెమువంటిమోవినే నోరూరించి
ఆసల విందులుచెప్పీ నదివో నీకును ॥ చిత్త ॥

చెప్పినగీతములలో సిగ్గు గులికికులికి
కప్పురవిడెములిచ్చీఁ గలికి
యిప్పుడే శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
కప్పి నన్నేలితి వాపెఁ గరుణించవయ్యా ॥ చిత్త ॥ 189

వసంతవరాళి

కొత్తపొందో పాఁతపొందో కొమ్మతో మాటాడవయ్యా
బత్తిగలవారిమీఁదఁ బరాకు చూపుదురా ॥ పల్లవి ॥

చెక్కులవెంటఁగా రేచిరుఁజెమటఁతోడ
విక్కివిక్కి చూచీని వెలఁత నిన్ను
వెక్కసపుఁదనకొప్పు వీఁపువెంట జారఁగాను
తక్కక నిమ్మపంటఁ దాఁకవేసీ నిన్ను ॥ కొత్త ॥

గుబ్బతులై పయ్యదలో గుబ్బలు గానరాఁగాను
ముట్టిపానఁ జేతులెత్తి మొక్కీ నీకు
తట్టితోడ ముక్కర గదలఁగాఁ బెదవులెత్తి
మెట్టిపి పేరఁబిలిచీ మిక్కిలి నిన్ను ॥ కొత్త ॥

అదనెఱిఁగి ముంగిట నందెలు గల్లురనఁగ
యెదురుగా వచ్చి కానుకిచ్చీ నాపె
యిదె శ్రీవేంకటేశ్వర యే నలమేలుమంగను
కదిసి నన్నేలితివి కాఁగిలించీఁ దా నిన్ను ॥ కొత్త ॥ 190

కురంజి

మేలుమేలు సాముసేయ మేటిజాణ వౌదువు
    చేలకొంగున నాపెకు చెమట దుడిచేవు ॥పల్లవి॥

అంగనగట్టిచన్నులు అడియాలమైనట్టి-
    సంగడాలంటా నీవు సారె నెత్తేవు
    అంగవించి యప్పటివి ఆపెకాఁగితే నీవు
    చెంగటిగరిడీయంటా చేరి సాయ విహరు ॥మేలు॥

కాంతమేనఁ బూసినకస్తూరిబేఁటులు రాలి
    సంతత మెట్టమన్నంటాఁ జల్లుకొనేవు
    పంతముతో నీవాపెబంగారువంటి మేను
    వింతలుగా కంబము గావించుక పెనఁగేవు ॥మేలు॥

అలమేలుమంగరతు లట్టె విన్నాణాలంటా
    తలఁచి శ్రీవేంకటేశ తమకించేవు
    చెలరేఁగి యాపెమోవి చెఱకుఁబిప్పెయంటాను
    చలువగా వేడుకతోఁ జవిగొనేవు ॥మేలు॥ 191

ఆహిరి

ఏమి నేరుచుకొంటివి తొలయించేవు మతుల
    కామించి వచ్చినవారిఁ గరుణించవయ్యా ॥పల్లవి॥

కానుకంపి యాపె వేళ గాచుకొనియుండఁగాను
    వీనుల విన్నాపెను వెదకించేవు
    మోనముతోఁ జేతులెత్తి మొక్కి యాపె వుండఁగాను
    ఆనుకొని వీదినుండి యాపెవంకఁ జూచేవు ॥ఏమి॥

వీటనున్నయాపె నీకు విన్నపాలు సేయఁగాను
మాటుననున్నాపెతోను మాటలాడేవు
సాటికిఁ జుట్టమైనాపె సరసములాడఁగాను
నాటకపుసతితోన నవ్వులు నవ్వేవు ॥ఏమి॥

అ(అ:)లమేలుమంగ యాపె అక్కననేవుండఁగాను
కొలువులోనున్నాపెను గోర నొత్తేవు
నెలవై శ్రీవేంకటేశ నే నూడిగము సేయఁగా
చెలికత్తెయినాపెఁ గని సిగ్గునఁ గొంకేవు ॥ఏమి॥ 192

రేకు 1233 పళపంజరం

సరుసఁ గూచుండవే సరసములాడవే
శిరసువంచుకోనేల చిన్నదానవటవే ॥పల్లవి॥

పలుకులనైతేను పచ్చికప్పురాలు రాలీ
తిలకించితే మోవిఁ దేనె చిందీని
చెలువుఁడు చెనకితే సిగ్గుతోడఁ బెనఁగేవు
చెలియరో నీవింకాఁ జిన్నదానవటవే ॥సరు॥

ములకనవ్వులనైతే ముత్యాలు వొడమీని
నిలువు నూరు వండీవి నీమురిపేలు
బలిమిఁ జన్నులంటితే పయ్యెదకొంగు మూసేవు
చిలుకరాదా వలపు చిన్నదానవటవే ॥సరు॥

సంతడిచూపులనైతే చల్లఁగా వెన్నెలగాసీ
కందువ నెమ్మోమువఁ గళ లుబ్బీని
అందపుశ్రీవేంకటేశు నలమేల్మంగవు నీవు
చెంది మరీఁ గొసరేవు చిన్నదానవటవే ॥సరు॥ 193

పాడి

ఎంత గట్టువాయవైతి వేమే నీవు
అంతలో నీతొడ మోపే వాతనిపై నీవు ॥ పల్లవి ॥

హత్తుకొని చదరంగ మాతఁడు నేను నాడఁగా
యెత్తులు చెప్పవచ్చేవు యేమే నీవు
యిత్తల నేఁ బరాకైతే పిదేసందుగా నాతని-
నొత్తేవు కొనగోర నొల్లనే నీవు ॥ ఎంత ॥

పచ్చిమాట లాతఁడు నాపై మోవనాడితేను
ఇచ్చకాలకు నవ్వే వేమే నీవు
కొచ్చి నేను తలవంచుకొనివుండఁగా నాతనిఁ
దచ్చి నీచన్నుల వీఁపు దాఁకించేవు నీవు ॥ ఎంత ॥

గెలిచి నేఁ బెనఁగఁగా కెరలి నీవూ నాతని-
నెలమిఁ గాఁగిట నించే వేమే నీవు
అలమేల్మంగను నేను ఆతఁడు శ్రీవేంకటేశుఁ-
డిల నన్నేలె నాతని కేమౌదువే నీవు ॥ ఎంత ॥ 194

స్వామవరాళి

విన్ను నీవెఱఁగలేవు నేరుపు లేమిచూపేవే
చన్నులమీఁదిపయ్యద చక్కఁబెట్టుకోరాదా ॥ పల్లవి ॥

సారె నాతనితో నెంత సరసములాడేవే
జారుఁగొప్పు ముడుచుకో చక్కఁగా నీవు
కేరికేరి యెందాఁకా కిలకిల నవ్వేవే
కారేటిచెక్కుచెమట కడుగుకోరాదా ॥ విన్ను ॥

దాకొని యాతనిమోము తప్పకేమి చూచేవే
కోక చక్కఁగట్టుకో గుట్టుతో నీవు
కాకరితనముతోడ కతలేమి చెప్పేవే
తూకొని తమ్మబేంట్లు తుడుచుకోరాదా ॥విన్న॥

బలిమి నొద్దఁగూచుండి పాదా లేమిగుద్దేవే
అలపు దీరుచుకో అంతలో నీవు
అలమేల్మంగను నేను ఆతఁడు శ్రీవేంకటేశుఁ-
డలమె నన్నిఁక నీవు నండనే కూడరాదా ॥విన్న॥ 195

హిందోళం

ఎక్కడలేనిమాటలు నేమిచెప్పేవు
పక్కన నేము సేసినభాగ్య మిదిగాదా ॥పల్లవి॥

నీవద్ది కాపె వచ్చితే విద్దురమేలుకొంటివి
సేవసేయఁజూచితేను చెంగలించేవు
మోవి చూచినంతలోనే ముంచి నోరూరీ నీకు
వావిరి [1]నింతానింత వలపే కాదా ॥ఎక్క॥

సరుసఁ గూచుండితేనే సగచో టిచ్చితివి
శిరసు దువ్వితేనే చిమ్మరేఁగేవు
గరిమఁ బాదాలొత్తితే కడుఁజెమరించీ నీకు
వరుసతో నింతానింత వలపే కాదా ॥ఎక్క॥

బాగాలు చేతికిచ్చితే పచ్చడము గప్పితివి
చేగదేఁ గూడితేనే సిగ్గువడేవు
యీగతి శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
వాగమైన దింతానింత వలపే కాదా ॥ఎక్క॥ 196

1. ఇదంతా అని యర్థమా? 'అంతావంత శరీరశోషణ' మను పూర్వప్రయోగమును బోలినది.

సింధురామక్రియ

అంతలో నితఁడు మగఁడాయనా నీకు
బంతికి వచ్చి నీవేల బాఁతిపడేవే ॥ పల్లవి ॥

మాయింట నాతఁడు నేను మాటలాడుకొనఁగాను
నాయము లేమిచెప్పేవే నడుమ నీవు
చేయిచాఁచి నే నూరకె చెనకితినంటా నీవు
పూయక దూలపై యేల పూనుకవచ్చేవే ॥ అంత ॥

చయ్యన నాతనిపై వసంతము నేఁ జల్లఁగాను
పయ్యదఁ దుడువనేలే బత్తితో నీవు
వొయ్యనే పవ్వళించేటివోవరి కతఁడు రాఁగా
గయ్యాళితనాననేల కైలాగిచ్చేవే ॥ అంత ॥

నెట్టనఁ బానుపుమీఁద నే నితఁడు నుండఁగాను
వొట్టుక నీవేల పాదాలొత్తవచ్చేవే
యిట్టె శ్రీవేంకటేశుఁడే నలమేలుమంగను
జట్టిగా నన్నేలె నీవు సవతి వేలయ్యేవే ॥ అంత ॥ 197

పూర్వగౌళ

మాముందర నీవేల మలఁగులు వెట్టేవు
యీమతకములెల్లా మీయిక్కువలు గావా ॥ పల్లవి ॥

వీడెము చేతికియ్యవే విభుఁడు నీమోము చూచి
యీడుతోడై కూరె చుండు తెలియగాదా
వేడుకఁ బాదాలొత్తవే వెసఁ బవ్వళించినాఁడు
జాడతోడ నీకదే సన్నగాదా ॥ మాముం ॥

యేకతాన మాటాడవే యేమిటికో పిలిచీని
లాకల నీరతులకు లాచుటగాదా
పైకొని తెరవేయవే పచ్చడము గప్పుమనీ
నీకు నాతనికి నివే నెపములు గావా ॥మాము॥

చెలఁగి కాఁగిలించవే చేయి నీమీఁద వేసీని
కలయికలకు సదే కందువగాదా
అలమేలుమంగవు నీ వతఁడు శ్రీవేంకటేశుఁ-
డలమె నిన్నుఁ జెల్లెల నందుకు నే లోఁగాదా ॥మాము॥ 198

రేకు 1234 కాంబోది

ఆఁటదానిఁ గంటిఁ జాలు నానలు వుట్టించేవు
పాటించి యేపొద్దు నిదేపనియై వున్నాఁడవు ॥పల్లవి॥

రెప్పలెత్తి చూచిచూచి రేఁచేవు వలపులు
కప్పురము నీకాపె కానుకియ్యఁగా
నెప్పున నిందుకవటి నీతోఁ బొందుసేసితేను
ఇప్పుడిట్టె యాపెగుణ మిఁక నెంతసేతువో ॥ఆఁట॥

నవ్వులు నవ్వినవ్వి నసలెఁతెట్టేవు నీవు
పువ్వుల నీపాదా లాపె పూజించఁగా
జవ్వని యేపాటి నీతో సరసములాడినాను
ఇవ్వల నాపెమనసు యెంత గరఁగింతువో ॥ఆఁట॥

మొలకచన్నుల వట్టి మోవితేనె లానేవు
అలరి నీకాపె గంద మట్టి పూయఁగా
అలమేలుమంగను నే నవఁగా శ్రీవేంకటేశ
ఇల నన్నేలితి వాపె నెంతగా మన్నింతువో ॥ఆఁట॥ 199

### ఆహిరి

ఏమిసేసుకొంటిరో ఇందాఁకా మీరు
ఆముకొని మిమ్ము నేము అడుగసిగ్గయ్యీని ॥పల్లవి॥

కొమ్మకొప్పులోనున్నగొజ్జఁగరేకులచొప్పు
వుమ్మడి నీమేనిమీఁద నున్న దిదిగో
కమ్మటి నాపె గుబ్బలకస్తూరి గందము
దుమ్ము రేఁగి పచ్చడానఁ దొప్పఁదోఁగి వున్నది ॥ఏమి॥

సతిచెవులఁబెట్టినజవ్వాదికరఁగులు
మితిమీరి నీబుజాలమీఁద నున్నవి
తతి నాపె పెదవులతములపుఁజెదరులు
కతలుగా నీచెక్కులఁ గానుపించెను ॥ఏమి॥

అలమేలుమంగపాదాలందు లత్తుకరేక
మెలుపున నీనొసలిమీఁద నిండెను
యెలమి శ్రీవేంకటేశ ఇంతలో నన్నేలితివి
తొలఁతనే యాపెగుఱుతులు ధరించితివి ॥ఏమి॥ 200

### సామంతం

వట్టిగుట్టు సేసుకొని వలపించ వచ్చితివి
బట్టబయలు నవ్వితే భ్రమసునా విభుఁడు ॥పల్లవి॥

చేయఁగలసేవలు సేసి చూపవలెఁగాక
చాయ సేసుకుండితేను సమ్మతులౌనా
పాయపుదాననంటాను పానుపుపై నుండేను
కాయజకేలివి యెట్టు గరఁగునే విభుఁడు ॥వట్టి॥

మనసులోఁగలమాట మందలించవలెఁగాక
తనలోనే దాఁచుకొంటే తారుకాణౌనా
మనుపైనయాలనంటా మాకువలె నుండేను
తనివోవిరతి నెట్టు దరించునే విభుఁడు ॥ పట్టి ॥

అలమేల్మంగచెల్లెలనై వవావలెనే కూడ-
వలెఁగాక గోలవైతే వసమయ్యీనా
కలయుచో పిగ్గునఁ గాఁగిలించు(చఁ)కుండితేను
చెలఁగి యెట్టు చిక్కీనే శ్రీవేంకటవిభుఁడు ॥ పట్టి ॥ 201

కాంబోది

చెలియరో నీమగఁడు నేసినభాగ్యము లివి
యెలమి విందుకు నాకఁ దెంతనోఁచెనే ॥ పల్లవి ॥

వంచి నీవు మొక్కితేను వలపులు రాలీని
ముంచి మాటలాడితేను ముద్దుగారీని
పంచలఁ బొలసితేను పైఁడిపొడి దొరిగీని
యెంచరాదు నీసింగార మేమిచెప్పేదే ॥ చెలి ॥

ముసిముసిగా నవ్వితే ముత్యాలు రాసులయ్యీ
కొసరి చూచితే మెఱుఁగులు రేఁగీని
ముసుఁగు దీసితేను మోహనమే పడిసీని
యొసఁగిననీవిలాస మేమిచెప్పేదే ॥ చెలి ॥

నిలిచితే నీపగటు నిలువు నూరు పండీని
సొలసితే నీవేడుక కొల్పిరి పిరే
యెలమి శ్రీవేంకటేశుఁడేలినలమేల్మంగవు
యెలయింపునీ సొరవు లేమిచెప్పేదే ॥ చెలి ॥ 202

సౌరాష్ట్రం

మామన సేల సోదించి మాటలాడించేవు నీవు
నీమన సెఱఁగనిది నేము చెప్పేమా ॥ పల్లవి ॥

వాడికై నయాపె నిన్ను వలపించుకుండఁగాను
వేడుకకత్తెలకేల వెంగెమాడను
జాడతోడ నేము నిట్టె సంతోసించవలెఁగాక
పాడిఁబంతా లెంచితేను వచ్చేదేలదా ॥ మామ ॥

మచ్చికై నయాపె నీతో మంతనములాడఁగాను
యిచ్చకురాండ్లకేల యీసురేఁగను
మెచ్చిమెచ్చి యాపొందే నీమెదఁ గట్టడముగాక
విచ్చి చెప్పఁబోతేను వేసటగాదా ॥ మామ ॥

రతివేళ నాపె నిన్ను రాఁపులింత సేయఁగాను
సతమైనవారికేల జంకించను
తతి వలమేలుమంగపతివి శ్రీవేంకటేశ
యితవై నన్నేలితివి యిది గొత్తగాదా ॥ మామ ॥ 203

హిందోళవసంతం

ఎన్నటిచుట్టరికమో యీపెకు నీకు
సన్నలమొక్కులు మొక్కి సంతసించరాదా ॥ పల్లవి ॥

వాలుకచూపులఁ జూచి వావులు చెప్పీఁ జెలి
ఆలించి విని కూచుండుమనరాదా
చేలకొంగు మాఁటువేసి చిఱునవ్వులు నవ్వీ
కేలుదాఁచి వలపులు కెరలించరాదా ॥ ఎన్న ॥

చేరి తనమోము చూపి సిగ్గులు నెరపి నీకై
జారుఁగొప్పు చక్కఁబెట్టి చనవీరాదా
నేరుపుతో నొయ్యారాన విలిచి కూరిమి చల్లి
గారవాన లాలించి కాఁగి లియ్యరాదా ॥ ఎన్న ॥

మోవితేనె లూరఁగాను ముందెట (ముంగిట?) నున్నది తాను
చేవదేరె నీఁక నీవు చెనకరాదా
వేవేల కలమేల్మంగవిభుఁడ శ్రీవేంకటేశ
యీవేళ నన్నేలితివి యిద్దరూఁ గూడరాదా ॥ఎన్న॥ 204

రేకు 1235 కన్నడగౌళ

ఎదురుచూచీ నీకు నెప్పుడు వత్తువోయంటా
పదివేలుగా విన్నపములు సేసితిమి ॥ పల్లవి ॥

చేరఁ దేసికన్నులఁ జెలి విన్నుఁ జూచెను
కోరినీకు వలచి ఇక్కువ నున్నది
నేరుపుతోఁ గానుకగా విమ్మపందంపె విదె
వేరు సేయక రావయ్య వెలఁదికడకును ॥ ఎదు ॥

కొండలంతలేసిపెనుగుబ్బలు నీకు మీఁదెత్తి
విందుమనసెల్లాను నీపైఁ బెట్టి
దండిగా నేపొద్దూను తపము సేసీ నీకు
మెండుకొన్నకరుణతో మెలుఁతఁ జూడవయ్యా ॥ ఎదు ॥

ముంచి మూరెఁడంతకొప్పు వంచి నీకు మొక్కెను
అంచెలఁ జెప్పరానిప్రియము చెప్పెను
కొంచ కలమేలుమంగఁ గూడితి శ్రీవేంకటేశ
యెంచక మన్నించవయ్య ఇట్టె కలకాలము ॥ ఎదు ॥ 205

పాడి

నేరుపకువయ్యా నాకు నీ విప్పు డాకటాకట
తారుకాణలై వనితలఁపులోదానను ॥ పల్లవి ॥

గోరికొన నూఁదఁజాల గుంపెన చూపఁగఁజాల
నేరము లెంచఁజాల నిన్నుఁజూచి
వారివీరివలె నేను వాసులఁ బోరలఁజాల
చేరి నీ కేపొద్దు నేను సేవసేసేదానను ॥ నేరు ॥

మందెమేళములు నేర మనసు సోదించనేర
నిందలుగట్టఁగనేర నిన్నుఁజూచి
అందరివలె నే నీచే నానలు వెట్టించనేర
విందువలె వచ్చితే నీవేడుకలోదానను ॥ నేరు ॥

పెనఁగులాడఁగ నోప పెలుచుఁదనాల కోప
చెనకి విన్నింత దూరువేయఁగ నోప
యెనసితివి శ్రీవేంకటేశ నన్ను మన్నించి
మనికకు నలమేలుమంగనైనదానను ॥ నేరు ॥ 206

రామక్రియ

సుద్దులేమి యడిగేవు చూచిచూచి నవ్వుకొంటా
వొద్దువొద్దులాలించి బుజ్జగింతువుగాక ॥ పల్లవి ॥

సిగ్గువడివున్నయట్టిచెలియ ని న్నేమనీని
యెగ్గుపట్టనేరనిది యేమనీని
వొగ్గి నీకె జవ్వనము వొడిగట్టి యేమనీని
అగ్గమై నీవే మాటాడి యాదరింతువుగాక ॥ సుద్దు ॥

మిగులా వలచినట్టిమెలుఁత నిన్నేమనీని
యెగసక్కెమాడ వి(ది?)ది యేమనీని
మొగము చూచి నీకు మొక్కుచున్న దేమనీని
మగఁడవై నీవిన్నిటా మన్నింతువుగాక ॥సుద్దు॥

మచ్చికై నయలమేలుమంగ నిన్నేమనీని
యిచ్చకురాలైనది యేమనీని
పచ్చిగా నీకాఁగిటిలో పాయకున్న దేమనీని
యిచ్చట శ్రీవేంకటేశ యేలుదువుగాక ॥సుద్దు॥ 207

దేసాళం

ఇక్కువైననీరమణుఁ డెట్టుండినా నేమి
పెక్కుసతులుగలుగుప్రియుఁ డాతఁడు ॥పల్లవి॥

వేమారు నాతని వెంగెములాడకువే
కామించియున్నసిగ్గరి యాతఁడు
చేముంచి కొనగోరఁ జిమ్ములు చిమ్మకువే
నేమముతోనుండేటివిందుదొర యతఁడు ॥ఇక్కు॥

అట్టునేసి యందరితో అంతుల నాడకువే
గుట్టుతోడనుండేటిగుణి యాతఁడు
చుట్టిచుట్టి యాతనిమెయి సోదించి చూడకువే
నెట్టుకొన్నతిప్పులేనినిజమరి యాతఁడు ॥ఇక్కు॥

కొచ్చికొచ్చి నీవంత కోరి కొసరకువే
ఇచ్చకుఁడు మొదలనే హితుఁ డాతఁడు
అచ్చపుటలమేల్మంగ నలయించకువే నిన్ను
విచ్చనవిడిఁ గూడె శ్రీవేంకటేశుఁ డతఁడు ॥ఇక్కు॥ 208

ఆహిరి

ఆసలఁబెట్టి యేల అలయించేవు
పోసరించఁజేసి యిట్టె భోగించరాదా ॥ పల్లవి ॥

కేలుఁగేలు గీలించి కెరలింపుమాటలాడి
చేలకొంగువట్టి చెలిఁ జిమ్మిరేఁచేవు
మేలములు వచరించి మేనెల్లాఁ జెమరింపించి
నాలిసేసి యంతలోనే నవ్వులు నవ్వేవు ॥ ఆస ॥

విందులమోవి మోపి వేడుక నోరూరించి
కందువలంటి మనసు గరఁగించేవు
పొందులసాములుసేసి పులకలు వుట్టించి
పందేలువేయుచును తప్పకచూచేవు ॥ ఆస ॥

సరుసనే నిలుచుండి చన్నులపై నొరగుచు
సురతపువిద్యలను చొక్కించేవు
అరిది శ్రీవేంకటేశ అలమేలుమంగఁ గూడి
తెరవేసుక తెప్పలఁదేలించేవు ॥ ఆస ॥ 209

కాంబోది

వేఁటలాడివచ్చేనంటా వేసాలు సేసేవు మాతో-
నేఁటికి నిదెట్టు నీకు యితవాయనయ్యా ॥ పల్లవి ॥

జొబ్బిలినజవ్వాది జొటజొట వడియఁగ
నిబ్బరపుఁదేనెకంపు నిగుడఁగాను
గుబ్బలపై పేరులగురిగింజ లొత్తఁగాను
గబ్బిచెంచెతల నెట్టు కాఁగిలింతువయ్యా ॥ వేఁట ॥

పువ్వొడి మైనిండ రాలి పొదిగొని వుండఁగాను
కప్పురమే తిని మోవి గాజుగట్టఁగా
కప్పినపారిటాకులు కళబెళమనఁగాను
చప్పుడిచెంచెతలతో సంగతెట్లాయనయ్యా ॥ వేఁట ॥

తలపై మొల్లవిరుల కలులు మూఁగుకరాఁగా
చిలుకబాసలు నెలవుల రేఁగఁగా
అలమేల్మంగను నన్నుఁ నలమి శ్రీవేంకటేశ
పెలుచఁజెంచెతలతోఁ బెనఁగుటెట్లయ్యా ॥ వేఁట ॥ 210

రేకు 1236 సింధురామక్రియ

ఎంతవలచినదో యీపె నీకు
ఇంతేసిప్రియాలు చెప్పీ నియ్యకొనరాదా ॥ పల్లవి ॥

చిత్తడిచెమట గార సిగ్గులు లోలో జార
బత్తితోఁ బాదాలొత్తీఁ బడఁతి నీకు
బిత్తరిచూపులతోడఁ బెనుఁగొప్పు గొంత వీడ
హత్తి నీకు విడెమిచ్చీ నందుకోరాదా ॥ ఎంత ॥

పువ్వులదండలు వేల పులకలు మేనఁ దేల
వువ్విళ్లూర సేవసేసీ సువిద నీకు
నవ్వులు నెలవి నూర ననుపులు గడుమీర
నివ్వటిల్ల మాటలాడీ నీవు వినరాదా ॥ ఎంత ॥

చన్నులు గానరాఁగా జవ్వనము మించిరాఁగా
వన్నెపచ్చడము గప్పీ వనిత నీకు
ఇన్నిటా శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
నిన్నుఁ గూడి మెచ్చుమెచ్చీ నీవూ మెచ్చరాదా ॥ ఎంత ॥ 211

ఆందోళి

ఏల వొడ్డించుకొనేవు యియ్యకోరాదా
మేలుదిగనక నీతో మేలమాడీఁ జెలియ ॥ పల్లవి ॥

ముంగురులఁగుచ్చినముత్యాలు గదలఁగా
బంగారుపువ్వులచీరపయ్యెద జార
కంగుకఁగుమమచును కంకణా లొరయఁగాను
వుంగరాలవేళ్ల నీవాదివట్టీఁ జెలియ ॥ ఏల ॥

పెనుఁగొప్పుపై వజ్రాలబిల్లలు మెరవఁగాను
మినుకుఁగమ్మలకాంతి మించఁగాను
పెనగొన్నహారములు బెరసి వుయ్యాలలూగ
పెనుకొని పలుమారు మొక్కీ నీకుఁ జెలియ ॥ ఏల ॥

పౌలుపైనమాణికపుబుజకీర్తులు వెలయ
ములువాఁడిచన్నులు మోము కెగర
అలమేలుమంగపతివైనశ్రీవేంకటేశ్వర
కలయుమనుచు నిన్నుఁ గాఁగిలించీఁ జెలియ ॥ ఏల ॥ 212

లలిత

చెప్పితి మిప్పుడే నీకు చెలులము బుద్ధులెల్లా
వొప్పుగావి తగినట్టు వూహించుకొనవే ॥ పల్లవి ॥

పందేలు వేవేవేమే బలువునితో
అందుకు నీ వోడితేనే అలవయ్యేవా
అంది సాములుచేసేవే యాతనితోను
కిందఁ జిక్కితే మోవివిందు వెట్టేవా ॥ చెప్పి ॥

సంగడిఁ గూచుండేవేమే సరసునితో
యెంగిలి [1]మోవెంటించితే నియ్యకొనేవా
ముంగిటికి వచ్చేనంటా మొక్కేవే నీవు
చంగనఁ గాఁగిలించితే సమ్మతించేవా ॥ చెప్ప ॥

పీఁదెమిచ్చేవేమే శ్రీవేంకటేశుకు
యీడుగాఁ గూడితేను యిచ్చగించేవా
యీడనే యలమేల్మంగ యిరవైతివే
వాడిక నీ వాతనివలపు చేకొనేవా ॥ చెప్ప ॥ 213

సాళంగం

ఎన్ని జాణతనాలాడే వేమిసేసె విన్నాతఁడు
నిన్ననే యాతఁడు నాకు నేరిపినాఁడనేవు ॥ పల్లవి ॥

మొనసి నీపతివద్ద మోమేల వంచేవంటే
వెనుకొన్న నీకొప్పు వేఁగనేవు
మనసిచ్చి యాతనితో మాటలాడుమంటేను
తనరిన మోవి మెత్తనిచిగురనేవు ॥ ఎన్ని ॥

సూటిగా నాతనిదిక్కు చూడరాదా యంటేను
వాఁటపుఁగనుఁగొనలు వాండ్లనేవు
నాఁటుకొన్న నెలవులనవ్వయినాఁ జూపుమంటే
యీటునఁ జెక్కులకాంతు లెండగాసీ ననేవు ॥ ఎన్ని ॥

యేలిన శ్రీవేంకటేశు కెదిరి కాఁగిలిమ్మంటే
రాలవంటిచన్ను లొరసీననేవు
యీలీల నలమేల్మంగ యితఁడు గూడె(డి?)నిమ్మంటే
వోలిఁ బెండ్లాడినవాఁడే వొద్దికైతివునేవు ॥ ఎన్ని ॥ 214

1. మోవి+అంటించితే.

గౌళ

నీ కతఁడు మేలువాఁడు నీవూ మేలుదానవు
జోకతో వొద్దఁగూచుండీఁ జోటియ్యఁగదవే ॥ పల్లవి ॥

వాడికవలపులకు వాసు లెంచుకొననేల
వేడుకచెనకులకు వేసరనేల
జోడువాయకున్నందుకు సొంటులు సోదించనేల
పీడెమిచ్చే నందుకో చెలి విభుఁడు నీకు ॥ నీక ॥

తారుకాణలై నమీఁద తలవంచుకొననేల
కూరిమిగలుగుచోటఁ గొసరనేల
చేరి వేఁడుకొనేవేళ సిగ్గులువడఁగనేల
పేరుకొని నూఁకొనవే ప్రియుఁడు నిన్ను ॥ నీక ॥

మేలములు సలుపఁగా మించి వాద్దించుకోనేల
కాలుదొక్కి పెండ్లాడఁ గడమలేల
అలవు తొల్లే నీవు అలమేల్మంగవు నిన్ను-
నేలె మొక్కవే శ్రీవేంకటేశుఁడు నేఁడు ॥ నీక ॥ 215

లలిత

అప్పు డేమందువో నీవు అందు కోపితేఁ జెవకు
చెప్పితి మిప్పుడే నీచిత్తముసుమీ ॥ పల్లవి ॥

పలికించేవు మామాట పచ్చికప్పురముసుమీ
చెలిమిసేసేవు అది చిగురుసుమీ
వలపించుకోవచ్చేవు వంతుకు నోరూరుఁజుమీ
కలసేవు మాచన్నులు గట్టులుసుమీ ॥ అప్పు ॥

నగించేవు వమ్మ సారె నాము నీపైఁ బారుసుమ్మీ
మొగమే చూచేవు కడుఁ దగులౌఁ జుమ్మీ
సొగిసి మోవెడిగేవు చొక్కమందులౌఁ జుమ్మీ
తగమేలమాడే వదె మంచాలౌఁ జుమ్మీ ॥ అప్పు ॥

మలసి మైసోఁకించేవు మర్మములు రేఁగుఁ జుమ్మీ
బలిమిఁ గూడేవు కళలంటీఁ జుమ్మీ
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
ఇల నన్నేలితివి మేలిఁకఁ జూచుకొమ్మీ ॥ అప్పు ॥ 216

రేకు 1237 సామంతం

చెల్లునమ్మ నీవేమి నేసినాను నీవిభుఁడు.
యెల్లనాఁడు నిన్నుఁ బాయ కేలేవాఁడుగనక ॥ పల్లవి ॥

సంకెలేక పూవులు సారెఁ గోసే వదియేమే
అంకెల నవి మరుని కమ్ములు గావా
కొంకక చిగురాకులు కోవిలకు మేపేవేమే
కొంకులేనియడిదాలకొనలు గావా ॥ చెల్లు ॥

విందుగాఁ జకోరాలకు వెన్నెల దాగించేవేమే
చందురునికిరణాలసంపదగాదా
మంచరిం(లిం?)చి పన్నీడు చిమ్మనఁగోవిఁ జిమ్మేవేమే
పొంది యది మంచునసే పుట్టినది గాదా ॥ చెల్లు ॥

చెట్టులమందులు దెచ్చి చిలుకల కిచ్చేవేమే
పట్టినవసంతునిపంటలు గావా
గుట్టున శ్రీవేంకటేశుఁ గూడి యలమేల్మంగవు
అట్టె చోఁపేవేమే యలు లందలివే కావా ॥ చెల్లు ॥ 217

వరాళి

ఆకె వద్దనుండఁగానే అందుఁ గూచుండుమనేవు
    నీకు వలసితే మరి నెలఁతలు లేరే ॥పల్లవి॥

పొరుగుండేవారినేల పొదివట్టవచ్చేవు
    చెరి నీతో నవ్వేవారిఁ జెనకరాదా
    మేరతోడిపూడిగపుమెలఁతను నన్నంటేవు
    బీరపునీదేవులతోఁ బెనఁగరాదా ॥ఆకె॥

తెరలోనివారినేల దిష్టించి చూచేవు
    వరసమాదేవారినే సాదించరాదా
    ఘొరుగుననున్ననన్నుఁ బోరచి పెట్టుమనేవు
    [1]సరినున్నకాంతమోవి చవిగొనరాదా ॥ఆకె॥

కొలువులోనున్నవారికొప్పేల దువ్వేవు
    లలి నలమేల్మంగనే లాలించరాదా
    చెలికత్తైనైననన్ను శ్రీవేంకటేశ కూడేవు
    అలమి పురమాపెనే యాదరించరాదా ॥ఆకె॥ 218

ఆహిరి

తక్కక యాదరింతు పితడఁబి నెప్పుడు నీవు
    వొక్కటిటివే చనవాసఁగవయ్యా ॥పల్లవి॥

మక్కువ నీతో నాపె మాటలాడీ వినవయ్యా
    చిక్కనితేనెలు మోవిఁ జిందఁగాను
    చెక్కులచెమటతోడఁ జేసీ కొలువు నీకు
    మిక్కిలివేడుక మతి మెఱయఁగను ॥తక్క॥

1 సరిన్=ఎదుట కావచ్చు.

నంటున నీతో నిట్టే నవ్వీఁ జిత్తగించవయ్య
జంటలై దంతకాంతులు సారె మించఁగా
అంటిముట్టి పూడిగము లప్పటిఁ జేసీ నీకు
పెంటలై నపులకలు పెనఁగొనఁగాను ॥తక్క॥

సొలపుఁజూపుల నిన్నుఁ జూచీఁ గనుఁగొనవయ్య
కొనకు రెప్పలమించు దైవారఁగాను
చెలియలమేల్మంగను శ్రీవేంకటేశ కూడితి –
విల నీపై తనచిత్తి యిరవుకోఁగాను ॥తక్క॥ 219

నారాయణి

బట్టబయలు వలపు విచారింతురా
అట్టె యాఁడువారిసిగ్గు లంగడి నమ్ముదురా ॥పల్లవి॥

పక్కన నాతఁడు నాపానుపుపై నుండఁగాను
గక్కన వచ్చి నీవేమి కానుకిచ్చేవే
చెక్కుచెక్కు సోఁకగఁ జెవిలో మాటలాడేవు
ఇక్కువ నాఁడదానికి ఇంత కాకు గలదా ॥బట్ట॥

యెదయక విడెము నా కీతఁ డిచ్చుకుండఁగాను
నడుమ నీవేల వచ్చి నవ్వు నవ్వేవే
కడుఁజుట్టరికముతోఁ గదిసి కూచుండేవు
వాడికపుజవరాలి కోఁ గొంత వలదా ॥బట్ట॥

యే నలమేలుమంగను యీతఁడు శ్రీవేంకటేశుఁ –
డానుక నే మఱుఁదల ననేవదేమే
పూనుక నవ్వితఁ డేలె పొందులు సేయవచ్చేవు
మానాపతి కిటునంటిమతకము దగునా ॥బట్ట॥ 220

గౌళ

వరుసతో నిద్దరికి వలపు వంచిపెట్టేవు
యిరుమేలా నీయాస యెంతగలదయ్యా ॥పల్లవి॥

గుట్టుతో నాపెచేతను కొప్పు దువ్వించుకొంటివి
అట్టె సారెసారె విడే లందుకొంటివి
చుట్టరికపుఁదనాన సుద్దులు నడిగితివి
మట్టుమీరి మాతో నవ్వ మరియేఁటికయ్యా ॥వరు॥

పనివూని యాపెచేత పాదా లొత్తించుకొంటివి
[1]పెనఁగేపెవుంగర మిప్పించుకొంటివి
చనుఁగవ నొరయఁగ సరసములాడితివి
చెనకుచు మాపైనేల చేయిచాఁచేవయ్యా ॥వరు॥

తొలుత నాపెచేత రతులఁ జొక్కించుకొంటివి
నిలువునఁ బెఁ(బెం?)జెమట నించుకొంటివి
యెలమి శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
కలి నన్నేలి యిద్దరి లాలించేవు మేలయ్యా ॥వరు॥ 221

లలిత

ఏడ నుండి వచ్చినాఁడే ఇప్పుడు దాను
వోడక జాణతనాల కొడిగట్టీఁగాక ॥పల్లవి॥

చూడఁజూడఁ జూపులకు సుంకము వేలడిగీనే
వేడుకకు వెలగద్దా వేసాలుగాక
వాడికనవ్వులకు వావులేల చెప్పీనే
తోడఁదోడ వలపులు దొంతిపెట్టీఁగాక ॥ఏడ॥

1. పెనఁగి+ఆపె.

మేలపుమాటలకు మీరి కొంగేల పట్టినే
యీలమూర కుప్పుగద్దా యెమ్మెలుగాక
పోలిక చక్కఁదనాలు పురుఁడేల పెట్టినే
తాలిమితో రతులకు దమిరేఁచీఁగాక ॥ ఏద ॥

నేరుపులచేఁతలకు నెపమేల వెదకీనే
కోరికకు మితిగద్దా కొత్తలుగాక
యీరీతి శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
చేరి నన్నుఁగూడి యిట్టె చెలరేఁగీఁగాక ॥ ఏద ॥ 222

రేకు 1238 అమరసింధు

ఇంకానేల దాఁచేవు యించరితోను
తెంకినే మీభావములు తెలిసితి మిపుడు ॥ పల్లవి ॥

చింకచూపులతోఁ గలుసిగ్గున మొక్కీ నీకు
కుంకుమగుబ్బలతోడికొమ్మ యదివో
కంకణాలసూడిగాలు గల్లుగల్లురనఁగాను
అంకెల నారతులెత్తీ నందముగా నీకు ॥ ఇంకా ॥

నెలవిచిఋనవ్వుల చేరి కానుకిచ్చీ నీకు
సిలుపుఁ మురుముతోడినెలఁ తదివో
మొలనూలికాంతులు ముంచి నీపైఁ గప్పఁగాను
వెలయ నాలవట్టము విసరీని నీకు ॥ ఇంకా ॥

వెక్కసపుఁబ్రియముల విన్నపాలు నేసీ నీకు
చక్కెరమోవితోడిసతి యదివో
చక్కని శ్రీవేంకటేశ జాజులు పై రాలఁగాను
ఇక్కడ నలమేల్మంగ ఇరవాయ నీకు ॥ ఇంకా ॥ 223

పాడి

ఎంతలే దెవ్వరితో నేమినన నేమిటికే
చెంత నిట్టే వుండఁగానే చెలిమిసేసేరు ॥పల్లవి॥

యేతులకు సవతులు యెంత వెంగేలాడినాను
అతఁడు నాకుఁగలఁ డందుకేమే
కాతరానఁ గొక్కెరలు కడురవళించినాను
అతిలఁ గొలఁకులఁ దావై యుండవా యలులు ॥ఎంత॥

సందుసుదికత్తె లెంతసణఁగులు రాలిచిన
యెందు నామాట మీరఁడు ఇల నాతఁడు
ముందే కోవిలలు వనముల రొదసేసితే
అందే చిలుకలు నిరవై యుండఁగదవే ॥ఎంత॥

పొసఁగవివా రెంతపొరపొచ్చాలఁబోయిన
వెస నన్నేలెను శ్రీవేంకటేశుఁడు
యెసగి యలమేల్మంగ నేను; కొండల నెమళ్లు
కొసరినాఁ బావురాలుకూడ నిట్టే వుండుఁగా ॥ఎంత॥ 224

గౌళ

ఎంతవడి సరసము లిద్దరును నాడేరు
పంతములు వచ్చె మీరు బాగాలందుకోరాదా ॥పల్లవి॥

వేడుకతో నాపె విన్ను విరులను వేయఁగాను
నీడనుండి గందవొడి నీవు చల్లేవు
జాడతోడ నవ్వినవ్వి చలములు వెగ్గళించి
చూడఁజూడఁ జెమటలు జొబ్బిలించె నీకును ॥ఎంత॥

కొలువులో వరాలు గోర విన్ను గిరగాను
చెలఁగి యాపెచన్నులు చేత నంటేవు
తలకొని యాసాసల దమకము లుప్పతిలి
నిలువునఁ బులకలు నిగుడించె నీకును ॥ ఎంత ॥

దిక్కించు కలమేల్మంగ చెక్కు నీకు నొక్కఁగాను
అక్కున శ్రీవేంకటేశ అలమితివి
మిక్కుటపుఁగోరికల మీఁదమీఁద మీమోముల
తక్కక సంతోసాలు దైవారించె నీకును ॥ ఎంత ॥ 225

వరాళి

ఆలికి మగనికిని అమరెను వలపులు
వాలాయపుపొందు లిటువలె నుండవలదా ॥ పల్లవి ॥

యీడుజోడై తమలోన యెగ్గుదప్పు లెంచుకోరు
అడ(డు?)కోలు మాటలు అవి యెట్టివో
వాడికపంతోసాలు వదల రెంతైనాను
వేడుకఁ గూడినయట్టివేళ లెటువంటివో ॥ ఆలి ॥

సరసములాడుకొంటా జంటవాయ రెన్నఁడును
ఇరవైనపొంతనాలు యెట్టు గూడెనో.
మరిగి యొకరొకరు మనసుల నెఁ(నెం?)తైనాను
యెరపరిక మెఱఁగ రేమినోము నోఁచిరో ॥ ఆలి ॥

వేమారు రతులఁ గూడి వీసమంతా నలయరు
ప్రేమతో నేసగినానఁ బెండ్లాడిరో
ఆముక శ్రీవేంకటేశుఁ డల(లు?)మేలుమంగ యీకె
యేమిటా నొద్దికమీర రెంతభాగ్యవంతులో ॥ ఆలి ॥ 226

దేసాళం

ఇది యెంతగబ్బియవి యెంచకుపయ్యా
కదిసి పట్టపుదేవిఁగా నన్ను నేలితివి ॥ పల్లవి ॥

పొందుగలవారికి పొరపొచ్చములు లేవు
మందెమేళమెఁ(మెం?)తైనా సమ్మతులేకాని
చెంది యేకతాన నుంటే సిగ్గులు పనికిరావు
సందడింపుఁదమకము చవిరేఁచుఁగాని ॥ ఇది ॥

వాడికైనవారికి వాసివంతు లెక్కడివి
జోడై యెంతపెనఁగినా సొంప(పు?)లౌఁగాని
కూడిమాడి వుండితేను కొంకుగొసరులు రావు
పీడవిమోవితీపులు వేడుకలౌఁగాని ॥ ఇది ॥

సతమైనవారికి చలములు విసుదవు
మితిమీరఁ గూడినాను మేలేయౌఁగాని
ఇతవై శ్రీవేంకటేశ యేనలమేలుమంగను
తతి నీనాటూటమి తారుకాణౌఁగాని ॥ ఇది ॥ 227

బౌళి

కోడెపయసుపిటుఁడు కొత్తపెండ్లికూఁతురును
జాడతోనే మెలఁగేరు జాణలౌదురు ॥ పల్లవి ॥

తవిలి యొకరొకరు తమలోవిమాటలు
జవదాఁట లి(రి?)ద్దరును జాణలౌదురు
కవగూడి వయసులు కదివోకుండా మోవుల—
చవులు మరిగినారు జాణలౌదురు ॥ ఇది ॥

ముంగిట నేపొద్దు మొకమొకములు చూచుకొంటా
సంగతిగా నవ్వేరు జాణలౌదురు
చెంగటఁ దొడాఁదొడ తగి నంటవేసుకొని
సంగడినే కూచున్నారు జాణలౌదురు ॥ ఇది ॥

ఇరవై నరతులను ఇంపులతోఁ గూడికూడి
సతతముఁ జెలఁగేరు జాణలౌదురు
ఇతఁడు శ్రీవేంకటేశుఁ డీకె యలమేలుమంగ
చతురత వెలసేరు జాణలౌదురు ॥ ఇది ॥ 228

రేకు 1239 దేశాక్షి

ఇది యెంతగర్వియని యెంచేవుగనక నన్ను
పెదవులతుదలనే పిలిచితిఁజుమ్మీ ॥ పల్లవి ॥

కన్నుల మొక్కితిఁజుమ్మీ గక్కన నీకు నేను
కిన్నెర వాయించుకొంటా కెంగేలను
సన్నలుచేసితిఁజుమ్మీ సముకాననే యప్పుడు
చిన్నిచిన్నినగవులసిగ్గుతోడను ॥ ఇది ॥

అంది చోటిచ్చితిఁజుమ్మీ అండనె నీకు నేను
గందము పూసుకొంటా గద్దెమీఁదను
విందులూఁ జెప్పితిఁజుమ్మీ వేడుకతోడ విలిచి
మందలించి చెలికత్తెమాఁటుననే వుండి ॥ ఇది ॥

యెదురుకొంటిఁజుమ్మీ ఇంపులచూపుల నీకు
ముదమున నాతురుము ముడుచుకొంటా
ఇదివో శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
కదిసితి విటు నన్ను కడు సంతోషించితి ॥ ఇది ॥ 229

ఆహిరి

ఏ మంచిదాననంటా నన్నింతగా మన్నించితివి
  కామించి నీకృప నాపైఁ గలిగె నీవేళను ॥ పల్లవి ॥

కోరి నాపయ్యదలోవికుచములే కావా
  సారెసారె నిన్ను నొత్తి సాధించినవి
నారుకొన్ననానెలవినవ్వు లివియే కావా
  వారించరాక నిన్ను వలలఁబెట్టినవి ॥ ఏమం ॥

చొక్కపునాకనుఁగొనచూపు లివియే కావా
  ఇక్కువల నిన్ను బయలీఁదించినవి
పక్కన నాపెదవులపైమాటలే కావా
  చిక్కించి నీమనసెల్లాఁ జిమ్మిరేఁచినవి ॥ ఏమం ॥

మించిననారతులసమేళము లివె కావా
  పొంచి నీకు చెమటలు పుట్టించినవి
అంచెల శ్రీవేంకటేశ యలమేల్మంగపతివి
  యెంచేనాపొందులే కావా ఇంపులు వించినవి ॥ఏమం॥ 230

సామంతం

చూచి వేడుకాయ మాకు సుదతి నీచెలులము
  పూచిన రేలాఁదంగేదు బొసఁగిన ట్టున్నారు ॥ పల్లవి ॥

యేపునఁ జెలియ నీవు యేమినోము నోఁచితివో
  నీపై బత్తిగలఁడు నీరమణుఁడు
చేపట్టి నీవెటువలె సేవలు సేసితివో
  మోపొద్దు దించక నిన్ను నెదఁ బెట్టుకొన్నాఁడు ॥ చూచి ॥

యెనసి యీతని కెంతఇచ్చకము సేసితివో
నవిచివున్నాఁడు నీనాయకుఁడు
పనసిచ్చి యెటువలె మర్మానఁ జొక్కించితివో
కమఁగాని నీతోడిదే కాఁపురమై వున్నాడు ‖ చూచి ‖

అలమేలుఁ(ల్మం?)గవు నీవేమని వరము గొంటివో
వెలయ విన్నుఁ గూడె శ్రీవేంకటేశుఁడు
కలికితనాల నెంత కడఁగి మెప్పించితివో
ఇల నీకుఁ గంకణము ఇదె కట్టుకొన్నాఁడు ‖ చూచి ‖ 231

లలిత

చెలియ నీవడుగఁగాఁ జెప్పే నేను
సలిగె నాకిచ్చినాఁడు సంతతమునమ్మా ‖ పల్లవి ‖

కన్నులఁగన్నప్పుడెల్లా కరుణించు నన్నాతఁడు
సన్నలనే మోవితేనె చవిచూపును
విన్నపా లేమిసేసినా వేడుకతోనే వినును
పన్ని నాపై నామగఁడు బత్తిగలఁ డోయమ్మా ‖ చెలి ‖

అందరిలోనా నన్ను నాదరించు నేపొద్దు
ముందుముందే పుక్కిటిముల మిచ్చును
అంది నే నెంతనవ్వినా నాసతోనే చిత్తగించు
కందువనాపతి నాకుఁ గడుమేలువాఁడమ్మా ‖ చెలి ‖

పలుమారు నాచేతఁ బాదా లొత్తించుకొను
లలి గుబ్బల మాఁదితే లాలించును
యెలమి శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
తలఁచి నాకాఁగిటనే తగులైనవాఁడమ్మా ‖ చెలి ‖ 232

హిజ్జిజి

చూచితిరా చెలులాల సోద్యము ¹లివిఁ గొన్ని
కాచుకొని సంతోసమే కావించీ నాకును ॥పల్లవి॥

చిత్తము రాఁ దనకు నే సేవలు సేసేదానను
తత్తరించి కొసరేనా తనతో నేను
యెత్తలఁ జూచినన్ను నెక్కువగా మన్నించె
హత్తి ఇంతబుజ్జగించి యాదరించవలెనా ॥చూచి॥

యెలమి నేవొద్దఁ దనఇచ్చలోనిదానను
బలిమి వేసరించేనా పైకొని నేను
కలమేలెల్లా నాకె కరుణించినాఁడు నేఁడు
ఇల నేమివలెనని యెట్టడిగీ నన్నును ॥చూచి॥

మచ్చికతో నలమేలుమంగనైనదానను
కొచ్చి తమిరేఁచేనా కొత్తగా నేను
యిచ్చట శ్రీవేంకటేశుఁ డేలి నన్ను లాలించె
మెచ్చిమెచ్చి కాఁగిలించి మేలమాడె నిపుడు ॥చూచి॥ 233

రామక్రియ

ఇంతకమునుపే నీకు నెదురుగా వచ్చునేమో
వింతలేక నీ విప్పుడే వేగమే రప్పించవే ॥పల్లవి॥

విన్నపాలెల్లా విన్నాఁడు విడెము నాకిచ్చినాఁడు
చెన్నుమీర నింటికి వచ్చేనన్నాఁడు
మన్నించేననుచు నాకు మాటపట్టూ నిచ్చినాఁడు
అన్నిటా నావిభుని రమ్మని తోడితేఁగదే ॥ఇంత॥

1. 'ఇవియును' లో 'యు' లోపించినరూపము కావచ్చు.

కోరి బత్తి చేకొన్నాఁడు కొప్పు నాకుఁ బెట్టినాఁడు
 కేరి నవ్వి మావిం దారగించేవన్నాఁడు
 గారవించి నావెంటనే కప్పురమూ నంపినాఁడు
 పేరుకొని [1] మొక్కితని( బిలుచుకరాఁగదే ॥ ఇంత ॥

కడుఁగడు మెచ్చినాఁడు కాఁగిలించుకొన్నాఁడు
 యెడయక సన్ను చిట్టి యేలినాఁడు
 అడరి శ్రీవేంకటేశుఁ డలమేల్మంగను నేను
 బడినే వ(దెః)చ్చి యాతనిఁ బాన్పుపై నిలుపరె ॥ ఇంత ॥ 234

రేకు 1240 మంగళకౌసిక

నేరుపరి వొదువు నెరజాణవూ నౌదువు
 మేరతోనే చిత్తము రా మెలఁగితి వానే ॥ పల్లవి ॥

సరసములాడుకొంటా చవులెల్లా రేఁచుకొంటా
 మరిగించికొంటి వానే మగనిని
 గరిమతో నూరఁగలక(త) [2] లెల్లాఁ జెప్పిచెప్పి
 సొరిది నేపొద్దు నిట్టె చొక్కించితి వానే ॥ నేరు ॥

మొగము చూపిచూపి మోహములు చల్లిచల్లి
 తగులునేసుకొంటివే తతి నాతని
 నగుతానే గుబ్బలకొనల నొరసియొరసి
 మిగులా వేడుకనేసి మెప్పించితి వానే ॥ నేరు ॥

కొసరికొసరి మొక్కి వసమునేసుకొంటివి
 వెస నలమేల్మంగ శ్రీవేంకటేశ్వరు
 సుసరాన నేపొద్దు తోడువాయక వుండి
 పొసఁగి రతుల నిట్టె భోగించితి వానే ॥ నేరు ॥ 235.

1. మొక్కి+అతని. 2. రేకులో ఈ 'త' వర్ణస్థానమున దుంతపతినది.

లలిత

కంటి మిదె మిమ్ముద్దరిఁ గన్నులపండుగలాయ
యింటమన్నెలలము సారెఁ బొగడేవే ॥పల్లవి॥

చెంతమండి నాయకుఁడు చెప్పినట్టు సేసితేను
ఇంతులు సేసినభాగ్య మేమిచెప్పేదే
వింతలేక యేపొద్దు వెస మాటలాడితేను
సంతోసాలకు మరి సరిగలదటవే ॥కంటి॥

[1] మమకరించి మగవిమన్నన గలిగితేను
రమణులు సేసినదే రాజ్యమాయనే
సమరతి మనసులు సరిఁ దలఁదూఁగితేను
కామరెపాయములకు గురుతెట్టు వెట్టేమే ॥కంటి॥

పతియైనతఁడు తమపక్క నాయకుండితేను
సతులు సేసినవోము సమకూడెనే
అతఁడు శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
తతిఁ గూడితివి మీతలఁపు లీడేరెనే ॥కంటి॥ 236

పాడి

అతఁడు నన్ను మన్నించేదంతా నే నెఱుఁగుదు
యితరేమిచెప్పరే కాంతలాల ॥పల్లవి॥

మంచివకొంఁడిసే వారికలు గలుగును
పిలుపులోఁ గానవచ్చు ప్రేమయెల్లాను
తలఁపు గలిగితేనే తగులాయమూఁ గలుగు
తెలిసి యేమిచెప్పరే చెలువలాల ॥అతఁ॥

1. 'మమకారము' లో 'కారము'న [illegible]

మొగము చూచితేనే మోహమెల్లాఁ గనిపట్టు
నగితేనే వెల్లవిరౌ నను పెల్లాను
పొగిసి యిచ్చగించితే చుట్టరికము గలుగు
తగ నాకేమిచెప్పేవే తరుణులాల ॥ అతఁ ॥

మేలములు దలచైతే మేలెల్లా రూఢికి నెక్కు
పోలికలనే తోఁచు పొందులెల్లాను
యేలె శ్రీవేంకటేశుఁడు యే నలమేలుమంగను
లాలించి యేమిచెప్పేరే లలనలాలా ॥ అతఁ ॥ 237

శుద్ధవసంతం

నేనూ సంతోషించుకొనే నీకుఁ దోడుగా నేఁడు
అనుక నీడవినైతి నావతీవయ్యా ॥ పల్లవి ॥

కళలు నీమొగమునఁ గడు నిండెను
వెలవులఁ జిరునవ్వు చిమ్మిరేఁగీని
చెలపలచెమటలు చెక్కుల నవె
అలరిన నీవేడుక లానతీవయ్యా ॥ నేనూ ॥

అరవిరిబాగులు నీయందుఁ జూపట్టి
శిరసులోపల వింతవిరు లున్నవి
గిరిగొన్న మోవిమీఁదఁ గెంపులు నవె
అయదైన నీవేడుక లానతీవయ్యా ॥ నేనూ ॥

కనుఁగొనచూపులు కడుఁదేటాయ
వినపులై వింతతావి నిండె నీమేన
మొనపి యలమేల్మంగనేలిన శ్రీవేంకటేశ
అవిళము నీవేడుక లానతియ్యవయ్యా ॥ నేనూ ॥ 238

సాళంగనాట

[1] జనులాల పూజించరో జయంతి నేఁడు
దొవర నర్ఘ్యమీయరో వుదయించెఁ జంద్రుఁడు ॥ పల్లవి ॥

నవరేయి పుట్టినాఁడు శ్రావణబహుళాష్టమి
నవముగా రోహిణినక్షత్రమందు
దివిజులు పొగడఁగ దేవకిగర్భమునందు
భువిలో వసుదేవునిపుత్రుఁడై కృష్ణుఁడు ॥ జను ॥

ఆటితో యమున దాఁటి తగఁ బెంచఁ బెట్టిరట
గుఱిగా యశోదనందగోపులయింట
మఱి జాతకర్మనామకరణాలు సేయరో
నెఱి నారగింపులెల్ల నించరో కృష్ణునికి ॥ జను ॥

చక్కిలాలు సురుగులు సరిఁ[2] బళావళిగట్టి
మొక్కరో యీబాలునికి ముద్దుగారీని
అక్కఁ గలమేల్మంగతోఁ దగ శ్రీవేంకటేశుఁడై
నిక్కి చూచీఁ గొలువరో నెమ్మదిఁ గృష్ణునివి ॥ జను ॥ 239

బౌళి

వీధులవీధులనెల్ల వీఁడె కృష్ణుఁడు
అదిగొని మెఱసీని అల్లవాఁడె కృష్ణుఁడు ॥ పల్లవి ॥

చక్కిలాలు సురుగులు జలజలరాలఁగాను
పుక్కమీరి కొట్టీఁ గృష్ణుఁ డుట్లెల్లాను
పక్కన గోపికలెల్లాఁ బట్టఁగా, వారిపాదాలు
దొక్కి పెండ్లాడఁజూచీ దొమ్మికాఁడు కృష్ణుఁడు ॥ వీధు ॥

---

1. ఇది అధ్యాత్మకీర్తనలలో నుండదగినది. 2. 'బళావళి' పాఠమెట్లైనా వ్యాకరణానుగుణము కాదు. ఇదే పాఠవల్లి.

పాలుఁ బెరుగులు పెద్దపెరఁటులవెన్నలు
నోలిగొన్నదొంతులలో జుఱ్ఱుకొనీని
కోలగోపాలులకు గొబ్బున పంచిపోసీని
చాలునన్నా మానఁడు జాణకాఁడు కృష్ణుఁడు ॥వీడు॥

చారపప్పుఁ దేనెలు [1]సనఁగలు చెఱకులు
ఆరగించి [illegible]లత్తో [2]నట్టుగలెక్కి
కోరి యలమేలుమంగఁ గూడి శ్రీవేంకటేశుఁడై
మేరమీరి యేఁగీ వీఁడే మేటికాఁడు కృష్ణుఁడు ॥వీడు॥ 240

రేకు 1241 రీతిగౌళ

ఏమి గడించుకొనేవే ఇట్టే పట్టిపలపులు
ప్రేమ నాడుకొనేవేమే నీమగఁడంటాను ॥పల్లవి॥

చేరి యాతనిపాదము చెంత నీవే తాఁకించుక
దూరి పలికేవదేమే తొక్కెనంటాను
సారె జారుపయ్యదతో సమదిష్టి నిలుచుండి
కోరి సిగ్గువడేవేమే కొచ్చి చూచెనంటాను ॥ఏమి॥

పొంకానఁ జన్ను లతనిబుజాన నొరసుకొని
జంకించేవదేమే చేయిదాఁచెనంటాను
అంకెలఁ దమ్ములము పేయఁగ మోవి గదలితే
సంకెలేకన్నవ్వేవేమే పన్ను వేసెనంటాను ॥ఏమి॥

కానుకగా నిమ్మపండు గదిసి నీవే యిచ్చి
అవపెట్టేవేమే గోరనంటెనంటాను
యీ వలమేలుమంగను యేలె శ్రీవేంకటేశుఁడు
పూచి కాఁగిలించేవేమే పొంచెనంటాను ॥ఏమి॥ 241

1. 'సనఁగలు' యతిస్థానము. గుర్తింపదగినది. 2. రేకులో ఈ "త్తో" స్థానమున దుంతవడియున్నది.

## శ్రీరాగం

జత్తాయిత్తమై యుండరే సకియలాల
చిత్తమురా నూడిగాలు సేయరే ఇందరును ॥పల్లవి॥

కొలువున నున్నవాఁడు గొబ్బున లోనికి వచ్చె
జలకము వోయరె సతులాల
తెలుపుమణుఁగు లిచ్చి తిరుణామము వెట్టి
నిలుచుండఁగానే మీరు నివాళెత్తరే ॥జత్తా॥

అట్టె పీఁటపై నునిచి యద్దెనపైఁ బళ్లెమిడి
వొట్టి వడ్డించరే బోనా లువిదలాల
గుట్టుతోఁ బట్టుపుదేవిఁగూడాఁ బొత్తునఁ బెట్టి
గట్టిగా వాసనసీరు గిన్నెల నందియ్యరే ॥జత్తా॥

వేవేగ బాగాలియ్యరే వెసఁ బానుపువేయరే
తావిపువ్వు లొసఁగరే తరుణులాల
కావించి యలమేలుమంగఁ బాదాలొత్తుమనరే
సేవలెల్లఁ జేయరే శ్రీవేంకటపతికి ॥జత్తా॥ 242

## వరాళి

వేవేలు నీబుద్ధులు విననేఁటికి
బావ నీకు నాతఁడైతే బతుకఁగదే నీవు ॥పల్లవి॥

పొత్తులసవతిమాట పొసఁగ నాతోనాడేవు
హత్తినయాతనిపొందు లట్టె చెప్పేవు
కొత్తదానివలెనే నిగ్గులుతులు దెలిపేవు
బత్తిగలదానవైతే బతుకఁగదే నీవు ॥వేవే॥

సందడిలోననే మానసునఁ గూచుండేవు
చెంది మాతో విడేలకుఁ జేయిచాఁచేవు
మంచిలించి నీవావులు మాకునేల కలపేవు
బంటుగురాలవైతే బతుకఁగదే నీవు ॥వేవే॥

పలుమారు నీకిచ్చినబంగారాలు చూపేవు
[1]పసి(లి?)కి నీచనవులు పచరించేవు
యిల నలమేల్మంగను యేలె శ్రీవేంకటేశుఁడు
బలిమి నీతో నవ్వితే బతుకఁగదే నీవు ॥వేవే॥ 243

### దేవగాంధారి

అతనికి బుద్ధిచెప్ప రమ్మలాల
తతి నిన్నిటాఘనుఁడు తానిది యెఱఁగఁడా ॥పల్లవి॥

చెంది యెవ్వతెకు వలచితేఁ దా వచ్చుఁగాక
కందువచెమట మేనఁ జిందవలెనా
పొందు లేదనైనాఁ జేసి పొసఁగినా వద్దనేమా
అందపుమే నింతపచ్చియై వుండవలెనా ॥అత॥

మంతనాన నెవ్వతెతో మాటాడినా నాడుఁగాక
పొంత నిద్దె మోవిపైఁ గెంపులు వలెనా
మంతుకెక్కఁ నెవ్వరిని మన్నించినా నందుకేమి
వింతవుంగరాలు తనవేల నుండవలెనా ॥అత॥

సరి నెవ్వతెపై పేస చల్లినాఁ జల్లుఁగాక
సురతపుచిన్న మేనఁ జూపవలెనా
ఇరవై శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
పొరిది నన్నేలినచొప్పు లనవలెనా ॥అత॥ 244

---

1. వ్రాతభంగము.

గుండక్రియ

ఏమి సేసుకున్నాఁడవో యెఱఁగి రమ్మనె నింతి
కామించి ఇంతలో నీవిక్కడికి వచ్చితివి ॥పల్లవి॥

చెలియ నీకుఁ దొల్లి చేసినవూడిగాలు
తలఁపోవా యెన్నఁడైనా తమితోడను
యెలమిఁ గేళాకూళిలో నీఁదులాడినవేర్పులు
చెలిమికత్తెలతోడఁ జెప్పుకొందువా ॥ఏమి॥

గుదిగొన విన్నాపె కుంకుమగుబ్బల నొత్తి-
నది నీమేనిపై గుఱుతై వున్నదా
వదలక పూఁదోఁటలో వసంతములాడినది
పొదలి యావినోద మెప్పుడు నెంచుకొందువా ॥ఏమి॥

నెట్టన నలమేల్మంగ నీకు లేకలంపినది
గుట్టుతోడనే చదువుకొంటివా నీవు
చుట్టమవై యేలితివి చూచి యీపె నీతో నవ్వె
పట్టపుశ్రీవేంకటేశ భావించుకొందువా ॥ఏమి॥ 245

గౌళ

ఇప్పుడేల సిగ్గువడే విందరితోన
వుప్పతిల నాపెరతి నోలాడవా ॥పల్లవి॥

గుత్తపుగుబ్బలతాఁకులకు నొద్దించుకొంటా
హత్తి యాపెతో సరసమాడవా నీవు
కొత్తగా మోవియుమోవి సోఁకఁగా నోరుదెఱచి
ఒత్తితోడఁ దమ్ములము పడఁతి కొసఁగవా ॥ఇప్పు॥

వడియుబెంజెమటలవానలఁ దడుసుకొంటా
కడుఁగడుఁ బెనఁగవా కాంతతోడను
తొడపైఁ బాదాలు చాఁచి తొరలింపునవ్వులతో
చిదుముడిచేఁతలెల్లఁ జేయవా ఆపెతోను ॥ఇప్పు॥

కొప్పువిరులవాసన గోలుకొంటాఁ గాఁగిలించి
మెప్పించి కూడవా యలమేలుమంగను
ముప్పిరి శ్రీవేంకటేశ మోహించి యాపె నురాన
యెప్పుడుఁ బెట్టుకుండవా యేలితివి నన్నును ॥ఇప్పు॥ 246

రేకు. 1242 మాళవిగౌళ

నిచ్చకల్యాణములెల్ల నీయిల్లు విందె
తచ్చి యప్పటి నన్నేం తడవేవయ్యా ॥పల్లవి॥

చెప్పఁజెప్పఁ గొత్తలాయ చెలులకు నీవలపు
ముప్పిరిఁ జనుఁగొండలు మోపులాయను
రెప్పలెత్తి చూడఁజూడ రేఁపులాయఁ దమకము
చొప్పులెత్తిచూపరాదు చూతువురావయ్యా ॥నిచ్చ॥

పట్టినదే పంతమాయ పచ్చిదేరె నీపొందు
దుట్టున మోవితేనెలు గుక్కిళ్లాయను
వొట్టినవెలవినవ్వు లూరమూర నూటలాయ
చుట్టరిక మేమిచెప్పేఁ జూతువు రావయ్యా ॥నిచ్చ॥

అంటుకొనేతీగురాయ నందవుపీకాఁగిలి
జంటలయారతులాయ చల్లఁజూపులు
ఇంటియలమేలుమంగను యేను శ్రీవేంకటేశుఁడ
నొంటు లేమిశోదించేవు చూతువు రావయ్యా ॥నిచ్చ॥ 247

సామంతం

ఎంచిచూచితే నీకే ఇన్నిభాగ్యాలుఁ గలవు
    పొంచిచూడ వేడుకలు పొంకపునీకతలు ॥ పల్లవి ॥

మక్కువగలుగువారు మంచిమాట లాడితేను
    చక్కెరకంటెఁ దీపులై చవిపుట్టును
    చొక్కపుఁజూపులను సొలసి చూచితేను
    అక్కజముగా గందమ్మలంటినచందము ॥ ఎంచి ॥

ననుపుగలుగువారు నవ్వులు నవ్వితేను
    పెనఁగి ముత్తేలనేన పెట్టినట్టుండును
    చనవున నంతలోనే చనుఁగవ నొత్తితేను
    కనకపురాసులు గలిగినయట్లు ॥ ఎంచి ॥

చుట్టరికమైనవారు సొగయఁ గాఁగిలించితే
    ఇట్టే రాజ్యమేలినంత ఇంపు గలుగు
    నెట్టన శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
    జట్టిగా నన్నేలితివి సంతోసమే యౌను ॥ ఎంచి ॥ 248

బౌళి

చెలి నీవు మొదలనే పిగ్గరి పెండ్లికూఁతుర-
    వేల నింతవచ్చిదేరీ ఇదివో నీభావము ॥ పల్లవి ॥

చెక్కులవెంటాఁగారేచెమట దుడుచుకోవే
    చక్కఁబెట్టుకొనవే నీజారినకొప్పు
    అక్కుమీఁదఁ బెనగొన్నహారాలు
    చిక్కుదియ్యవే యిట్టువల నీకోరిక లీడేరె(రె?) నిపుడు ॥ చెలి ॥

పెదవిమీఁదికెంపులబేంట్లు రాలుచుకోవే
చెదరినముంగురులు చేత దువ్వవే
వదలినపయ్యెద చివ్వన బిగించుకొనవే
పదిఁబదిగా నీనోము ఫలియించె నిపుడు ॥ చెలి ॥

తిలకము గరఁగెను దిద్దుకోవే నొసలను
కలసినగురుతులు గప్పుకొనవే
యెలమి శ్రీవేంకటేశుఁ డేలె నలమేల్మంగవు
తలఁచినతలఁపులు తలకూడె నిపుడు ॥ చెలి ॥ 249

ముఖారి

నీరుకొలఁదితామర నీతో వలపు
నేరిచినవారికి నిందువిధానమవు ॥ పల్లవి ॥

హత్తి నీకు నేపొద్దు నందనుండి సేవసేసి
చిత్తము రా మెలఁగేదే చెలియ
కొత్తకొత్తరతులను కోరి నిన్నుఁ గరఁగించి
బత్తిసేసితే నీవుఁ బాయక వుందువు ॥ నీరు ॥

కచ్చుపెట్టుకొని వేళగాచుక నీతోడుత
యిచ్చకములాడినదే ఇంతి
విచ్చనవిడిని నీవేడుకవినయముల
మెచ్చఁగూడితే నీవు మేలువాఁడ వౌదువు ॥ నీరు ॥

కలికితనాల నిన్నుఁ గాఁగిలించి నేరుపులు
తలఁపించుక నవ్వెందే తరుణి
అలమేలుమంగపతివై శ్రీవేంకటేశ్వర
లలి నావలె నుండితే లాలించి రక్షింతువు ॥ నీరు ॥ 250

నాదరామక్రియ

తగవై నపను లివి తరుణులకెల్లాను
వెగటుగాకుండా నీకు విన్నవించే విపుడు ॥ పల్లవి ॥

కొచ్చికొచ్చి చూడవచ్చు కోపగించుకొనరాదు
పచ్చిగాఁ జెనకవచ్చు పదరరాదు
మచ్చిక నొలయవచ్చు మాఁటలు మీఱఁగరాదు
యిచ్చక మెఱిఁగినట్టియిల్లాండ్లకును ॥ తగ ॥

మనసు శోదించవచ్చు మంతులు నెరపరాదు
పెనఁగులాడఁగవచ్చు బిగియరాదు
కొనగోర నూఁదవచ్చు కుచ్చితము సేయరాదు
యెనసివుండినయట్టియిల్లాండ్లకును ॥ తగ ॥

బొమ్మల జంకించవచ్చు బొంచి యెగ్గుపట్టరాదు
కుమ్మరించవచ్చు సిగ్గు గుదియరాదు
నెమ్మి నలమేల్మంగను నేను శ్రీవేంకటేశుఁడ
యెమ్మెఁ గూడవచ్చు నావంటిల్లాండ్లకును ॥ తగ ॥ 251

శుద్ధదేశి

ఎదుట నుండవే నీవు యేపొద్దును
అదివో మేలువాఁడై నాఁ డతఁడు నీ కిపుడు ॥ పల్లవి ॥

తేనెలుగారేటినీతేటలమాటలు వింటె
వీనులపండుగలౌను విభునికివి
కాను(క)గా నీవు చక్కనిమోము చూపితేను
పూనినమదనకళ ఉబ్బొంగు నాతనికి ॥ ఎదు ॥

నీలపుసరాలవంటినీచూపులు సోఁకితేను
చాలా సంతోషమౌ నీసరసునికి
చాలుకొన నెలవుల పన్నపునవ్వు నవ్వితే
తాలిమితో వేడుకలు దట్టమౌ నాతనికి ॥ ఎదు ॥

మెఱుఁగుగుబ్బల నీవు మేను సోఁకఁజేసితేను
కఱఁగు జిత్తము శ్రీవేంకటేశ్వరుకు
గుఱియై యలమేల్మంగ కూడితి విన్నిటా నీకు
నెఱి నీపై కోరికలే నెగడు నాతనికి ॥ ఎదు ॥ 252

రేకు 1243 శంకరాభరణం

ఎన్ని నేరుచుకొంటివి యెంతని సంతోసించే-
నన్నిటా నిందుకే నేను అలనైతి నీకు ॥ పల్లవి ॥

ఆయములు గరఁగఁగ నంటి మాటలాడేవు
చేయిమీఁదుగానే చెనకేవు
పాయపుమదము రేఁగ పచ్చిగానే పెనఁగేవు
చాయలసన్నల మోవిచవులు చూపేవు ॥ ఎన్ని ॥

ఆసలెల్లఁ బుట్టించి యట్టె తప్పకచూచేవు
లాసి కుచములు ముట్టి లాలించేవు
వాసనలు మేనఁ బూసి వాడికలు సేసేవు
పోసరించఁ జెక్కునొక్కి పొందు నెరపేవు ॥ ఎన్ని ॥

కళలు పైపై రేఁగఁ గాఁగిలించి కూడేవు
కులికి నోరిలోఁ దమ్మ కుమ్మరించేవు
నెలవై శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
కలసి నన్నిట్లానే కడుమన్నించేవు ॥ ఎన్ని ॥ 253

రామక్రియ

భామతో నీ వందుకుఁగా పంతములేలాదేవు
చెముంచి మాయకుమారు చేఁతసేయఁదగదా ॥ పల్లవి ॥

చెలరేఁగి నీ వాపెను చెనకి గోం నూఁదితే
వొలిపి గుబ్బల నిన్నొత్తఁదగదా
నలువున నూరఁగలనవ్వులెల్ల నవ్వఁగాను
కలువపూవుల నాపె కమ్మివేయఁదగదా ॥ భామ ॥

పిరిదూరి నీ వాపెతో పెనఁగులాడఁగాను
కెరలి బొమ్మలను జంకించఁదగదా
తరుణులమీఁదఁబెట్టి తగవివొట్టు వెట్టఁగ
సిరులవిన్నంటఁబట్టి చెక్కునొక్కఁదగదా ॥ భామ ॥

గుట్టుతోనుండినయాపెఁ గొప్పువట్టి తడవఁగా
నెట్టనఁ గప్రము నీపై నించఁదగదా
అట్టె శ్రీవేంకటేశ యాకె యలమేలుమంగ
వొట్టి నీవు గూడఁగాను వురమెక్కఁదగదా ॥ భామ ॥ 254

దేసాళం

ఎంతలేదు నీపగటు యేమిచెప్పెవె
మంతనాన నా కితఁడు మాటఇచ్చినాఁడు ॥ పల్లవి ॥

కందవ లేమిచూపేవే కన్నులసన్నలను
మందు లెంతనూరేవే మంచిమాటల
యెందరైనా సవతులుఁ యిరుమేలా మండఁగాను
అంది నీవే యీతనికి నాలవైతివా ॥ ఎంత ॥

ఆసలేల పుట్టించేవే అట్టె మందటఁ బొలసి
వేసా లేమిసేసేవే వెదనవ్వుల
సేసలువెట్టినవారు చేరి కాచుకుండఁగాను
బేసబెల్లి విన్ను నేఁడు పెండ్లాడీనా ॥ ఎంత ॥

వావు లేమి దెలిపేవే వాడికచేఁతలను
మోవేల కదలించేవే మురిపెముల
యీవల నలమేల్మంగ యేను గూడివుండఁగాను
శ్రీవేంకటేశుఁడు నీకుఁ జేతికిలోనయ్యీనా ॥ ఎంత ॥ 255

సౌరాష్ట్రం

వివరించి చెప్పవయ్యా వినవేడుకయ్యీ మాకు
సవరఁగా నేము తెరచాటుననే వుంటిమి ॥ పల్లవి ॥

యింతపడి నాపె నీవూ నేకతము లాడితివి
పంతమున నది యెంతపనికో కాని
చెంతఁ దెరలో కొలువుసేయించుకొంటా నుంటివి
వింతలుగా నెటువంటివేడుకో కాని ॥ వివ ॥

చప్పుడుగా విడే లాపెజంట నుండి సేసితివి
దప్పిదేర నెటువంటిదిమియో కాని
తప్పక జాగరాలు తఱచుగాఁ బెంచితివి
గొప్పగా నేమిగడించుకొంటివో కాని ॥ వివ ॥

నసపున నాపెతోను నవ్వుతానే వుఁడితివి
సొనిపి యేమిమర్మాలు సోఁకెనో కాని
యెనసితివి శ్రీవేంకటేశ యలమేల్మంగను
నను గూడితివి యెంత నాపైబత్తో కాని ॥ వివ ॥ 256

పాడి

ఎంత [1] యాఁకరేవు నీవు ఇంతిచెలువము చూచి
వింతలుగా జోడుగూడ విచారించేవా ॥ పల్లవి ॥

గుత్తమైనగుబ్బలగురుతులు చూచేవు
చిత్తరువు వా(వ్రా?)సేవా చెలిరూపము
హత్తి కలుపరేకులంపళతులు గొలచేవు
కొత్తగాఁ గనుఁగొనలకొలఁదిఁ దెలిపేవా ॥ ఎంత ॥

పొడవైనయట్టికొప్పు పూఁది కొలచుకొనేవు
అడియాలము చూచేవా ఆపెభావము
వెడఁద జంటపిఱుఁదువేఁకము పదికట్టేవు
తొడరి యాసింగారము తూఁచుకొనేవా ॥ ఎంత ॥

చలపట్టి మోవితేనె చవులై యడిగేవు
అలమేల్మంగబోగము లవి ఆయనా
యెలమి శ్రీవేంకటేశ యీపెఁ గాఁగిలించేవు
కలపుకోలుచుట్టరికము చూపేవా ॥ ఎంత ॥ 257

శ్రీరాగం

ఎవ్వరికి మోహించినా యే నిన్ను వద్దనేనా
ఇవ్వల నన్నుఁజూచి యేల సిగ్గువడేవు ॥ పల్లవి ॥

ఆకెసుద్దులే వింటా నందలముమీఁదనుండి
జోకగా ఆయింటిదిక్కే చూచుకొంటాను
మేకొని పైఁజెమటలు మేన నిండా వడియఁగా
యీకడ నామోము చూచి యేల సిగ్గువడేవు ॥ ఎవ్వ ॥

1. 'ఏఁకరేవు' కు వ్యావహారికమా?

గుఱుతైనచెలి నాపెగుణము లడుగుకొంటా
చిఱునవ్వులు నెలవిఁ జిందుకొంటాను
నెఱి నావీది నాడాడ నిలిచి యాసించుకొంటా-
నెఱిఁగితే నన్నుఁజూచి యేల సిగ్గువడేవు ॥ ఎవ్వ ॥

యిక్కువలు చెప్పుకొంటా నెదురులు చూచుకొంటా
నిక్కి మాఇంటికి వచ్చి నీవు నన్నొలి
అక్కున శ్రీవేంకటేశు అలమేల్మంగ నెంచఁగా
యిక్కడ నేఁ జూచితే యేల సిగ్గువడేవు ॥ ఎవ్వ ॥ 258

రేకు 1244 సామంతం

చెప్పవే ఆసుద్దులు నే చెవులార వినేఁగాని
యిప్పు డాతనికి వావి యేమౌదుపే ॥ పల్లవి ॥

గుఱుతుగా నావిభునిఁ గొచ్చికొచ్చి చూచేవు
యెఱుఁగుదువటవే నీ పీతిసిఁ దొల్లి
మఱియునుఁ దమకించి మాటలాడఁబొంచేవు
జఱసి యిదిఁగొంత సంగాతము గలదా ॥ చెప్ప ॥

సంగడి గూచుండి నీవు సరసములాడేవు
అంగవించి పెండ్లాడినఆలవటవే
చెంగట నప్పటి నీవు సేవలు సేయవచ్చేవు
అంగడిఁ గొనుకవచ్చితటవే యీవలపు ॥ చెప్ప ॥

తొడరి శ్రీవేంకటేశుతోడ నీవు నవ్వేవు
కడు నీ కీయలవాటు గలదటవే
యెడయ కితఁడు నావాఁ డే నలమేలుమంగను
బడివాయకుందానవు పాలిదానవైతివా ॥ చెప్ప ॥ 259

మంగళకౌసిక

వెలలేనిగుణములవిభుఁ డాతఁడు
సలిగెతనాల నెంత సాదించేవే ॥ పల్లవి ॥

చన్నుల నొరసుకొంటా సణఁగుల నాతనితో
యేన్నేసిమాఁట లాడేవేమే నీవు
సన్నలనే మోవిచూపి సారె నోరూరించేవు
యిన్నేసివెడమాయ లేల సేసేవే ॥ వెల ॥

కాతరించి నవ్వుతాను గబ్బిచేఁతలెల్లాఁ జేసి
ఆతని నెంతగొసరే వానే నీవు
చేతులెత్తి మొక్కిమొక్కి చిత్తమెల్లాఁ గరఁగించి
మేతరితనాలనేల యెంచయించేవే ॥ వెల ॥

నిక్కి నిక్కి మోముచూచి నేరుపులు ప్రచారించి
మిక్కిలి గాఁగిలించేవు మేలే నీవు
అక్కరో శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
యిక్కువ లంటుచుఁ జెక్కులేల నొక్కేవే ॥ వెల ॥ 260

రామక్రియ

రతులయెంగిలిపొత్తు రామలకుఁ దగునా
బతిమాలి నీవెంత పచ్చియైవుందానవే ॥ పల్లవి ॥

చెంగట నుండి యాతనిసేవలు నేఁ జేయఁగాను
అంగవిచ్చి(పంచి?) యేల వుపాయాలు చెప్పేవే
ముంగిట నేమిద్దరము ముచ్చటలాడుకోఁగా
తొంగిచూచి నీవదేమి తోడుగూచుండేవే ॥ రతు ॥

వేడుకతోఁ బతిపొద్ద వీణె నే వాయించఁగాను
  జోడుగావచ్చి నీవేమి సుతిగూడేవే
వీడెమిచ్చి తమ్మలము వెస నేఁ బెట్టించుకోఁగా
  జాడతో నీవేమి చెయిచాఁచఁబూఁచేవే ॥ రతు ॥

అలమేలుమంగ నేను అతఁడు శ్రీవేంకటేశుఁ-
  డెలమి నీపేరు మరి యేమందురే
కలనె నాతఁడు నన్ను కాచుక నీవుండితివి
  చెలిమిసేసి నాకిట్టె చెల్లెల వయితివే ॥ రతు ॥ 261

దేసాళం

ఆనతీవయ్యా మాకు నందుకు నేమాయను
  పూని తగవుదిద్దేము పొలఁతుల మిపుడు ॥ పల్లవి ॥

పొలసిపొలసి చూచి చొప్పులెత్తి నీకుఁ జూపి
  చెలి నీకు విన్నపాలుసేసీ నిదె
తలఁపులోఁ బెట్టుకొని దాఁచిదాఁచి నవ్వేవు
  కలదా నీవొళ్లఁ గొంత కపట మేమైనను ॥ ఆన ॥

తారుకాణలెల్లఁ జేసి దయపుట్ట నీకు మొక్కి-
  కూరిములు చల్లి చల్లి కొసరీ నిన్ను
వూరకె తలవంచేవు వొడ్డించుకొనే వప్పటి
  నేరము లేమైనాను నీవల్లఁ గలవా ॥ ఆన ॥

నిన్నే వొడఁబరచి నీకన్నిబుద్ధులూఁ జెప్పి
  కన్నె యలమేలుమంగ కాఁగిలించీని
యిన్నిటా శ్రీవేంకటేశ యియ్యకొంటివి నీవును
  వున్నవా నీవల్లఁ గొన్ని వుదుటుచేఁతలు ॥ ఆన ॥ 262

కేదారగౌళ

వట్టికుచ్చితము వలదే నీకు
యెట్టయినా నాతఁడు యేలునే నన్ను ॥ పల్లవి ॥

మన్నించి పతి నాతో మాఁటలాడఁగాను
సన్నల నీవేల సాదించేవే
పన్నిననీమాయ పనికిరాదు। అతఁ -
డెన్నిచెప్పినాను యేలునే నన్ను ॥ వట్టి ॥

సంతోసాన నాతో సరసమాడఁగాను
పొంత నీతనినేల బోదించేవే
పంతాలు నీకునిఁకఁ బనికిరావూ। మరి
యెంతైనా నాతఁడు యేలునే నన్ను ॥ వట్టి ॥

అలమేలుమంగపతియగుశ్రీ వేంకటేశుఁడు
యిల నన్నుఁ గూడఁగా నీవేల నవ్వేవే
బలిమి నీచేఁతలు పనికిరావూ। యితఁ -
డెలమి నేకాలము యేలునే నన్ను ॥ వట్టి ॥ 263

సాళంగనాట

ఎంతప్రియము చెప్పినా నెఱఁగవొద్దా నీవు
మంతనాన నిప్పుడుగా మంచిమాటలాడేవు ॥ పల్లవి ॥

గయ్యాళి యెవ్వతెయైనా గడువనాడినఁగాక
చయ్యన నీవోజలు చక్కనయ్యీనా
కొయ్యతనమునను నీకొప్పువట్టితియ్యక
నెయ్యమునఁ బిలిచితే నీవు వచ్చేవా ॥ ఎంత ॥

పంతగత్తెయైనది బలిమిసేసినఁగాక
చెంతనుండి చెప్పినట్టు నేసేవా నీవు
జంతవలె బొమ్మలను జంకించి పెనఁగక
కాంతలకు నీ వూరకే కరఁగేటివాఁడవా ॥ ఎంత ॥

కావరపుది నీమోవి గంటిసేసినఁగాక
శ్రీవేంకటేశ నీవు సిగ్గువడేవా
సేవించి యలమేల్మంగ చెప్పఁగా నన్నేలితివి
చేవమీరి కొసరక చేతికిలోనయ్యేవా ॥ ఎంత ॥ 264

రేకు 1245 రామక్రియ

ఎదుట నే నుండఁగా నీవేల కొంకేవు
గుదిగొన్న వలపులు కుమ్మరించఁగదవే ॥ పల్లవి ॥

రవళి నల్లంత నీవు రాఁగా విభుఁడు నీకు
చెవులొగ్గి విన్నపాలు సేయఁగదవే
తివిరి నీవాడిదిక్కే తేరకొనఁజూచీని
పువిద. కానుకేమైనా నుంటే వియ్యఁగదవే ॥ ఎదు ॥

పొద్దున వచ్చి నీవు పొంచి నిలుచుండఁగాను
వొద్దఁ జోటిచ్చీ నీకుఁ గూచుండఁగదవే
కొద్దిమీర మోముచూచి గుక్కిళ్లతో నోరూరీని
చద్దికివేఁడికి మోవి చవిచూపఁగదవే ॥ ఎదు ॥

తొలుతే బాగాలు నీవు దోసిటఁ బట్టుకుండఁగ
యెలమిఁ జెయిచాఁచీ నందియ్యఁగదవే
అలమేల్మంగపతియైనశ్రీవేంకటేశుఁడు
నెలకొని నన్నునేలె నీవూఁ గూడఁగదవే ॥ ఎదు ॥ 265

పాడి

నాతో నేమిచెప్పేవు నంటున [1] నియ్యాల నేను
చేత నే నీవూడిగాలు సేసేఁగాక ॥పల్లవి॥

వేడుకతో నిమ్మపండు వేయఁగ వద్దనేనా
యీడ నట్టె కానుకగా నిచ్చేఁగాక
జాడతోఁ బన్నీరు నాపైఁ జల్లితే నిన్నేమనేను
తోడనే నీవచ్చపడానఁ దుడిచేఁగాక ॥నాతో॥

కొమ్మలవిరులు నాపైఁ గులుకఁగా వద్దనేనా
చుమ్మడిగా నీకొప్పున ముడిచేఁగాక
మొమ్మెలఁ గేళాకూళిలో నీఁదించితే నందుకేమి
ఇమ్ముకొని నీబుజ మెక్కేఁగాక ॥నాతో॥

చన్నులు నీ వంటఁగాను జడిసి నే వద్దనేనా
వున్నతి నీవురమున నొత్తేఁగాక
యిన్నిటా శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
మన్నించితే మంచిదాయ మరిగేఁగాక ॥నాతో॥ 266

భైరవి

ఎంతకెంత సేసేవు యేమయ్యా
కాంతఁ జూచి నీమనసు గరఁగఁగవలదా ॥పల్లవి॥

చెనకినదై యాపె చేతులెత్తి మొక్కఁగాను
పెనఁగుచు చన్నులేల పిసికేవయ్యా
తనమీఁద నాసపెట్టీ తడవకుమనుచును
పినవయ్య విన్నపము పేగిరించనేఁటికి ॥ఎంత॥

1. 'నీ + అల' ఈ వాఙ్మయమున ఇదియొక విచిత్రమైన త్రికసంధి

వొట్టువెట్టి నదె యాపె వూరడించి వేఁడుకోఁగా
తిట్టుచుఁ గొప్పేల పట్టితీసేవయ్యా
అట్టె మోవి ఆంచమిచ్చేనని మన్నించుమనుచు
చుట్టరిక మెంచరాదా సూడువట్టనేఁటికి ॥ ఎంత ॥

కాలుదొక్కి నదై యాపె కాఁగిలించుకొనఁగాను
యేల మరుకేలి నలఇంచేవయ్యా
ఆలరి శ్రీవేంకటేశ అలమేలుమంగ యీకె
చాలమెచ్చి నవ్వరాదా జాగుసేయనేఁటికి ॥ ఎంత ॥ 267

కన్నడగౌళ

తత్తరించనేఁటికి తరుణిమనసెఱిఁగి
హత్తి మరిగించుకొని యాదరించుటగాక ॥ పల్లవి ॥

సిగ్గుతోడ జవరాలు శిరసువంచుకుండఁగ
దిగ్గనఁ గొప్పువట్టి తియ్యవచ్చేవు
వెగ్గళించి విన్నైనా వేగిరించి పలికెనా
వొగ్గి నీచేతికిలోనై వుండీఁగాక ॥ తత్త ॥

కొత్తగాఁగాఁ జెలి మాటుకొని నిలుచుండఁగాను
బత్తితోఁ గప్పురమేల పైఁజల్లేవు
వొత్తి నీవు చెనకఁగా వోపనని జంకించీనా
యిత్తల నీచేఁతలకు నియ్యకొనీఁగాక ॥ తత్త ॥

అలమేలుమంగ వొయ్యారాన నుండఁగాను
కలసి యప్పటి నెంతకాఁగిలించేవు
యెలమి శ్రీవేంకటేశ యిఁక నిన్ను మఱచీనా
మెలఁగి నీరతులెల్లా మెచ్చీఁగాక ॥ తత్త ॥ 268

శంకరాభరణం

ఏమినోము నోఁచెనో యింతకతొల్లి
నీమనసురా మెలఁగి నీకు దేవులాయను ॥ పల్లవి ॥

యెంత వలచినదో యీయింతి నీకును
వింతవింతమాట లాడి వేఁడుకొనీని
పొంతనా లెట్ల నీతోఁ బొసఁగఁగూడెనో
చెంతల నేపొద్దు నిన్నుఁ జేరి యెడవాయదు ॥ ఏమి ॥

కామినికి నీమీఁదికాంక్ష ఇఁక నెట్టిదో
నీమోమే చూచుకొంటా నిలుచున్నది
ప్రేమతో యేసగినానఁ బెండా(డ్లా?)డెనో నిన్ను
చేముంచి నీమనసులు(ను?) చేకొనీఁ దా నిన్నిటా ॥ ఏమి ॥

యీయలమేల్‌మంగ నీకు నెట్టిచుట్టరికమో
ఆయితమై నీవురమునందె వున్నది
కాయజకేళికూడినకందువవేళ యెట్టిదో
పాయపుశ్రీవేంకటేశ ప్రబలె నీకృపను ॥ ఏమి ॥ 269

గౌళ

చూతము నీయగ్గలిక నూటి నింకా నెంతగద్దో
కాతరించేవు వలపు గంపఁబోసుకోవే ॥ పల్లవి ॥

మగిడిమగిడి సారె మగని నేమిచూచేవే
జిగిమించ లోలోనే సిగ్గువడక
నగేవారి నెఱఁగవు నలుదిక్కులా నిన్ను
మిగులా బత్తిగలితే మెడఁగట్టుకోవే ॥ చూత ॥

యేపొద్దు నిలుచుకొని యెదుట నేముందానవే[1]
ఆఁపరానితమితోడ నలపులేక
పూఁసవయసుదానవు బుద్ధిచెప్పేవారు లేరా
వోపితే నీ వాతని వొడిఁబెట్టుకొనవే ॥ చూత ॥

యిట్టె శ్రీవేంకటేశుతో నెన్నిమాఁటలాడేవే
గట్టువాయవై నోరఁ గాయవేయక
మట్టుమీరి యలమేలుమంగనై ననన్నుఁ గూడె
నెట్టనఁ జుట్టమవై తే నెత్తి కెత్తుకోవే ॥ చూత ॥ 270

రేకు 1246 వరాళి

నన్ను నింతగాఁ జేసె నావలపు
వున్నతితో నేమని వున్నదో నీమనసు ॥ పల్లవి ॥

మంతనాన వేడుకతో మగువా నీవూ నుండఁగ
యింతలో నే వచ్చితి నెఱఁగక
యెంతో తడవాయ విడెమియ్యవలెనంటాఁజుమ్మీ
చెంత నీకు నన్నుఁజూచి సిబ్బితిగాదుగదా ॥ నన్ను ॥

ఆదిగొని పవళించి యాపెతో మాఁటలాడఁగా
పాదాలొత్తితి నీవు భావించక
పోదితో నలపుదీర భోగింతువంటాఁజుమ్మీ
నాదెస చూచి నీకు నవ్వులు రావుగదా ॥ నన్ను ॥

తలకొని యాపెమీఁదితలఁపు నీకుండఁగాను
కలికితనాన నిన్నుఁ గాఁగిలించితి
అలమేలుమంగపతివని సుమ్మీ శ్రీవేంకట-
నిలయ, నన్నుఁ జూచి తెలుసుకోవుగదా ॥ నన్ను ॥ 271

---

1. ఏమి + ఉందానవే.

ఆహిరి

విన్నవించరే యీమాట విభునికిఁ జెలులాల
కన్నులసన్నలనే కానవచ్చీ వలపు ॥ పల్లవి ॥

చెక్కులఁబెట్టినచేయి సిగ్గులకు మూలము
మొక్కినమొక్కులు ప్రియములకు దాపు
నిక్కినిక్కిచూపులు నిండుమోహముంచొప్పు
ఇక్కువలు చూచుకోరే ఇంతిభావములకు ॥ విన్న ॥

మోనమున నుండినదె మోహమునకు మూలము
వానలచెమటలే జవ్వనము చిహ్నా
తానకపునిట్టూర్పులు తలపోఁతలకు విం(హొం ?)త
పూని కనుఁగొనరే ఇప్పుడు తారుకాణలు ॥ విన్న ॥

నెలవినవ్వులు రతినేఁతలకు సన్నలు
కలఇకలకు మోముకళ తెరుక
అలమె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగ నీకెను
యెలమితోఁ బొగడరే యీకె మేచ్చీ నితని ॥ విన్న ॥ 272

భల్లాటి

చిట్టకపుచేంత( చేఁత ? )లకు చెందేదేమి
పెట్టినాఁ డుంకువ తొల్లె పెండ్లాడుమనవే ॥ పల్లవి ॥

వాసులురేఁచీ నాకు వనితలఁ జూపిచూపి
ఆసలు పుట్టించీని ఆయములంటి
యేసుద్దులు నేమిటికి యింతగలవాఁడైతే
బేసబెల్లితనమేల పెండ్లాడుమనవే ॥ చిట్ట ॥

మనసు గరఁగించీని మాట లూరకే యాడి
సనువుగాఁ దమిరేఁచీ నవ్వులు నవ్వి
పనిలేనిజాగులు పచారించనేమిటికి
పెనఁగేనా తనతోను పెండ్లాడుమనవే ॥ చిట్ట ॥

మెలుపునఁ గాఁగిలించీ మేనవావి నేనుకొని
వెలయించీఁ బులకలు వింతచేఁతల
అలమేల్మంగ నేను తానైతే శ్రీవేంకటేశుఁడు
పిలుపులు సమకూరెఁ బెండ్లాడుమనవే ॥ చిట్ట ॥ 273

మాళవిగౌళ

అప్పుదేమనేవో అన్నీఁజూచే నేను
తప్పులేదు నీవే నాపంతము చూడవే ॥ పల్లవి ॥

చేయివట్టుకొని యేమిచెప్పేవే నాతో మాట
పాయఁడు విభుఁడు నీపై బత్తియంటాను
కాయజకేళికి నాకన్నుసన్నల నీతని
నాయింటికి రప్పించేను నన్నుఁ జూడవే ॥ అప్పు ॥

యెదుటికి వచ్చి సొమ్ము లేమి నాకుఁ జూపేవే
యిదివో ఆతఁడు నాకు నిచ్చెనంటాను
సదరాన నే నాతని జట్టిగొని యేపొద్దుఁ
జెదరక నాసొమ్ముగఁ జేసుకోనేఁ జూడవే ॥ అప్పు ॥

పొలయుచు నాతని నీపొందు లేమిదెలిపేవే
కలసె నిన్నును శ్రీవేంకటేశుఁడంటా
అలమేలుమంగపతియైనయాతఁడే నన్నెలె
యిల నాచెప్పినట్టు నేయించుకొనేఁ జూడవే ॥ అప్పు ॥ 274

సాళంగనాట

నీవేల తిట్టేవు నన్ను నీచేఁతలే యింతసేసె
వావాత నిన్ను దూరఁగవలెనా నాకు ॥పల్లవి॥

కోరి నీమేనిపైనున్నగుఱుతులు చూచికాక
సారె నిన్ను నవ్వ నింతచలమా నాకు
వేరే నీవాడేమాటలు వింతలై వుండఁగాఁగాక
కోరి గద్దించి యడుగఁ బొద్దువోదా యేమి ॥నీవే॥

అవ్వల నెవ్వతోచీర అంటించరాఁగాఁగాక
దవ్వులఁ బెనఁగ దంటతనమా నాకు
నివ్వటిల్ల నన్నుఁజేసి నీవే వేఁడుకోఁగాఁగాక
పవ్వళించి మొక్క నుండఁబట్టదా యేమి ॥నీవే॥

పలునారతులలోనే పరాకై వుండఁగాఁగాక
బలిమిఁ జన్నులనొత్తఁ బంతమా నాకు
అలరి శ్రీవేంకటేశ అలమేలుమంగ నే నీ-
తలఁపు చూచేఁగాక దారకమా యేమి ॥నీవే॥ 275

శ్రీరాగం

ఇంచుకంతా సిగ్గువడ వెంతఅట్టడివైతివే
మించివచ్చే వాయలేవే మేలే నీపగటు ॥పల్లవి॥

కులికి పతిపై నెంత కుమ్మరించేవే వలపు
నలిరేఁగి సెలవుల నవ్వుకొంటాను
చలివాసి యెందాఁకా సరసములాడేవే
నిలువుఁగొప్పుతో సారె నిక్కుకొంటాను ॥ఇంచు॥

పిక్కటిల్ల నెంతకెంత పెదరేఁచేవే యాసలు
చక్కవిచూపులు వెదచల్లుకొంటాను
తక్కక మోవిచూపి తమి యేల రేఁచేవే
మిక్కుటపుసింగారము మెరసుకొంటాను ॥ ఇంచు ॥

మగిడి శ్రీవేంకటేశు మనసెంత చొక్కించేవే
బిగువుఁజన్నులు దాఁకఁ బెనఁగుకొంటా
తగ నలమేల్మంగను మగఁడు యీతఁడు నాకు
మొగమేమిచూచేవే మొక్కుకొంటాను ॥ ఇంచు ॥ 276

రేకు 1247 వసంతవరాళి

ఇద్దరికిఁ జెలులము యెదమాట లాడనేల
వొద్దికలు మీకు మీకే వొనగూడియున్నవి ॥ పల్లవి ॥

ఇంతికి నీకుఁ జూపు లెదురుతాఁకులాయ
అంతరంగాలలోనిమీయాస లెట్టివో
సంతోసపుఁజెమటలు జాలువారీఁ జెక్కుల
చెంతల మీవేడుకలు చెప్పీ నవె ఇపుడు ॥ ఇద్ద ॥

తారుకాణై మీనవ్వులు తాళమువేసినట్లాయ
కోరినకోరిక లెంత గురుతాయనో
సారెసారెఁ బులకలు జాజుకొని మేనుల
యీరీతి మీతమకము లెచ్చరించీ నవియె ॥ ఇద్ద ॥

మోవిమీఁదిమీసన్నలు మొనకి మొనయై తోఁచె
తావుల మీఇంపు లెంత తలకూడెనో
శ్రీవేంకటేశ నీకుఁ జేరి(జెలి?) యలమేల్మంగకు
వోవులాయఁ గళలు మీపొందు చెప్పీనవియె ॥ ఇద్ద ॥ 277

లలిత

ఇదుగుపొరుగువార యీ(లీ?)తగవు వినరమ్మ
పెరిగి వూరకె నన్నుఁ బెల్లించీ విభుఁడు ॥ పల్లవి ॥

పోరచిచెలులనెల్లా బొమ్మల జంకించీనే
చేరి తననుద్దులెల్లాఁ జెప్పేరంటాను
నేరుపుతో పచ్చశము నిండాఁ గప్పుకొననేలే
వేరే తనమెయిచేఁతలు వెల్లవిరై[1]నంటాను ॥ ఇరు ॥

సముకాన నందరిలో సన్నలేల నేసీనే
తమితో తనపొందులు తడవేనంటా
జమళి సాకిరిచెప్పేసతులనేల తిట్టీనే
నెమకినఁ దారుకాణ నిజమయ్యీనంటాను ॥ ఇరు ॥

ఇచ్చకము సేసి నన్ను నెంత కాఁగిలించీనే
కచ్చుపెట్టి తనగుట్టు గందీనంటాను
అచ్చపుశ్రీవేంకటేశుఁ డలమేలుమంగపతి
అచ్చలాన నగనేలే అలనై తినంటాను ॥ ఇరు ॥ 278

పాడి

ఆతఁ డేమి చెప్పినాను అట్టే సేతువుగాని
చేతికి విడెమియ్యఁగా సిగ్గులువడకువే ॥ పల్లవి ॥

యెనసివుండినవారి కిచ్చకములే పొడము
ననుపుగలుగుచోట నాటుఁ బ్రేమము
పెనఁగఁగఁ బెనఁగఁగా ప్రియములు పెచ్చురేఁగు
చెనకితే విభునితో సిగ్గులువడకువే ॥ ఆతఁ ॥

1. వెల్లవిరయాని+అంటాను. 'అయి' కి 'ఐ' వచ్చి కాబోలు.

మఁతనాన నుండఁగాను మనసులు గరఁగును
వింత సేయకుండితేనే వేడుక విందు
సంతపించి మాటాడితే చవులు దానే పుట్టు
చెంత నాతఁడేమనినా సిగ్గుపడకువే ॥ అత ॥

తలఁపులు సరియైతేఁ దమకము లుప్పతిల్లు
కలయిక లబ్బితేను కైవశమౌను
అలమె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
చెలికత్తెలముందర సిగ్గుపడకువే ॥ అత ॥ 279

## రామక్రియ

చెమటలు గారఁగాను చెలఁగి యేఁకరుకొంటా
కొమరెలందరు నెంత గుంపుగూడేరే ॥ పల్లవి ॥

చేరఁదేసికన్నులచెలిమికత్తియలాల
మూరఁదేసికొప్పులముగుదలాల
నారమణుఁ డేకతాన నన్ను సింగారించఁగాను
యీరీతి నిందరు వచ్చి యేమిచూచేరే ॥ చెమ ॥

పట్టెఁదేసివన్నులపాయపుగుబ్బెతలాల
జుట్టెఁదేసియడుగులసుదతులాల
చుట్టాలమై యిద్దరము సుద్దులు చెప్పుకోఁగాను
వెట్టికిఁ బొంచి మీరేల వినవచ్చేరే ॥ చెమ ॥

చేటఁదేసిసొమ్ములసింగారవతులాల
మూటెఁదేసివలపులమోహినులాల
యీటున శ్రీవేంకటేశుఁ డేలె నలమేల్మంగను
మాటికిమాటికి నెంత మమ్ము మెచ్చేరే ॥ చెమ ॥ 280

### కాంబోది

ఊరకుండవే చెలియ వొద్దికతో రమణుఁడు
చేరి తానే వలెనంటే సేవసేసేఁగాని ॥ పల్లవి ॥

ముసరానసేవచ్చినచుట్టరిక మింపుగాక
కొసరఁబోతే మనసు గొంటుపడదా
ముసిముసినవ్వులతో ముదులకించేమాట
పిసికిపిసికాడితే పిప్పిరేఁగదా ॥ ఊర ॥

వరుసతోవచ్చినవలపు చవౌఁగాక
వారసి పెనఁగితే మే నుప్పరేఁగదా
సరసపుఁజేఁతలలో సారెకుఁ జల్లేటిచూపు
తిరిగితిరిగి చూచితేఁ దెల్లవారదా ॥ ఊర ॥

కదిసి బిగించితేను కాఁగిలి వేడుకౌఁగాక
వదలితే వడియాస వలఁబెట్టదా
యిదె కూడె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగను
పదరితే సమరతి పచ్చిదేరదా ॥ ఊర ॥ 281

### తెలుఁగుఁగాంబోది

తరుణి నీతలఁపులు తలకూడెనే
విరతి లోనికి వచ్చి నిలిచె నీవిభుఁడు ॥ పల్లవి ॥

చెక్కులవెంటఁగారేచెమట దుడుచుకోవే
మొక్కదలేవివిరహ మేల పెంచేవు
చిక్కువడ్డవెణిఁగొప్పు చక్కఁబెట్టుకోఁగదవే
పక్కన వాకిటికి నీపతి వచ్చినాఁడు ॥ తరు ॥

జారినపయ్యదకొంగు చన్నులపై మూసుకోవే
తీరుగాఁ గస్తూరిబొట్టు దిద్దుకొనవే
నేరుపులెల్లా మెరపి నీవు సింగారించుకోవే
చేరి విభుఁడదే తెరచెంతనే వున్నాఁడు ॥ తరు ॥

అలపుదీరఁగ గంద మలఁదుకొనఁగదవే
అలమేలుమంగవు మాటాడఁగదవే
కలసితి రిద్దరును కడుసంతోసించుకొవే
యెలమి విదె శ్రీవేంకటేశుఁ డున్నాఁడు ॥ తరు ॥ 282

రేకు 1248 రామక్రియ

ఎంత వోరుచుకుండివా నెఱఁగవు నీయంత
వింతగా నీతనికివి వేరేపనులు లేవా ॥ పల్లవి ॥

చెంతనుండి యెందాఁకాఁ జేసేవే విన్నపాలు
కాంతలందరు వాకిటఁ గాచుకుండఁగా
వంతుకు సింగారించుతా వాకిలేల వెళ్లనీవే
యెంతపొద్దాయను వేగి యేఁటిదే నీనేరుపు ॥ ఎంత ॥

సారె భ్రమయించుకొంటా చన్ను లేమిచూపేవే
సోరణగండ్ల నందరుఁ జూచుకుండఁగా
తోరపుఁదెర వేసుక తొంగి యేల చూడనీవే
ఆరగించేవేళాయ నవునే నీనేరుపు ॥ ఎంత ॥

లలి విడెమిచ్చుకొంటా లావు లేమిచూపేవే
బలిమి నేఁ దొచ్చి వచ్చి పాదాలొత్తఁగా
అలమేలుమంగపతి యతఁడు శ్రీవేంకటేశుఁ-
డెలమి నన్నేలె నీడ యిఁకనే నీనేరుపు ॥ ఎంత ॥ 283

ఆహిరి

చిత్తానఁ బెట్టుకుండు చెప్పితి నిప్పుడే నీకు
 బత్తిగలది సతి నీపై మఱవకుమీ ॥ పల్లవి ॥

పలచి యేకామిపద్ద నీ వుండినాను
 తలఁపు నీమీఁదదే తరుణికిని
మలసి యెవ్వతెతోను మాఁటలు నీ వాడినాను
 పిలుపు నీపే రీకెకు పెదవులమీఁదను ॥ చిత్తా ॥

యేపొలఁతికి నీవు యెదురుకొని వుండినా
 చూపులు నీమీఁదివే సుదతికిని
చేపట్టి యెందాఁ గొల్వు సేయించుక నీ వుండినా
 వోపి చన్నులు మీఁదెత్తుకుండు నీకాఁగిటికి ॥ చిత్తా ॥

తాలిమి నెవ్వరిపొందు తగిలి నీ వుండినాను
 మేలము నీతో నలమేలుమంగకు
యేలితివి శ్రీవేంకటేశ ఇన్నిటా నీకెను
 మేలుదై వున్నది నీకు మిక్కిలి విందరిలో ॥ చిత్తా ॥ 284

వరాళి

వెలఁదిచందములెల్లా విన్నవించితిమి నీకు
 అలమేలుమంగపతి వాకెఁ జూచుకోవయ్య ॥ పల్లవి ॥

వేరె నిన్నుఁ బాసి చెలి విరహాపురవిపొంత
 యీరెండలుగాసీని యేకతానను
కోరికై నఁ గేళాకూళిలోనఁ గొంతవడి
 వూరేటిమైచెమటల నోలలాడీని ॥ వెలఁ ॥

నెయ్యమున జవరాలు నీమీఁదితమకపు-
టుయ్యాలమంచముమీఁద నూఁగులాడీని
వొయ్యన నిన్ను మతిలో నూహించేచింతలనీడ
చయ్యన నీరతులకు సాముసేసీని ॥ వెల ॥

గోలయై యీసతి నిన్నుఁగూడిననిట్టూర్పుగాలి-
యాలవట్టములచేత నానందించీని
యేలితివి శ్రీవేంకటేశ యిట్టె నీ చేఁతలు
చాలుకొనఁగా నాటకసాల చూచీని ॥ వెల ॥ 285

## సాళంగం

ఇప్పుడు దయదలఁచే విది ముందే యెఱఁగవా
వుప్పతిల్లిమోహమున వుమ్మగిలేవు ॥ పల్లవి ॥

చెక్కునొక్కి ప్రియములుచెప్పే వాకెకు నీవు
తక్కక నీకొనగోరు దాఁకెనంటాను
యిక్కువై ననీవుంగర మిచ్చి బుజ్జగించేవు
పిక్కటిల్లిచన్నులు పిసికితినంటాను ॥ ఇప్పు ॥

వొట్టుచుఁ దమ్ములమిడి వూరడించే వాపెను
అట్టె నీపాదాలు గుద్ది యలసెనంటా
పట్టి కాఁగిలించుక నీపక్కఁ బెట్టుకొనేవు
నెట్టుకొని వేగినంతా నిద్రవోదంటాను ॥ ఇప్పు ॥

[1]పచ్చడముగప్పాకెను పలుమారు లాలించేవు
కుచ్చెల వట్టితేఁ జారెఁ గొంగంటాను
అచ్చపుశ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
మెచ్చేవు నన్నేలి య్యాకె మెయికొనెనంటాను ॥ ఇప్పు ॥ 286

1. పచ్చడము గప్పి + ఆకెను.

నాదరామక్రియ

ఎప్పుడు వత్తువోయంటా యెదురుచూచీ నీకుఁ
గప్పురమిచ్చేనంటాఁ గాచుకున్నాఁ డతఁడు ॥ పల్లవి ॥

మక్కువైనపతితోడ మాటలాడుకొనవమ్మ
వుక్కుమీరి యేకతాన నున్నవాఁడు
పక్కనఁ జిత్తములోను పాదా లొత్తఁగదవమ్మ
పిక్కటిల్లి(ల్లా?)సిగ్గులేల పెంచేవు నీవు ॥ ఎప్పు ॥

వసమై నీనేరుపుల వలపించుకొనవమ్మ
వెస నీవు వచ్చేవంటా వేశైవున్నాఁడు
కొసరి దండఁగూచుండి గుబ్బల నొత్తఁగదమ్మ
ముసిముసినవ్వులేల ముంచేవు నెలవుల ॥ ఎప్పు ॥

నీ వలమేలుమంగవు నేఁడు మెప్పించుకోవమ్మ
శ్రీవేంకటేశుఁడు నీపై చింతనున్నాఁడు
దేవుల వైతి వింకఁ దెరదియ్యఁగదవమ్మ
పువ్వులనేసల నెంతపొద్దు జరపేవు ॥ ఎప్పు ॥ 287

నారాయణి

పొరుగుపొరచివలపులు నీవెంత చల్లేవు
గరితెవు పెండ్లాడితేఁ గాదనెనా ॥ పల్లవి ॥

మొక్కినదాన వాతనిముందరఁ గూచుండరాదా
యిక్కడనక్కడనుండి యేమి లాచేవే
నిక్కిచూచినదానవు నిండా మాటాడఁగరాదా
చెక్కిటిచేతితోనేల సిగ్గులుచూపేవే ॥ పొరు ॥

సన్నచేసినదానవు చన్నుల నొత్తఁగరాదా
యిన్నిటా మూసిమఱఁగు లిఁకనేఁటికే
కిన్నెరమీటేదానవు కేలఁబై పైఁ జాఁచరాదా
వున్నతపుటానలేల వుమురఁబెట్టేవే ॥ పొరు ॥

కొలువుసేసేదానవు కుచ్చి కాఁగిలించరాదా
నెలవులనవ్వులేల చిందుకొనేవు
అలరి శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవిభుఁడు
మలసి నన్నేలె నీవు మన్నింపించుకోఁగదే ॥ పొరు ॥ 288

రేకు 1249 సామంతం

ఎంతమోహమో నీపై నేమని చెప్పఁగవచ్చు
సంతోసమున నితనిసరుసఁ గూచుండవే ॥ పల్లవి ॥

కోమలు లెందరు తనకొలువులో నుండినాను
నీమొగ మేమిచూచీని నీవిభుఁడు
కామించి యెవ్వ రెంతేసికతలు చెప్పినాను
ఆముకొని నీగుణాలే అడిగీ నితఁడు ॥ ఎంత ॥

చేపట్టి యేవనితలు చేతులు పైఁజాఁచినాను
నీపైనే చేయివేసీ నీవిభుఁడు
దాపునను దెంతచక్కఁదనము తాము చూపినా
పూఁపలైన నీచన్నులే పొగడీ నితఁడు ॥ ఎంత ॥

చెలులెందరుఁ దనపై సేసలు చల్లినాను
నెలకొని నిన్ను నేలె నీవిభుఁడు
అలమేలుమంగవు నీ వతఁడు శ్రీవేంకటేశుఁ-
డిల తా నెంతగూడినా [1]ఇంపు నీపై నితఁడు ॥ ఎంత ॥ 289

1. ఇంపు = ఇష్టపడు కావచ్చు.

కన్నడగౌళ

చెలియరో యెన్నాళ్లైనాఁ జిన్నదానవా
కలికితనాల మతిఁ గరఁగించవలదా ॥ పల్లవి ॥

సిగ్గువడేదానిచేతఁ జిక్కునటే మగవాఁడు
యెగ్గువట్టితే వలపు లింపవునటే
అగ్గమై యాతఁ డొసఁగీ నందుకోవే విడెము
వొగ్గి వొద్దఁగూచుండవే వొడివట్టీ నతఁడు ॥ చెలి ॥

నాలికత్తైనదానికి ననచునా పొందులు
గోలతనాన నుండేను కూడుట యెట్టే
మేలములాడీ నతఁడు మేకొని నవ్వఁగదవే
తాలిమిఁ బిసుకవే పాదాలు చాఁచీ నతఁడు ॥ చెలి ॥

యెనలేవిఅట్టడైతే నిచ్చకము వుట్టునా
పెనఁగితే ముచ్చటలు ప్రియములౌనా
అనిశము నిన్నుఁగూడె నలమేల్మంగవిభుఁడు
వినయాన మొక్కవే శ్రీవేంకటేశుఁ డతఁడు ॥ చెలి ॥ 290

దేసాళం

ఎక్కడఁ దెచ్చుకొంటివి యెన్నఁడు పెండ్లాడితివి
అక్కజపుటీసుద్ది ఆనతీవయ్యా ॥ పల్లవి ॥

పఁచసిచెక్కులతో పగడవాతెరతోడ
సెలవుల నవ్వు నవ్వీ చెలరేఁగీని
కలువకన్నులచూపు కడుఁగడు నాటఁగ
సొలసిసొలసి చూచీ సుదతి యిదెవ్వతో ॥ ఎక్క ॥

పిక్కటిల్లఁగన్నులపైఁ బెట్టినపయ్యద జార
మొక్కీ నీకుఁ జేతులెత్తి ముందరనుండి
నిక్కఁగాఁ దురుముపెట్టి నేఁపులెల్లా మెరసి
మిక్కిలి సరసమాడీ మెలఁత ఇదెవ్వతో ॥ ఎక్క ॥

మొలనూలిగంటలు మొరమొరమనఁగాను
అలమి పెనఁగులాడీ అంటి నిన్ను
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ
యిల నన్నుఁ గూడితివి [1] యీపె నిదెవ్వతో ॥ ఎక్క ॥ 291

ఆహిరి

ఏమి సేసీనే విభుఁడు యిప్పు డిట్టె రావద్దా
చూ, మరల నే నెదురుచూచుకొంటా నుందాన ॥ పల్లవి ॥

మనసులోనున్నవాఁడు మాటలాడవద్దా తాను
తనివోక నేపొద్దూఁ దలఁచే నేను
కనుఁగొన్నట్టయ్యీ దండ గక్కనఁ గూచుండవద్దా
పనివూని తనుకుఁగా భ్రమసివుందానను ॥ ఏమి ॥

కలలోవచ్చినవాఁడు కాఁగిలించుకొనవద్దా
తలిరుఁబానుపుపై నుందానను నేను
యెలుఁగు విన్నట్టయ్యీని ఇట్టె వూఁకొనవద్దా
బెళకక పేరుకొని పిలిచే నేను ॥ ఏమి ॥

చిత్తములోనివాఁడు నేసపైఁ జల్లఁగవద్దా
మత్తిలి, నే నలమేలుమంగఁ దనకు
యిత్తల శ్రీవేంకటేశుఁ డింతలోఁ దా వచ్చికూడె
కొత్తగా మన్నించవద్దా కొసరే నేను ॥ ఏమి ॥ 292

1. 'ఈపెనిదెవ్వతో' :— 'ఈపెయున్' లో 'యు' లోపించినసంధి కావచ్చు.

దేవగాంధారి

ఏల పిలిచేవు నన్ను యింటిలో నే నుండఁగాను
అలనై తేనేమి యింతయగడు గావింతురా ॥ పల్లవి ॥

పొలసి వెరొకతెతో పొందులు నీవు సేయఁగా-
నెలయించి నే మాఁటాడే దేఁటినేరుపు
కలసి లోలో మీరు కాఁపురాలు సేయఁగాను
వెలిఁ గాచుకుండేటివీరిడియుఁ గలదా ॥ ఏల ॥

అన్నిటాఁ బొత్తులవిడే లాపె నీవుఁ జేయఁగాను
సన్నలు నేఁ జేసే దేఁటిజాణతనము
మన్ననతో మీలో మీరు మచ్చికలు సేయఁగాను
కన్నులఁ జూచేయట్టిగరితయుఁ గలదా ॥ ఏల ॥

అలమేలుమంగ నీవు నట్టె నసుపు సేయఁగా
చెలఁగి నే నవ్వే దెంతచెల్లుబడి
యెలమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
చలము సాదించేటిసవతియుఁ గలదా ॥ ఏల ॥ 293

బౌళి

నీమగఁ డిందరిలోన నీపై నే వలపు చూపీ
చేముంచి కైవస మెంత సేసుకొంటివో ॥ పల్లవి ॥

సారె నీమొగ మాతఁడు చల్లఁజూపులను జూచి
నారువోసినట్లనే నవ్వులు నవ్వీ
నేరుపులెల్లా మెరపి నీతోనే మాటలాడీ
దారకాన నీ వెంతతపము సేసితివో ॥ నీమ ॥

చేరి విన్ను రమణుఁడు చెక్కునొక్కి వేఁడుకొని
గారవించి నీగుణాలు కడుమెచ్చీని
చేరువనే కూచుండి సింగారాలు నీకుఁ జేసీ
చూరలుగా మనసెంత చొక్కఁజేసితివో ॥నీమ॥

అలమి శ్రీవేంకటేశుఁ డంది నీకు విడెమిచ్చి
తలకొన లాలించి తమిరేఁచీని
అలమేలుమంగవు నీయంకెలనే మెలఁగీని
వలి చెలువంటివేళఁ బెండ్లియాడితివో ॥నీమ॥ 294

రేకు 1250 శ్రీరాగం

ఏమని విన్నవించేను యిట్టివి నీచేఁతలు
కామించి యేమిసేసినాఁ గానిమ్మనేఁగాక ॥పల్లవి॥

పొందుసేసి నన్ను వింతబుజ్జగించేటివాఁడవు
యిందాఁకానేల ఆపెయింట నుంటివి
మందలించి నాతో మంచిమాట లాడేటివాఁడవు
విందుకు నాపెచెలిని వెంటనే తేఁదగునా ॥ఏమ॥

పైకొని నాకుఁగా వింతవాఁతిపడేటివాఁడవు
ఆకెతోనేల యేకాఁ(కాం?)తా లాడితివి
వాకు మోహించితినంటా నమ్మఁబలికేవాఁడవు
యీకడ నాపెవుంగరమేల పెట్టుకొంటివి ॥ఏమ॥

పలుమారు నాపై వింత బత్తిసేసేటివాఁడవు
చెలఁగి యాపెవిదేలే సేయవలెనా
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
యిల నన్నేలినవాఁడ వీడ కాపెఁ దెత్తురా ॥ఏమ॥ 295

## తోండి

ఆకెనేల వొట్టువెట్టే వది దెలుపుమంటాను
పైకొని నీలో నీవే భావించుకోరాదా ॥ పల్లవి ॥

నగితే నీదేవుల నానలువెట్టేలడిగేవు
జిగిమించ మరి యేమి చెప్పుమనేవు
మగఁడవు నీచేఁతలు మరేమైనాఁ గలితే
తగిలి నీలో నీవే తలఁచుకోరాదా ॥ ఆకె ॥

నీమోము చూచితేనేల నెలఁతకొంగు వట్టేవు
నేమాన నేమి దాఁకాణించుమనేవు
యేమైనా నీసుద్దులు యేకదన్నైనాఁ గలితే
దీమసాన నీలో నీవే తెలుసుకోరాదా ॥ ఆకె ॥

అలమేలుమంగ నిన్ను నంటితే నేల కొంకేవు
యెలమి శ్రీవేంకటేశ యెంతొరసేవు
యిలఁ గూడితివి యింక నేపనులైనాఁ గలితే
వెలయ నీలో నీవే విచారించుకోరాదా ॥ ఆకె ॥ 296

## దేశాక్షి

ఎంతచన విచ్చితివి యీపెకు నీవు
సంతవెట్టి వలపులు సారె [1]నమ్మీ నీకును ॥ పల్లవి ॥

కన్నుల కలికికొమ్మ కాంతలెల్లఁ జూడఁగాను
సన్నలనే నిన్ను నెంత సాదించీని
వన్నెవలిపెపయ్యెద వల్లెవాటు వేసుకొని
చన్నులుచూపుకొంటా సముకాన నున్నది ॥ ఎంత ॥

1. 'నమ్మి' రేకు.

చిలుకలకొలికిపై చిగురుఁబెదవులను
పలుకుల విన్ను నెంత భ్రమయించీని
విలువఁగొప్పు వెట్టుక విన్ను నెలయించుకొంటా
పలుమారు నీతో నెంతపచ్చిగా నవ్వీని ॥ ఎంత ॥

ముద్దులవిటారికత్తె మొక్కేలాన నీపాదాలు
గుద్దేనంటాఁ జానుపుపైఁ గూచున్నది
అద్దో శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
అద్దుక నన్నేలితివి ఆసతోఁ దానున్నది ॥ ఎంత ॥ 297

పళవంజరం

ఏకతాన మీలోమీరు యేమిసేసుకొంటిరో
చేకొని మేమెఱఁగము చెప్పవయ్యా వినేము ॥ పల్లవి ॥

ఆకెకు పలచితివట అందరితో నాడుకొని
నీకు వేడుకా యిది నెయ్యపుమాట
ఆకుమడిచి చేతికినందినీవిచ్చితివట
పైకేల సిగ్గువడ విజమా వోయి ॥ ఏక ॥

వుంగర మిచ్చితివట పువిదలకెల్లఁ జూపి
సంగడిఁ బొగడీ నీకు సంతోసమా
యెంగిలిమోవి గంటిసేయించుకొంటివట మాతో
అంగవించి యేమినవ్వే వౌనా వోయి ॥ ఏక ॥

పాయకుండేవంటివట పచారించీఁ జెలులను
యేయెడ శ్రీవేంకటేశ యింపులా నీకు
యీయలమేల్మంగపతి వేలితివి తన్నూనట
నాయిచ్చఁ గూడితి విది నమ్మదునా వోయి ॥ ఏక ॥ 298

గౌళ

ఎంతవేడుకో తనకు వింత నీకు బత్తివేసి
మంతనాన నీవూ నిట్టె మన్నించవయ్యా ॥పల్లవి॥

నెలఁత పొరుగునను నీపై పద్యాలు ఛదివీ
వెలలేనివేడుకతో వినవయ్య
వలపుతో విన్ను దిద్ది వాకిటనే తొంగిచూచీ
నిలిచి మాఱుకుమాఱు నీమోము చూపవయ్యా ॥ఎంత॥

తరుణి నీకెదురుగా తనలోనే తా నవ్వీ
మరిగించుకొని నీవూ మాటాడవయ్యా
విరుల నీమేను దాఁకవేసీని సారెసారె
గరిమల నీవూ వింకఁ గాఁగిలించవయ్యా ॥ఎంత॥

చెనకుతా నీకు మొక్కి సేవలెల్లాఁ జేసీని
యెనసితివి తెరలో నింతలో నీవు
పెనఁగి యలమేల్మంగప్రియుఁడ శ్రీవేంకటేశ
వను నేలితివి యానాయకి నీకయ్యా ॥ఎంత॥ 299

హిందోళవసంతం

ఇన్నిటా జాణఁడు తాను ఇల్లాల నేను
మన్నించుమని మొక్కవే మఱి నామారు నీవు ॥పల్లవి॥

మచ్చికతో నాదేనంటే మాటలెన్నియైనాఁ గల-
విచ్చకుఁ దాతవిసుద్దు లేమివినేవే
తచ్చితచ్చి నాగుణాలు తా నెంతవొగడీనే
రచ్చకెక్కె నావలపు రావే నీవూ ॥ఇన్ని॥

చేతులారఁ జేసేనంటే చేఁతలెన్నైనాఁ గలవు
యేతరీఁ డాతనివిద్య లేమిచూచేవే
రీతితో నన్నెంతపెద్దరికముగాఁ జేసీనే
ఆతని సంతోసించితి ననవే నీవూ ॥ఇన్ని॥

వేళతో నేఁ జెప్పేనంటే వింతలెన్నయినాఁ గలవు
యేలిక శ్రీవేంకటేశుఁ డేమిమెచ్చేవే
యీలీల నలమేల్మంగ నేము నన్ను నేలినాఁడు
వోలి నొకమనసున నుండవే నీవూ ॥ఇన్ని॥ 300

రేకు 1251 మధ్యమావతి

నీవొయ్యారిభావము నెలఁతలు వొగడేరు
చేవదేర నీకు నిన్నిఁ జెల్లునే చెలియా ॥పల్లవి॥

గుత్తపుగుబ్బలమీఁదికుంకుమగంధపుఁబూఁత
చిత్తరువుమీఁదటిచేతులవాఁ(వ్రాఁ?)త
హత్తినపెంజెమటలఅంగపునీనిలువీఁత
కొత్త లేదఁ గడియించుకొంటివే చెలియా ॥నీవొ॥

వున్నతపుకొప్పుమీఁద నొనరేముత్యాలపేస
చిన్నిపెదవులమీఁదిచిలుకకాస
కన్నుల నిభునిఁ జూచేకళలేనియడియాస
అన్నివేడుకలు నీకు నమరునే చెలియా ॥నీవొ॥

చతురత చెక్కుపై జవ్వాదికరఁగులు
కతలాయ నీరతి మైకరఁగులు
అతఁడు శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
మితిలేక నిన్నుఁ గూడె మేలుమేలే చెలియా ॥నీవొ॥ 301

### ఆహిరి

బోనమువట్టుకుందాన పొద్దును జామెక్కెను
　　తానేమి సేసీనో తలఁపించరే ॥ పల్లవి ॥

యెప్పుడు వచ్చునోయంటా యెదురుచూచే నేను
　　కప్పురపిడె మందుక కాచుకుందాన
　　ఇప్పుడే వచ్చేనని యేడ పరాకై వున్నాఁడో
　　చెప్పరే యాతనికిని చెలులాల మీరు ॥ బోన ॥

ఆరతి యెత్తేనంటా నాఇత్తమై వుందాన
　　కోరి పీఁటవెట్టుకొని కూచుందానను
　　చేరి యిందాఁకా వేగిరించె నాడ నేమిసేసీనో
　　యీరీతులు చెలులాల యెచ్చరించరే ॥ బోన ॥

తలుపు దెరుచుక వుందాన నూడిగపుదాన
　　అలి శ్రీవేంకటేశు కలమేల్మంగకు
　　నిలిచె వాకిట వచ్చి నేఁ డితఁడె మన్నించె
　　పిలువరే చెలులాల ప్రేమతో లోనికిని ॥ బోన ॥ 302

### లలిత

నను నేమియడిగీనే నంటునఁ దనసుద్దులు
　　[1] దినకొత్తలు తనకే తెలుసుఁగాక ॥ పల్లవి ॥

మనసులో మఱఁగులు మాకు నెట్టు దెలుసునే
　　తనువుపైచేఁతలు దాఁగవుగాక
　　పెనగొన్నయాసలు ఛేదించ నెట్టువచ్చునే
　　కనుఁగొనేచూపులు కానవచ్చుఁగాక ॥ నను ॥

---

1. 'దినకొత్తలు' వంటిసమాసములు, వ్యావహారికభాషాబహుళమైనయీ-వాఙ్మయమునకు భూషలు.

నెలవులనవ్వులకు చెప్పేయర్థ మేఁటిదే
పలికితే నన్నీ నేరుపరచేఁగాక
వలచినవలపులు వాకుచ్చుట యెటులే
చెలపలచెమటలు చెప్పఁగలఁగాక ॥ నను ॥

పచ్చిదేరేపిగ్గులు పట్టఁగ వసమౌనచే
యిచ్చట రతులచొప్పు లెత్తేఁగాక
అచ్చపుశ్రీవేంకటేశుఁ డలమేలుమంగ నేను
కచ్చుపెట్టి నన్నుఁ గూడెఁ గాదనేనటవే ॥ నను ॥ 303

శుద్ధవసంతం

నడివిడి(వీడి?)మాటలు నాయమా నీకు
పిడితెఁరుచల్ల వోనేఁ బెనఁగకువోయీ ॥ పల్లవి ॥

గొల్లవారము మాకుల మేమియడిగేవు
మొల్లమిగా జాణతనములు నేరము
చొల్లెపుజుట్టులతోడ సుద్దు లెందాఁకాఁ జెప్పేవు
అల్లదె మాయిల్లు దాయాలాడుదము రావోయి ॥ నడి ॥

దొడ్డివారము మేము దోవేల చూపుమనేవు
వొడ్డారపుఁజేఁతల కోపము నేము
బిడ్డ నాచేతనున్నది ప్రేమతో నేమినవ్వేవు
బిడ్డచేత విడెమిచ్చేఁ జేతువు రావోయీ ॥ నడి ॥

అలఁగాచేవారము మాయంగా లెంతపొగడేవు
మేలెఱిఁగి మెచ్చఁగ నేమీ నెఱఁగము
అలరిశ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
యేలితివి నన్ను నీడ నిట్టె రావోయీ ॥ నడి ॥ 304

సామవరాళి

కానరమ్మ యింతులాల కుప్పలాయ వలపు
పొసఁగక పోఁకకు పుట్టెఁడాయ వలపు ॥ పల్లవి ॥

పిల్లఁగోవిరాగాలఁ బెనగొనె వలపు
చల్లచాడెతలల జాజుకొనె వలపు
మొల్లమివివ్వెరగులై ముంచుకొనె వలపు
అల్లదివో రేపల్లె అగ్గువాయ వలపు ॥ కాన ॥

కోలవిదండ నోముల గుదిగొనె వలపు
వెలలేనివిభాగరాల వేడుకాయ వలపు
తొలఁగుపిగ్గుల నూరదోమటాయ వలపు
అలరి దొడ్డిపెంటల [1]నామనాయ వలపు ॥ కాన ॥

భావించి యలమేల్మంగపతిఁ గూడె వలపు
శ్రీవేంకటగిరిమీఁదఁ జిమ్మిరేఁగె వలపు
కైవసమై యీకృష్ణుఁడు కాంతలాల మిమ్ముఁ గూడె
తావుల నుండఁగనే దారణెక్కె వలపు ॥ కాన ॥ 305

కాంబోది

చెలియ సేవేసేవ చిత్తగించవయ్యా
వెలయ నామోము చూచి వెస నెంతనవ్వేవు ॥ పల్లవి ॥

యింతి నీకు మోహముతో నెదురులుచూడఁగాను
పంతముతో నేమాడేవు పగడసాల
దొంతిపెట్టి కక్కడ విందులు నీకుఁ జేయఁగాను
సంతసకులతో నేమిసరసాలాడేవు ॥ చెలి ॥

---

1. అమవి+అయ.

లలి నిన్నుఁ బెండ్లాడ లగ్నము వెట్టుకుండఁగ
వొలిసి యేమివినేవు వూరఁగతలు
అలరి నీరాకలకు నారతి వట్టుకుండఁగ
చలపట్టి గరడీలో సాము లెంత నేసేవు ॥చెలి॥

ఇంటిలో నలమేల్మంగ ఇట్టె నిన్ను రమ్మనఁగా
నంటున నేమిచూచేవు నాటకసాల
జంటై కూడితి వింతలో సరుగ శ్రీవేంకటేశ
గొంటరివై యాపెవీణె గోర నేమిమీటేవు ॥చెలి॥ 306

రేకు 1252 ధన్నాసి

ఉమ్మడి మీఇద్దరికి నూడిగపుదాన నేను
నెమ్మది నాపెసమ్మతినే నన్ను మన్నించుమ్మీ(మీః) ॥పల్లవి॥

ఇక్కడికి వచ్చేసుద్ది యెఱుఁగునా నీదేవులు
పక్కన నీ వాకె నొరఁబఱచితివా
వెక్కసాన వెనకను వెంగెములాడదుగదా
చక్క విచారించుకొమ్మీ సరుగ మీఁదటెత్తు ॥ఉమ్మ॥

వేడుక నీనాపొందు వినెనా పట్టపురాణి
జాడతోడ నందు కిట్టె సమ్మతించెనా
ఆడుకొని విన్నప్పటి నాఱడిఁబెట్టదుగదా
తోడనే తెలుసుకొమ్మీ తొల్లిటిమాట ॥ఉమ్మ॥

సొరిది మనయిద్దరిఁ జూచెనా అలమేల్మంగ
సిరుల నిన్ను మెచ్చెనా శ్రీవేంకటేశ
ఇరవై నన్నేలినందు కిచ్చగించి వుండుఁగదా
అరసి యెంచుకొమ్మీ ఆకెనీసరవులు ॥ఉమ్మ॥ 307

సామంతం

ఇంతిభాగ్యము నీచిత్త మేము చెలికత్తెలము
యెంతసేసునో వల పేమౌరా నెఱఁగము ॥ పల్లవి ॥

కోరి నిన్ను సారెసారెఁ గూరిమి గొసరఁగాను
యేరీతి నున్నదో చిత్త మెఱఁగము
చేరి నీకుఁ గానుకిచ్చి చేతులెత్తి మొక్కఁగాను
బోరన నీకును దయ పుట్టునో యెఱఁగము ॥ ఇంతి ॥

బెట్టుగా నింతేసి నీకుఁ బ్రియములు చెప్పఁగాను
యెట్టు సేసేవో నీచేఁత లెఱఁగము
చుట్టిచుట్టి నిన్ను నింత సొలసి వేగిరించఁగా
నట్టున నెప్పుడు వచ్చి కూడేవో యెఱఁగము ॥ ఇంతి ॥

పిలిచితెచ్చి నిన్నికె పెండ్లిపీఁటపై నుంచఁగా
ఇల నెంతమన్నించేవో యెఱఁగము
చెలి యలమేలుమంగ శ్రీవేంకటేశుఁడవు
కలసితివి నేరుపుగలుగు టెఱఁగము ॥ ఇంతి ॥ 308

పాడి

విన్నవించితి నావిధమెల్లా నీకు నేఁడు
మన్నింతువు నాగుణము మఱవకు మీఁకను ॥ పల్లవి ॥

జిగురువంటిది నాచిత్తముగాఁబోలును
అగపడి నీయందే యంటుకున్నది
తగులువంటిది నాతనువుగాఁబోలును
వెగటులేక కాఁగిలి విడువ దెఁ(దెం?)తైనా ॥ విన్న ॥

కొదితీఁగెవంటిని నాకోరికగాఁబోలును
ఆదరి నీపొందుల నల్లుకొనీని
వదిఁ జుట్టమువంటిది వలపు నాది గాఁబోలు
యెడపి పాయఁగలేదు ఇంచుకంతా నిన్నును ॥విన్న॥

సరి వనమువంటిది సంతోసముగాఁబోలును
నిరతి నామోవిపండు నీకిచ్చెను
ఇరవై శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
సిరుల నన్నేలితివి చెప్పఁ గొత్తలాయను ॥విన్న॥ 309

## శ్రీరాగం

చెప్పఁగలబుద్ధులెల్లాఁ జెప్పితి నీకు
నెప్పున నిట్లైతే మన్నించునే నీవిభుఁడు ॥పల్లవి॥

మంచిమాట లాడితేను మగఁడు మోహించునే
పంచన గలిగితేను వసమైయుండునే
మించి శావలునేసితే మొగమోట గలుగునే
మించి యీనేరుపుల మెలఁగవే చెలియ ॥చెప్ప॥

తనయిచ్చలో నుండితే దయతో రక్షించునే
మనసెరిఁగి కూడితే మరిగుండునే
వినయమే నేసితే వేడుకతో లాలించునే
పెనఁగక యీగుణాల బెరయవే చెలియ ॥చెప్పఁ॥

నీవే పైకొంటేను నెమ్మది నిన్ను మెచ్చునే
యేవేళఁ బాయకుండితే యింపు పుట్టునే
శ్రీవేంకటేశుఁ డేలెఁ జిత్తము రా బ్రతుకవే
వేవేల కలమేల్మంగ వెలయవే చెలియ ॥చెప్పఁ॥ 310

పళవంజరం

మేలుమేలు నీనేరుపు మెచ్చిరి సవతులెల్లా
తాలిమితో నమఁ జూరు దక్కఁగొనే నతని ॥పల్లవి॥

చిత్తము రా సేవసేసి సిగ్గు విడిపించితివి
బత్తితోడ నీయొద్దఁ బాయనియ్యవు
గుత్తపుగుబ్బ లురాన గుఱుతులు మోపితివి
యిత్తల నాతని నింకా నెంత వలపింతువో ॥మేలు॥

కోరి నీమొగముచూచుకొంటా మందఁజేసితివి
నేరఁగలపనులెల్లా నేరిపితివి
ఆరగింపు లెప్పుడు నీయందే మరిపితివి
తీరాన నింకా నెంత ప్రియములు రేఁతువో ॥మేలు॥

కొప్పు దువ్వేవంటానే గోరఁ జెక్కు మోపితివి
వొప్పుగఁ గూడి చెమట లూరించితివి
అప్పుడే శ్రీవేంకటేశు నలమేల్మంగవు నీవు
అప్పస మింకా నెంత ఆసలఁబెట్టుదువో ॥మేలు॥ 311

మంగళకౌశిక

ఏమిమాట ఇచ్చితివో యేకతానను
నీమది దలఁచుకొని నెరవేర్చరాదా ॥పల్లవి॥

చేరఁదేసికన్నులచెలియ నీ మోము చూచె
కూరిమి గొనరీ విన్నుఁ గొలువులోన
నారుకొన నెంపుల నవ్వు లేమినవ్వేవు
చేరి యాపె చనవులు చేకొనఁగరాదా ॥ఏమి॥

పట్టెఁదేసిగుబ్బలపదఁతి కానుక యిచ్చి
గుట్టుతోడ నెచ్చరించీ గోర నంటుచు
బట్టబయలు సిగ్గుఁ బాఁతలేల సేసేవు
చుట్టమైతేఁ గాఁగిలించి చొక్కించరాదా ॥ఏమి॥

నిలువుఁదురుముతోడి నెలఁత నీకు మొక్కి
వలపులు చల్లీ సన్నలు సేయుచు
అలమేలుమంగపతివై శ్రీవేంకటేశ్వర
కలసితి వాపె నిట్టె కడు మన్నించరాదా ॥ఏమి॥ 312

రేకు 1253 శంకరాభరణం

గుదిగొన్నతమితోడ గుబ్బతిలీవి
మదనకేలికి నీవె మన్నించవోయి ॥పల్లవి॥

మగువ నిన్నుఁజూచి మనసులోఁ దలపోసి
జిగిమించ మేనఁ జిందీఁ జెమటలు
నిగిడించీఁ బులకలు నిలువెల్లా జాజుకొన
సొగిసీ యాపెదిక్కు చూచితివా వోయి ॥గుది॥

మఱి నీవద్ద నిలిచి మాట లాయ్యనే యాడి
చిఱునవ్వులు నవ్వీ శిరసు వంచి
కఱఁగికఱఁగి నీకుఁ గడుఁబదనై వున్నది
యెఱఁగితివా నీవు యీపెభావ మోయి ॥గుది॥

చెలిమి నీతోఁ జేసి సిగ్గులెల్లాఁ బచరించి
బలువైనయాసతో నీపాదలొత్తిని
అలమేలుమంగపతివై శ్రీవేంకటేశ్వర
యిల్లి నన్ను నేలితివి యీకెఁ గూడవోయి ॥గుది॥ 313

సాళంగనాట

ఏమని పొగడవచ్చు నిదివో నీలీలలు
ఆముకొన్న నీవలపు లంగడికి నెక్కెను ॥ పల్లవి ॥

బంగారుబొమ్మవంటిపడఁతి వద్ద నుండఁగా
చెంగలించి సంతోసానఁ జెలరేఁగేవు
ముంగిటనున్న సతులు ముసిముసినవ్వులతో
తొంగి చూచే రదె నీసుద్దులు చెప్పుకొంటాను ॥ ఏమ ॥

చిలుకలకొలికిమై చెలి నీతో మాటాడఁగా
వెలలేనివేడుకతో విఱ్ఱవీఁగేవు
కెలననున్న దేవుళ్లు కెరలి తెరమాటున
నిలిచి యాలకించి వినేరు మెచ్చుకొంటాను ॥ ఏమ ॥

మరుతల్లి యలమేలుమంగ పెదెమియ్యఁగాను
సిరుల శ్రీవేంకటేశ చిమ్మిరేఁగేవు
విరుల సేసలువెట్టి వింతసతు లిద్దరికి
దొరకొని విన్నుఁ గూడి దోమటి గలపేరు ॥ ఏమ ॥ 314

ఆహిరినాట

ఇందరముఁ జైకొంటే నేమి నేసేవు
చెంది నీకిప్పుడే చాటిచెప్పితిఁ జుమీ ॥ పల్లవి ॥

చీరలియ్యఁగదవోయి సిగ్గరిగొల్లెతలము
చేరి మమ్ము నేల కాకుసేసేవోయి
బారెఁదేసినెరు లివె పైఁ గప్పుకున్నారము
కేరికేరి యంత కిలకిల నవ్వేవోయి ॥ ఇంద ॥

చేతులెత్తి మొక్కుమని చెప్పేవు పలుమారు
కాతరీఁడ వౌదువు దగ్గర రావోయి
జాతిగాఁ దమ్మిపువ్వులఁ జాటువెట్టుకున్నారము
యేతరిచేఁతలు మాతోనేల సేసేవోయి ॥ ఇంద ॥

వలపులు చల్లేవు వడి మాపై నేసలుగా
కలసి చీర లిచ్చితి గామిడివోయి
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
ఫలించె మానోము నీవే పతివయితివోయి ॥ ఇంద ॥ 315

నాదరామక్రియ

ఏతపము సేసి(తి)నో యిటు నన్ను లాలించి
చేతికి విడెమిచ్చేవు చిన్నదాన నేను ॥ పల్లవి ॥

కుడిదిక్కు సతులెల్లాఁ గొలువు నీకుఁ జేసేరు
యెడమవంక సతులు యిదె మొక్కేరు
వుడివోనివేడుకతో నొద్దోలగమై వుండి
యెడయక నాతో నవ్వే వేమిటాఁతి నేను ॥ ఏత ॥

విన్నపాలు సేసేవారు వేళగాచుకున్నారు
సన్న సేసేవారు సరుసనే వున్నారు
మన్నించి యేపొద్దు నీవు మాటలు నాతో నాడేవు
యెన్నిచూచితే మరి యెంతదాన నేను ॥ ఏత ॥

పెండిలి విన్నాదేవారు పీఁటమీఁదనే వున్నారు
విందువావిమేనవారు విలుచున్నారు
అందనే శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
మెండుగా నన్నేలితివి మేలుదాన నేను ॥ ఏత ॥ 316

తెలుఁగుఁగాంబోది

ఆఁపరాదు తమకము అట్టె నిన్నుఁజూచి
మోపరాదా నీకరములు నాచన్నులను ॥పల్లవి॥

చొప్పుగా నెందాఁకా సుద్దు లడిగేవు మమ్ము
కప్పరాదా పచ్చడము గక్కన నీవు
అప్పటి విడేలిచ్చి ఆసల నెమివెట్టేవు
చెప్పి వూడిగాలేమైనాఁ జేయించుకోరాదా ॥ఆఁప॥

సారెసారె మాతోను సరసము లేమాడేవు
రారాదా పానుపుపైకి రంతులేఁటికి
వూరకే యేఁతమున నుండి తమిరేఁచనేల
యీరాదా నీమోవితేనె లెంత నోరూరించేవు ॥ఆఁప॥

గుట్టుతోడ వలపులు గుబ్బతిలించనేఁటికి
పెట్టరాదా తమ్ములము పెనఁగనేల
అట్టె శ్రీవేంకటేశ అలమేల్మంగను నేను
గట్టిగా నన్నేలితి విక్కడనే వుండరాదా ॥ఆఁప॥ 317

రామక్రియ

కానీవయ్యా సంతోసము కడు నీకైతే జాలు
నే నీచెప్పినట్టు సేసే నీమాటలోదానను ॥పల్లవి॥

పడఁతిసుద్దులు నీవు పలుమారుఁ జెప్పఁగాను
విడువ కేపొద్దూ మాకు వినవలెఁగా
తడవి యాపెగుణాలు తలపోసి పొగడఁగా
జడియ కందులకు మెచ్చఁగవలెఁగా ॥కానీ॥

వెగటులే కాపె నీవు వినోదము లాడఁగాను
నగవురాకున్నా మాకు నగవలెఁగా
తగిలి నీ వింతేసిపెద్దరికము సేయఁగాను
మొగమోటమున మేము మొక్కవలెఁగా ॥ కాని ॥

చెలఁగి యాపె నీవు నేసలు చల్లుకోఁగా
బలిమి నేము సోదానఁ బాడవలెఁగా
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
యెలమి నన్నేలితివి యియ్యకొనవలెఁగా ॥ కాని ॥ 318

రేకు 1254 మధ్యమావతి

ఇటువలె నుండవద్దా ఇద్దరివేడుకలును
తటుకనఁ జూచి సంతసమాయ మాకు ॥ పల్లవి ॥

వీఁపునఁ జన్నులు మోపి నెలఁది నీకొప్పు దువ్వి
ఆఁపరానితమి నుస్సురంటాను
మోఁపుచు నాకుమడిచి మోవి నందిచ్చే వాపెకు
చేపట్టి వూడిగా లిట్టే సేయించుకొంటాను ॥ ఇటు ॥

యెదురుగాఁ గూచుండి ఇంతి నీకుఁ బాగ చుట్టీ
వుదుటునఁ దొడాఁదొడా నూఁదుకొంటాను
కదిమి యాపెనోరిలోఁ గప్పపులప్ప వెట్టేవు
అదనఁ బనులుగొనేయట్టినిబ్బరానను ॥ ఇటు ॥

దేవు లలమేలుమంగ తెచ్చి కంఠమాలవెట్టి
శ్రీవేంకటేశ కాఁగిటఁ జిక్కించీ నన్ను
ఆవేళ రెంటెము గప్పే వాకెపయ్యద జారితే
నీవు సింగారించించుకొనేయాసోదానను ॥ ఇటు ॥ 319

బౌళి

ఏమిసేసే విచ్చటను ఇంతి నిన్నుఁ బిలిచీని
ప్రేమములు కణఁజాలఁ బెట్టుకొందువు రావయ్యా ॥పల్లవి॥

చెలియచెమటలను చిత్తడివాన గురిసె
బలువుగా వలపులపంటలు వండె
కలిమిమీరి చన్నులు కనకపురాసులాయ
కొలచి కోరు గొందువు కొటారుకు రావయ్యా ॥ఏమి॥

పుడివోవితమకపుటూర్పులనే తూరుపెత్తె
కడలేనియాసలగాదెలఁ బోసె
యెడయనిపయ్యెదనే ఇల్లారుగాఁ బెట్టె
కడలేనిరతుల కంగాణింతువురావయ్యా ॥ఏమి॥

పొలపసిగ్గుల పాలపొంగలిగాఁ బెట్టె
వెలయఁ గాఁగిలి నీకు విడిదిసేసె
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
కలసితి విట్టె వచ్చి కాణాచాయ రావయ్యా ॥ఏమి॥ 320

వరాళి

నీవేమి బాసగొంటివో నీమాట జవదాఁటదు(ఁడు?)
యీవల మమ్ము నిట్టే యేలుమనవమ్మా ॥పల్లవి॥

విప్పుచు నాకుఁగాను విన్నపాలు సేయవమ్మ
చెప్పినట్టెల్లా నీకుఁ జేసు నాతఁడు
యెప్పుడునుఁ బ్రేమతో మాఇంటికి రమ్మనవమ్మ
అప్పణ నీవిచ్చితేను అదరించు నన్నును ॥నీవే॥

పొందు మాతోఁ జేయుమని బుద్ధులు చెప్పఁగదమ్మ
అంది నీచేతిలోనివాఁడై నాఁ డాతఁడు
మందలించి మాతోను మాటలాడుమనవమ్మ
యెందు నీకు వయసు మీఁదెత్తుకున్నాఁ డతఁడు ॥ నీవే ॥

బలువై నన్నుఁ బాయరాకుండుమనవమ్మ
వొలిసి నిన్ను మరిగివున్నాఁ డతఁడు
అలమేలుమంగ నింకా నతని వేఁడుకోవమ్మ
వెలయ నన్నేలె శ్రీవేంకటేశుఁ డతఁడు ॥ నీవే ॥ 321

## ముఖారి

ఆతఁడే కావలెనంటే అట్టె పొందువేసేఁగాక
యీతల నోచెలులాల యేల వేగిరించేరే ॥ పల్లవి ॥

మన్నవగలుగువా రేమాటలాడినా నింపులు
కిన్నెరమీటులగిలిగింపు లింపులు
చన్నులు దాఁకఁ బెనఁగ సాదింపు లింపులు
వున్నవా రేమనినా నొద్దికౌనా పతికి ॥ ఆతఁ ॥

చెంగటనున్నవా రేచేఁత నేసినా నింపులు
వుంగరపువేలినన్ను లొగి నింపులు
సంగతినెద్దములోనిసరిసీడ లింపులు
జంగిలిసరసములు చవులౌనా పతికి ॥ ఆతఁ ॥

వవపుగలుగువారినవ్వులెల్లా నింపులు
తనివోనిజవ్వనమదము లింపులు
పనితో నలమేలుమంగపతి శ్రీవేంకటేశుఁడు
వినయాన నన్ను నేలె వేనటౌనా పతికి ॥ ఆతఁ ॥ 322

బౌళి

ఇందరిముందరా నీవు ఇంతేసి సేసేవుగాక
కందువ వినోదించఁగా కాదనేమా నిన్నును ॥ పల్లవి ॥

మూసినముత్యమువలె ముద్దరాలు మొక్కి మొక్కి
లాసీ నీపొందులకు లాలించరాదా
ఆసపడివచ్చినాపె నాదరించితే నేము
వాసుల కెవ్వరమైనా వద్దనేమా నిన్నును ॥ ఇంద ॥

వినయపువిత్తరాలు వేడుకతోఁ గొలువుసేయఁ
బెనఁగీ, వద్దఁ గూచుండఁబెట్టుకోరాదా
వనిచినయాపెను నంటున మన్నించఁగాను
కవికరించక ఇట్టె కాదనేమా నిన్నును ॥ ఇంద ॥

మానాపతిజవరాలు మరిగి కాచుకున్నది
పూని చనవిచ్చి యిట్టె బోగించరాదా
యే నలమేలుమంగను యీకెను శ్రీవేంకటేశ
కావిమ్మని కూడితివి కాదనేమా నిన్నును ॥ ఇంద ॥ 323

భైరవి(ప?)

నీవెంతసిగ్గువడేవు నే నేమనే విన్ను
చేవదేర మేలుసుద్ది చెప్పితి నీకయ్యా ॥ పల్లవి ॥

కదిసి యన్నిటాను చక్కనివాఁడవని విని
సుదతి యెుక్కతె నిన్నుఁ జూడవచ్చెను
చదురులాడఁగ నీవు జాణఁడవని చెప్పఁగా
అదిగో నీతో మాటలాడ వచ్చెను ॥ నీవెం ॥

విగిడి రాజసమున నీవు గొలువుండఁగాను
  మొగము చూపి యాకె మొక్కవచ్చెను
  మిగులాఁ జుట్టరికపుమేనదానసంటాను
  బిగిలితగిలి నీకుఁ దమి రేఁచ వచ్చెను ॥ నీవెం ॥

యెడమిచ్చి పానుపుపై యేకతాన నుండఁగాను
  నడుమ నీతోఁ దానూ నవ్వవచ్చెను
  అడరి శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
  తడవి నన్నేలఁగాను తాఁ బెండాడవచ్చెను ॥ నీవెం ॥ 324

రేకు 1255 హిజ్జిజి

ఎందుఁ దెచ్చుకొంటి వీకేమా నీకు
  సందుసుడిఁ దానేల సాదించవచ్చీని ॥ పల్లవి ॥

నే నిన్ను నొలసితే నీకుఁ దాఁ బూనుకవచ్చీ
  తానేమౌనో కాని యీతరుణి
  పూని నే నప్పటి నీపై పువ్వొది చల్లితేను
  ఆనుకొని సారెసారె సడ్డాలువచ్చీని ॥ ఎందుఁ ॥

కూరిమితో నే నిన్నుఁ గొంగువట్టి తీసితేను
  బీరానఁ దానేల విడిపించవచ్చీని
  మేరమీరి నే నితో మేలమాడి చెనకితే
  చేరి తానెంత గొణఁగి చేతులు చాఁచీని ॥ ఎందుఁ ॥

నిలుచుండి వేడుకతో నిన్ను నేఁ గాఁగిలించితే
  నెలవి నవ్వి తానేమి సిగ్గువడీని
  అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
  లలి నీవద్ద నే నుంటే లాఁచీఁ దాను నీకును ॥ ఎందుఁ ॥ 325

నాదరామక్రియ

ఎంతనేరుపే నీవు యేను నితఁడు నుండఁగ
కాఁ (కొం?) తైనా సిగ్గువడవు కానరేవు నీవు ॥ పల్లవి ॥

చెలికత్తెమాటునను చిఱునవ్వు నవ్వుకొంటా
యెలయించ వచ్చితివా యీతని నీవు
సొలసిసొలసి చూచి సొంపులెల్లా రేఁచుకొంటా
వలపించేనంటాను వచ్చితివా నీవు ॥ ఎంత ॥

సొమ్ములెల్లాఁ బెట్టుకొని సొరిది సింగారించుక
యెమ్మె చూపవచ్చితివా యీతనికిని
సమ్మతి నూరఁగలసరసము లాడుకొంటా
కిమ్ముల నిలుచుండి చొక్కించఁగ వచ్చితివా ॥ ఎంత ॥

కందువఁ బయ్యెద జార కడుమురుసుకొంటాను
పొందుసేయవచ్చితివా పొంది యీతని
అందపుశ్రీవేంకటేశుఁ డలమేల్మంగవిభుఁడు
ముందే నన్నేలె నితనిమోహాన వచ్చితివా ॥ ఎంత ॥ 326

గౌళ

ఎక్కడ పరాకు నీకు యెదపై నీకె వున్నది
మక్కువతో నన్నిటాను మన్నించరాదా ॥ పల్లవి ॥

చెక్కులఁ జెమట గారఁ జిప్పిలఁగళలతోడ
అక్కరతో నీకు మొక్కీ నప్పటనుండి
వెక్కసపుఁబావురాలవేడుక లెంత చూచేవు
జక్కవ లివిగో ఇంతిచన్నులు చూడరాదా ॥ ఎక్క ॥

వించినకోర్కులు మీర నెట్టుకొన(మః)చూపులతో
పొంచి నీకుఁ గానుకియ్యఁ బూఁచుకున్నది
పెంచినకోవిలకూఁత బెటుగా నేమి వినేవు
మంచిచిల్కపలు కికెమాట వినరాదా ॥ ఎక్క ॥

తలపోఁతలరతులతమితో శ్రీవేంకటేశ
అలమేలుమంగవద్ద నదె వున్నది
నెలకొన్నఇంటిలోన నెమళ్లతో నేమాడేవు
చెలి హంసవంటి దీపె చెల్లాటా లాదరాదా ॥ ఎక్క ॥ 327

## శ్రీరాగం

చెలియా వేగువెట్టుక చెప్పవే యాతనిరాక
తలకొని మొక్కేను దయదలఁచీఁగాక ॥ పల్లవి ॥

వీది నింత రాఁగాను విభునికి నెదురేఁగి
కైదండ ఇచ్చి తెచ్చి గద్దెపైఁబెట్టి
పాదాలొత్తి విడెమిచ్చి పైపై వేఁడుకొంటేను
పాదుగా నేలుఁగాక నాపైఁ కేల తోసీనే ॥ చెలి ॥

పల్లకి యెక్కుకరాఁగా పక్కనఁ గానుక యిచ్చి
యిల్లు చూపి విందువెట్టి యేకతాసన
చల్లఁగాఁ బానుపువేసి సరి నుపచరించితే
చెల్లించుఁగాక చనవు చిత్తము రాయటవే ॥ చెలి ॥

చెలులు దోడుకరాఁగా చేరి నే నారతి యెత్తి
లలిఁ దెరవేసి మోవి లంచమిచ్చితే
అలమేలుమంగపతియైనశ్రీవేంకటేశుఁడు
కలసె వన్నిటా యిదె కాణాచిగదవే ॥ చెలి ॥ 328

### రామక్రియ

చూడవే చెలియా తనసుద్దు లిటువంటివే
వోడక ప్రభుఁడు తాను వుల్లసాలాడేనా ॥ పల్లవి ॥

కంగులేక వింటేను కత చెప్పవచ్చుఁగాక
వెంగేలుగా భావించితే వింతగాదటే
ముంగిటికి వచ్చితేను మొక్కు మొక్కవచ్చుఁగాక
చెంగిచెంగి పొలసితే చేసేదేమే ॥ చూడ ॥

నవిచి మోముచూపితే నవ్వు నవ్వవచ్చుఁగాక
తనలో సిగ్గువడితేఁ దడవేదెట్టే
చనవిచ్చితే మోవి చవిగొనవచ్చుఁగాక
పనివడి వేఁడుకోఁగాఁ బచ్చి సేయనేఁటికే ॥ చూడ ॥

కలసి వూరకుండితేఁ గాఁగిలించవచ్చుఁగాక
గిలిగింతలైతే గోర గీరవచ్చునా
బలువుఁ డలమేలుమంగపతి శ్రీవేంకటేశుఁడు
యిల నీతఁడే నన్నేలె నీకు నేమనేవే ॥ చూడ ॥ 329

### దేవగాంధారి

అన్నిటా జాణవు నీయంతదాననా నేను
యిన్నిసినేరుపుల నన్నెంత వొంచేవు ॥ పల్లవి ॥

ప్రేమతో నీవు నవ్వితే ప్రియముగ నుందుఁగాని
యేమిటికౌతా నే నెఱఁగను
మోము దప్పకచూచితే ముంచి యానగింతుఁగాని
కోమలమైననీలోగుట్టు నేఁ దెలియను ॥ అన్ని ॥

మాటలు నీ వాడితేను మతిఁ గరఁగుదుఁగాని
తేటలనీమర్మములు తెలియ నేను
చోటిచ్చి లాలించితేను చొక్కుచుఁ గూచుందుఁగాని
జూటరినీమరఁగులు సోదించ నేను ॥ అన్ని ॥

చెనకి కాఁగిలించితే వినయాన నుందుఁగాని
తనివోవినీతమి దలఁచ నేను
మనసిచ్చి(చ్చే?)యలమేలుమంగను శ్రీవేంకటేశ
నను నేలితివి యింతఁ బెనఁగ నేను ॥ అన్ని ॥ 390

రేకు 1256 సాళంగనాట

అమ్మరో యెంతవుద్దఁ(ద్దం?)డీఁ డావిభుఁడు
బొమ్మల జంకించి యెంతపొమ్మనినాఁ బోఁడు ॥ పల్లవి ॥

గుట్టున నే నుండఁగాను కొచ్చికొచ్చి చూచీని
వొట్టువెట్టినా మానఁ డోయమ్మ వీఁడు
అట్టునేసి పిసికీని తాలవంటిచన్నులు
దిట్టయై చేతులువట్టి తీసినాఁ బోనియ్యఁడు ॥ అమ్మ ॥

మానాపతినై ననాతో మాటలు సారె నాడీ
అనవెట్టినా విడువఁ డక్కరో వీఁడు
అనుక యిందరిలో నాఆయము లంటఁగవచ్చీ
యే నెంత పెనఁగినాను ఇంచుకా జడియఁడు ॥ అమ్మ ॥

తలవంచుకొన్న నాతో తగిలితగిలి నవ్వీ
తలుపు మూసిన వచ్చి తడవీ వీఁడు
అలమేలుమంగపతియైనశ్రీవేంకటేశుఁడు
బలిమి నెంతగూడినాఁ బంతాన నలయఁడు ॥ అమ్మ ॥ 391

ముఖారి

ఏమయ్యా నన్నుమనేవు యెంతచెప్పినా
కామించితే సిగ్గులు గాడిఁగట్టవచ్చునా ॥ పల్లవి ॥

చెంతనుండి యాపె నీకు సేవలెల్లాఁ జేయఁగాను
కాంత వేరొకతె పొత్తుఁ గలయుటెట్టు
ముంతలముంచినయట్టి మోహములు చల్లఁగాను
వంతులకుఁ గొసరేటివనితయుఁ గలదా ॥ ఏమ ॥

మనసుమర్మ మెరిఁగి మాట లాపె యాడఁగాను
పెనుకొని వేరొకతె వినుట యెట్టు
పెనఁగిపెనఁగి నీతోఁ బెనుసరసాలాడఁగ
గునిసి బంతికి వచ్చి(చ్చే?)కోమలియుఁ గలదా ॥ ఏమ ॥

మలయుచు నలమేలుమంగ యాపె గూడఁగాను
అలి వేరొకతె నీకు లాఁచుట యెట్టు
మెలఁగి శ్రీవేంకటేశ మెచ్చి నన్ను నేలితివి
పిలువక మెలఁగేటిపేరటాలు గలదా ॥ ఏమ ॥ 332

పాడి

వేడుకయ్యాఁ బలుకవే వేగమే
యీడకు వచ్చినాఁడా ఇంతలోననే ॥ పల్లవి ॥

చెలి పోయివచ్చితివా చెలువుఁడున్నాడఘ
పొలుపుగా నాతనిఁ బొడగంటివా
పిలిచితివా రమ్మని ప్రియము సేసితివా
తెలిపి చెప్పితివా తెగరానిమోహము ॥ వేడు ॥

ముందె కామకిచ్చితివా మొక్కితివా నామారు
కందు వెరిఁగించితివా గక్కన నీవు
మందలించి అడఁగలమాటలెల్లా నాడితివా
పొందులెల్లాఁ దలఁపించి పోనీక తెచ్చితివా ॥ వేడు ॥

పాదాలు గదిగితివా పానుపు వేసితివా
యీదెస నన్ను లాలించీ ఇదివో తాను
పాదుగ నలమేల్‌మంగపతి శ్రీవేంకటేశుఁడు
ఆదిగొని నన్ను నేలె ఆస వుట్టించితివా ॥ వేడు ॥ 333

సింధురామక్రియ

కందువ నప్పటనుండి కాచుకున్నాఁ డాతఁడే
చెంది వుూడిగములెల్లా చిత్తము రాఁ జేయవే ॥ పల్లవి ॥

పవళించినాఁడు పతి పాదాలు పిసుకవే
ఇవల వాకిటనుండి యేమిసేసేవు
తివిరి పన్నీరడిగీఁ దెచ్చేనని పలుకవే
చివురుమోవినవ్వుల సిగ్గువడనేఁటికే ॥ కందు ॥

కదిపి విద్దురవోఁడు కతచెప్పఁగదవే
యెదుట నిలువుటద్ద మేమిచూచేవు
అదివో విసరుమనీ వండనే కూచుండవే
కొదికి వట్టిగుట్టున గుబ్బతిలనేఁటికే ॥ కందు ॥

యేకతానఁ బొద్దువోదు యెనసి మాటాడవే
యీకడఁ జెలితో జూజాలేమాడేవు
పైకొని యలమేల్‌మంగపతి శ్రీవేంకటేశుఁడు
నీకాఁగిట నిదె కూడె నివ్వెర గేమిటికే ॥ కందు ॥ 334

వసంతవరాళి

నాయకుఁడు సన్నసేసీ నన్ను నీతోఁ జెప్పుమని
కాయముఁగాయము మోచె కడమ లింకేఁటికి ॥ పల్లవి ॥

పగడవాతెరమోవిఁ బలుకవే పతితోడ
జిగిమించ మంచమెక్కి సిగ్గులేఁటికి
మొగమెత్తి చూడవే ముచ్చటలు దైవార
తగులాయ నేత్రములు తల వంచనేఁటికి ॥ నాయ ॥

గట్టివీచన్నుల నొత్తి కాఁగిలించుకొనవే
చుట్టరికము గలసె సుద్దులేఁటికి
నెట్టుకొని నవ్వవే నేరుపులెల్లా మించ
దట్టమాయఁ దమకము తాలిము లిఁకేఁటికి ॥ నాయ ॥

సొలయుచు మోవి యిచ్చి చొక్కించఁగదవే
తలకొన్న వలపులు దాఁచనేఁటికి
అలమె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
కలసితివి మెచ్చవే కడుగుట్టులేఁటికి ॥ నాయ ॥ 335

మేఁచబౌళి

చెలి మమ్ముఁ జెప్పుమని సిగ్గుతోడఁ దా నున్నది
తలకొని యాకెతో మంతనమాడవయ్యా ॥ పల్లవి ॥

కన్నులచూపులనే కాంత నీ కారతులెత్తీ
మన్నించి రావయ్యా లోనిమల్లసాలకు
చన్నులనే నిమ్మపండ్లు సారెకుఁ గానుకలిచ్చీ
చెన్నుగా నందుకొందువు చేయిచాఁచవయ్యా ॥ చెలి ॥

పచ్చిచిగురాకుమోవిఁ బల్లెము నీకుఁబెట్టి
ఇచ్చ విందారగింతువు ఇయ్యకోవయ్యా
మచ్చటఁ గరకమలముల విన్నుఁ బూజించి
కొచ్చి కాఁగిటిలోనఁ జేకొనఁగదవయ్యా ॥ చెలి ॥

మొలకనవ్వులనే ముత్యాలసేస వెట్టి
లలి నాపెమోము చూచి లాలించవయ్యా
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
కలసితి నీకె విస్టై కరుణించవయ్యా ॥ చెలి ॥ 336

రేకు 1257 దేసాళం

నేనేల యలిగేను నీతో నేఁడు
కానీవయ్యా నీపాదాలకడనే వుందానను ॥ పల్లవి ॥

యియ్యెడ నన్నేల నీవు యింతేసి వేఁడుకొనేవు
తొయ్యలి నెవ్వతెనైనాఁ దోడితెత్తునా
పయ్యదకొం గేమిటికి పట్టితియ్యవచ్చేవు
చెయ్యార నానతీవయ్యఁ [1] జేసే నూడిగములు ॥ నేనే ॥

పైకొని నన్నెంత వొడఁబరచఁగవచ్చేవు
యేకాంతమఁ బంతమిత్తు నేమనేవు
కోకతో నాచెక్కు నొక్కి సొమ్ములెన్ని యిచ్చేవు
యేకడ నీతలఁపున్నా నీడేరించే నేను ॥ నేనే ॥

యిచ్చఁ గాఁగిలించి ప్రియాలేల నేసేవు నాకు
మచ్చికసతులం కేడ మాటలాడేను
అచ్చపుశ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
మెచ్చుగా నన్నేలితివి మెఱుఁగుదు నన్నియూ ॥ నేనే ॥ 337

1. 'వయ్య నేనే' అని యుండదగు.

శంకరాభరణం

ఇంక నేమి గావలె వింతకంటె నేమిసేసు
కొంకక మతిఁ దలఁచుకొవరాదా పొందులు ॥ పల్లవి ॥

యెట్టనెదుటనే వుండి యెఱుకలుసేసి నీకు
చుట్టరికములు చెప్పి సుదతి
మట్టుమీరి యప్పటి నీకుర్మములు సోఁకఁగాను
గుట్టుతోడ నీవిచ్చినగుఱుతులు చూపీని ॥ ఇంక ॥

యేరుపరచి నీవావి యిరుగుపొరుగువారిఁ
దారుకాణ సేసీని తరుణి
కూరిమితో తాఁ దొల్లి గోరగీరితినని
ఆరితేరి నీమేన నానవాలు చూపీని ॥ ఇంక ॥

కలసి రతివేళ కాఁగిటిలో నీలెక్కలు
చిలుకచే వాడించీఁ జెలియ
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
అలరి నన్నేలితివి యాపె [1]నాలనసీని ॥ ఇంక ॥ 338

హిజ్జిజి

ఎంత జాణతనమూ యెంతనేరుపు
పొంత నీవైనా నాపెకు బుద్ధిచెప్పరాదా ॥ పల్లవి ॥

అదరి నీప్రియురాలు ఆకుమడిచియ్యఁగాను
యెదచొచ్చి యందుకొపి యెవ్వతో తాను
తొడిఁబడ నీ కాపె కస్తూరిబొట్టు వెట్టఁగాను
వడువున గోర దిద్దవచ్చీఁ దాను ॥ ఎంత ॥

1. 'ఆపెయున్' లో 'యు' లోపించివనంది కావచ్చు.

పక్కన నీదేవి పీఁటపై నిను నుండితే
యెక్కుకొనీ నీతొడ యెవ్వతో తాను
అక్కరతోఁ బదములు ఆపె నీపైఁ బాడితేను
చెక్కుచేతఁ దానాలు చెప్పవచ్చీఁ దాను ॥ ఎంత ॥

వలచినయాపె నీవద్దఁ బవ్వళించఁగాను
యెలమితోఁ గాఁగిలించీ యెవ్వతో తాను
అలమేలుమంగపతివై నశ్రీ వేంకటేశ్వర
తొలుత నీపెఁ గూడితే దొమ్మిఁగూడీఁ దానను ॥ ఎంత ॥ 339

సామంతం

చేకొని యాపెచనవు చెల్లించరాదా
దాకొని నీమేలులోనిదానవే నేను ॥ పల్లవి ॥

చిప్పిలుఁజెమటతోడ సిగ్గుతోడ జవరాలు
కొప్పు గొంత జారఁగానే కొసరీ నిన్ను
చెప్పరాక సన్నలేల నేనే వాపెకు నీవు
యెప్పుడు మీపొందులు నే యెఱఁగనివా ॥ చేకొ ॥

చెక్కుటిచేతితోడ నెలవినవ్వులతోడ
చొక్కపుముద్దుమాటల సొలసీ నిన్ను
పక్కన నెఱఁగకుండాఁ బరాకులేల నేనేవు
దిక్కులమీసుద్దులు నేఁ దెలియనివా ॥ చేకొ ॥

తెల్లనితన్నులతోడఁ దేలింపుఁజూపులతోడ
చెల్లుబడితనమునఁ జెనకీ నిన్ను
యిల్లిదె శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
వెల్లవిరి నేలితి మీవిధాలు వినవివా ॥ చేకొ ॥ 340

రామక్రియ

వాతరొట్టుదనమేలే వనితలకు
నీతితో మెలఁగితేనే నిన్ను మెచ్చేఁగాక ॥ పల్లవి ॥

పగటులు చూపిచూపి పలుమారు నవ్వేవు
మగవితో నేమిటికి మందెమేళాలు
మొగము చూపి చేయెత్తి మొక్కితేను మేలెరిఁగి
తగిలి యాతఁడే నీపై దయసేసీఁగాక ॥ వాత ॥

వాలుకచూపులఁ జూచి వానులకుఁ బెనఁగేవు
యేలినవానితోనేలే యెగసక్కేలు
తాలిమితో సేవసేసి దండనే కాచుకుండితే
పాలించి యాతఁడే నిన్నుఁ బైకొనీఁగాక ॥ వాత ॥

చలములు సాదించి చన్నులనేల వోత్తేవు
బలువునితోనేలే పాదిపంతాలు
అలమేలుమంగవిభుఁడగు శ్రీవేంకటేశ్వరు-
కొలువుసేయఁగఁ దానే కోరి కూడీఁగాక ॥ వాత ॥ 341

కాంబోది

ఇంతి నీచెలువ మిది యెంతని పొగడవచ్చు
చెంతనున్నచెలులము చేసినదే భాగ్యము ॥ పల్లవి ॥

చక్కవిదాన వన్నిటా జాణతనాల నేర్తువు
నిక్కి చీఁకటులుగమ్మీ నీతురుము
ముక్కు సంపంగిపూఁ బోలు మోము చంద్రునివంటిది
పక్కన నీపతి చూచి భ్రమసునేకదవే ॥ ఇంతి ॥

జవరాలవు మొదల చల్లఁజూపులాఁడివి
చివురువలె నీమోవి చెంగలించీని
కవచన్నులు గట్టులు కరికుంభజఘనవు
యివల నీకుఁ బతి మోహించ కెట్లుమానునే ॥ ఇంతి ॥

వొరపరి వన్నిటాను వుదుటుగలసతివి
సరసతలు నీవల్ల జాఱుకొనీని
సిరులలమేల్మంగవు శ్రీవేంకటేశుఁ డితఁడు
వరుసతో నిన్నుఁ గూడి వలచునేకదవే ॥ ఇంతి ॥ 342

రేకు 1258 ఆహిరి

ఎందుండి విచ్చేసితివి ఇప్పుడు మాఇంటికి
చెంది సేవలు నేనేమిసేతుఁ జెప్పవయ్యా ॥ పల్లవి ॥

కన్నుల నిద్దురదేరీ గట్టనీతురుము జారీ
చెన్నగునీమొగమున సిగ్గుదేరీని
మన్ననిచెక్కులవెంట నొసలిచెమట గారీ
యెన్నఁగ నీవున్నజాడ యిదియేఁటిదయ్యా ॥ ఎందుం ॥

నిట్టూరుపులు రేఁగీ నీమోవిఁ గెంపులు రాఁగీ
చుట్టుకొన్నపచ్చడముచుంగు లూఁగీని
పెట్టినకంకణములు బిగువువదలి వాఁగీ
వెట్టదీరఁ గాఁగిటికి వేడుకపడేవయ్యా ॥ ఎందుం ॥

చిత్త మేఁటికో లాసీ చేఁతలు బయలుసేసీ
హత్తి వెన్నెలలు నవ్వులంటుఁ గాసీని
యిత్తల శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
బత్తితో నన్నేలితివి బాగులాయనయ్యా ॥ ఎందుం ॥ 343

మాళవిగౌళ

ఎంత వాఁతిపదేవు మాకేమిచెప్పేవు
వింతలింకా నేమున్నవో వెదకి చేకోవయ్యా ॥పల్లవి॥

కన్నె చక్కనిదంటాను కడుఁగడుఁబొగడేవు
వన్నెగా పటముమీఁద వ్రాసుకోవయ్యా
చన్నులు గొప్పలంటాను పారెఁ జేతనంటేవు
వున్నతి వేడుకైతే పీవాళ్ళ నొత్తుకోవయ్యా ॥ఎంత॥

భామపిఱుఁదు గొప్పంటాఁ బలుమారు మెచ్చేవు
ప్రేమ వింకాఁ బోదిసేసి పెంచవయ్యా
మోము గడుసోగంటాను మునుకొని చూచేవు
వేమరుఁ దలపోసుకో వినోదించవయ్యా ॥ఎంత॥

చెలికొప్పు మూరెఁడంటాఁ జేరిచేరి కొలచేవు
పిలిచి ముత్యాలసేస పెట్టవయ్యా
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
ఇల నన్నేలితి వాకె నింకా మన్నించవయ్యా ॥ఎంత॥ 344

బౌళి

కానీ కానీవయ్యా నీకతలన్ని[1] నెఱుఁగుదు
పూనిపట్టి మాట లెంతపొసఁగనాడేవు ॥పల్లవి॥

గట్టినాచన్నుల నీమెయి కడుఁగాఁడ నెత్తుక
యిట్టి నీ జవ్వనగర్వ మేల మానేవు
చుట్టిచుట్టి గొనగోరుసోఁక సరసమాడక
తొట్టిన నీమదమేల తుదమొద లెంచుము ॥కానీ॥

1. 'అన్నియున్' లో 'యు' లోపించినసంధి కావచ్చు.

గబ్బినానోరను నిన్నుఁ గరతులెల్లా నాడఁగ
వుబ్బరిపై తిట్టకేల వుండేవు నీవు
విబ్బరపుచన్నులను నీమననుఁ గరఁచఁగ
నిబ్బితితో నీవేల నాచెప్పినట్టు సేతువు ॥ కాపీ ॥

వరపుపై నీవు నేనుఁ బదితళించినఁగాక
సరుగ నీవేల వోజకు వచ్చేవు
అరయ శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
తిరమై నన్నేలితివి తెర యేల వేసేవు ॥ కాపీ ॥ 345

అహిరి

అప్పటినేల పిలిచే వాసల నేల పెట్టేవు
వొప్పుగా నీపనులకే వొడిగట్టుకున్నది ॥ పల్లవి ॥

పలుమరు విడేలిచ్చి పాదాలొత్తి వేగినంతా
చెలి యేమి సేయవలెఁ జెప్పవయ్యా
వలసినట్టల్లా నీకె వాయించెఁ గొంతవడి
తలఁపు నీకెందుపైనో తతి నీకే తెలుసు ॥ అప్ప ॥

చేముట్టి సరసమాడి సేవసేసె నిందాఁకా
యేమనేవు యింకా నానతీవయ్యా
కామించినట్టల్లాఁ గతలుచెప్పె నీకు
యేమో నీకు నిద్ర రాను యొఱఁగము నేము ॥ అప్ప ॥

పక్క నీకుఁ దోడు వండె బడివాయ దెప్పుడును
నిక్క నీకితవై నట్టు నేరుపవయ్యా
వెక్కసపల మేలుమంగపతుఁడ శ్రీవేంకటేశ
నెక్కొని పెండ్లాడితివి నీవన్నీ నేరుతువు ॥ అప్ప ॥ 346

### మాళవిగౌళ

ఎట్టుండునో పతిచిత్త మించుకంతా నెఱఁగవు
గుట్టుతోడ నుండఁగదే కూడీఁ దానే ఇతఁడు ॥పల్లవి॥

చేరి నే వలతునంటాఁ జెప్పుకొననేఁటికే
పారె పారె నాతనితో చవులుగాను
గోరు దాఁకించెనంటాను కొసరఁగనేఁటికే
జీర చూపే విందరికి సిగ్గువడ కిపుడు ॥ఎట్టుం॥

అచ్చువా(వ్రా?)సుకొంటినంటా నక్కు చూపనేఁటికే
కొచ్చి కొచ్చి యాతనికి గురుతుగాను
తచ్చి తొంటిపొందులెల్లాఁ దారుకాణించనేఁటికే
యిచ్చల నవ్వేవారి నెంతక నీ విపుడు ॥ఎట్టుం॥

మరిగివుండాననంటా మదలించనేఁటికే
పొరిఁబొరి నీతనికి పొందులుగాను
అరిది శ్రీవేంకటేశు నలమేల్మంగపతివి
సరుసఁ గాఁగిలించేవు చనవుతో నిపుడు ॥ఎట్టుం॥ 347

### పాడి

ఏమనునో అతఁడంటా నేల లోఁగేవే
కామినుల కిచేఁతలు కలవేకదే ॥పల్లవి॥

బలువుగాఁ బతితోడఁ బంతమాడరాదుగాక
చెలరేఁగి ప్రియములు చెప్పఁగరాదా
కొలువులోఁ గొచ్చికొచ్చి కొసరఁగరాదుగాక
వలిరేఁగి నెలవుల నవ్వనైనరాదా ॥ఏమ॥

మందెమేళమున మారుమలయఁగరాదుగాక
చెంది పూదిగములెల్లాఁ జేయఁగరాదా
చిందరవందరగాను జీర దియ్యరాదుగాక
కందువఁ జన్నులనొత్తి కళ రేఁచరాదా ॥ఏమ॥

చెలరేఁగి మంచమెక్కి సిగ్గువడరాదుగాక
పిలిచి సరసమాడి పెనఁగరాదా
అలమేలుమంగపతివైనశ్రీవేంకటేశ్వరు-
నెలయించరాదుగాక యిట్టె కూడరాదా ॥ఏమ॥ 348

రేకు 1259 దేవక్రియ

గుట్టుతోడ నుండరాదా కొమ్మ తానే ప్రియము నేసీ
అట్టె ఆపె కెంత ప్రియములు చెప్పేవయ్యా ॥పల్లవి॥

సిగ్గరిదాన నంటేసి చెనకఁగనేఁటికి
యెగ్గువట్టేదానితో నేలాటాలేల
వెగ్గళించి మాటాడఁగా వేడుకొనా సరసాలు
బిగ్గన వలపు లెంత పారఁజల్లేవయ్యా ॥గుట్టు॥

వాసివంతులెంచేదానివంత చూచి నవ్వనేల
వేసరేటిదాని నేమి వేఁడుకొనేవు
రేసిరేసి పెనఁగఁగా రేఁగునా తమకములు
మూసిన సిగ్గులేల ముంగిటవేసేవయ్యా ॥గుట్టు॥

చన్నులనొత్తేదానితో సాములు సేయఁగనేల
సన్నవేల శ్రీవేంకటేశ్వర దానితో
వన్ని యలమేలుమంగపతివి నన్నేలితివి
వున్నతపురతులెన్ని వాడిఁగట్టేవయ్యా ॥గుట్టు॥ 349

మేఘరంజి

ఎంత నమ్మి వేఁడుకొనే విందుకుఁగాను
సంతోసాన నీచేఁతలు సమ్మతింతుఁగాక ॥పల్లవి॥

యేసతితో మాటాడినా నెగ్గువట్టే దానన
ఆసతో నీకిచ్చకమే ఆడుదుఁగాక
వాసు లాపె కెక్కించితే వద్దనేటిదానగా
నేసవెట్టి నీచలము చెల్లింతుఁగాక ॥ఎంత॥

కడదానితో నవ్వితేఁ గాదనేటిదానన
తొడమిచ్చి నీవేడుక యీడేర్తుఁగాక
తొడఁమీఁదఁ బెట్టుకుంటే దూరేటిదానన
పిడికిటివిడెలిచ్చి ప్రేమ రేఁతుఁగాక ॥ఎంత॥

చెలికత్తెఁ బెనకితే చేరి జంకించేదానన
నెలవిచ్చి నీకరుణ చేకొందుఁగాక
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
అలమితి విటు నమ్మి నానందించేఁగాక ॥ఎంత॥ 350

కురంజి

పట్టేఁదేపిచమ్మలపాయపురాలవు నీవు
గుట్టువేనే వింత నీవు కొత్తదానవటవే ॥పల్లవి॥

యిచ్చగించి నీమగఁడు యేకతాన నున్నవాఁడు
మచ్చికలు చూపవే మాటలాడవే
వచ్చివచ్చి సిగ్గువడి వాకిటనే వుందానవు
పెచ్చురేఁగ నింకా నీవు పిన్నదానవటవే ॥పట్టెఁ॥

పొద్దువోక నీకుఁగాను పొంచుకొనివున్నవాఁడు
వొద్దఁ గూచుండవే పాదాలొత్తఁగదవే
అద్దో కొంగు వట్టుకోఁగా నందె మారకుందానవు
బుద్ధులేమీ నెఱఁగని పూఁపదానవటవే ॥పట్టె॥

అలరి నీరతులకు నాసపడి వున్నవాఁడు
కలసి మెలఁగవే కాఁగిలించవే
అలమేలుమంగపతియైనశ్రీవేంకటేశ్వరు
లలిఁగూడి పెనఁగేవు లాఁతిదాననటవే ॥పట్టె॥ 351

## మధ్యమావతి

మేటివేంకటేశునకు మేలుదానను
తేటలుగా నాసలనే తెల్లవారును ॥పల్లవి॥

చెప్పరే చెలులాల చెవులార వినే నేను
యెప్పుడు వచ్చునే మాయింటి కాతఁడు
చొప్పులెత్తి యెమరులుచూడఁగా వింతటిలోనే
వుప్పతిల్లి గక్కనఁ జంద్రోదయ మాయను ॥మేటి॥

ఇరవై యెఱిఁగించరే యిట్టె మిమ్ము సంతోసించే
గరిమ నామీఁద బత్తిగలఁడటరే
తెరమఱుగుకు రాఁగా తేరి మొగము చూచితే
సొరిదిఁ గోవిల లిట్టె సోబానఁ బాడెను ॥మేటి॥

వెలయఁ బెండ్లిసేయరే వేడుకయ్యీ విదె నాకు
తెలిసి యీతఁడు సమ్మతించెనటరే
అలమేలుమంగను నే నతఁడు శ్రీవేంకటేశుఁ—
డలమె మంచిముహూర్త మప్పుడే వచ్చెను ॥మేటి॥ 352

లలిత

మంచితనము సేసితే మాకైనాఁ గరఁగున
కొంచించ కాతవిఁ జైకొనవే చెలియా ॥ పల్లవి ॥

వేడుకకాఁ డాతఁడు వెంగెమాడనేమిటికే
కూడిమాడి చాయసేసుకొనుటగాక
వాడినమోవి చూచి వట్టినవ్వు నవ్వనేలే
పిడెమిచ్చి రతులకు వేఁడుకొంటగాక ॥మంచి ॥

ఆసోదకాఁ డాతఁడు అవుఁగాదననేఁటికే
సేసపెట్టి తగఁ బొందుసేసుటగాక
సేసినచేఁత లెంచి సిగ్గువరుచనేఁటికే
యేసుద్దులకైనా విచ్చగించుటగాక ॥ మంచి ॥

శ్రీవేంకటేశుఁ డాతఁడు చెప్పిచూపనేఁటికే
సేవసేసె[1]తవి మెచ్చఁజేయుటగాక
నీ వలమేలుమంగవు నెపాలు వెదకనేలే
దేవులవై వురమునఁ దిరముకొందుగాక ॥ మంచి ॥ 353

నారాయణి

నేరుపరి వందువు నెరజాణ నందువు
పిరిదియాసలు వెల్లవిరిసేతురటవే ॥ పల్లవి॥

నలిరేఁగి పతితోడ నవ్వు లేమినవ్వేవే
కలికితనాల నెంత గయ్యాళించేవే
కొలమునాలవు కడుగుట్టుతో నుందువుగాక
వెలయాలివలె నెంత వేసాలుసేసేవే ॥ నేరు ॥

---

1. 'సేసి+అతని'.

సంగడిఁ గూచుండి యేమిజాణతనా లాడేవే
కొంగువట్టి పారె నేమి కొచ్చితీసేవే
రంగయినపెండ్లికూఁతురవు సిగ్గు వలెఁగాక
అంగడిజంతవలె నాస లెంత చూపేవే ॥ నేరు ॥

వాడికలు చూపిచూపి వలపు లెంతచల్లేవే
పీడని యలమేల్మంగవిభుఁ డితఁడు
కూడినాఁడు నన్ను విట్టె కోరి శ్రీవేంకటేశుఁడు
వేడుకకత్తెవలె వింత లేమిసేసేవే ॥ నేరు ॥ 354

రేకు 1260 వేళావళి

అతఁ డెంత నీవెంత అయ్యఁగా మందెమేళము
యేతు లాతనిముందర నెంత మెరసేవే ॥ పల్లవి ॥

అవులేవే కొప్పువిరు లాతనిపై రాలఁగను
చెవిలో విన్నపా లేమిసేసేవే నీవు
జవళిఁ జన్నుమొనలు పారెపారెఁ దాఁకఁగాను
తివిరి కస్తూరియలఁదే విదేమే నీవు ॥ అతఁ ॥

జోరునఁ బైఁజెమటలు జొటజొటఁ గారఁగాను
చేరి వూడిగా లేమిసేసేవే నీవు
గోరికొన శిరసుపై కురులలో నూఁదుకొంటా
సారెఁ గొప్పు దువ్వేవేమే సందుసుడి నీవు ॥ అతఁ ॥

అలరి నీవిట్టూరుపు లాతనిమై సోఁకఁగాను
చెలఁగి మచ్చిక లేమిసేసేవే నీవు
అలమేలుమంగపతియైనశ్రీవేంకటేశుఁడు
వొలిసి వన్నెలె నేమి వొరసేవే నీవు ॥ అతఁ ॥ 355

కాంబోది

మరునిసంపదలును మగువసింగారమును
    పోరి(బోరి నివె యొక్కటై గూడె(గాను ॥పల్లవి॥

తెలియుచిరునవ్వుల( దిక్కైనవెన్నెలు(లు) గాని
    కలువలు పెదచల్లి( గను చూపుల
    అలులు(లు)మూ(కలు గూడి వంగవతుకుమునను
    పొలసి యున్నియు వొక్కపట్టువుగా(గాను ॥మరు॥

మొక్కలాన( జివురులు మోవిమీ(ద జాజికాపి
    జక్కవలు పాదుకొని( చన్నులమీ(ద
    చిక్కె వడి సంపెంగ నెల(త నాసికమున
    వొక్కజాతికా(బోలు నొనగూడియున్నవి ॥మరు॥

అమరి పాదములను వటు తామరలు మొక్కె
    సమురుచు( బిరు(దున తేరు నిలిచె
    తమి శ్రీవేంకటేశు(డు తరుణి యంపుట్లింగ
    జవెళ్( గూడిరి వొక్కజంటగా(గాను ॥మరు॥ 356

గౌళ

ఎందు వొయ్యే నేను తనఇంటిలోనే వున్నదాన
    కందువలేల తడవి( గట్టిపెట్టుమనవే ॥పల్లవి॥

తలపట్టి నాతోను జాణతనా లాడియాడి
    వలపులేటికి( జల్లి వద్దన(గదే
    తలపెట్టి యప్పటిని( దగులవాడి మాట
    మలసి యానుద్దు లేక మన్నించుమనవే ॥ఎందు॥

వేసరక నాతోను వేడుకకు నవ్వేనవ్వి
ఆసలేల పెట్టి మొక్కేవనఁగదవే
పోసరించి వేడుకకు పొందుసేసె నొకనాఁడు
లాసుక ఆచేఁతలు తలఁచేఁగా నేఁ డనవే ॥ ఎందు ॥

మొలకనాచన్నులు ముట్టిముట్టి కళరేఁచి
అలయించనేల రమ్మనఁగదవే
అలమేలుమంగపతియైన శ్రీవేంకటేశుఁడు
కలసె నన్నిఁక విట్టె కరుణించుమనవే ॥ ఎందు ॥ 357

కాంబోది

చెలియరో రమణుని సేవ లేపొద్దూఁ జేయవే
వలపు లినుమడవును వద్దనే వుండితేను ॥ పల్లవి ॥

మనసులు గలసితే మాటలాడ వింపువుట్టు
తనువులు సోఁకితే తమి రేఁగును
వనవు లొనగూడితే చాలాను సరసాలు
వినయము గలిగితే వేడుకొఁ బొందులు ॥ చెలి ॥

తగులాయములైతేను తాలిములు గొనసాగు
మొగమోట లబ్బితేను మోహము విందు
నగవులు దలచైతే వనువులు సతమౌను
తగుచుట్టరికాలైతే దట్టమౌ నాసలు ॥ చెలి ॥

కొలువులు సేసితేను కూరిములు పెరుగును
పలుకులు సమ్మతైతే బలిమౌ రతి
అలమేల్మంగవు నీవు అతఁడు శ్రీవేంకటేశుఁ-
డెలమిఁ గూడె వింటే యెనఁగు భోగములు ॥ చెలి ॥ 358

ఆహిరి

ఏమిసేతు నామోహము ఇటువలెఁజేసీ నన్ను
అమిత యెంతచిత్తిణి యనకుమీ నన్నును ॥ పల్లవి ॥

చేరి వద్దనుండఁగాను సిగ్గులు పైకొనుఁగాని
పూరకే నీమోము చూడకుండఁగరాదు
బీరముతో నెమ్మెలకు పెనఁగులాడుటగాని
వోరిచి నిన్ను గుబ్బల నొత్తకుండరాదు ॥ ఏమి ॥

పట్టినమోనము లోలో పంతాలు రేచుఁగాని
అట్టె ముచ్చటమాట లాఁపఁగరాదు
వట్టిపొలయలుకలు వాసులు పుట్టించుఁగాని
నెట్టుకొన్నతమకము నిలుపఁగరాదు ॥ ఏమి ॥

నెలకొన్నకూటములు నివ్వెరగందించుఁగాని
తలకొన్నతలఁపులు దాఁచఁగరాదు
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
అలమి నన్నేలితివి అవుఁగాదనరాదు ॥ ఏమి ॥ 359

పాడి

వేగిరించనేమిటికి వెలఁదులాల
యేగతినైనా నన్ను నేలీ నాతఁడు ॥ పల్లవి ॥

మాటాడితేఁ గానరాదా మనసు సోదించనేల
గాఁటపునీవిభునిబత్తిగలదల్లాను
చీటికిమాటికినేల సేసేరే విన్నపాలు
తాటించి తానే నాపై దయసేసీ నాతఁడు ॥ వేగి ॥

మోమెత్తితేఁ దెలియదా ముదులకించఁగనేల
చేముంచి అతఁడు సేసేచేఁతలెల్లాను
ప్రేమతో నెందాఁకాఁ బెనఁగుచుఁ బిలిచేరే
కామించి నాయకుఁ డిట్టె కరుణించీఁగాక ॥ వేగి ॥

చూచితే నెఱఁగరాదా సుద్దు లడుగనేల
యేచి శ్రీవేంకటేశ్వరునింపులెల్లాను
కాచి యలమేల్మంగమగనినేల సొలసేరే
లాచి నన్నుఁగూడె నింకా లాలించీఁగాక ॥ వేగి ॥ 360

రేకు 1261 ఛాయానాట

మేలే నీయగ్గలిక మెచ్చితి నేను
సోలినున్నసతులెల్ల చూచేరు నిన్నును ॥ పల్లవి ॥

మాటలాడ నేరుతువే మగనితో సారెసారె
నాటుకొన నెలవుల నవ్వనేర్తువే
గాఁటమైననీకతలుఁ గారణాలుఁ జూచిచూచి
నీటున నివ్వెరగుతో నిలుచుందాననే ॥ మేలే ॥

వలపించనోపుదువే వంగి మొక్కనోపుదువే
కొలువులుసేసి చేకోనోపుదువే
తలపోసి నీవుసేసేతరితీపుఁజేఁతలకు
తొలఁగక చెక్కుచేతితోఁ గూచుందాననే ॥ మేలే ॥

మన్నించుకోఁగలవే మరిగించుకోఁగలవే
చెన్నగునీగుణాల మెచ్చించఁగలవే
పన్ని యలమేల్మంగపతి శ్రీవేంకటేశుఁడు
నన్నునేలె యీతనిమన్ననలో నుందాననే ॥ మేలే ॥ 361

పూర్వగౌళ

ఎందరు గావలె నీకు యిన్నిటి కాపె వుండఁగా
సందడించితే వలపు చవులయ్యీనా ॥ పల్లవి ॥

వింతచెలి వచ్చి నీతో వేడుకకు నవ్వఁగాను
వంతుల కిందరు నవ్వవచ్చునా నీతో
చెంత నుండి విన్నపాలు సేయుచు నాపె వుండఁగా
పంతగత్తె లెదచొచ్చి పలుకఁగవచ్చునా ॥ ఎంద ॥

తాలిమి నాపె నీచేతఁ దమ్ముల మిప్పించుకోఁగా
పాలువెట్టి కందరును పంచవచ్చునా
వోలివెట్టి నీపాదాలొత్తితా నాపె వుండఁగా
వాలి యెవ్వరైనా సేవలు సేయవచ్చునా ॥ ఎంద ॥

చలపట్టుకొని యాపె చన్నుల నిన్నొత్తఁగాను
కొలువుసతులందరుఁ గూడవచ్చునా
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
కలసితి వీఁక నిన్నుఁ గాదనఁగవచ్చునా ॥ ఎంద ॥ 362

సౌరాష్ట్రం

నమ్మిక లియ్యవచ్చేవు నాకిట్టే నీవు
నెమ్మది నీయాండ్లలో నే నొకతెఁగానా ॥ పల్లవి ॥

వెగటులేనియట్టివేడుకకాఁడవు నీవు
నగకుండఁగలవా నాతులతోను
తగులు గలిగిన వింతలులేనిచుట్టమవు
మొగమైనాఁ జూడక మోము వంచఁగలవా ॥ నమ్మి ॥

అందుకోలువావులఆనోదకాఁడవు నీవు
పొందకుండఁగలవా పొలఁతులను
చందపుమరుగరిడీసాదవకాఁడవు నీవు
సందడిఁ జన్నులపైఁ జేయిచాఁచకుండఁగలవా ॥నమ్మి॥

చలమరిజవ్వనపుజాజరకాఁడవు నీవు
కలయకుండఁగలవా కాంతలను
అలమేలుమంగపతివైన శ్రీవేంకటేశ్వర
కలసితివి నన్ను నీకత లిన్ని గలవా ॥నమ్మి॥ 363

వరాళి

శిరసుండఁగా మోకాల నేసవెట్టవచ్చునా
సరి నీపైఁ జిత్తగించి మన్నించవయ్యా ॥పల్లవి॥

కొత్తకొత్తవిన్నపాలు కొమ్మ నీతోఁ జేయఁగాను
ఇత్తల వేరొకతెతో నేమి నవ్వేవు
పొత్తుల నాకుమడిచి పోరచి నీకియ్యఁగాను
హత్తి మోవివిందులు నీవాపెకేల పెట్టేవు ॥శిర॥

వేడుకతోఁ గన్నులను వెలఁది విన్నుఁ జూడఁగా
వూడిగపుదానినేల వాడివట్టేవు
వాడికతో జవరాలు వలపు నీపైఁ జల్లఁగా
యీడుగానిదాని నీవేల కాఁగిలించేవు ॥శిర॥

చిదుముడి నీదేవులు నేస నీపైఁ జల్లఁగాను
కడనున్నదానికేల కాలుచాఁచేవు
అడరి శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
పడఁతిఁ గూడితి వాపెపస లేమిచూచేవు ॥శిర॥ 364

రామక్రియ

చూడ వేడుకయ్యీ మాకు సొరిది మిమ్మిద్దరిని
కూడఁగూడ వలపులు కుప్పలాయ మీకును ॥ పల్లవి ॥

దొంతరమాటలాడి తొక్కె నాపె నీపాదము
వింతమోవిసన్నలనే విందువెట్టెను
పంతపుఁజెమటలను పన్నీరు చిలికించె
సొంతనేరుపరి యీకె యింకా నేమిసేసునో ॥ చూడ ॥

కలకల నవ్వు నవ్వి కలపె మేనవావి
కొలపుఁజూపుల నిన్నుఁ బూజించెను
మొలక నవ్వులను ముత్యాలసేస వెట్టె
పెలుచుఁదమకముల బ్రియమెంత రేఁచునో ॥ చూడ ॥

పుక్కిటివిడెముల బువ్వములు చేకొనె
మిక్కిలికాఁగిట నిన్ను మెప్పించెను
పక్కన నలమేల్మంగపతి శ్రీవేంకటేశుఁడ
తక్కక నన్నేలితివి తా నిందు కేమనునో ॥ చూడ ॥ 365

హిందోళవసంతం

ఎవ్వరు చెప్పిరంటాను. యేల నన్నడిగేవు
మవ్వపు నీనిట్టూర్పులే మర్మాలు చూపీని ॥ పల్లవి ॥

చెంది నీచెక్కులఁగారేచెమటలవల్లనే
కందువ నీచేఁతలెల్లాఁ గానవచ్చీని
ముందుముందుగానే నీమోముకళవల్లనే
ఇందరిలో నీవేడుక లెఱఁగించీని ॥ ఎవ్వ ॥

చెంత చెక్కుచేతితోడ సిగ్గువడేవల్లనే
వింతనీభావము వెల్లవిరియయ్యీని
పంతపునీనవ్వులు పచారించేవల్లనే
యింతటా నీసుద్ది చొప్పులెత్తియిచ్చీని ॥ ఎవ్వ ॥

పలుమారు నీవు తప్పకచూచేవల్లనే
వలచినవలపులు వంతుకెక్కీని
అలమేలుమంగపతివైనశ్రీవేంకటేశ్వర
కలసితివి నన్ను నీకతలు మెప్పించీని

రేకు 1262 సాళంగనాట

ఎంతని చెప్పేమయ్య ఇంతి నీపైఁగళదత్తి
మంతుకెక్క నాపెను మన్నించు మిపుడు ॥ పల్లవి ॥

సన్నపుటెలుఁగునను సతి విన్నుఁ బాడిపాడి
కిన్నెర వాయించీఁ గిలకిల నవ్వుతా
వెన్నెలబాయిటనుండి వేడుకతో నీకతలు
కన్నవారికెల్లాఁ జెప్పి కడుఁబొగడీని ॥ ఎంత ॥

పాటించి నీరూపము పలకపై వా(వ్రా?)సుకొంటా
మేటినీసుద్దు లడిగీ మెలుఁతలను
కోటిసేసి నీగుణాలు కోరికోరి మెచ్చుకొంటా
నీటునఁ బద్యాలు చెప్పీ నీమీఁదను ॥ ఎంత ॥

తలపోసితలపోసి తనివిదీరక విన్నుఁ
గలసీ మనసునను కరఁగుచును
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
చెలివి నీవేలఁగాను నేసలు చల్లీని ॥ ఎంత ॥ 367

నాగవరాళి

ఏల పరాకున నుందే విందరిముందర నీవు
కాలుదొక్కి నాపె నీవు కప్పవయ్యా రెంటెము ॥ పల్లవి ॥

చిప్పిలఁదమకమున సిగ్గులు నెరపుకొంటా
కప్పురము చేతికిచ్చీఁ గలికి నీకు
గొప్పగొప్పచన్నులకొనలు దాఁకించుకొంటా-
నప్పుడే బాగాలిచ్చీ నందుకొనవయ్యా ॥ ఏల ॥

చిన్నిచిన్నినవ్వులతో చెక్కుఁజెక్కు మోపుకొంటా
విన్నపాలెల్లాఁ జేసీ వెలఁది నీకు
నున్ననిమోవితో నిన్ను నోరూరించుకొంటాను
వున్నతి సరసమాడీ నుత్తర మీవయ్యా ॥ ఏల ॥

మోమునఁ గళలురేఁగ మోహములు చల్లుకొంటా
గామిడియై కాఁగిలించీఁ గామిని నిన్ను
ఆముక శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
నీమనసు చొక్కించె మన్నించవయ్యా ॥ ఏల ॥ 368

పాడి

ఎప్పుడు గూడేవో యంటా నెదురుచూచీ నీకు
ఇప్పుడే మావిన్నపాలు ఇయ్యకొనవయ్యా ॥ పల్లవి ॥

మనసు లక్కవంటిది మదము పొంగువంటిది
వనిచినయాసలు నామువంటిది(వి)
పెనగొన్నకోరిక పెనుజిగురువంటిది
వనిత నీకు మేలుది వద్దికి రావయ్యా ॥ ఎప్పు ॥

వలపు వలవంటిది వయ సామనివంటిది
తిలకించేచూపు తరితీపువంటిది
చెలిమి సేయఁజేయఁగ చేవిపంటవంటిది
చెలి నీపై బత్తిగద్దు చిత్తగించవయ్యా ॥ ఎప్పు ॥

చింత లాభమువంటిది సిగ్గు చెలమవంటిది
బంతినుండియాడేమాట పైఁడివంటిది
పంతపుటలమేల్మంగపతివి శ్రీవేంకటేశ
యింతిఁ గూడితివి నేఁడు ఇట్టె మన్నించవయ్యా ॥ఎప్పు॥36॥9

## ముఖారి

ఎవ్వరూ నేమిచెప్పేరు యేల బయలీఁదించేవు
చివ్వన నావిన్నపము చిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

నూటిగా నేఁ జూచేచూపులకు నీవు గురి
నీటున నీపొందులకు నేనే గురి
జూటపై నామన సింత సోదించ నేమున్నది
మాటలిన్నీ నాడనేల మన్నించవయ్యా ॥ ఎవ్వ ॥

వరుసతో నీకు నేను వలచుట నాపాలు
విరతిఁ జనవిచ్చేది నీపాలు
పొరిఁబొరి నేసవెట్టి పొంతనాలు చూడనేల
తరి వచ్చె నన్ను నిట్టె దయఁజూడవయ్యా ॥ ఎవ్వ ॥

యెగ్గులేక సేవనేయు టిదియే నాకు నెలవు
విగ్గుల సిగ్గుదేర్చుట నీకు నెలవు
అగ్గమై శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
కగ్గులేక కూడితివి కరుణించవయ్యా ॥ ఎవ్వ ॥ 370

సాదరామక్రియ

ఆనతీవయ్యా నీమోహపుదేవులసుద్దులు
వీనులార వినేము వేడుకయ్యా మాకు ॥ పల్లవి ॥

సొలసిసొలసి యాపె సుద్దులు చెప్పుతానుండె
యెలమితో విందాఁకా నేఁటికోకాని
మొలకనవ్వులతోడ మోము చూపుతానుండె
పలుమారు నది యెంతపవికోకాని ॥ ఆన ॥

చెంతఁ జెక్కుచేతితోడ సిగ్గువడుతానుండె
పంతమున నది యేమిభావమోకాని
సంతోసాన మెచ్చిమెచ్చి సరసమాడుతానుండె
వింతలేక నీతో నెంతవేడుకోకాని ॥ ఆన ॥

కమ్మరఁగమ్మర నిన్నుఁ గాఁగిలించుకొంటానుండె
[1]చిమ్మినేఁటిరహస్యపుచేఁతలో కాని
పమ్మి యలమేలుమంగపతివి శ్రీవేంకటేశ
కమ్మిక నన్నేలితి వాకతలేవోకాని ॥ ఆన ॥ 371

రామక్రియ

మేలుమేలే నీకతలు మెరసె నేఁడు
పోలించిపోలించి నీపొందులు నెరపేవు ॥ పల్లవి ॥

పీడెము చేతఁబట్టుక విభుని కియ్యవచ్చేవు
యేడ నేరుచుకొంటివే యిచ్చకములు
తోడఁదోడఁ బాదాలు తుడిచేవు పయ్యదను
వాడికనేసుక యెంత వలపు చల్లేవే ॥ మేలు ॥

1 'చిమ్మిన+ఏఁటి రహస్య' కావలెను.

మిన్నక జారకతొల్లె మేనఁగప్పేవు రెంటెము
వెన్నతోఁ బెట్టిరటె యీవేసాలు నీకు
చన్నులు చూపుకొంటాను సారెఁ గొలువు నేసేవు
వన్ని నీవింగారా లెంత వచారించేవే ॥ మేలు ॥

గోరికొన సోఁకఁగాను కురు లూరకె దిద్దేవు
చేరి నీబత్తి యింతేసి చేయవలెనా
వేరులే కలమేల్మంగవిభుఁడు శ్రీవేంకటేశుఁ-
డీరీతి నన్నేలె నీవెంత పొగదేవే ॥ మేలు ॥ 372

రేకు 1263

ఆహిరి

ఎంతవి చెప్పుదునే ఇదిగో నాతలపోఁత
చింతామణియాయ నాకు చిత్తజజనకుఁడు ॥ పల్లవి ॥

అడియాసలనే అలసీనే నామనసు
కడుఁబతిగుణము లిక్కడఁ జెప్పఁగా
విడువాలుఁజూపులు విన్వేరగు నొందీనే
చిడుముడివేడుకలు చిమ్మిరేఁచఁగాను ॥ ఎంత ॥

చెలరేఁగి తమితోడఁ జెమరించీనే చెక్కులు
చెలువువివుంగరముచేతికిఁగాను
వులివచ్చివలపులు వుమ్మగిలఁగడఁగీనే
మలిగొన్న కోరికలు నోరూరించఁగాను ॥ ఎంత ॥

వొట్టివసంతోసాన వుప్పొంగీనే జవ్వనము
తొట్టి శ్రీవేంకటేశ్వరుఁ దోడితేఁగాను
ఇట్టె నన్నేలినాఁడు యే వలమేలుమంగను
పొట్టఁబొరుగున మీరు పోదివేయఁగాను ॥ ఎంత ॥ 373

మంగళకౌశిక

ఏమి చెప్పేవు నీముద్దు లెఱఁగ నే మిన్నియు
వోముక సంగతిచేసుకున్నారముగాక ॥ పల్లవి ॥

కందడి నాపెతోడ సరసమాడేవాఁడవు
పొందుసేయకుందువా పొసఁగించుక
ముందుముందుగా నిట్టె మోము చూచేవాఁడవు
చెంది సేవచేఁతలెల్లాఁ జేయకుందువా ॥ ఏమి ॥

యేకతాన పీడెము నీవిచ్చినట్టివాఁడవు
అకుమడిచీకుందువా అప్పటి నీవు
చేకొని యేపొద్దూ నిట్టసేవల గొనేవాఁడవు
కాకరితనాల నీవు కలయకుందువా ॥ ఏమి ॥

తులికి చన్నులమీఁద గోరగీరినవాఁడవు
వలవక వుందువా వాఁటమై నీవు
అలమేలుమంగపతివై వశ్రీవేంకటేశ్వర
అలరి నన్నేలితివి ఆపె నంటకుందువా ॥ ఏమి ॥ 374

బౌళి

ఏమి నవ్వులు నవ్వే వెఱఁగెఱఁగుండి నీవు
కాముకురాలై నదానిఁ గాఁగిలించరాదా ॥ పల్లవి ॥

చెక్కుటిచెమటతోడ చెలి నీవద్దికి వచ్చె
వుక్కుమీరి చన్నుఁజన్ను నొరయఁగాను
మెక్కుడైనయాసలతో నెదుట నిలుచున్నది
గక్కన వలపుదీరఁ గాఁగిలించరాదా ॥ ఏమి ॥

కుమ్మరిజారుతోడఁ గోరి నీవద్దికి వచ్చె
 కమ్మవిరులు వీఁపుపైఁ గడురాలఁగా
నిమ్మపండ్లు కానుక నీకు నొసఁగీ నదె
 కమ్మకొని లాలించి గాఁగిలించరాదా ॥ఏమి॥

మదముప్పొంగ నలమేల్మంగ నీవద్దికి వచ్చె
 గుదిగొన్నవాసనలు గుబులుకోఁగా
యెదపై శ్రీవేంకటేశ ఇరవాయఁ గూడితివి
 కదిసి ఇంకావింకా కాఁగిలించరాదా ॥ఏమి॥ 375

మాళవిగౌళ

నిందునిధానమువలె నీకుఁ గలిగె
 అందనే భాగ్యవంతుఁడ వౌదువయ్యా నీవు ॥పల్లవి॥

వీడెమిచ్చుతరినే విన్నపాలెల్లాఁ జేసె
 వూళిగపువేళనే వొదఁబరచె
వేడుకతో నవ్వుతానే వేలువెట్టి యిమ్మగొనె
 యేడఁ దెచ్చుకొంటివి ఇటువంటిసతిని ॥విందు॥

పవ్వి పాదాలొత్తుతానే బాసలు సేయించుకొనె
 చన్నులు చూపిచూపి చనవరాయ
వెన్నెలగలనాఁడే కావించె నల్లునేరేళ్ల
 యిన్నేసి కతలకారి యెట్టు నీకు దొరకె ॥విందు॥

నేసలు చల్లుతానే చెలఁగి నీమోవి యానె
 లాసిలాసి కూడె నీయలమేలుమంగ
వాసితో శ్రీవేంకటేశ వలపు[1] వర్తనగానె
 యీసరి నన్నేలితివి యీకె నీకు నబ్బెను ॥విందు॥ 376

---

1. వర్తన=ఆయా వసులందు ఇంతింత ఇచ్చుట అనే కట్టుబాట్లు మామూళ్లు. ఈ యర్థమువ నిది వ్యావహారికము.

శంకరాభరణం

ఇంతసేల మఱఁగులు నింద రెఱిఁగినందుకు
సంకెదీరఁ గాఁగిలించి చనవియ్యరాదా ॥ పల్లవి ॥

చొప్పులెత్తి నీమోము చూచి చెలి మాటలాడీ
యిప్పుడు మారుత్తరము లియ్యరాదా
దప్పిదేరేమోవితోడఁ దారుకాణించీ నీకు
వొప్పుగ నీ వాపె నిట్టె వొడఁబరచరాదా ॥ ఇంత ॥

నెలకొన్ననీమేనిపైనె గురుతులు చూపీ
మెలుపున సంతోసించి మెచ్చఁగరాదా
అలరుచు నీవలపు లక్కునఁ బోసి చూపీ
చెలరేఁ గాపెపంతము చెల్లించరాదా ॥ ఇంత ॥

మనసిచ్చి యలమేలుమంగ నీచేఁతలు మెచ్చీ
నవిచి శ్రీవేంకటేశ నవ్వఁగరాదా
యెనసి నీకీరితి ఇంపులతోఁ దమిరేఁచీ
పెనఁగి యాపెతో నిట్టె ప్రియమందరాదా ॥ ఇంక ॥ 377

సామంతం

శిరసేల వంచేవు సిగ్గువడనేమిటికి
సరుస నాతఁ డున్నాఁడు చవులు వుట్టించవే ॥ పల్లవి ॥

యెలమితో రమణుఁడు యెంత చెనకినా
వలపు వేసటౌనా వనితకును
చెలఁగి యెన్నిమారులు సెలవుల నవ్వినాను
వెలలేనివేడుకకు వెలితి యాలౌను ॥ శిర ॥

గనముగా నెన్నాళ్ల కాఁపురము సేసినాను
మనసు దనియునా మగువకును
యెనసినపచ్చిమాట లెన్నిమార్లు లాడినాను
వినయపుటేకతాలు వెగటు లేలౌను ॥ శిర ॥

జమళిఁగన్నుల మోము సారెసారెఁ జూచినాను
తమక ముడుగునా తరుణికిని
అమరె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
సమరతి మీకు మొగచాటు లేలవును ॥ శిర ॥ 378

రేకు 1264 పాడి

ఇట్టె వొకటొకటే యేల గడించుకొనేవు
[1]జట్టిగొన్న మేలు మీఁది జాణలే మీరిద్దరూ ॥ పల్లవి ॥

చుట్టములైనవారు సొలయుచుందురుగాక
బట్టబయలు పంతాలు పచారించేరా
గుట్టునఁ బాదాలొత్తఁగా కుచములు దాఁకెఁగాక
దిట్టతనమున నీతో దీకొనెనా ॥ ఇట్టె ॥

ప్రేమగలవారు పట్టిపెనఁగుచుందురుగాక
దీమసానఁ జలము సాధించనేర్తురా
గోమునఁ గొప్పువెట్టఁగా గోరు చెక్కుసోఁకెఁగాక
గామిడితనాన నీతో గయ్యాళించెనా ॥ ఇట్టె ॥

పొలుగలవారు రతిఁ బాయకవుందురుగాక
ఆలరిచేఁతలు సేసి అలయింతురా
యీలీల నలమేల్మంగ యీకె శ్రీవేంకటేశ్వర
యేలితివి యీకె నీతో నెదురాడెనా ॥ ఇట్టె ॥ 379

1. "జట్టిగొన్నమేలు మీది జాణలే మీరిద్దరూ" అనుట వచనం.

బౌళి

అప్పుడుగాని నాకు నాతమ సమ్మతించదు
చిప్పిల నామోము చూచి సెలవుల నగుమా ॥పల్లవి॥

అగ్గలపుఆసతో ని న్నాడరానిమాట లాడి
సిగ్గుతోడ నున్నదాన శిరసువంచి
యెగ్గుపట్టనవి నాయెదలో నమ్మికపుట్టి
బెగ్గిలక తలఁ జెయిపెట్టుమా నాకును ॥అప్ప॥

వొంటిఁ జిక్కించుక నిన్ను నొక్కొక్కచేఁతే సేసి
ఇంటిలో మొకదాకిరి విట్టున్నదాన
దంటనవి యెంచి నాపైఁ దప్పుమోవనాడనవి
అంటి నాచన్నులమీఁద నానవెట్టుమా ॥అప్ప॥

కలనేతమకమున గబ్బితనములు చూపి
తలపోయుచున్నదానఁ దగదనుచు
అలమేలుమంగపతివై నశ్రీవేంకటేశ్వర
కలపితి విఁక నన్నుఁ గడునాదరించుమీ ॥అప్ప॥ 380

వరాళి

ఎఱఁగఁజెప్పితి నీకు యేకతమైనప్పుడే
మఱి యింక నామాట మఱవకుమీ ॥పల్లవి॥

వాసి వంతులను నీకు వలచి మాటలాడుదు
వేసరక వినుమీ వేమారును
పేసుకొన్నయాలను చెయివట్టి విన్నుఁ దీతు
చేసూటినే రమ్మీ చెలఁగి మాయింటికి ॥ఎఱఁ॥

మేలుదాననై నీమోమే సారెకునుఁ జూతు
తాలిమితో విలువమీ తనివారను
యేలుకొమ్మనుచు నిన్ను నిక్కువ లంటినప్పుడు
చాలా మన్నించి నావనవు చెల్లించుమీ ॥ ఏలు ॥

సరుస నుండి నీమోవిచవులు చూడఁగోరుదు
గరిమ నాకు నొసఁగి కరుణించుమీ
అరుదై శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి
మరిగితిఁ గూడితివి మన్నించు మెపుడూ ॥ ఎలు ॥ 381

## సామంతం

చెప్పఁగదవే యేల సిగ్గువడేవు
కొప్పుజారీ నిన్ను నిట్టె కూడినవాఁడెవ్వఁడే ॥ పల్లవి ॥

నున్ననిచెక్కులమీఁద నూలుకొన్నపులకలు
చన్నులమీఁద నిండినచంద్రవంకలు
కన్నుల కెంపులఁ జూచె; కరఁగులతేటలు-
నెన్నికకెక్కె నీమేన నేరఁ దెచ్చుకొంటివే ॥ చెప్పఁ ॥

మొగమునఁ గళలతో ముంచెఁ జిరుఁజెమటలు
నిగిడీ నవె ముక్కున నిట్టూరుపులు
చిగురుఁబెదవిమీఁదఁ జిమ్మిరేఁగె నవ్వులు
మిగులా నున్నవి యెందుఁ దగిలించుకొంటివే ॥ చెప్పఁ ॥

అలవోకగానే మించె అడుగులఁ దడబాటు
విలిచిననిలువున నివ్వెరగులు
అలమేలుమంగపతియైనశ్రీవేంకటేశుచేఁ
గలసిరులు నీవెట్లు గలిగించుకొంటివే ॥ చెప్పఁ ॥382

హిందోళవసంతం

కంటిమి నీవల్ల నేఁడు కందువైనవేడుకలు
పంటలై నీకోరికలు ఫలియించెనటవే ॥ పల్లవి ॥

కళలుదేరీ నిదె కాంత నీమొగమున
వలచిననీవిభుఁడు వచ్చెనటవే
తళుకుఁజెక్కులమీఁద దైవారీఁ జెమటలు
కలికిచేఁతల నిన్నుఁ గరఁగించెనటవే ॥ కంటి ॥

ముప్పిరిగొనుచు నీమోవిపైఁ దేనియ లూరీ
అప్పుడే అతఁడు మాటలాడెనటవే
గొప్పలైనచన్నులపై కుంకుమరసాలు గారీ
వొప్పుగ నీజవ్వనాన నోలలాడెనటవే ॥ కంటి ॥

భావించితే నీమేనఁ బాదుకొనె సోబనము
శ్రీవేంకటేశ్వరుఁడు చెందెనటవే
నీ వలమేల్మంగవు నిండె సింగారాలు నీమెయి
వేవేలువిధాల నీతో వినోదించెనటవే ॥ కంటి ॥ 383

రామక్రియ

వద్దనేమా నేము విన్ను వట్టిమాట లేలాదేవు
పొద్దువొద్దు దప్పకుండా భోగించవమ్మా ॥ పల్లవి ॥

నేరుతువు మాటలెల్ల నీకే వలవుమని
చేరి విన్నపాలెల్లఁ జేసుకోవమ్మా
సారమైననీమోవిచవు లాతనికిఁ జూపి
బీరముతో మాఁట పట్టించిపించుకోవమ్మా ॥ వద్ద ॥

కలికి వన్నిటా నీవు కైవశము చేసుకొని
పిలిచి పతికి విందువెట్టవమ్మా
పలువూడిగాలు సేసి బలిమిఁ జన్నుల నొత్తి
మలసి యీతని నిట్టె మరిగించుకోవమ్మా ॥ వద్ద ॥

జిగి నలమేల్‌మంగవు శ్రీవేంకటేశుఁ డాతఁడు
తగిలితివి కాఁగిట దాఁచుకోవమ్మా
నగుతా నీయవ్వణను నమనేలె నీతఁడు
మిగులాఁ జవవులను మెఱయవమ్మా ॥ వద్ద ॥ 384

రేకు 1265 వరాళి

వింత మిదిగో నేము వీనులపండువగాను
వింటేకాదు కన్నులారఁ గంటిమి నీచేఁతలు ॥ పల్లవి ॥

చెలులెల్ల నాడానీడాఁ జెప్పుకొనేరు సుద్దులు
వలనుగ వేగిరమే వలతువంటా
నలిరేఁగి తమలోన నవ్వేరు జవరాండ్లు
పిలిచితే లోనౌదువు పెనఁగవంటాను ॥ వింటి ॥

సవసవఁగా నింతులు సన్నలుసేసుకొనేరు
వువిదలమాటల వోర్తువంటాను
తివిరి మొకమొకాలు తేరకోఁజూచుకొనేరు
తవగూడి చెనకితేఁ గరఁగుదువంటాను ॥ వింటి ॥

వేడుకతో నీదిక్కు వేళ్లనే చూపుకొనేరు
యీడుజోడై నీవు తమ్మ నేలితివంటా
పాడితో నలమేల్‌మంగపతి శ్రీవేంకటేశ్వర
వాడిక నన్నుఁ బెండ్లాడి వసమైతివంటాను ॥ వింటి ॥ 385

### మధ్యమావతి

ఇచ్చలవిడై మీరు వినోదింతురుగాక
హెచ్చెను తమకములు ఇఁకనేల జాగులు ॥ పల్లవి ॥

వేవేగ రమ్మనుచు వెలఁది లేఖలు వ్రాసి
పావురము మెడఁగట్టి పంపె నీక(కు?)ను
నీ వది చదువుకొని నెమ్మిఁ బతికమ్మ వెట్టి
యీవేళనే పంపితివి ఇఁకనేల జాగులు ॥ ఇచ్చ ॥

కలికి నీరాకకుఁ గాచుకవుండాననని
చిలుకచే విన్నపాలు చెప్పిపంపెను
మలసి నీవవి విని మారుత్తరములు నేర్పి
యెలమితో నంపితివి ఇఁకనేల జాగులు ॥ ఇచ్చ ॥

సుదతి యలమేల్మంగ చూపులు నీకెదురంపె
యెదుటనే నిలిచితి వింతలో నీవు
కదిసి పెండ్లాడితివి గక్కన శ్రీవేంకటేశ
యిదె కంటి మిందరము ఇఁకనేల జాగులు ॥ ఇచ్చ ॥ 386

### ఆహిరి

తెలిపిచెప్పరే బుద్ధి తెరవలాల పతికి
కలయఁగవలెఁగాక కాఁగిట నీసతిని ॥ పల్లవి ॥

కోవిలలు గుయ్యఁ జొచ్చె గుదిగొనెఁ జిగురాకు
భావజుఁడు బాణములఁ బదనువెట్టె
సేవసేసీ జవరాలు చెంగటనుండి తనకు
యీవలెఁగాక చనవు లేమనఁగవచ్చునే ॥ తెలి ॥

చిలుకలు మాటలాడెఁ జిమ్మిరేఁగెఁ దుమ్మిదలు
అలరి చంద్రోదయమాయ నిపుడు
సొలసి తనమొగము చూచి మాటలాడీఁ జెలి
బలిమిఁ గూడుటగాక పాయ నెట్టువచ్చునే ॥ తెలి ॥

వాకుచ్చెఁ బావురములు వసంతుఁడు పొదచూపె
కోకలుగా చల్లగాలి సొంపు మెరసె
ఆకె యలమేల్మంగ తానైతే శ్రీవేంకటేశుఁడు
తూకొని యేలెఁగాక తోయ నెట్టువచ్చునే ॥ తెలి ॥ 387

సౌరాష్ట్రం

ఏమి నేరుచుకొంటివి యెంతసేసేవు నన్ను
వేమరు నాపొందు లింత వేడుకయ్యీనా ॥ పల్లవి ॥

మన్నించి నాతో నీవు మతకాలాడేవుగాక
కన్నుల నాచూపు నిన్నుఁ గాఁడిపారీనా
వన్నెల నందరిలో నావాసు లెక్కించేవు గాక
చిన్ని నా నెలవినవ్వు చిమ్మిరేఁచీనా ॥ ఏమి ॥

గారవించి నాపై నొకకత గడించేవుగాక
వూరకే నామోవి నీనోరూరించీనా
పేరఁబెట్టి వలపులు పెంచేవుగాక నేఁడు
సారె నాచన్నులు నీపై చవుకళించీనా ॥ ఏమి ॥

వుమ్మడి నీరతుల నన్నుబ్బించేటంతేకాక
కమ్మి నా కాఁగిలి నిన్నుఁ గరఁగించీనా
ఇమ్ముల శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
పమ్మి నాకూటమి నిన్ను బయలీఁదించీనా ॥ ఏమి ॥ 388

సాళంగనాట

అల్లవారే సరసములాడుకొనేరు
వెల్లవిరియైనట్టివేడుకకాండ్లై ॥ పల్లవి ॥

గద్దెమీఁద నున్నవారు కాంతయు రమణుఁడును
పెద్దరికములకే పెనఁగేరు
వొద్దికై వనేరుపుల నొకరొకరి నెంచితే
ఇద్దరి కిద్దరే సాటి ఇన్నిటాను జాణలే ॥ అల్ల ॥

తెరలో నున్నవారు దేవియు దేవరవలె
దొరతనపుఁబంతాలఁ దులఁదూఁగేరు
సరి నెంచిచూచితే చక్కఁదనములయందు
పిరుతియ్య కొందొరులు పెచ్చువెరిగేరే ॥ అల్ల ॥

అలముకవున్నవారు అల్లియుఁ దామరవలె
పిలుపుఁబ్రియములతోఁ బెండ్లాడేరు
అలమేలుమంగ యీకె ఆతఁడు శ్రీవేంకటేశుఁ-
డలరి తానూఁదాను నమరివున్నారే ॥ అల్ల ॥ 389

రామక్రియ

పిలుపించుకోవలెనా పెనఁగి సారెసారెకు
తలవంచుకొననేల తగులాయ ననవే ॥ పల్లవి ॥

వసంతకాలము వచ్చె వలపులు కడువెచ్చె
వెసఁ దుమ్మిదలెల్లాను విచ్చె రెక్కలు
కొసరించుకొననేల గోరగిరితే నేరాను
రసికుఁడు తానెఱుఁగు రమ్మనవే యిఁకను ॥ పిలు ॥

పున్నమవెన్నెల గానెఁ బొందుగాఁ గోవిల గూనె
చన్నులతో హారములు సాముచేసెను
చిన్నఁబోనేల నవ్వులు చెట్టదువఁ జేటఁదవును
విన్నపములు సేయరే విభునికిఁ దెలిపి ॥ పిలు ॥

చిలుకలు రవళించె చిత్తజుఁడు గిలిగించె
చెలరేఁగి జవ్వనము చిగిరించెను
అలమేలుమంగపతియైనశ్రీవేంకటేశుఁడు
కలసె నన్నుఁ దొల్లె కడమ లేదిఁకను ॥ పిలు ॥ 390

రేకు 1266 కన్నడగౌళ

అంగన నాసలనేల అలయించేవు
అంగవించి కూడరాదా అయిత్తమై వున్నది ॥ పల్లవి ॥

వెనక నవ్వేవుగాని విడె మందుకొనరాదా
తవివోనికోరికలఁ [1] దగులున్నది
చనవు లిచ్చేవుగాని సరసములాడరాదా
పెనగొన్నరతులకుఁ బ్రియమందివున్నది ॥ అంగ ॥

కప్పుర మిచ్చేవుగాని కాఁగిలించుకొనరాదా
కప్పినవేడుకలతోఁ గాచుకున్నది
కొప్పు దువ్వేవుగాని గొబ్బున మోపియ్యరాదా
దప్పిదేరేముచ్చటలఁ దమకించి వున్నది ॥ అంగ ॥

మాటలాడుదువుగాని మర్మము లంటఁగరాదా
యీటున నీచుట్టరిక మెంచుకున్నది
గాఁటపుశ్రీవేంకటేశ రాం(కాం?)త యలమేలుమంగ
మేటివై నీవు గూడఁగ మెచ్చుకొనివున్నది ॥ అంగ ॥ 391

1. తగిలి + ఉన్నది, 'తగిలున్నది' కావచ్చు.

దేసాళం

నాపై బత్తిగలఁడు నామగఁడు
యేపున మీరేల దూరే రించుక వోరువరే ॥పల్లవి॥

వలపు బూమిలో లేదా వలవనేరఁడా తాను
చలములేమిటికో సాధించీఁగాక
మొలకలెత్తెఁ జన్నులు మోచుకుందాన వయసు
తెలుసుకొందము తనతెఱఁగు లిన్నియును ॥నాపై॥

నవ్వులేమి కలవా నవ్వనేరఁడా తాను
తవ్వీనేలో ఇసుకపాఁతరలు తాను
పువ్వుఁబూరీ మోవిఁ దేనె వుబ్బీ మదనకళలు
రవ్వగాఁ జూతము తనరాజస మంతయును ॥నాపై॥

కాఁగిలేమి దవ్వా కలయకున్నాఁడా తాను
లోఁగక సిగ్గులేఁటికో లోఁచీ నేఁడు
యేఁగ కలమేల్మంగను ఇట్టె శ్రీవేంకటేశుఁడు
చేఁగదేర నన్నుఁగూడె చెలఁగుద మికను ॥నాపై॥ 392

లలిత

నెరజాణవు కడునేర్పరివి
మరిగె నీకె నిన్ను మన్నించవయ్యా ॥పల్లవి॥

దొంతులువెట్టీఁ దొయ్యలి వలపులు
పంతపుమాటలఁ బలుమారును
చింతలచిగురులు సిగ్గుల నమ్మి
చెంతఁజేరి మచ్చికఁగొనవయ్యా ॥నెర॥

గంపల ముంచీ కాంత కోరికలు
సొంపులచూపులఁ జొక్కుచును
ముంపులతేనెలు మోవినె కురసీ
జంపులేక కడుఁజవిగొనవయ్యా ॥ నెర ॥

వుయ్యాలలూఁగీ నుదుటుఁదమకమున
నెయ్యపువెరగుల నిక్కుచును
యియ్యెడ శ్రీవేంకటేశ యలమేల్మంగ
చెయ్యారఁ గూడీని చేకొనవయ్యా ॥ నెర ॥ 393

పాడి

ఎంత నేరుచుకొన్నాఁడే యీతఁడు తాను
సంతోసపుగుక్కిళ్లు చవిగొనీఁ దాను ॥ పల్లవి ॥

కన్నులనాచూపు తన్నుఁ గాఁడిపారీనఁటాను
వున్నతి నొడ్డించుకొనీ నూరకే తాను
చిన్నినెలవినవ్వులు చిమ్మిరేఁచీనఁటాను
సన్నలనే బొమ్మలను జంకించీఁ దాను ॥ ఎంత ॥

నంటున నామాటలు నాములెక్కీనంటాను
గొంటరియై మంతరించుకొనీనే తాను
కంటగించి కొనగోరు కడువాఁడియంటాను
తుంటరితనాన జోడుదొడిగీనే తాను ॥ ఎంత ॥

వలుదచన్నులు రాలవంటివేయంటాను
[1]వెలయఁగఁ గప్పురాన వేసీనే తాను
అలమి(మె?) శ్రీవేంకటేశుఁ డలమేలుమంగను నేను
వలపులకతలకు వచ్చెవెట్టీఁ దాను ॥ ఎంత ॥ 394

1. కర్పూరము రాతిని కరిగిస్తుందనీ, పగిలిస్తుందనీ, అతికిస్తుందని కూడ జనశ్రుతి.

శ్రీరాగం

చతురులై నవారికి సరవులు దెలుసును
కతవలె విచ్చిపలుకఁగ నెట్టు వచ్చునే ॥ పల్లవి ॥

వలపులోపలిచేఁగ వదలనిఅడియాస
తలఁపులోపలితేట తరితీపు
పలుకులోపలి మేలు పచ్చికొనరులమాట
చెలుపులోపలిమించు సిగ్గుతోడినగవు ॥ చతు ॥

పాయపుఁబరిణామము పైకొన్నసరసము
కాయపుసొంపులపస గరగరిక
చాయలమొగముకళ చక్కనివాఁడిచూపు
ఆయములోపలిఅయ మంటుకొన్నకోరిక ॥ చతు ॥

కూటమిగలసొబగు గుద్దిగొన్నతమకము
మాటలలోనివేడుక మంతనము
పాటించి యలమేల్మంగపతి శ్రీవేంకటేశుఁడు
[1] నాటినేటిసుద్దులివి ననుపులోననుపు ॥ చతు ॥ 395

కేదారగౌళ

రావయ్యా లోనికి నీరమణి నేను
సేవలెల్లాఁ జేసే నీవు చిత్తగించు మిఁకను ॥ పల్లవి ॥

కూరిమిసతిఁగనక కొసరితి నిఁ(నిం?)తేకాక
సారెసారె నిన్ను దూరఁ జలమా నాకు
వోరుతువుగనక నిన్నొరసిచూచితిఁగా క
నేరములు నీపై వేయ నెపమా నాకు ॥ రావ ॥

1. 'నాఁటినేఁటి' అని యుండదగు.

చనవరిఁగనక నే సన్నలు సేసితిఁగాక
పవివడి జంకించఁ బంతమా నాకు
యెనలేనివేడుకల నింపులు చల్లితిఁగాక
పెనఁగి నీతో నంతబిరుదా నాకు ॥ రావ ॥

చంచులఁ గాఁగిలించఁగా చన్నుల నొత్తితిఁగాక
మించి మేలమాడ మందెమేళమా నాకు
యెంచఁగ శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
కొంచక కూడితి విదె గుఱుతా నాకు ॥ రావ ॥ 396

రేకు 1267 ముఖారి

కడుఁగడుమేలుదానఁగనక నేఁ జెనకుదు
యెడయ కేమందువో యేమిసేతునయ్యా ॥ పల్లవి ॥

చన్నుల నిన్నొత్తఁగా చలమరినందువో
కన్నుల సారెఁ జూడఁగా గబ్బినందువో
పన్ని నీతోఁ బెనఁగితే పంతగత్తెనందువో
ఇన్నిటా నీమనసెట్టో యేమిసేతునయ్యా ॥ కడుఁ ॥

కిలకిలనవ్వఁగాను కేరడములందువో
సొలసి చేయివట్టితే [1]జూటనందువో
పిలిచి మాటాడితేను పెనుబట్టడి యందువో
యెంమి నీచిత్తమెట్టో యేమిసేతునయ్యా ॥ కడుఁ ॥

అలరి మోవెడుగఁగా [2]నాసోదకత్తెందువో
తెలిసిఁ గాఁగిలించఁగా దిట్టనందువో
కలసితి వలమేల్మంగను శ్రీవేంకటేశుఁడ
యిల నీతలఁపు లెట్టో యేమిసేతునయ్యా ॥ కడుఁ ॥ 397

1. జూటు+అవి+అందువో. 2. ఆసోదకత్తె+అందువో

మాళవిగౌళ

ఎందరిఁ బెండ్లాడేవు ఇంకా నీవు
  కందువ నీకు ముఁ(ముం?)జేతికంకణమాయను ॥ పల్లవి ॥

చెప్పరానివూడిగాలు నేసినేసి నీకు నాపె
  దెప్పరాన మోహపుదేవులాయను
  యెప్పుడు చూచిన నీతో నేకతములెల్లా నాడి
  అప్పసము వురముపై హారము నీకాయను ॥ ఎంద ॥

అంచెల నాపె నీకు నాకుచుట్టి ఇచ్చిఇచ్చి
  వంచనతోఁ గడుఁజనవరి యాయను
  కొంచక నీపాదాలు కూరిమితో నొత్తి మేలు
  నించి నీకు నరచేతివిమ్మపండాయను ॥ ఎంద ॥

నెక్కొని యలమేల్మంగ నీకాఁగిటఁ గూడికూడి
  చొక్కిచొక్కి పాయరానిచుట్టమాయను
  ఇక్కడ శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
  నిక్కి తానెనసి తోడనీడ నీకాయను ॥ ఎంద ॥ 398

పాడి

చెప్పఁగదే వేడుకయ్యీ చెలులకెల్లా మాకు
  చెప్పరానిచేఁత లేమి నేసెనే నీకు ॥ పల్లవి ॥

చెలరేఁగి లోలోనే చిరునవ్వులు నవ్వేవు
  అలరి నీరమణుఁ డేమనెనే నీతో
  తలఁచుకతలఁచుక దైవారేవు కళలు
  మలసి తానెంత నిన్ను మన్నించెనే ॥ చెప్పఁ ॥

చొక్కుచు నలుదిక్కులు చూచిచూచి వేదకేవు
యిక్కువ నడియాఁ మేమిచ్చెనే నీకు
మొక్కిమొక్కి గుట్టుతోడ మునుకొని మెచ్చేవు
చక్కఁగ నీ కాతఁ డెంతచనవు లొసఁగెనే ॥ చెప్పఁ ॥

చెమటచిత్తడితోడ సిగ్గువడి వుందానవు
సమరతుల నీకెంత చవిచూపెనే
అమరె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
తమిఁ గూడి విన్ను నెంత తనివి నొందించెనే ॥ చెప్పఁ ॥ 399

నీలాంబరి

అన్నియుఁ దనకు నాకు నమరియున్నవి నేఁడు
యెన్నికల కెక్కెఁ బతి నీడకు రమ్మనవే ॥ పల్లవి ॥

చనవుగలచోటను సరసము చవులౌను
మనసెనసినచోట మాట లింపౌను
ననుపులయినచోట నవ్వులు ప్రియములౌను
వినయముచూపేచోట వేడుకలౌఁ జెలిమి ॥ అన్ని ॥

కూడివున్నచోటను గుదిగొను వలపులు
వాడిక లబ్బినచోట వసమౌ రతి
పాడి నెరపేటిచోట పంతములు సమకూరు
యీడై వుండినచోట హెచ్చుఁ దమకములు ॥ అన్ని ॥

సమ్మతియయినచోట సతమౌను కాఁపురము
నమ్మికైనచోటను నంటు లీడేరు
నెమ్మి శ్రీవేంకటేశుఁడు నే నలమేలుమంగను
వుమ్మడి నన్నేలె నిఁక నొనరు సంతోసము ॥ అన్ని ॥ 400

## రీతిగౌళ

చెప్పరానినేరుపులచేఁతలాఁడివి
నెప్పున నివి యెన్నఁడు నేరుచుకొంటివే ॥ పల్లవి ॥

చేతులెత్తి మొక్కేవు చేరి కొలువుసేసేవు
యేతులకుఁ గానుకలే ఇయ్యవచ్చేవు
కాతరించి పలికేవు కడుఁదమిరేఁచేవు
యీతల నీరమణుని నెంతపొదిగేవే ॥ చెప్ప ॥

మంచిమాట లాడేవు మచ్చికలు చల్లేవు
కొంచక వద్దఁ గూచుండి కొప్పు దువ్వేవు
ఇంచుకంత నవ్వేవు ఇచ్చకమే నెరపేవు
మంచముపై పతి నెంత మరిగించుకొనేవే ॥ చెప్ప ॥

కొచ్చికొచ్చి చూచేవు గుబ్బలనే వొత్తేవు
పచ్చిగా రతులఁ గూడి భ్రమఇంచేవు
అచ్చపుశ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
యిచ్చల నన్నిటఁ దేలె నిందు కెంత మెచ్చేవే ॥ చెప్ప ॥ 401

## సామంతం

చెప్పరే యీమాట చెలులాల విభునికి
చిప్పిలి నేనైతేను సిగ్గుతో నుందానను ॥ పల్లవి ॥

విరుల వేసినవేటు వేడుకలు పుట్టించె
తొరలి నవ్విననవ్వు దొమ్మిసేసెను
మరలిచూచినచూపు మనసెల్లాఁ గరఁగించె
యిరవాయఁ దనవలపెట్టోర్వవచ్చునే ॥ చెప్ప ॥

పెదవిపై సన్నలు ప్రియములు నిండించె
వుదుటుజంకెన రతి నుబ్బులు రేచె
పొదిగొన్నతమకము పొంచి తమకము నించె[1]
ఇదె తననేరుపు లేరీతి మఱతునే ॥ చెప్ప ॥

చేరి తనమైసోఁకులు చెమటలు గారించె
సారెఁ దనపొందులు చవులు వెంచె
కోరి యలమేల్మంగకుఁ బతి శ్రీవేంకటేశుఁ-
డీరీతి నన్నుఁగూడె నిఁక నేమిసేతునే ॥ చెప్ప ॥ 402

రేకు 1268 దేసాళం

వేరే నేము నేసేటివిన్నపము లేమున్నవి
చేరి నీవే జవరాలిఁ జిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

జలజలరాలీని సతికొప్పున విరులు
నెలవులఁ జిందీని చిరునవ్వులు
నిలువున వడిసీని నిండాఁ బెఁ(బెం?)జెమటలు
కలికివలపు నీవే కనుఁగొనవయ్యా ॥ వేరే ॥

ముక్కున నిట్టూర్పులు మునుకొని నిగుడీని
చెక్కులపైఁ బులకలు చిమ్మరేఁగీని
జక్కవచన్నులమీఁద జారీఁ బయ్యదకొంగు
పక్కన నీమనసారఁ బలికించవయ్యా ॥ వేరే ॥

తేటలుగాఁ బెదవిపైఁ దేనియ లూరీని
కోటిసేయ మోమున సిగ్గులు మించీని
యీటున శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
గాఁటానఁ గూడితి విట్టె కరుణించవయ్యా ॥ వేరే ॥ 403

1. తమకము తమకము అని పునరుక్తి. ఒక తమకమున కింకొకతమకము కారణము.

నాదరామక్రియ

మూరెఁడుగొప్పుతోడిముద్దరాలికి
చీరుమూరాడీ వలపు చిత్తగించవయ్యా ॥ పల్లవి ॥

కంచపుమోవి చూపి కాఁగిలించుమని నీకు
లంచమిచ్చీ వదివో లలితాంగి
కొంచక పయ్యదలోనిగుబ్బలు గానుకవట్టీ
పంచనతో మొక్కీ నాకెవంక చూడవయ్యా ॥ మూరెఁ ॥

చిక్కఁగా నవ్వులునవ్వి సిగ్గులువడుకొంటాను
చక్కెరమాఁట లాడీ జవరాలు
తక్కక కొలువు సేసి దండమండి తమిరేఁచి
చెక్కునొక్కీ వేఁడుకొనీ నేసవెట్టవయ్యా ॥ మూరెఁ ॥

చల్లనిచూపులఁ జూచి సన్నలనే రతులకు
మెల్లనే పిలిచీ నలమేలుమంగ
యిల్లిదె శ్రీవేంకటేశ యింతలో నీవు గూడఁగా
చల్లీ నీపై సరసము చనవియ్యవయ్యా ॥ మూరెఁ ॥ 404

భైరవి

నేసవెట్టి మోము చూపి చెలిసిగ్గు దేర్చితివి
లేసుల నీగుణాలెన్ని లెక్కవెట్టేమయ్యా ॥ పల్లవి ॥

నెలఁతను లాలించ నీవే నేరుతువు
తలకొని పొందు సేయఁ దగుదువు
కలసి మెలఁగేయందు కడుజాణ వౌదువు
పొలసి విన్నెంతని పొగడేమయ్యా ॥ నేస ॥

మాటలనే చొక్కించి మరిగించుకోఁగలవు
మేటితనముల మంచిమెరవణివి
చాటువగా వలచితే చనవులియ్యఁగలవు
తేటగా నీమహి మెట్టు దెలిసేమయ్యా ॥ నేన ॥

నవ్వులనే నమ్మించి ననుచఁజేసుకొందువు
నివ్వటిల్లఁ గూడి మేలునెరపుదువు
యివ్వల నలమేల్మంగనేలిన శ్రీవేంకటేశ
చివ్వన నీవిద్య లెట్టు చెప్పఁగలమయ్యా ॥ నేన ॥ 405

ఆహిరి

చెప్పినట్టు సేయనా చెల్లఁబో నేను
కప్పురమిచ్చి యేల కాఁక రేఁచీనే ॥ పల్లవి ॥

వింతవింతమాట లాడి వేడుకవాటలు వాడి
యెంతేసి సేసి నన్ను నెలయించీనే
మంతనావఁ గూచుండి మర్మములు ముట్టిముట్టి
దొంతివెట్టి వలపేల తూరుపెత్తీనే ॥ చెప్పి ॥

సారె సారె నన్నుఁ జూచి చక్కఁదనాలకు లాచి
మేరమీరి నాతోనేల మేకు సేసీనే
నేరుపుతో నవ్వినవ్వి నెయ్యములు చల్లి చల్లి
గోరగీరి వావులేల కుప్పసేసీనే ॥ చెప్పి ॥

వచ్చివచ్చి కాఁగిలించి వాడికలెల్లా నించి
మెచ్చిమెచ్చి నాతో నెంత మేలమాడీనే
యిచ్చట శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
కొచ్చికూడి రతులేల గుదిగుచ్చీనే ॥ చెప్పి ॥ 406

మంగళకౌశిక

మేలుమేలు నీగుణాలు మెచ్చితిమయ్యా
యీలాగుల నీకుఁ జేతులెత్తి మొక్కేమయ్యా ॥ పల్లవి ॥

మంతనాన మాటలాడి మనసు సోదించవచ్చే -
వింత నే నెఱఁగనా యేమయ్యా
సంతోసాన నవ్వు నవ్వి సమతు సేసుకొనేవు
చెంత నీవేమి సేసినాఁ జెల్లునయ్యా ॥ మేలు ॥

కొంగువట్టి తీసి దండఁ గూచుండఁబెట్టుకొనేవు
అంగడిఁబెట్టేవా వలపౌనయ్యా
వుంగరము వేలఁబెట్టి వొద్దికఁ బెండ్లాడేవు
సంగతెల్లాఁ గంటి మిట్టె జాణవౌదువయ్యా ॥ మేలు ॥

మొగము దప్పకచూచి మోవితేనె లానేవు
మొగసక్కెఁదవు విన్న నేమనేమయ్యా
జిగి నలమేల్‌మంగను శ్రీవేంకటేశుఁడవు
తగిలి నన్నేలితివి తగుఁదగునయ్యా ॥ మేలు ॥ 407

శ్రీరాగం

ఎన్నఁడు నేరుచుకొంటి వీచేఁతలు
సన్నల చాయల నేల చవులు రేఁచేవే ॥ పల్లవి ॥

పెదవిపై తములముబేఁటులు రాలఁగాను
యెదిరించి పతితోడ నేమినవ్వేవే
వదలుఁబయ్యెదతోడ వాసనచెమట గార
సదరాననే యెంత సరసమాడేవే ॥ ఎన్నఁ ॥

చెక్కులవెంటను పెఁ(పెం?)జెమటలు గారఁగాను
మక్కువతో నేడకేడ మాటలాడేవే
నిక్కినిక్కి చూచుకొంటా నివ్వెరగు నొందుకొంటా
మక్కళించి పతినెంత మరిగించేవే ॥ఎన్నఁ॥

చలిమీ బలిమీ నిట్టె చన్నుల నొరసుకొంటా
కలికితనాల నెంత కరఁగించేవే
అలమేలుమంగను నే నరఁడు శ్రీవేంకటేశుఁ-
డెలమి నన్నేలినాఁడు యింక నేమనేవే ॥ఎన్నఁ॥ 408

రేకు 1269 బౌళి

ఏల లోఁగేవే పతి నేమి నేసినా నేమాయ
మేలుగలదానవు మెరయఁగవచ్చును ॥పల్లవి॥

పంతమాడరాదుగాని పలుమారుఁ జెలులకు
చెంతనుండి విన్నపాలు నేయవచ్చును
వింత చూపరాదుగాని విభునితో సారెసారె
సంతోసానఁ గూరిములు సాదించవచ్చును ॥ఏల॥

కక్కసించరాదుగాని కడుఁదమకముతోడ
చెక్కునొక్కి కొనగోరఁ జిమ్మవచ్చును
వెక్కసాలు వద్దుగాని వెస విమ్మపంట వేసి
నిక్కిచూచి లాకొట్టులు నెరపఁగవచ్చును ॥ఏల॥

పెనఁగరాదు బీరముతోఁ గాఁగిలించి
వొనరఁగ నీచన్నుల నొత్తవచ్చును
యెనసె శ్రీవేంకటేశుఁ డిట్టె యలమేల్మంగవు
ననిచి యీతనితోడ నవ్వు నవ్వవచ్చును ॥ఏల॥ 409

రామక్రియ

హత్తి నీకె దక్కెనదె ఆతఁడు నేఁడు
పొత్తులమొగఁ డాతఁడు పొలఁతులకు ॥పల్లవి॥

మంతనాన నేమని మాటలాడేవే
కాంతునిమనసు నీవు కంటివటవే
పంతాలతో నీవేల బయలీఁదేవే
బంతివలపులవారు పదివేలు గలరే ॥హత్తి॥

నాటుకొన సారెనేల నవ్వు నవ్వేవే
జూటరి యాతఁడు నీకు సులభుఁడటే
మేటివై నీవెంత యెమ్మెలుసేసేవే
కూటమినతు లెంచితే కోట్లున్నారే ॥హత్తి॥

పలుమారు నీవేల గుబ్బల నొత్తేవే
బలిమి శ్రీవేంకటేశుఁ బైకొనేవటే
అలమేలుమంగపతి యతఁడు నన్నేలినాఁడు
యిల నింకా మనబోఁటు లెందరైనాఁ గలరు ॥హత్తి॥ 410

కాంబోది

చెలులము ముందుగానే చెప్పేము బుద్దులు నీకు
చెలఁగి సేవసేయవే చిత్తమురాఁ బతికి ॥పల్లవి॥

పొంచి కొంగువట్టితేను బొమ్మల జంకించకువే
కొంచక మోవెదిగితే గుంపించకువే
అంచెల గుబ్బలంటితే నానలు వెట్టకువే
మించి నీమగఁడు కడుమేలువాఁడే నీకు ॥చెలు॥

చెనకితే నాతనితో సిగ్గులుపడకువే
పెనఁగవచ్చితే నీవు బిగియకువే
యెనసి నవ్వితే నందు కెగ్గులువట్టకువే
ఘనుఁడు నీపై బత్తిగలఁడే యెపుడు ॥ చెలు ॥

పలుమారుఁ జూచితేను పదరి దూరకువే
అలమితే రతులను నలయకువే
అలమేలుమంగపతియైన శ్రీవేంకటేశుఁడు
యిల నిన్ను నేలె నీకు యిచ్చకపువాఁడే ॥ చెలు ॥ 411

భూపాళం

చెలియ నీ వెన్నాళ్లైనాఁ జిన్నదానవా
మలసి నీమగనితో మాటలాడఁగదవే ॥ పల్లవి ॥

మిక్కిలి నీచన్నులు మీఁదమీఁదఁ బెరుగఁగా
గక్కునఁ బయ్యదనేల కప్పిపెట్టేవే
తక్కక నీజవ్వనము తతి గొనసాగఁగాను
చెక్కిటిచేతితోనేల సిగ్గులువడేవే ॥ చెలి ॥

ముట్టి మదనకళలు మోమున నిండఁగాను
యిట్టె చేతిమాటున నేమిసేసేవె
దట్టమైనవలపులు తలఁపులో నుండఁగాను
నట్టనడు మఁ(మఁ?)దరలో నవ్వు లేమినవ్వేవే ॥ చెలి ॥

చొప్పులెత్తి తమకము చూపులనే కావఁగా
చిప్పిలుఁజెమట నంత చిమ్మిరేఁగేవే
అప్పుఁడు శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
ముప్పిరిఁ గూడితి రింకా మూసి మంతనమేలే ॥ చెలి ॥ 412

ధన్నాసి

ఇట్టె నాపెఁ జేసితి విఁ(విం?)తమోహము
నెట్టనఁ దారుకాణాయ నీకు నాకు మోహము ॥ పల్లవి ॥

చేయఁజేయ నేస్తములఁ జేగలెక్కె మోహము
పాయక కాచుకుండితేఁ బదనెక్కె మోహము
చాయలాను సన్నలాను చవులుట్టు మోహము
వేయువేయు వినయాల వేడుకలౌ మోహము ॥ ఇట్టె ॥

కుమ్మరింపుఁజూపుల (?) గుదిగొను మోహము
సమ్మతించి పెనఁగితే జడిగొను మోహము
దిమ్మరేఁగఁ జెనకితే తీపులెక్కె మోహము
పమ్మినసరసములఁ బచ్చిదేరు మోహము ॥ ఇట్టె ॥

కూడఁగూడఁ గాఁగిటిలోఁ గొనసాగు మోహము
జోడై వరతులనుఁ జుట్టుకొను మోహము
వీడనియలమేల్మంగవిభుఁడ శ్రీవేంకటేశ
వాడికనీసతులకు వరుసాయ మోహము ॥ ఇట్టె ॥ 413

పాడి

పదరి నీకిట్టె విన్నపములు సేయఁగనేల
సుదతి నీదేవులట సొంపులు వుట్టీని ॥ పల్లవి ॥

కోరి చెలి యేపొద్దు నీకొలువు సేయఁగాను
తారుకాణై నీకు నీకే దయవుట్టీని
వోరుపుతో నప్పటి నీవూడిగాలు చేయఁగాను
నేరుపుతో నీమనసు నీకే కరఁగీని ॥ పద ॥

వనిత నీపాదాలకు వంచనతో మొక్కఁగాను
కనికరమున నీవే గారవించేవు
పెనఁగిపెనఁగి నీకుఁ బ్రియములుచెప్పఁగాను
వివి వివి నీకంతలో వేడుక వుట్టీని ॥ పద ॥

మంతనాన నుండి యాకుమడచి నీకియ్యఁగాను
సంతోసాన నాపెమోవి చవులయ్యీని
ఇంతిలో శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
దొంతి సేసపెట్టి నీపొందులు జరగీని ॥ పద ॥ 414

రేకు 1270 లలిత

సరసుఁడ వన్నిటాను[1] సర్వజాణవు
తరుణిమీఁదట దయదలఁచఁగవలదా ॥ పల్లవి ॥

చిగురుఁబెదవులనుఁ జెప్పె నీకుఁ బ్రియములు
మొగము చూచినప్పుడే మొక్కె నీకును
తగులు గావలెనంటా దండనే కొలువుసేసె
మగిడి యింతటనైనా మన్నించవలదా ॥ సరి ॥

కలికికనుచూపులఁ గడు నిన్నుఁ బూజించె
నెలవినవ్వులఁ బ్రేమ చిమ్మిరేఁచెను
నొలయుచుఁ గుచములు నూదిదలుగాఁ బట్టె
తలఁపెఱఁగిం చాకె నాదరించఁగవలదా ॥ సరి ॥

కోరి చుట్టరికములు కూడఁజెప్పె నిందాఁకా
చేరి కాఁగిటిరతుల సేవసేసెను
యీరీతి శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
సారెఁ జెనకే విట్టే చనవియ్యరాదా ॥ సరి ॥ 415

---

1. 'సర్వజాణవు' వంటిచిల్లరదోషముల కీవాఙ్మయమున పట్టింపులేదు.

వరాళి

వినవయ్య నీదేవుల వేడుకైన సుద్దులు
పెనగొన్నమచ్చికలఁ బెచ్చువెరిగీని ॥ పల్లవి ॥

కోమలి నీగుణములు కొనియాడుకొంటాను
నామువార సెలవుల నవ్వు నవ్వీని
ఆముక నీరూపు మతి నట్టే తలఁచుకొంటాను
వేమరు సంతోసాన వుబ్బువీఁగీని ॥ విన ॥

నెట్టుకొని చెలులతో నీసుద్దులు చెప్పుకొంటా
గుట్టుతో లోలోనే సిగ్గువడీని
దట్టపుటాసల నీకుఁ దా నెదురుచూచుకొంటా
వొట్టుక మనోరథాల నోలలాడీని ॥ విన ॥

నెమ్మదిఁ దెరమాటున నీమాటలే వినుకొంటా
చెమ్మఁజెమటలచేతఁ జెలరేఁగీని
యిమ్ముల శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
కమ్మి నీ విట్టె కూడఁగాఁ గడుమెచ్చీని ॥ విన ॥ 416

దేశాక్షి

మేలు మేలే నీపగటు మెచ్చితి మిందరమును
యేలాటాలాడేవు కడు నెంతదంటవే ॥ పల్లవి ॥

జక్కవలవంటివి నీచన్ను లతఁ డంటెనంటా
పక్కన జంకించే వెంతపంతగత్తెవే
తొక్కెఁ బాదమంటా నూఁదుచు గోర నదిమేవ
చిక్కించుక యెటువంటిచేఁతలాఁడివే ॥ మేలు ॥

మొగము చూచితేనే మోహించెను నీకంటాను
తగులనాదే వెంతయాతరిదానవే
వెగటునఁ దామరను వేసెనంటా (టాఁ?) బులిసేవు
యెగసక్కేలకు నీ వెంతకతకారివే ॥ మేలు ॥

ఆసతో శ్రీవేంకటేశుఁ డట్టె నిన్నుఁ గూడెనంటా
వేసాలుసేసే వెంతవిత్తరాలవే
బాసతో నలమేల్మంగపతి యీతఁడు మమ్మేలె
నీసుద్దులే చెప్పే వెంతనెరజాణవే ॥ మేలు ॥ 417

## పళవంజరం

చెప్పవే నాతోనేల సిగ్గువదేవు
కప్పురగంది నీచెలికత్తెఁగానా నేను ॥ పల్లవి ॥

చెలరేఁగి నీవలపు చెక్కులవెంటఁ గారీ
చెలియరో నీపతికిఁ జెప్పుదునటే
విలువునఁ దమకము నిట్టూర్పులై మించీ
పిలుచుక వత్తునటే ప్రియుని నీదకును ॥ చెప్ప ॥

అట్టె విన్వెరగు నీపయ్యెదతోనే జారీని
చుట్టపునీవిభునికిఁ జూపుదునటే
గుట్టుతోడఁ బులకలు గుబ్బతిలీఁ జెక్కులను
దట్టపునీపొందులు తలఁపింతునటవే ॥ చెప్ప ॥

చేవమీరి నవ్వులు నీసెలవులవెంటఁ జిందీ
శ్రీవేంకటేశుఁడు నిన్నుఁ జెందెనటవే
నీ వలమేలుమంగవు నెక్కొని(నె?) నీప్రియములు
సేవసేనే మీకు నేను చెప్పఁగదవే ॥ చెప్ప ॥ 418

నాదరామక్రియ

ఎంతటిజాణవే చూడ నిటులుండానవుగాక
సంతోసాన నాతని నీవసము సేసుకొంటివే ॥ పల్లవి ॥

నిమ్మపంటఁ గొని వేసి నేరుపుతో సన్న సేసి
కమ్మర విభుని నెంత కరఁగించేవే
సమ్మతించ మాటలాడి సంగడిఁ గూడిమాడి
దిమ్మరేఁచి రతులకు దిద్దుకొంటివే ॥ ఎంత ॥

వీడెము చేతికిచ్చి వేమరుఁ గాఁగిటఁ గుచ్చి
వాడికచేఁతల నెంతవలపించేవే
వేడుకతోఁ గొప్పు దువ్వి పంతగా నెలవి నవ్వి
వోడక నీవద్దనుండ నొడఁగూర్చుకొంటివే ॥ ఎంత ॥

చనుమొనలు దాఁకించి సారె మోవి సోఁకించి
యెనసి శ్రీవేంకటేశు నెలయించేవే
అనిశము నంది పొంది అలమేల్మంగ వితఁడు
వను నేలె నీవూ మన్ననలు గైకొంటివే ॥ ఎంత ॥ 419

ముఖారి

వీఁపుగానర్చాఁగా దాఁగేవిద్య లేఁటికే
యేపున మాముందర నీవెంతకెంత సేసేవే ॥ పల్లవి ॥

చిమ్మిరేఁగ వలచియు సిగ్గువడనేమిటికే
వుమ్మడిఁ దొడమీఁదఁ గూచుండువుగాక
కొమ్మచేఁ బిలువనంపి కొంకుఁగొన రేఁటికే
లెమ్మని విభునిఁ గాఁగిలింతువుగాక ॥ వీఁపు ॥

వొక్కపీఁటపైనుండి వొడ్డుకొననేఁటికే
చొక్కమైనమోవి చవిచూతువుగాక
పెక్కుసరసము లాడి బిగియఁగనేఁటికే
జక్కవచన్నుల నొత్తి సాదింతువు గాక ॥వీఁపు॥

ఆసతోఁ బెండ్లాడి మరి యలయఁగనేఁటికే
సేసవెట్టి రతుల మెచ్చింతువుగాక
లాసి నన్ను నేలినాఁ డలమేలుమంగను నేను
యీసరి శ్రీవేంకటేశు నెనతువుగాక ॥వీఁపు॥ 420

## 1271 నుండి 1280 వరకు 10 రేకులు లేవు.

రేకు 1281 దేసాళం

నీ వన్నిటా జాణవు నీకుఁ జెప్పేమా బుద్ధి
సేవనే శాపెను మెచ్చఁజేతువుగాక ॥పల్లవి॥

దొరపాటివనితలు దూరుదురా పతులను
తొరలుచుఁ గొసరియాడుదురుగాక
మరిగినచోటను మరి యెగ్గువట్టుదురా
వొరసి గోరగీరినా నోరుతురుగాక ॥నీవ॥

వుత్తమనాయికైనది వుదుటున జంకించునా
చిత్తమురా వినయమే సేసుఁగాక
హత్తినట్టిపొందులకు నడ్డమాఁక లున్నవా
బత్తి మీఁదమీఁద రేఁచి బలియించుఁగాక ॥నీవ॥

పట్టపుదేవులు మరి పంతాలు నెరపునా
చుట్టమై ఇచ్చకములే చూపుఁగాక
యిట్టె శ్రీవేంకటేశుఁ డిన్నిటాను నిన్ను నేలె
వొట్టినసంతోసాన నుందువుగాక ॥నీవ॥ 421

రామక్రియ

కట్టఁగడ నూరకుండి కట్టుకొనే దేమున్నది
చుట్టాలసురభిపై చొక్కించరాదా ॥ పల్లవి ॥

సారెసారె నిన్నుఁ జూచి సతి మరఁగున నుండీ
చేరఁదేసికన్నులచెలియ
యీరీతి యాఁకరిఁ దాను యీకెయావ యెంతో
కోరినకోరికలెల్లాఁ గొనసాగించరాదా ॥ కట్టఁ ॥

యెట్టనెదుటనే వుండి యిదివో కొలువుసేసీ
పట్టెఁదేసిగుబ్బలపడఁతి
నెట్టుకొన్నవలపుతో బట్టబయలీఁదీఁ దాను
యిట్టె యాపెనేస్తము లీడేరించరాదా ॥ కట్టఁ ॥

చేఁగదేర నింతలోనె చెలి నీవద్దఁ గూచుండె
కాఁగెఁదేసిపిసుఁదులకలికి
వీఁగక శ్రీవేంకటేశ వెలఁది నిన్నుఁ జెండాడె
మాఁగినమోవి యొసఁగి మన్నించరాదా ॥ కట్టఁ ॥ 422

మాళవిగౌళ

దొరసి నీవెంత సిగ్గుతోడ మూసి దాఁచినాను
దొరయైనవావిచేఁత తుదకెక్కకుండునా ॥ పల్లవి ॥

మంతనాన నీవు దను మన్నించినమన్ననలు
చెంతనున్న చెలులతోఁ జెప్పుకొన్నది
వింతలుగా వారివారు వీదులవీదులఁ దమలోను
యింతికే వలతువంటా నెంచుకొంటానున్నారు ॥ దొర ॥

---

క్రిగీతగలతావున 'సా' లో రేకు దుంకపడియున్నది.
క్రిగీతలగలవానిలో 'లోను' అనునది పూర్తిగ దెబ్బతిన్నది. తక్కినవి చిహ్నముతో వస్పష్టములు.

నగరిలో నీవుఁ దానూ నవ్వినవవ్వు లాకె
  నిగిడి చిలుకకును నేరిపెనట
  వాగి నాదండనుండినవూరచిలుకలు నేర్చి
  పగలు రేయును నవే పలుకుతా నున్నవి ॥దొర॥

పరగ నీకూటములు పాటలుగాఁ బాడఁగాను
  విరతి నచ్చరలెల్లా నేరుచుకొని
  సిరులు నన్నేలినట్టి శ్రీవేంకటేశ్వర
  ధరలో గీతాలుగా సంతతముఁ బాడేరు ॥దొర॥ 423

ఆహిరినాట

ఎంత మందెమేళమని యెంచకు మిఁక
  మంతుకెక్క [1] వలచాపె మరి యేమిసేసును ॥పల్లవి॥

తలఁపులు లోలోనే తతిగొని రేఁచఁగాను
  సొలపి చూడకెట్టుండు సుదతి నిన్ను
  పెలుచఁ దమకములు బెరసి గుబ్బతిలఁగా
  మెలమిఁ బైకొనక యెట్టోర్వవచ్చును ॥ఎంత॥

ఆడుకోలు మాటలు యాసలు రేఁచఁగాను
  వేడుకపడ కేలుండు వెలఁది నీకు
  యీడుజోడై నవలపు లెచ్చరికసేయఁగాను
  తోడఁదోడఁ గోరికలు తొడర కేలుండును ॥ఎంత॥

తనివోని జవ్వనము తరపులు వెట్టఁగాను
  పెనఁగికూడకెట్లుండు ప్రియురాలు
  యెనసితివి శ్రీవేంకటేశ యిన్నిటా నీకెను
  మనసు నిలుప నెట్టు మరి వసమౌను ॥ఎంత॥ 424

1. వలచి+ఆపె

శ్రీరాగం

నీచిత్త మెట్టున్నదో నే నెఱఁగను
    చేచేత నెప్పుడూ నీసేవ సేసేదానను ॥పల్లవి॥

పెక్కుమాట లాడితేను పెనఁగయ్యీ యందువో
    గక్కన నూరకుండితే గర్వ నందువో
    నిక్కి చూచితే నెంత సిటుచూపి నందువో
    గుక్కని నాలో నేనే గుట్టుతో నుండానను ॥నీచి॥

ఇంతలో నీకు మొక్కితే నేమిగోరీ నందువో
    మంతనానకు వచ్చితే మరేమందువో
    చెంతనుండి వచ్చితేను చిత్తిణి [1] ఇదెందువో
    యింతేసి కోపక నాయిచ్చనే వుండానను ॥నీచి॥

కడుబత్తిసేయఁగాను కలకారి యందువో
    విడెము విన్నదుగఁగా వేసాలందువో(వో?)
    యెడనెడ శ్రీవేంకటేశ నను నేలితివి
    వొడఁబడి నీరతుల నొద్దికై వుండానను ॥నీచి॥ 425

మధ్యమావతి

ఎటువంటివలపులో యెంతభాగ్యమో
    యిటువంటిసరసత లిద్దరికిఁ దగును ॥పల్లవి॥

సరికిబేసికి నాదేసరసపుమీమాటలఁ
    గురిసీని తేనెలు గుబగుబను
    మరలిమరలిచూచేమచ్చికమీచూపులఁ
    దొరలీని వెన్నెలలు తోరఁదోరనే ॥ఎటు॥

---

1. ఇది+అందువో.

సన్నలఁ జాయలఁ జల్లేసముకపుమీనవ్వుల
మిన్నక కప్రాలు చిందీ మీఁదమీఁదను
తన్నుఁదానే గుబ్బతిలేతనియనిమీసిగ్గుల(ఁ?)
దిన్నలై చూపట్టీ ముత్తెపురాసులు ॥ఎటు॥

చలిమిబలిమిఁ గూడేజంటలమీచెఁకుం
కొలఁదిమీర జారీఁగుంకుమరసాలు
కలసినమీచుట్టరికములు శ్రీవేంకటేశ
తలకొనీ వేడుకలతిరితీపులు ॥ఎటు॥ 426

రేకు 1282 రామక్రియ

అతిరాజసపువిభుఁ డాతఁడుగదే
రతి మెప్పింతువుగాక రవ్వసేయనేఁటికే ॥పల్లవి॥

కలికితనాల మతిఁ గరఁగింతువుగాక
సళుపుచుఁ బతినేల జంకించేవే
తలఁపులోనే మెలఁగి తమిరేఁతువుగాక
పెలుచుఁదనాల నేల పెనఁగులాడేవే ॥అతి॥

సరసతల వలపుచవి పుట్టింతువుగాక
వొరసి యాతనినేల వుప్పతించేవే
వరుసవంతులు చూపి వసపరతువుగాక
తెరదీసి మరియేల తేలించేవే ॥అతి॥

కాయజకేలినే పీఛ కరుఁ జొక్కింతువుగాక
చాయలసన్నలనేల సాధించేవే
నాయెడ శ్రీవేంకటేశుఁ డిన్నిటాను విన్ననెరె
చేయి మీఁదాయ నేల సిగ్గులు వేంచేవే ॥అతి॥ 427

కన్నడగౌళ

ఏఁటికి సిరసువంచే వెదిరించి యాతనితో
మాఁటలాడఁగదవే మన్నించీ నతఁడు ॥ పల్లవి ॥

కొనచూపులనుఁ జూచి కాఁకిమిగొసరితేను
మనసు రంజిల్లును మగవానికి
వినయములే సేసి వేమారుఁ దగిలితేను
ననిచి మిక్కిలి లోలో నంటు సమకూరును ॥ ఏఁటి ॥

వాడికవలపు చల్లి పద్దఁ గొలువుసేసితే
వేడుకలు వుట్టును విభునికిని
పీడెమందుకొని కొంత వెల్లవిరిగా నవ్వితే
చూడఁజూడఁ దాయరాని చుట్టరిక మబ్బును ॥ ఏఁటి ॥

మచ్చికలే పచరించి మంతనానఁ బొదిగితే
యిచ్చక మవును శ్రీవేంకటేశ్వరునకు
పచ్చివట్టే వచ్చి కైవసమై మెలఁగితేను
మెచ్చు లిద్దరికి లోలో మిక్కుటమై యుండును ॥ ఏఁటి ॥ 428

బౌళి

ఇంత నిన్నుఁ [illegible]ఁ డెంతజాణఁడే
సంతోసా[illegible] వడుగ నోచెలియా ॥ పల్లవి ॥

చెక్కులఁ జారుఁ[illegible] వెమట
యెక్కుడఁ గరి[illegible] సిత
చొక్కటికరఁగుబ[illegible] మెఁగుల
పక్కన నీమేన నిండె[illegible] ॥ ఇంత ॥

మోవివసివాడులు మంచినచిరునవ్వులు
యేవిధాన నీవు గడియించుకొంటివే
చేవదేరేచెనకులు చిట్టుగందములును
సోవసోవసిగ్గులును సొంపుగాయనే ॥ఇంత॥

వింతవింతవాసనలు వేడుకమోముకళలు
యింతలో నెట్టువచ్చెనే యివిగో నీకు
చెంత నిన్నుఁ గాఁగిలించె శ్రీవేంకటేశ్వరుఁడు
సంతాన నీతిని పొందుపట్లు లాగాయనె ॥ఇంత॥ 429

ఆహిరి

ఏమిసేతునే యాతఁ డెట్టు వసమయ్యీనో
కామించి యున్నదానఁ గరుణించుమనవే ॥పల్లవి॥

తక్కక తనరూపము తలపోసేనంటినా
మిక్కిలిచక్కఁదనాలఘేఁటి యాతఁడు
చిక్కించుక యిట్టితనచిత్తము దెలిసేనంటే
గక్కన వూహించరానిగంభీరుఁ డాతఁడు ॥ఏమి॥

జడియక తనుమెచ్చి సారెఁ బొగడేనంటే
కడలేనిగుణసాగరుఁ డాతఁడు
తడయక యేపొద్దు తను సేవించేనంటినా
కడుఁగడురాజసపుఘనుఁ డాతఁడు ॥ఏమి॥

సరసపుమాటలు సారె నాడేనంటినా
సరిలేనియట్టినెరజాణఁ డాతఁడు
బెరసి నన్నేలె తమఁ బేరుకొనేనంటినా
గరిమల శ్రీవేంకటవిభుఁ డాతఁడు ॥ఏమి॥ 430

గంభీరనాట

సేయనీవే దానికేమి చేఁతలెల్లాను
పాయరానిపతి తానే పాలించీ నన్నును ॥ పల్లవి ॥

తలఁపు దెలియుఁదాఁకా తలపంచుకొంటిఁగాక
నెలకొని కొసరఁగనేరనా నేను
అలయించనేఁటికంటా నణఁకువ నుంటిఁగాక
చలపట్టి తను నిట్టె సాధించనోపనా ॥ సేయ ॥

చెనకినదాఁకాను సిగ్గులువడితిఁగాక
ననిచి తా నవ్వినట్టె నవ్వనా నేను
చనవిచ్చినందాఁకా సరవి చూచితిఁగాక
పెనఁగి తమకములు పెడరేఁచ జాలనా ॥ సేయ ॥

గుట్టు గనుదాఁకాఁ దేఁకువతో నుండితిఁగాక
అట్టునేపి కలయనెఱఁగనా నేను
యిట్టె శ్రీవెంకటేశుఁ డింతలోఁ దా నన్నుఁ గూడె
చుట్టమనై యన్నిటాను చొక్కించి మీరనా ॥ సేయ ॥ 481

హిందోళవసంతం

ఆయనాయ రావయ్యా అందుకు నేఁ గాదనేనా
పాయరానిపొందులకు పంతాలాడనేఁటికి ॥ పల్లవి ॥

చెప్పినయాపెమాటలు చెవులొగ్గి వింటివి
ఉప్పతించఁ జెమటలు గురిసె మేన
ముప్పిరిగొనె నవ్వులు మోహములు దైవారె
చొప్పులెల్లాఁ గంటిమి సుద్దు లింకా వలెనా ॥ ఆయ ॥

చన్ను లాపె దాఁకించఁగా సాములు సేసితివి
తన్నుఁదానే చొక్కి నీచిత్తము గరఁగె
కన్నులసన్నలు మించె కలిగె మోముకళలు
పన్నుగడలాయ నౌడఁబరచఁగవలెనా ॥ ఆయ ॥

గక్కన నాపెచేతికానుక లందుకొంటివి
చెక్కులపై పులకలు చిమ్మిరేఁగెను
యిక్కడ శ్రీవేంకటేశ యేలితివి నన్నప్పటి
దక్కె నీమన్ననలెల్లా తారుకాణ వలెనా ॥ ఆయ ॥ 432

రేకు 1283 లలిత

ఇంతి నీసింగారము లెంతని పొగడవచ్చు
కంతునిసంపదవై కలిగితి విపుడు ॥ పల్లవి ॥

భామ నీసెలవులను పండువెన్నెలలు గాసీ
నీమోమే చంద్రుఁడౌత నిక్కమేకదే
కోమలపుఁదుమ్మిదలె కొప్పువలెఁ గనుపట్టె
తామరలు కన్నులు గాఁదగునే నీకును ॥ ఇంతి ॥

రమణి నీమాటలను రసములు దొలఁకీని
అమరునే నీమోవి పండనేఁటిమాట
జమళిబాహులతలు సమకొనె నీమేన
కామరెగుబ్బలు పువ్వుగుత్తులో చేమరుదే ॥ ఇంతి ॥

మెలఁత నీవిలువెల్లా మించి వన్నెలకెక్కెను
అలరి బంగారుబొమ్మవౌదువే నివు
చెలఁగి నీకాఁగిటను శ్రీవేంకటేశుఁడు గూడె
నెలకొన్ననీనడలు నెమళ్లా నవునే ॥ ఇంతి ॥ 433

## మంగళకౌశిక

వేవేలుసతులఁగలవిభుఁడవు నీవైతే
యీవల మఱవకుండా నెఱిఁగించే నేను ॥పల్లవి॥

కన్నులచూపుల నవె కలకలనవ్వులు
చన్నుల తుదల నవె చవుకళింపులు
చిన్నిపెదవుల నవె చిప్పిలీవి తేనెలు
యిన్నిగుఱుతులుగల దెఱుఁగుకో యీకెను ॥వేవే॥

చెక్కులపైఁ దొలఁకేవి సేనాసేనకళలు
పిక్కటిల్లీ మోమునఁ జక్కఁదనము
అక్కజపునడపుల నంచ లవె మెదలీని
యిక్కువలెల్లాఁ జూచుకో యీకెయందె నీవు ॥వేవే॥

కరమూలముల నవె కాఁగిలించేయాసలు
తిరమై దంతముల ముత్తెము లవిగో
అరుదుగా నేలితివి యందరిలో నీకెను
సిరి మించె మఱఁగేల శ్రీవేంకటేశ్వరా ॥వేవే॥ 434

## సామంతం

ఇందాఁకా రాఁదంటా నేఁకరితి వీతనికి
విందులుగా మోపి ఇచ్చి పిడెమియ్యరాదా ॥పల్లవి॥

చెక్కు చేతఁబెట్టుకొని సిగ్గులువడఁగనేల
చక్కనియాతనిమోము సారెఁ జూడవే
ముక్కుమీఁద వేలిడుక ముసిముసినవ్వులేల
మొక్కరాదా చేతులెత్తి ముందర నిలుచుండి ॥ఇందాఁ॥

చెలుల కాతవిఁ జూపి చేసన్న లేమి సేసేవు
పలుకుల వినయాలు పచరించవే
వలిపెపయ్యెదలోన వలిగుబ్బ లేల దాఁచ
సులభాన నాతనికి సూడిదె చూపరాదా ॥ఇందాఁ॥

పాపుపైఁ గూచుండి పాదా లెందాఁకా నొత్తేవు
మేమ మేను సోఁకఁగూడి మెప్పించవే
అనుక శ్రీవేంకటేశుఁ డన్నిటా నిన్ను మన్నించె
నేనా సేన సేవలెల్లాఁ జేయరాదా ఇంకాను ॥ఇందాఁ॥ 435

కాంభోది

సిగ్గువడ్డ(డ?)నీఁకనేలే చెక్కుచేతితో
యెగ్గుపట్టనినీవంటియిచ్చకురాలికిని ॥పల్లవి॥

పెనఁగఁగవద్దుగాని ప్రియములు చెప్పవచ్చు
చెనకితేఁ బతితోను చెలియకును
కినియఁగవద్దుగాని కేలెత్తి మొక్కఁగవచ్చు
వినయముతోడ వివేకియైనదానికి ॥సిగ్గు॥

జంకించవద్దుగాని సరసములాడవచ్చు
అంకెఁ దనకుఁ బోఁ(బొం?)దైనయతనితోను
మంకు చూపవద్దుగాని మర్మము లంటఁగవచ్చు
సంకెలేనియట్టినెరజాణయైనదానికి ॥సిగ్గు॥

వేసాలు వద్దుగాని వేడుక సేయఁగవచ్చు
ఆసిచ్చి తనకు మేలైనవానితో
సేవవెట్టి విన్నితఁడే శ్రీవేంకటేశుఁడు గూడె
సేసినట్టానే సిబోఁటిచెలియైనదానికి ॥సిగ్గు॥ 436

ఆహిరినాట

నీవిచ్చినవలిగెలే నేఁ బచారింతు నెప్పుడు
యీవల వేరొకటిగా భావించకు విభుఁడా ॥పల్లవి॥

చెంది నన్ను మన్నింతువు చెప్పినట్టే నేతువంటా —
వందరితో నేనెప్పుడు నాడుకొందును
పందేలాడుదువు సారెఁ బైకొని నవ్వుదువంటా
మందెమేళమున మారుమలయుచునుందును ॥నీవి॥

నా మొగమే చూతువు నాకే మోహింతువంటా
నీముందర నాయెమ్మెలు నెరపుదును
యేమైనా నాకిత్తువు ఎన్నెన్నఁడు నెడయఁడంటా
వేమారు మురిపెమున విఱ్ఱవీఁగుచుందును ॥నీవి॥

కడుబత్తి నేతువు కాఁగిటిలోవాఁడవంటా
బడిబడి నీసుద్దులే పచరింతును
కడఁగి శ్రీవేంకటేశ కరుణ నన్నేలితివి
వుదివోవిగర్వమున నోలలాడుచుందును ॥నీవి॥ 437

పళవంజరం

మిక్కిలిజాణలు తొల్లె మీరిన్ని నేరుతురు
వక్కణ లడుగనేలా వలపు లీడేరెను ॥పల్లవి॥

మంతనాన నీవాడినమాటలు దలఁచుకొని
యింతి సంతోసాననున్న దేమంటివో
వెంతనుండి మేలువార్త చెప్పవచ్చితిమి నేము
ఇంతంతనరాదు మీకు నిద్దరికే తెలుసు ॥మిక్కి॥

నీవు రాతిరెల్లాను మన్నించినమన్ననలు
భావించి పొగడుకొనీఁ బానుపుమీఁద
కావించి యావేడుకలు కనివచ్చితిమి నేము
ఆవిధా లెట్టివో కావి యతిరహస్యములు ॥ మిక్కి ॥

చెలి వేగుబొద్దునను నేసిననీచేఁతలకు
నెలవుల నవ్వుకొంటా సిగ్గువడీని
యెలమి శ్రీవేంకటేశ యెనసితి రొండొరులు
అలవడె మీలోమీకు నమరె నన్నియును ॥ మిక్కి ॥ 438

రేకు 1284 లలిత

ఎన్నఁడు నేరుచుకొంటి విన్నేసి నీవు
వన్నెల నాతని నింత వలపించుకొంటివే ॥ పల్లవి ॥

చెక్కునొక్కి మాటలాడి చెలువుని సారెసారె
యిక్కువలు గరఁగించి యెంత సేసేవే
మొక్కుమొక్కి నిలుచుండి మోవితేనె చవిచూపి
యెక్కడెక్కడప్రియా లేమిచెప్పేవే ॥ ఎన్నఁ ॥

నెలవుల నవ్వునవ్వి చెనకుచుఁ జిమ్మిరేఁచి
యెలయింపులఁ జేఁతల నీ వెంత సేసేవే
పొలపుఁగన్నులఁ జూచి పొరిఁ గానుక లిచ్చి
యెలుఁగెత్తి పాటలు నీ వేమివినిపించేవే ॥ ఎన్నఁ ॥

విడెమిచ్చి జాగరాలు వేగినంతాఁ జేసిసేసి
యెడయక వలపించి యెంత సేసేవే
ఆదరి శ్రీవేంకటేశుఁ డాదరించి నిన్నుఁ గూడె
యెడనెడ రతుల నీ వేలీల భోగించేవే ॥ ఎన్నఁ ॥ 439

సాళంగనాట

అతిరాజసపువాఁడ వౌదువు నీవు
సతమాయఁ బనులెల్లాఁ జనవియ్యవయ్యా ॥ పల్లవి ॥

మనసులు గలసితే మాటలకు త్తిలోఁగావలె
ననుపులు గలిగితే నవ్వఁగవలె
చెనకులే యితవై తే చెప్పినట్టు సేయవలె
పెనఁగకుమీఁక వింతి పిలిచి రావయ్యా ॥ అతి ॥

వేడుకలు వుట్టితేను విన్నపాలు వినవలె
వాడిక లింపులై తేను వలవవలె
యీడుజోడై మెలఁగితే విన్నీ వియ్యకొనవలె
వోడక చెలిమాటల కొడఁబడవయ్యా ॥ అతి ॥

ఆసలఁ దగులై తేను ఆయాలు గరఁగవలె
బాసలు దలఁచుకొంటేఁ బై కొనవలె
వాసితో శ్రీవేంకటేశ వచ్చి కూడితి వింతలో
మోసపో కేపొద్దూ నీకెముందర నుండవయ్యా ॥ అతి ॥ 440

ముఖారి

పొత్తులవలపు గద్దా బూమిలోనను
యిత్తల నీచేఁతలకు నేమందు నిన్నును ॥ పల్లవి ॥

బత్తితోడ నాపె నీకు పాదాలొత్తఁగాను
హత్తి నామొగము చూచే వదేమి నీవు
కొత్తలుగా నాపె నిన్నుఁ గొచ్చికొచ్చి చూడఁగాను
చిత్తగించి నాపై నేల చేయిచాఁచేవు ॥ పొత్తు ॥

మచ్చికతో నాపె నీతో మాటలెల్లా నాడఁగాను
అచ్చలాన నాతో నవ్వే వదేమి నీవు
పచ్చిదేర నాపె నీకు బాగా లందియ్యఁగాను
ఇచ్చకానకు నాకిచ్చే వింతలోనే నీవు ॥పొత్తు॥

నెట్టుకొని పేస లాపె నీపైఁ జల్లఁగా నాకు
అట్టె పచ్చడము గప్పే వదేమి నీవు
యిట్టె శ్రీవేంకటేశుఁడ యిద్దరి నేలితి విదె
గట్టిగా మేలువాఁడవై కలిగితివి నాకు ॥పొత్తు॥ 441

భైరవి

ఇంతులాల మాపుడాఁకా నేమిచెప్పేను
అంతరంగావ నున్నాఁడు అన్నియుఁ దా నెఱుఁగును ॥పల్లవి॥

యెనసివుండుదుఁగాని యెరవులు సేయనేర
పెనఁగి పైకొందుఁగాని బిగియనేర
నసుపే చూపుదుఁగాని నమ్మిక సోదించనేర-
నని విన్నవించరే అన్నియుఁ దా నెఱుఁగు ॥ఇంతు॥

చేరి చెలఁగుదుఁగాని చిన్నఁబోయేయందుకోప
సారె మోముచూతుఁగాని జంకించనోప
కూరిమి చల్లుదుఁగాని కోపగించుకొననోప
ఆరీతి విన్నవించరే యన్నియుఁ దా నెఱుఁగు ॥ఇంతు॥

సిగ్గులువడుదుఁగాని చిట్టకము సేయఁజాల
వొగ్గి వేఁడుకొందుఁగాని వొరయఁజాల
యెగ్గులేక తానే వచ్చి యేలె శ్రీవేంకటేశుఁడు
అగ్గమై విన్నవించరే యన్నియుఁ దానెఱుఁగు ॥ఇంతు॥ 442

గౌళ

చేరి యాతనికి బుద్ధిచెప్పవద్దా నీవే తొల్లి
నేరుపుతో నీతగవు నీవెఱఁగవటవే ॥పల్లవి॥

గామిడిమాటలాడఁగాఁ గడఁగి తిట్టితిఁగాక
యేమంటినే నీమగని వింతిరో నేఁడు
గోమునఁ జెనకరాఁగా గోరఁగీరితిఁగాక
చేముట్టి యేమైనాఁ జేసితివటే ॥చేరి॥

కొంగువట్టితియ్యఁగా గుబ్బల నొత్తితిఁగాక
వెఁ(వెం?)గలినీపతిఁ దడవితినటవే
సంగాతాలు సేయరాఁగా సారెకు నవ్వితిఁగాక
పంగించి యాతని నేఁ దప్పకచూచితినటే ॥చేరి॥

వావి చెప్పఁగాఁ గాఁగిట వడి బిగించితిఁగాక
శ్రీవేంకటేశ్వరుఁ బిలిచితినటవే
కైవసమై మోవియ్యఁగా గంటిచేసితిఁగాక
యీవల నీతనిపొందు లెఱఁగుదునటవే ॥చేరి॥ 443

పాడి

కనికరించఁగరాదా కాంతఁ జూచి ఇఁకనైనా
యెనలేనిసరసము లెందాఁకా నాదేవ ॥పల్లవి॥

కొనచూపులనే యింతి కోరికతో నిన్నుఁ జూచీ
చనవిచ్చి కూచుండుమనఁగరాదా
తనివోనియూసలతో దండనే నిలుచున్నది
ననుపు సేసుకొని నవ్వఁగరాదా ॥కని॥

వెక్కసపు దమకాన వేళ గాచుకవున్నది
అక్కరతోఁ బిలిచి మాఁటాడరాదా
నెక్కొన్న మోహముతోడ నివ్వెరగున నున్నది
చెక్కునొక్కి బుజ్జగించి చెనకఁగరాదా ॥కని॥

యెదుటనే నీకాఁగిటి కేఁకారుతానున్నది
పొదిగి రతుల నిట్టె భోగించరాదా
కదిసి శ్రీవేంకటేశ కరుణించి యేలితివి
మదిఁ జొక్కి యిట్లానే మన్నించరాదా ॥కని॥ 444

రేకు 1285 **దేసాళం**

ఇద్దరికోరికలును యేకమౌత గంటిమి
పొద్దున విచ్చేయవయ్యా పొందు లోవగూడెను ॥పల్లవి॥

వెలయ నేఁజేసినవిన్నపాలెల్లా వింటివి
యెలమితో వచ్చేనని యియ్యకొంటివి
తలఁచుక యేపొద్దూఁ జిత్తానఁ బెట్టుకుండవయ్యా
చెలియతో నన్నియును జెప్పవచ్చే మీఁకను ॥ఇద్ద॥

కైకొని సతియంపినకానుక లందుకొంటివి
ఆకెకు నీవుడుగర లంపితివి
జోకతో సింగారించు కచ్చోటి కిట్టె రావయ్యా
[1] నేకరకముగా నీరాక చెప్పవచ్చే మీఁకను ॥ఇద్ద॥

మావెంటనే వచ్చి నీవు మగువతోఁ గూడితివి
దేవులాయ నీకు నాపె తెల్లమిగాను
యీవల విందాయితము యింట్లోఁ జేసీ నీకు
శ్రీవేంకటేశ నీయింపు చెప్పవచ్చే మీఁకను ॥ఇద్ద॥ 445

1. 'శేకరము' రేకు. ఇది శేఖరశబ్దవికృతి కావచ్చు.

గౌళ

వలదనేమా మిమ్ము వట్టినట లేలయ్య
తలఁకొనెఁ దమకము తడవేల యిఁకను ॥ పల్లవి ॥

మొనసి మీరిద్దరును మోములు చూచుకొంటిరి
ననుపులు నమకూడ నవ్వుకొంటిరి
పెనఁగుచు వలపులు పెంచుకొందురుగాక
పవిలేనిసిగ్గులు పడనేల యిఁకను ॥ వల ॥

పిలువక వచ్చి యొక్కపీఁటపైఁ గూచుంటిరి
చెలరేఁగి వావులు చెప్పుకొంటిరి
పులివచ్చిరతులలో నోలలాడుదురుగాక
మలకలమతకపుమరఁగేల యిఁకను ॥ వల ॥

కడుఁజుట్టరికముతోఁ గాఁగిలించుకొంటిరి
విడియాలు నందుకొని వేసుకొంటిరి
అదరి శ్రీవేంకటేశ యప్పుడే నన్నేలితివి
వడుమ నాపెతోడిసన్నలూనేల యిఁకను ॥ వల ॥ 446

వరాళి

చెలి నీకుఁ దగినది చెప్పవచ్చితిమి నేము
పిలుచుక రమ్మన్నది ప్రియము చేకోవయ్యా ॥ పల్లవి ॥

కలికిచేఁతలది కడుఁగడుఁజక్కనిది
తలఁపు నీపైఁబెట్టి తనపైనది
మొలచన్నులది సొమ్ములు నిండాఁ బెట్టినది
నెలకొని యాసలతో నీకు వలచినది ॥ చెలి ॥

చేరఁ దేవికన్నులది చిత్తరుబొమ్మవంటిది
కోరి నీగుణాలే యడుగుతానున్నది
మూరెఁడంతగొప్పది మునిమునినవ్వులది
వేరులేక నిన్నుఁ జూచేవేడుకతో నున్నది ॥ చెలి ॥

కొమరెవయసుది గుణాల నెక్కుడైనది
తమి నిన్ను వివివివి తనియనిది
జమళి శ్రీవేంకటేశ సతిఁ గూడితి వింతలో
అమరి నీదేవులై యానందింపుచున్నది ॥ చెలి ॥ 447

సామంతం

ఇల్లాండ్లము నేము ఇంత నేయఁగలమా
[1]మెల్లఁగె(గః) నీచిత్తమురా మెలఁగేముగాక ॥ పల్లవి ॥

నవ్వులు నిన్ను నవ్వించి వయగారిమాటలాడి
నివ్వటిల్ల భ్రమయించనేరుచు నాపె
పువ్విళ్లూర మోవి చూపి వొద్దనుండి నోరూరించి
తవ్వితవ్వి వలపులు తమిరేఁచును ॥ ఇల్లాఁ ॥

కన్నులఁ దప్పకచూచి కడు బొమ్మల జంకించి
వున్నతి దగిలించుకోనోపు నాపె
చన్నుల నిన్ను నొరసి సారెకు నీతో సొలసి
తిన్నఁగా [2]ననేకతరితీపులఁ దేలించును ॥ ఇల్లా ॥

కలికితనాలు చూపి కాతరానఁ బైకొని
బలిమి నిన్నుఁ గలయ బాగరి యాపె
యెలమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
అలరి తానన్ని నీకు నలవాటు నేసును ॥ ఇల్లాం ॥ 448

1. మెల్లఁగన్+ఏ=మెల్లఁగే వ్యావహారికము కావచ్చు. మెల్లగనె యనియర్థము.
2. 'అనేకతరితీపుల' వంటి చిల్లరదోషములకు కవాఙ్మయమున వర్జింపులేదు.

మాళవిగౌళ

వలపు గంపలఁబెట్టి వడిఁ దలకెత్తవయ్య
యిల విట్టె యావినోదము యింకా నెంతగలదో ॥పల్లవి॥

మాటలాడి తనివోదు మగువ నీతోనింత
తాటించి పాదాలొత్తి తనివోదు
కాటుకకన్నులఁ జూచి కమ్మటిఁ దనివోదు
మేటిదైనయీపెకు నీమీఁద నెంతమోహమో ॥వల॥

ననుపునఁ గవకవనవ్వియునుఁ దనివోదు
తనువుసోఁకఁ బెనఁగి తనివోదు
చెనకుచు మెచ్చిమెచ్చి చెక్కునొక్కి తనివోదు
పవిపూవి యీపెకు నీపై నెంతమోహమో ॥వల॥

కలికితనాల నిన్నుఁ గాఁగిలించి తనివోదు
తలిరుమోవి యాని తనివోదు
యెలమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
అలమె నిన్నీపెకు నీయందు నెంతమోహమో ॥వల॥ 449

లలిత

వింటివాబె మగువా విభుఁడు నీవు నుండఁగాఁ
గంటి మీసొబగులెల్లా గక్కన మీయందునే ॥పల్లవి॥

తలపోఁతలే పండుగ తలఁపులే వేడుక
పిలుపులే చెప్పరానిప్రియములు
సొలపులే పాయరానిచుట్టరికపుఁజేఁతలు
చెలులకుఁ బతులకుఁ జెప్పరానిచవులు ॥వింటి॥

ననుపులే విధానాలు నగవులే విచ్చపంట
పెనగొన్నసరసాలే పెనువిందులు
తనివోనిచెనకులు తరగనిధాన్యాలు
యెనసినదంపతుల కెంచరానిచవులు ॥ వింటి ॥

ముచ్చటలే సంపదలు మోముచూపులే భాగ్యము
విచ్చనవిడిరతులే వింతసొమ్ములు
యిచ్చట శ్రీవేంకటేశుఁ డితఁ డిట్టె విన్న నేలె
విచ్చలు మీలోమీకు విందుకొన్నచవులు ॥ వింటి ॥ 450

రేకు 1286 శ్రీరాగం

ఎఱుఁగుదు రందరును యేల దాఁచేవు మోహము
వెఱపేల ఇఁకఁ దెర వేసుకోరాదా ॥ పల్లవి ॥

ననపుఁ జవరాలు నాఁటఁగఁ జూచినచూపు
తనివోనివీఁకుఁ బై తరవాయను
మొనగోరిచేతుల మొక్కినమొక్కులు నేఁడు
యెనలేనివలపుల కెచ్చరికలాయను ॥ ఎఱుఁ ॥

సొరిది నప్పటి నాపె సొలసి యాడినమాట
మరిగించేమచ్చుమేపుమందాయను
సిరులుమించినయట్టిసెలవులనవ్వులు
బెరయునిరతులకుఁ బెడరేఁపులాయను ॥ ఎఱుఁ ॥

యిట్టె నీదేవులు చేతికిచ్చినయీకానుక
జట్టిగొన్నకాఁగిలే లంచములాయను
నెట్టన శ్రీవేంకటేశ నెమ్మి నీకె నేలితివి
చుట్టరికము లివియే సులభములాయను ॥ ఎఱుఁ ॥ 451

## హిందోళం

ఆయనాయ వలసితి వచ్చిటా నీవు
మోయరానివలపులు మోపుగట్టుకొనేవు ॥పల్లవి॥

చెక్కులవెంటఁగారేచెమట దుడుచుకోవే
యిక్కడ నాపతితోడ నేమినవ్వేవు
చక్కఁబెట్టుకొనవే నీజారినపయ్యదకొంగు
చొక్కుచు నాతని నేమిచూచేవు నీవు ॥ఆయ॥

చెదరివిడినకొప్పు సిగ్గుతో ముడుచుకోవే
యెదుట నిలుచుకుండి యేమి మొక్కేవు
వదలినపోఁకముడివంక చూచుకొనవే
కదిసి యంతాతని కేఁకారేవు నీవు ॥ఆయ॥

లలిఁ బెదవిపైతమ్ములము గడుగుకోవే
కలయికలకు యేమి కాఁతాళించేవు
అలమి శ్రీవేంకటేశుఁ డచ్చిటాను నన్ను నేలె
చెలఁగి యాతనినేల తడవేవు నీవు ॥ఆయ॥ 452

## శంకరాభరణం

నాతిరో మఁ(ముం?)జేతికంకణాన కద్దము వలెనా
యీతల నింకానేలే యేదలేనిమాటలు ॥పల్లవి॥

మోమునఁ గళలుదేరీ మొగఁడు వద్ద నున్నాఁడు
ఆముక లోన నుంటిరి యప్పటనుండి
కామించి మిమ్ముఁజూడ గక్కన వచ్చితేను
యేమనేవే నాతోను యేదలేనిమాఁటలు ॥నాతి॥

పాముపైఁ దానున్నాఁడు పాదాలొత్తేవు నీవు
పూని చెమటగారీఁ గొప్పూ వీడెను
కానీవే నేఁగంటే నన్నుఁ గడునొడబఱచేవు
యేనాట నేర్చుకొంటివే యేడలేనిమాటలు ॥నాతి॥

చేవదేరె నీమోవి శ్రీవేంకటేశుఁడు నాఁడు
[1]కావించి, పచ్చడ మిట్టె కప్పుకొంటిరి
యీవేళ నేరాఁగాను యీతఁ డిట్టె నన్నుఁ గూడె
యేవల్లెఁ జెల్లఁబెట్టేవే యేడలేనిమాటలు ॥నాతి॥ 453

సౌరాష్ట్రం

వద్దనేమో నేము విన్న వట్టిసట వొద్దుగాక
బుద్ధు లాతనికిఁ జెప్పి బోధించఁగాను ॥పల్లవి॥

పంతమేల పలికేవే పడఁతి
అంతే కలితే పతితో నాడుకొనవే
వంతుకేం పెనఁగేవే వాడలోనను
చెంత నాతనికే యింకా సేనగా వలవవే ॥వద్ద॥

వరగ నీపగ చెంతపచారించేవే
సొరిది నాతనికే చూపవే నీవు
మరిపెములేఁటికి నాముందరను
మరిగినదాఁకాను నీమగనిఁ జొక్కించవె ॥వద్ద॥

నన్నునేం కొసరేవే నడుమ నీవు
అన్ని నాలివి నీవే యడుగఁగదే
యిన్నిటా శ్రీవేంకటేశుఁ డేలి నాకుఁ జనవిచ్చె
యెన్నటిపొందులో నీవూ నెఱఁగించుకొనవే ॥వద్ద॥ 454

1. కావించి=ఎఱుపుచేసి కావద్ప్పు.

నాదరామక్రియ

ఇంత నీకబ్బురమౌత యెఱఁగ మిన్నాళ్లు నీకె
వింతలెల్లాఁ గంటిమి వెరగయ్యీ మాకు ॥ పల్లవి ॥

సతియంపినలేకలు చదువుకచదువుక
కతగాఁ జెప్పేవు వద్దికాంతలకును
తతి నాపెదూతికను ఉంచఁ గూచుండఁబెట్టుక
అతిమోదమున నీ వందరికిఁ జూపేవు ॥ ఇంత ॥

తరుణిమాఁటలు నీవు తలఁచుకతలఁచుక
శిరసూఁచుక మెచ్చేవు చెలులతోడ
గరిమ నాపెయంపినపరిమళా లందుకొని
పరగ నందరికినిఁ బంచిపెట్టేవు ॥ ఇంత ॥

సుదతిసొమ్ములపెట్టె చూచుకచూచుక
పదిమారులు రచ్చలోఁ బచారించేవు
యిదివో శ్రీవేంకటేశ యిటు మమ్ము నేలితివి
పొదిగి యాపెవలపూఁ బొసఁగించుకొనేవు ॥ ఇంత ॥ 455

కాంబోది

ఎందాఁకా వట్టిజోలి యెంత పొద్దువోయ నేఁడు
ఇందరుఁ జుట్టాలే మాఇంటికి రావయ్యా ॥ పల్లవి ॥

మాటలెన్నైనాఁ గలవు మల్లియాదేమంటి (టేః)
జూటుఁదనాలునేర్చినసుదతులకు
కూటువగూడినయట్టికొలువులో నాడితేను
యేఁటికి వినేవు మాయింటికి రావయ్యా ॥ ఎందాఁ ॥

చేఁత లెన్నైనాఁ గలవు చేకొని సేసేమంటే
పూఁతనవ్వులఁ దేలించేపొలఁతులకు
బాఁతిపడి యిందుకెల్లా భ్రమయునేఁటికి నీకు
యీఁతకు లోఁతున్నదా మాఇఁటికి రావయ్యా ॥ ఎందాఁ ॥

చూపు లెన్నైనాఁ గలవు సొలసి చూచేమంటే
తీపులమోవులఁ జూపే తెఱవలకు
చేపట్టి నన్నేలితివి శ్రీవేంకటేశ్వర
యీపాటిఁ గరుణించి మాయింటికి రావయ్యా ॥ ఎందాఁ ॥ 456

రేకు 1287 దేవగాంధారి

వెలయ నాగుణమెల్లా విన్నవించితి నీకు
తెలిఁగి ఇందుకే సంతోసించుకొందు నేను ॥ పల్లవి ॥

పట్టరానిమనసుతోఁ బదరి పై కొందుఁగాని
యెట్టు నీవే మన్నించేది యెరుఁగుదును
నెట్టుకొన్న వేడుకతో నీ కెదురుజూతుఁగాని
ఇట్టె నీవు వత్తువని యెంచుకొందు నేను ॥ వెల ॥

మోవరానివయసుతో ముంచి తమకింతుఁగాని
తావుకొని నన్నేలేది తలఁచి మెత్తు
చేవదేరేకోరికతో చెలిచేఁ జెప్పింతుఁగాని
నావాఁడవనే విన్ను నమ్ముకొందు నేను ॥ వెల ॥

చెప్పరానియాసతోఁ జేరి కొసరుదుఁగాని
కప్పి నాపై వలపెల్లాఁ గనుఁగొంటిని
ఇప్పుడే శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
చొప్పెనయీగురుతులు చూచుకొందు నేను ॥ వెల ॥ 457

నాట

కంటివిగా వోయి దీనిగబ్బితనము మా-
ఇంటనే వుండుము దీనియెమ్మె లుడిపేను ॥ పల్లవి ॥

సొలసిసొలసి చూచి చొక్కులంబెట్టి నిన్ను
వలపించెంగా ఇంతవడిగా నీపె
కలికితనాల నీతోఁ గాంపురాలు సేసిసేసి
యెలయించెంగా దీనియెమ్మె లెటువంటివో ॥ కంటి ॥

సారెసారె మాటలాడి సన్నలుచేసి నీకు
నేరిపెంగా వినయాలు నేఁ డిన్నేసి
కూరిమి గొసరి నీగుణము లీపాటివని
యేరుపరచెంగా దీనియెమ్మె లెటువంటివో ॥ కంటి ॥

పెనఁగిపెనఁగి నిన్నుఁ బ్రియమునఁ గాఁగిలించి
ననుపు రేఁచెంగా నీకు నవ్వుతానే
నను నేలితి వింతలోననే శ్రీవేంకటేశ్వర
యెనయవచ్చీ దీనియెమ్మె లెటువంటివో ॥ కంటి ॥ 458

పాడి

ఎదురుబడి నున్నారు ఇద్దరూ మీరు
పొదిగి రతుల నిచ్చే భోగించుటగాక ॥ పల్లవి ॥

నేసవెట్టి పతితోడ సిగ్గువడనేఁటికే
ఆసలెల్లా రేఁగ గోర నంటుటగాక
వాసితోఁ గొసరి తలవంచుకొననేఁటికే
మోసపోక చేతులెత్తి మొక్కుటగాక ॥ ఎదు ॥

సరుసనే కూచుండి జాగులు మరేఁటికే
బెరసి వలపులెల్లాఁ బెంచుటగాక
సరసములాడి పొద్దు జరపఁగనేఁటికే
సురతభోగాల చవిచూపుటగాక ॥ ఎదు ॥

కనువిచ్చి చూచియును కాంతలమఱఁగేఁటికే
వనిచి కాఁగిటఁగూడి నవ్వుటగాక
యెనసితివి శ్రీవేంకటేశు వింతలో నీవు
మనసిచ్చి యీతనినే మరుగుటగాక ॥ ఎదు ॥ 459

## భైరవి

తప్పు లెంచేనా నీతలఁపులోదానను
వొప్పఁజెప్పి నన్నునెంత వొడఁబరచేవు ॥ పల్లవి ॥

చూడఁజూడ చూపులకు చోద్యములు నీచేఁతలు
ఆడుకొన నందరికి నబ్బురములు
తోడ దిష్టాలెయున్నవి తొల్లె రేపల్లెవాడల
యీడ మాతో వట్టిబాస లేలనేసే విఁకను ॥ తప్పు ॥

వినవిన వీనులకు వేడుకలు నీగుణాలు
వొనరఁ దలఁచుకొంటే నుబ్బురేఁచేవి
వినుతింప మధురలో వెల్లవిరులై యున్నవి
మనసులో మఱవము మఱఁగేల పెట్టేవు ॥ తప్పు ॥

కోరకోరఁ గాఁగిటికిఁ గొనసాగె నీపొందులు
నేరిచితే రతులకు నిధానములు
యీరీతి శ్రీవేంకటేశ యెన్నికలై యున్నవి
చేరి నన్నేలితి వెంత సెలవుల నవ్వేవు ॥ తప్పు ॥ 460

కాంబోది

చెలియా యిప్పుడే బుద్ధిచెప్పితిఁజుమీ నీకు
చెలరేఁగి చిత్తమురా సేవలెల్లాఁ జేయవే ॥ పల్లవి ॥

కంకణాలచేతులఁ గాఁగిలించి రమణుని
వుంకువగా మోవి యిచ్చి వూరడించేవు
మంకుదనాన నిలిచి మాటల దూరవుగదా
లంకెఁ బెనఁగి యింకా లాలించఁగదవే ॥ చెలి ॥

చిప్పిలుగుబ్బల నూఁది చెక్కునొక్కి యీతనికి
చెప్పరానిప్రియాలెల్లాఁ జెప్పేవు నీవు
అప్పటి వుబ్బున నీవేమైనాఁ జేయవుగదా
ముప్పిరిఁ బాదాల కింకా మొక్కనైనాఁ గదవే ॥ చెలి ॥

కొచ్చి మోము మోముతోడఁ గూడించి శ్రీవేంకటేశు-
నిచ్చకములెల్లాఁ జేసి యెనసితివి
అచ్చపురతులవేళ నలయించవుగదా
మచ్చికల బుజ్జగించి మరిగించఁగదవే ॥ చెలి ॥ 461

గౌళ

అవధారు చిత్తగించవయ్యా యీకెదిక్కు-
కవగూడి ఇప్పుడిట్టె కాఁగిలించవయ్యా ॥ పల్లవి ॥

చినుకుచిరుఁజెమట చెక్కులవెంటఁ గారఁగా
వనిత ఇదివో నీవద్దికి వచ్చె
కొనలువేళ్లఁ దురుము కొంతగొంత మురుచుక
యెనలేనితమితోడ విదె నిలుచున్నది ॥ అవ ॥

పొలపునిట్టూర్పులు పుక్కిళ్ల నొఁపుకొంటా
వెలఁది నీకు సురటి విసరీ విదె
నెలకొన్నయాసతోడ నిన్నుఁజూచి వెరగందీ
కొలువులో నీపొందు గోరుకొంటానున్నది ॥ అవ ॥

మదనకళలెల్లా నెమ్మది మోమున నుండఁగా
సుదతి విన్నే తప్పకచూచీఁ దాను
ఇదివో శ్రీవేంకటేశ యెనసితి వింతలోన
తెరవేసుక రతులఁ దెప్పలఁదేలీని ॥ అవ ॥ 462

రేకు 1288 శంకరాభరణం

నీవల్లనే యింత నేరుపరియాయి నాపె
వేవేలుపగటులను వెలయఁగవలదా ॥ పల్లవి ॥

కన్నులనే నవ్వుదువు కాఁకతోఁ గొయివులోన
సన్నలెల్లాఁ జేతువు సారెసారెకు
ఇన్నిటాను మందెమేళ మింత నేసుకొంటివి
ఎన్ని వుద్దండాన నిన్నుఁ బలుకఁగవలదా ॥ నీవ ॥

వేడుకతో విందువు విన్నపా లాపెచేత
ఆడుదువు సరసము లంటిముట్టి
పాడితో నీవే యాపె పంతములెక్కించితివి
జోడై నీకు రాజసాలు చూపఁగవలదా ॥ నీవ ॥

వూరకే పొగడుదువు వొకటొకటే యాపెను-
చేరి కాఁగిలింతువు శ్రీవేంకటేశ
గారవపురతులనే కరకుపరచితివి
కోరి నన్నేలితి వాపెఁ గొసరఁగవలదా ॥ నీవ ॥ 463

నాదరామక్రియ

అందుకే వెరగయ్యా నప్పటనుండిఁ జూచి
ఆ(అం?)దముగ నేనే నీకు నాలనై వుందానను ‖ పల్లవి ‖

చెక్కునొక్కి సతి నిన్నుఁ [1]జ(జె?)నకియుఁ దనివోదు
తక్కక సేవలుసేసి తనివోదు
యిక్కువలంటి మోహా మెఱఁగించి తనివోదు
ఇక్కడ దీనిబత్తి యింకా నెంతగలదో ‖ అందు ‖

చెలరేఁగి విన్నపాలు సేసియుఁ దనివోదు
తలఁచి నిన్నుఁ బొగడి తనివోదు
వెలయ నీసుద్దులు వినివిని తనివోదు
యెలమి నీపై బత్తి యింకా నెంతగలదో ‖ అందు ‖

పచ్చిగాఁగ నిన్ను గుబ్బలనొత్తి తనివోదు
తెచ్చితచ్చి కాఁగిలించి తనివోదు
యిచ్చట శ్రీవేంకటేశ యిటు నన్ను నేలితివి
హెచ్చినతనబత్తి యింకా నెంతగలదో ‖ అందు ‖ 464

మాళవిగౌళ

చెప్పవయ్యా ఆసుద్దుల చెవులారా వినేము
ముప్పిరిగాఁ జెలులతో ముచ్చటలాడేవు ‖ పల్లవి ‖

యేకతాన నాపె నీతో నేమని విన్నవించెనో
చేకొని సంతోసానఁ జెలరేఁగేవు
ఆకుమడిచిచ్చినప్పు డాస లేమిపెట్టెనో
కోకతోఁ గళలుదేరి సొంపుగ నీ మొగము ‖ చెప్ప ‖

1. 'జనకి' అన్నచో యతిభంగము.

సరసఁ గూచుండి యేమిసన్నలు నీకుఁ జేసెనో
శిరసెత్తి నవ్వుకొంటాఁ జిమ్మిరేఁగేవు
విరులుముడిచేవేళ వేడుక లేమిచూపెనో
గరిమతో రతులకుఁ గడుఁదమకించేవు ॥ చెప్ప ॥

పాదాలు గుద్దుతా నేమి పక్కనఁ జెనకెనో
ఆదరించి కాఁగిలించి యానందించేవు
పోదితోడ నేలితి విప్పుడు శ్రీవేంకటేశ్వర
పాదుకొని నీలోనివే భావించి మెచ్చేవు ॥ చెప్ప ॥ 465

## సామంతం

కంటివటే చెలియా ఇక్కడ నీతారుకాణలు
యింటిలో నుండఁగా నీకు నీడేరెనే వలపు ॥ పల్లవి ॥

సారెకు మాటలాడఁగాఁ జవులెక్కె వలపు
కూరిమి గొసరఁగాను కుప్పలాయ వలపు
చేరి వాయకుండఁగాను చిమ్మిరేఁగె వలపు
యీరీతి మేలే నీకు నీడేరె వలపు ॥ కంటి ॥

సన్నలా బాయలానే సతమాయ వలపు
తిన్నవినవ్వులనే తీగెసాగె వలపు
విన్నపాలు సేయఁగానే వేడుకాయ వలపు
యిన్నేసిచేఁతల నీకు నీడేరె వలపు ॥ కంటి ॥

కూడి సరసమాడఁగా గుణమాయ వలపు
వాడికల మెలఁగఁగా వసమాయ వలపు
జోడై శ్రీవేంకటేశుఁ జొక్కించితివి కాఁగిట
యీడ నీనేరుపులనే నీడేరెనే వలపు ॥ కంటి ॥ 466

### మాళవిగౌళ

చేకొని వుడిగములు సేసేవారిపైనే బత్తి
యీకాలము దొరలకు నేమిచెప్పే మిఁకను ॥పల్లవి॥

తచ్చితచ్చి యాపె నీపాదాలు గుద్దెనంటాను
మెచ్చిమెచ్చి పొగడుతా మేలమాడేవు
కొచ్చి కొనగోర నీకొప్పు దువ్వెనంటాను
యిచ్చగించి తమ్ములము యీవిగా నిచ్చేవు ॥చేకొ॥

కలికి నీమర్మాలంటి గందము వూసెనంటాను
చెలరేఁగి యాపెమీఁదఁ జేయిచాఁచేవు
పలుమారు నేకతాన బాగా లొసఁగెనంటా
అలమి చెక్కులునొక్కి యాదరించేవు ॥చేకొ॥

చెనకుచుఁ జెప్పరాని సేవలెల్లాఁ జేసెనంటా
కనుఁగొని నవ్వునవ్వి కాఁగిలించేవు
యెనసితివి శ్రీవేంకటేశ యీమాటకు నన్ను
మనసిచ్చి యాపెను నామారుగాఁ జూచేవు ॥చేకొ॥ 467

### బౌళి

వలవఁగలట్టిల్లా వలచినది
కలసిమెలసి యిట్టె కరుణించవయ్యా ॥పల్లవి॥

చిగురుఁబెదవులనుఁ జెప్పి నీకుఁ బ్రియములు
మగువ వింతటనైనా మన్నించవయ్యా
విగిడి అప్పటనుండి నిలిచి కొలువుసేసీ
అగడుసేయనేల ఆదరించవయ్యా ॥వల॥

చక్కని మోమెత్తి నిన్ను సారె సారెకును( జూచీ
చెక్కులునొక్కి చనవు చెల్లించవయ్యా
మొక్కుతానే నీతో మొలకనవ్వులు నవ్వీ
యిక్కువలంటి లాలించి యీడేర్చవయ్యా ॥వల॥

కోమలపు(జేతులను కోరి నీకు విడెమిచ్చీ
ప్రేమ నందుక కా(గిట బిగించవయ్యా
కామించి శ్రీవేంకటేశ నీమనసు దక్క(గొనె
వేమరు రతుల నింకా వెలయించవయ్యా ॥వల॥ 468

రేకు 1289 ఆందోళి

ఇటువంటిచే(తలనె ఇన్నిటా నే వలచితి
విటరాయ నిన్ను( జూచి వేడుకాయనయ్యా ॥పల్లవి॥

మనసిచ్చి మాటాడి మర్మములు రే(చేవు
కనువిచ్చి చూచి మతి గర(గించేవు
చెనకుచు పలుమారు సిగ్గులు వుట్టించేవు
యెనసి పొందులు సేయ నెంతనేర్తువయ్యా ॥ఇటు॥

చెక్కునొక్కి బుజ్జగించి చెలవుల నవ్వించేవు
చిక్కనిచన్నులు ముట్టి చెల(గించేవు
చక్కెరమోవి చూపి సారె నోరూరించేవు
యిక్కువలంటి మెప్పించ నెంతనేర్తువయ్యా ॥ఇటు॥

చట్టరికములు చెప్పి సొంపున నుబ్బించేవు
దట్టముగ నేసచల్లి తమి వించేవు
గట్టిగా శ్రీవేంకటేశ కలసితి విదె నన్ను
యెట్టనెదుట లాలించ నెంతనేర్తువయ్యా ॥ఇటు॥ 469

### సాళంగనాట

వద్దనేమా నేము విన్న వట్టిమాటలేల యూర
  సుద్దులు చెప్పవే నీవు సోద్యములుగాను ॥ పల్లవి ॥

మావద్దఁ గూచుండఁగాను మాటాడితి నతనితో
  దేవులవైతే నీవుఁ దెలుసుకోవే
  వావులు చెప్పఁగా నే నివ్వం పరసమాడితి
  చేవల్లకు వచ్చి నీవు చెవులారా వినవే ॥ వద్ద ॥

చెనకఁగా నే నితనిచెలిమి సేసితి నిట్టె
  పనిగలితే నీవుఁ జూపవే మోము
  నమపుగా నవ్వఁగాను నాఁటఁ జన్నులనొత్తితి
  మనసొక్కటిగా నీవు మళ్లి మళ్లి చూడవే ॥ వద్ద ॥

సన్నసేయఁగా నితని సమరతులఁ జొక్కితి
  మున్నె నీఁ(నీం?)దైతే నీవు మొక్కు మొక్కవే
  యిన్నిటా శ్రీవేంకటేశుఁ డిల నన్ను మన్నించె
  యెన్నఁగా నీవు మమ్ము నిద్దరిఁ బొగడవే ॥ వద్ద ॥ 470

### శుద్ధదేశి

ఎన్నఁడు గడించుకొంటి నీ కెను నీవు
  యెన్నరాదు దీవిపగ నెవ్వతోయీ ॥ పల్లవి ॥

[1] పెదవులవిడేలతోఁ జిక్కటిల్లుచన్నులతో
  యెదుటనే నిలుచున్న దెవ్వతోయీ
  పుదుటులు చూపుకొంటా మన్నించి నవ్వుకొంటా
  యిదివో నీదిక్కే చూచీ నెవ్వతోయి ॥ ఎన్నఁ ॥

---

1. 'విడెంపెదవులతో' అనుట సమంజసము.

పొమ్మలతో విఱ్ఱవీఁగి సొలపుల మాటాడుతా
యెమ్మెలెల్లాఁ జూపీని యెవ్వతోయి
విమ్మపం దెగరవేసి నీటుతోను మురిసీని
యిమ్ముల విటారికత్తె యిదెవ్వతోయి ॥ఎన్నఁ॥

వలపు నీపైఁ జల్లి వద్దనే కూచుండి విన్ను —
నెలయించీ సారెకు నెవ్వతోయి
వెలయ నేలితివి శ్రీవేంకటేశ నన్ను విట్టె
యెలమిఁ జుట్టమైవున్న దెవ్వతోయీ ॥ఎన్నఁ॥ 471

కన్నడబంగాళం

ఇంచుకంతా గుట్టెఱుఁగ దిదే మీకె
యెంచరాదు దీనిగర్వ మిదే మీకె ॥పల్లవి॥

వంతోసాన నీవు చేసన్నలు నేసితేను
యింతులకెల్లాఁ జూపీ నిదే మీకె
చెంత నీ వప్పటిఁ దనుఁజేరి నుద్దు లడిగితే
యెంతసిగ్గువడీఁ దాను యిదే మీకె ॥ఇంచు॥

నెమ్మది నీవు దననెలవు లడిగితేను
యెమ్మెలకు నవ్వు నవ్వీ నిదే మీకె
వమ్మతించ కొనగోరు చన్నులపై నూఁదితేను
యిమ్ములఁ దప్పకచూచీ నిదే మీకె ॥ఇంచు॥

చుట్టరికములు నీవు సోదించి చెప్పితేనే
యిట్టె కాఁగిట నించీ నిదే మీకె
గట్టిగా శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
యెట్టిదో తనవేడుక యిదే మీకె ॥ఇంచు॥ 472

## శ్రీరాగం

చూచితి నే నప్పుడు మీసొంపులు కిమ్ములనుండి
ఆచోటిదానిచేఁత లివేనా వోయీ ॥పల్లవి॥

పిలిచేఁగా అది విన్న పెద్దపెద్దయెలుఁగున
సొలసేఁగా మాటలను చొక్కులఁబెట్టి
వెలయఁ బానుపుమీఁద విడెము చేతికిచ్చేఁగా
తలఁచుకో అలనా(నాఁ)టిదానిముద్దులోయీ ॥చూచి॥

నొక్కేఁగా చెక్కులు విన్న నోరఁ దమ్మవెట్టుమని
మొక్కేఁగా చేయెత్తి మునిమునినవ్వుతో
వెక్కసపుఁజన్నులను వేడుకతో నొత్తేఁగా
చొక్కుచు నెంచుకో దానిచుట్టరికాలోయీ ॥చూచి॥

పెనఁగేఁగా కాఁగిటను ప్రియములు రెట్టించ
తనిసేఁగా రతులను తారుకాణలై
యెనసితివి శ్రీవేంకటేశ యిప్పు డిటు నన్ను
మనసునఁ బెట్టుకో మర్మములు దానివోయీ ॥చూచి॥ 473

## సౌరాష్ట్రం

చెలఁగి యప్పుడు సంతోసించుకొందువుగాని
[1]చలపట్టితవిమోవి చాలుగొనేను ॥పల్లవి॥

చన వాతఁ డిచ్చెనంటా సారె విన్నఁ జూచెనంటా
యెనసి పెద్దరికము లేమిచెప్పేవే
నమఁజూడు నీయెదుట నయమున నాతని
మనసు చొక్కించి వన్నె మరిగించుకొనేను ॥చెలఁ॥

1. చలపట్టి + తవిమోవిచాలు.

సొమ్ములు నీకిచ్చెనంటా చొప్పుగాఁ జెనకెనంటా
యెమ్మె లిందరికి నీవు యేమిచూపేవే
కమ్మి నాపంతము విను గక్కన నాతని నా-
సొమ్ము చేసుకొని యీడుజోడై వుండేను ॥చెలఁ॥

వలపించుకొంటినంటా వాడికై యున్నాఁడంటా
బలిమి నీనేరుపెంత పచారించేవే
కొలిచి శ్రీవేంకటాద్రి గోవిందరాజుకాఁగిట
నెలకొంటి నింకాను నిన్నే మెప్పించేను ॥చెలఁ॥ 474

రేకు 1290 కురంజి

కామిని యప్పటనుండి [1]కాచుకున్నది నీవేళ
ప్రేమము నీకుఁ జేసె ప్రియము చేకోవయ్యా ॥పల్లవి॥

పలుకులఁ గొసరీని భామ నీతో సారెసారె
చెలుములు నేసీని చెనకులను
వలపులు చల్లీని వాడికమొక్కులను
పిలిచీ నింటికి నిన్నుఁ బ్రియముచేకోవయ్యా ॥కామి॥

ననుపులు సేసీని నయముల నవ్వుల
చనవిమ్మని యడిగీ సరసముల
వునుకులు చెప్పీని వుడివోనిసన్నల
పెనఁగీ నీరతులకు ప్రియము చేకోవయ్యా ॥కామి॥

వదలఁబయ్యెద చూపి వలపు నీపై నించి
గుదిగుచ్చీ వావులు కొలువులోన
యిదె శ్రీవేంకటేశ్వర యీకె యలమేలుమంగ
పెదవితేనె లొసఁగీ ప్రియము చేకోవయ్యా ॥కామి॥ 475

1. 'కాచుకున్నదివేళ' అని యుండవచ్చునేమో. లేక నీవేళను కాచుకున్నది కావచ్చు.

### కన్నడగౌళ

ఇతరకాంతలు చూచి యేమని నవ్వేదరో
రతివేళచేఁతలు మరఁగుచేయఁగదవే ॥ పల్లవి ॥

సమరతి యాతనితో సలుపఁగాఁ బొడమిన-
చెమటార విసరవే చెలువునికి
తమల మప్పుడు నీట తమితోడఁ బెట్టెనేమో
అమర వేరొక్కవిడెమంది చేతికియ్యవే ॥ ఇత ॥

కప్పుకొన్నపచ్చడము కడునెరి విరిగెను
యెప్పటివలెనే విచ్చి యియ్యఁగదవే
అప్పలై గందము రాలీ లావునఁ బెనఁగెనేమో
చొప్పెఱఁగకుండాఁ గస్తూరి మీఁదఁ బూయవే ॥ ఇత ॥

సరసమాడఁగనేమో తురుము వీడివున్నది
విరులు ముడువవే వేవేగను
అరిది శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవిభుఁడు
నెరులచిక్కు దిద్దవే నెట్టన నన్నేలెను ॥ ఇత ॥ 476

### శంకరాభరణం

ఇదివో దంపతు లిద్దరు నున్నారు
పొదుటున దంతెపుటోవరిలోన ॥ పల్లవి ॥

పొందులమాఁటలఁ బొనఁగుముచ్చటలు
కందువకాఁగిటకలయికలు
విందులమోవులవియ్యపునన్నలు
అందెను తెరవెయ్యరే చెలులు ॥ ఇది ॥

చనవులమీ రేటిసరసపుఁజేఁతలు
తనియక పెనఁగేటితమకములు
చెనకులలోపలిచిరుసిగ్గు లెసఁగె
అనువుగఁ దెరవేయరే చెలులు ॥ఇది॥

కేలయుచు నెఱఁగినకేరేటినవ్వులు
కొలఁదిమిగులుబుసకొట్టులును
అలు శ్రీవేంకటపతి కలమేల్మంగ-
కలవదెఁ దెరవేయరే చెలులు ॥ఇది॥ 477

శుద్ధవసంతం

ఏమే వట్టితరితీపు లేలనే సేవే
ప్రేమగలచోటను పెనఁగఁగఁదగదే ॥పల్లవి॥

నెట్టనఁ బతి విలిచీ విన్ను చేసన్నలేఁటికే
చుట్టరికము చెప్పఁగా సుద్దులేఁటివే
గుట్టుతోడ రమణునిఁ గూడుటే మేలు యిఁక
బట్టబయలు పందిలివెట్టనేఁటికే ॥ఏమే॥

కొంగువట్టితియ్యఁగా నిక్కువలు చెప్పఁగనేలే
ముంగిటఁ జన్నులంటఁగా మొక్కులేఁటివే
సంగతిగా దేవులవై చనవు చేకొంట మేలు
యింగితపుటాసలనేల దొంతివెట్టేవే ॥ఏమే॥

బూవానసుంటివి మేలుపొందు లేమిచూచేవే
చేవదేరఁ గాఁగిలించి సిగ్గులేఁటికే
శ్రీవేంకటేశుఁడు నిన్నుఁజెందె నలమేల్మంగవు
కైవసమై కతలెన్ని గాదెఁటోసేవే ॥ఏమే॥ 478

ముఖారి

ఎంతజట్టడితనమే యెందు నేరుచుకొంటివే
వింతలుగా నీతనికి వినోదాలు సేసేవు ॥పల్లవి॥

కడలేనినవ్వులు గ్రాదెఁ బెట్టుకుందానవా
గుడిగొనఁ బతివద్దఁ గుప్పవోసేవు
వాడికపుజాణతనా లొడిఁగట్టుకుందానవా
వెడవెడగా పారె వెదచల్లేవు ॥ఎంత॥

మురిపెములెల్లాను మూటగట్టుకుందానవా
పరిపరివిధములఁ బచరించేవు
గరిమలవలపులు గంపఁబెట్టుకుందానవా
అరిమురి నితనికి నమ్మవచ్చేవు ॥ఎంత॥

తొలుతే తరితీపులు దొంతిఁబెట్టుకుందానవా
వెలయఁగ నితనికి విందువెట్టేవు
అలమేలుమంగపతియైన శ్రీవేంకటేశుఁడు
యెలమి నన్నేలె నీవూ నీవిభుఁ గూడేవు ॥ఎంత॥ 479

బౌళి

ఏల కాచుకుందానవు యీతఁడు నీమగఁడంటా
లేలే అయనాయ నెఁ(నెం?)తలేదు నీయాసోదము ॥పల్లవి॥

బలిమిగలదానవు పతిఁ బిలుచుకోరాదా
కలిగిననీపగటు కందముగాని
వెలయ నితనిచేత పీడె మిప్పించుకోరాదా
కలికితనాలెల్లాఁ గానవచ్చీ నపుడు ॥ఏల॥

త్రిగీతగలది చిలుముచే నస్పష్టము.

చుట్టమవైనదానవు చొక్కవలపించరాదా
గట్టిగ నీనేరుపెల్లాఁ గందముగాని
అట్టయితే నీతనిచేఁ బ్రియము చెప్పించుకోరాదా
దిట్టతనమెల్లాఁ దేటతెల్లమయ్యీ నపుడు ॥ఏల॥

పొందుగలదానవు బువ్వానఁ బెట్టుకోరాదా
కందువ నీబీరమెల్లాఁ గందముగాని
చెందె నలమేల్మంగను శ్రీవేంకటేశుఁ డితఁడు
యిందునే నీకోరికలు నీడేరీ నిపుడు ॥ఏల॥ 480

రేకు 1291 ఆహిరి

వట్టిజోలిఁ బొరలేవు వద్దన్నా మానవు
వొట్టు కొకరిసొమ్ము వేరొకరికి దక్కునా ॥పల్లవి॥

చక్కనిదాన వౌదువు జాణతనాలు నేర్తువు
ముక్కర వెట్టుకుంటివి మోము చూపేవు
నెక్కొన్న నారమణుఁడు నీయెలయింపులకు
చిక్కఁడుగాని నీచేఁతలకు మెచ్చును ॥వట్టి॥

చుట్టమవు నౌదువు చొక్కులఁ బెట్టఁగలవు
యిట్టె సింగారించుకొంటి వీతనెదుట
గుట్టుతోడ నావిభుఁడు కోరి యిందుకు విన్నుఁ జే-
పట్టఁడుగాని నీపగటులు మెచ్చును ॥వట్టి॥

మేలుదానవు నౌదువు మెప్పించా నీచేతనౌను
వేళ గాచుకుందానవు వెస మొక్కేవు
యేలె నన్ను శ్రీవేంకటేశుఁ డలమేల్మంగను
పీలోమగాఁడుగాని నీబత్తికి మెచ్చును ॥వట్టి॥ 481

1. వ్రాఁతగల'నవు'స్థలమున రేకు చుంకపడినది. తక్కిన వ్రాఁతలవి చిలుముతో నస్పష్టములు.

కాంబోది

ప్రియమంత గలిగితే పెండ్లాడుమనవే
నయగారివాఁడు తాను నన్నేల తడవీనే ॥పల్లవి॥

చిన్నదాన నన్నునేల సిగ్గువరచీనే తాను
చన్నులేల ముట్టీనే సారెసారెకు
కిన్నెర వాయించవచ్చి కేలుమొగిచితే నన్ను
నన్నలనే మోవిచూపి జాణతనాలాడీనే ॥ప్రియ॥

గుట్టుతోడిదాన నన్ను గోరనేల గీరీనే
యిట్టె యిందరిముందరానేల నవ్వీనే
చుట్టపువాఁడంటాఁ దన్నుఁ జూడఁగా నే వచ్చితేను
వట్టిగిలిగింతలను వలపు రేఁచీనే ॥ప్రియ॥

కోమలపుదాన నాతోఁ గోరి యెంత పెనఁగీనే
సాము లెంత సేసీనే సమరతుల
ఆముక శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవిభుఁడు
యీమేరల నన్నుఁ గూడి యింపులు పుట్టించెనే ॥ప్రియ॥ 482

పాడి

మీరేల పదరేరే మెలుఁతలాల
మేరతో తన్ను నే మెప్పించేఁగాని ॥పల్లవి॥

చెప్పనీరే తనమాట చెలులిందరిముందర
యిప్పుడే మారుత్తరము లిచ్చేఁగాని
కప్పురము చల్లనీరే కాఁతాళించి నామీఁద
చిప్పిలఁ జేఁతకుచేత సేసేఁగాని ॥మీరే॥

నగవీరే కేరడాన నాతో సారెసారెకు
మగుడి యినుమడిగా మన్నించేఁగాని
మొగము చూడవీరే మునుకొని యందుకేమి
యెగసక్కెలన్నియు నేరుపరచేఁగాని ॥ మీరే ॥

పెనఁగవీరే తాను ప్రియమునఁ గాఁగిలించి
వొనరఁగ గుబ్బల నే నొత్తేఁగాని
యెనసె శ్రీవేంకటేశుఁ డే నలమేలుమంగను
వినయాన మనవులు విన్నవించేఁగాని ॥ మీరే ॥ 483

దేసాళం

* చెప్పరాదు నీపరాకు జిగి మించె వలపులు
యెప్పుడు వచ్చీని యీడేరించీ నన్నును ॥ పల్లవి ॥

తలఁచునొకో నేఁడు తానాతో నాడినమాట
పిలువక వచ్చునొకో ప్రియుఁ డీడకు
నిలుచునొకో యిట్టె నెమ్మది నాయెదుటను
చెలియా నాకోరికలు చిమ్మిరేఁచీ నన్నును ॥ చెప్ప ॥

కందునొకో వొకపరి గక్కనను దనరూపు
విందునొకో తనమాట వీనులారాను
అందునొకో తనతోను ఆడుకోలుమాటలెల్లా
సందడించీఁ దమకము సారెకు నాలోనను ॥ చెప్ప ॥

గారవించునొకో నన్ను కాఁగిలించికాఁగిలించి
సారెకు మోవిచ్చునొకో చవులుగాను
యీరీతి నలమేల్మంగ నేను, శ్రీవేంకటేశుఁడు
చేరి తానేవచ్చి గూడె చెంగలించీ మనసు ॥ చెప్ప ॥ 484

* ఈ క్రీగీతలుగలస్థలము గట్టిగా చిలుమువట్టి కానరానివి-నే మూహించినది. తక్కిన క్రీగీతల స్థలములుకూడ బాగ చిలుమూరినవే. నే మూహించినవే.

### హిందోళం

మగవాఁడు తనకే యమరుఁగా కేమిసేసినా
మొగసక్కెములు గావా యింతుల కీపనులు ॥పల్లవి॥

చిగురాకుమోవి యేల చిల్లులు సేయవచ్చీనే
వగుమంటా నూరకే లావలువెట్టీనే
మొగమెత్తి చూడుమంటా మొనగోర నేరె(లొ?)త్తీనే
జిగిమించ సిగ్గుగాదా చెలుల కీపనులు ॥మగ॥

బంగారువంటిచన్నులు పట్టి యేల పిసికీనే
వంగి మొక్కుమంటాఁ గావరించీనేలే
చెంగటఁ గూచుండుమంటా చెఱఁగేల ముట్టీనే
సంగతి నార్జముగాదా సతుల కీపనులు ॥మగ॥

అందపుఁదీగెవంటిమే నందులకుఁ బెనఁగీనేలే
పొంది కాఁగిటనే యెంత భోగించీనే
అందపుశ్రీవేంకటేశుఁ డలమేల్మంగను నేను
కందువ నవ్వులుగావా కాంతల కీపనులు ॥మగ॥ 485

### శంకరాభరణం

నెఱజాణవు ఇవ్వి నీవే యెఱుఁగుదువు
మెఱయఁ జెలులు నిన్ను మెచ్చిరి యిపుడు ॥పల్లవి॥

వసమై వలచినవలపులలోనికి
కొసరెడుచిరుసిగ్గులు చవులు
పొసఁగఁగఁ జేసినపొందులలోనికి
సుసరపుసఖపులచూపులు చవులు ॥నెఱ॥

---

త్రిగీతయుగల స్థలములన్నియు దట్టముగ చిలుమూరినవి. నే నూహించినవి.

మనసువనాటినమచ్చికలోనికి
గునియు రతులపలుకులు చవులు
పెనగొనుసరసపుప్రియములలోనికి
నవిచినసెలవులనవ్వులు చవులు ॥నెఱ॥

అలరి పొదలునదియాసలలోనికి
పొలుపగు తమకపుపొందులు చవులు
అలమేలుమంగపతియైనశ్రీవేంకట-
విలయ నీకు నిచెలుములు చవులు ॥నెఱ॥ 486

రేకు 1292 తోంది

ఎందు నేరుచుకొనెనో యీపెదిక్కు చూడవోయీ
సందడిలో నీకు మోవి చవిచూపీని ॥పల్లవి॥

వలపులు చల్లుకొంటా వనిత యేమౌనోకాని
మలసి సొలసి నీతో మాటలాడీని
బలిమిఁ బెనఁగుకొంటా పనిగలదానివలె
పిలిచిపిలిచి నీకుఁ బ్రియముచెప్పీని ॥ఎందు॥

యెమ్మెలు నెరపుకొంటా నెందుండి వచ్చెనోకాని
చెమ్మఁజెమటతో నీపైఁ జేయి చాఁచీని
బొమ్మ లారుచుకొంటాను పొం(పొం?)దైనచుట్టమువలె
పమ్మి వద్దఁగూచుండి పాదాలొత్తీని ॥ఎందు॥

సారెసారె నవ్వుకొంటా చన వెంతగద్దోకాని
కూరిమితోఁ గాఁగిటఁ గూడీ నిన్ను
యీరీతి శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
చేరి నన్నేలితివి తా సిగ్గుతో మొక్కీని ॥ఎందు॥ 487

---

ఈ క్రీగీతలుగలస్థలములు దట్టముగ చిలుమూరినవి. నే నూహించినవి.

1291 వ రేకు రెండవప్రక్క బాగా చిలుముతో దెబ్బతిన్నది. మొదటి ప్రక్క కొంత చెడినది.

### మంగళకౌశిక

పొద్దువోనిజవరాలు బొమ్మలఁ గాటుక వెట్టి
గద్దరినవతులెల్లాఁ గాచుకుండఁగాను ॥పల్లవి॥

సంతవెట్టుక మగని సంగడిఁ గూచుండి యీకె
యెంతదడవైనా మొగ మేమిచూచీనే
చింతకాయకజ్జాయాలు చెప్పరానివలపులు
అంతటా నోరూరించే దది తా నెఱఁగదా ॥పొద్దు॥

వలుమారు రమణుని పక్కఁ బండి తనియక
మలయుచు నెందాఁకా మాటలాడీనే
యెలమి యిముకపాఁత రెంతదవ్వినా మనసు
అలవిలేకపైకొనే దది తానెఱఁగదా ॥పొద్దు॥

యేపున శ్రీవేంకటేశుఁ డీయలమేల్‌మంగపతి
యేపొద్దూఁ గాఁగిలించి తా నేమినవ్వీనే
పూవలై వసంతకాలపుఁజిగురులు రతులు
ఆపొద్దే నన్నెలె నాతఁ దది దా నెఱఁగదా ॥పొద్దు॥ 488.

### లలిత

మంచిదాన వలమేల్‌మంగ వోమదిరాక్షి
యెంచి చూచితే మదనుఁ డిద్దరికి సాక్షి ॥పల్లవి॥

చెనకేవు యెంతేసి చిగురుఁబోడి
కొనలుసాగినవి నీగోళ్ల వాఁడి
పెనఁగేవు వలపులు పేఁడిపేఁడి
గువియుచు మొక్కేవేమే కోఁడికోఁడి ॥మంచి॥

నవ్వేవు మేలుమేలే నయగారీ
చివ్వన నీమేనినిండాఁ జెమటలూరీ
దువ్వటముకొం గంటేవు దూరిదూరి
కువ్వసేసేవేమే వాని కోరికోరి ॥ మంచి ॥

నెలకొనేవే కాఁగిట నెలవాది
కలపె నీమోవితేనె కడుఁబోది
లలి శ్రీవేంకటేశుఁడఁ జలపాది
వెలసె నీనాపొందు వీదివీది ॥ మంచి ॥ 489

## హిందోళవసంతం

నీకు వలచినట్లుండు నీరమణుఁడు
మేకొనీ నీసింగారపుమిసమిసలు ॥ పల్లవి ॥

చద్దికి వేఁడికి గడుచవులు రేఁచీఁ బతికి
ముద్దులమాటల నీముసగసలు
వుద్దండాన రతులకు నొడిగట్టఁజేసీ నవె
గద్దరిచూపుల నీకరకరు(ర?)లు ॥ నీకు ॥

పన్నిక సరసములఁ బలుమారుఁ బెనఁగించీ
సన్నలపొందుల నీసదమాదాలు
యెన్నరానివేడుకల కింపులుపుట్టించీ నిదె
వెన్నెలనవ్వుల నీవికవికలు ॥ నీకు ॥

కమ్మిక తమకములు ఘనముగఁ బుట్టించీ
దొమ్ముల నీకాఁగిటితుదిపదాలు
కొమ్మరొ శ్రీవేంకటేశుఁ గూడినగురుతు లివె
నెమ్మది మోముకళల నిగనిగలు ॥ నీకు ॥ 490

### మాళవిగౌళ

ఎంతపని గలిగెనో యేమి సాదించెనోకాని
వింతగా నప్పటినుండి వేళగాచుకున్నది ॥పల్లవి॥

చిన్నిచిన్నిచెమటలు చెక్కులపైఁ బొడమఁగా
విన్నపా లెంతసేసీని వెలఁది నీకు
పన్నుగాఁ జన్నులమీఁదిపయ్యెద కొంత జారఁగా
మిన్నక కొలువుసేసీ మిక్కిలి నీకు ॥ఎంత॥

పెనగొన్ననగవులు పెదవిపైఁ బెట్టుకొని
వినయాలుసేసీని వెలఁది నీకు
వినువులచూపుల నీమొగమే చూచుకొంటా
యెనయుచు సన్నలు [1]నీకే లందుకుఁ జేసీని ॥ఎంత॥

తోడఁదొడ గాజులు చేతులనుండి వాఁగఁగాను
వీడె లెంతయిచ్చీని వెలఁది నీకు
యీడనె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
వాడిక లేమిచూపీని వంతులఁ దా నీకు ॥ఎంత॥ 491

### కేదారగౌళ

ఇంతకోపితే మాపొందు లిటు నీవు నేయవయ్య
చెంతనే నోరూరించుఁ జెలులవలపులు ॥పల్లవి॥

చెవులొగ్గి వించేను చిగిరించు మాటలు
తివిరి వూఁకొంచేను తీగెలు సాగు
నవకమై లాలించితే ననలొత్తుఁ గోరికలు
[2]చనవు(చవు?)లు పైపైరేఁచు నతులవలపులు ॥ఇంత॥

---

1. యీకె+ఏల+అందుకు=యీకేలందుకుఁ జేసీని. కాకున్న యతిభంగము.

2. ప్రాసభంగము.

కన్నులఁ జూచితేను కడుఁబొదలు మనసు
సన్నలకు లోనైతే సను లొత్తును
అన్నిటా సమ్మతించితే [1]వనలుఁగొనలుఁ బారు
యెన్నెవి చెప్పఁగవచ్చు నింతులవలపులు ॥ ఇంత ॥

చేరి వద్దఁగూచుంటేఁ జెలరేఁగు నవ్వులు
సారెఁ జవిగొంటే మోవిచవులు వుట్టు
యీరీతి శ్రీవేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
కారుకమ్మినపంటలు కాంతలవలపులు ॥ ఇంత ॥ 492

రేకు 1293 శుద్ధవసంతం

ఇద్దరిలో బలిమేదే యింతులాల
బుద్ధిచెప్పరే మాకు పొలఁతులాల ॥ పల్లవి ॥

నగె నీతఁడు నాతోను మొగము చూచె నీపెను
తగవులు చెప్పరే తరుణులాల
చిగురున వేసె నన్ను శిర సూఁచెఁ దనకును
జిగిఁ దుదమొదలేదే చెలువలాలా ॥ ఇద్ద ॥

సారె నాతో మాటలాడె సన్నలు సేసెఁ దనకు,
తారతమ్యాలు చెప్పరే దైతలాల
చేరి నావద్దఁ గూచుండె సిగ్గువడెఁ దనతోను.
నేరుపునేరములేవే నెలఁతలాలా ॥ ఇద్ద ॥

నేసవెట్టి నన్నుఁగూడె చెనకెఁ దనచన్నులు,
వాసివంతులు చెప్పరే వనితలాల
వేసెఁ బొందు లిద్దరివి శ్రీవేంకటేశుఁ డీతఁడు
[2]ఆసా బాసా నెవ్వరిదే అంగనలాలా ॥ ఇద్ద ॥ 493

1. 'వనలు కొనలు' అనుట సహజము. మొగ్గలూ-చిగుళ్లుగ పెరినదని అభివృద్ధి సూచకమైన పలుకుబడి. ఈ వాఙ్మయములో 'అవలుఁగొనలుఁబా' అనుట వింత.

2. 'అసా-బాసా' ఆశపెట్టుట, బాసచేయుటయు కావచ్చు.

నాదరామక్రియ

చెల్లఁబో యేల లాచేవే సిగ్గువా టింతేకాక
చిల్లరపూవిగా లిఁకఁ జేయఁగ రమ్మనీనా ॥పల్లవి॥

యేపునఁ దాం గేలచూచే విద్దరు లోన నుండఁగా
కాఁపురాలు సేసేవారిఁ గాకు సేతురా
యీపొద్దు కేరఁజాలాడి యొఱుకలు సేసేవే
రాఁపుల నాతఁడు నిన్ను రమ్మని పిలిచీనా ॥చెల్లఁ॥

దీకొని దంపతులున్న తెర యేల యెత్తేవే
యేకతపువారిఁ బాయిటవేతురా
కేకలుగొట్టుచు మరి కేరి యేల నవ్వేవే
ఆకె వుండఁగా నిన్ను నంటకు రమ్మనీనా ॥చెల్లఁ॥

శ్రీవేంకటేశుఁడు నాపెఁ జెందె [1]తయ్యాల చేరేవే
భావించి పెండ్లాడేవారిఁ బచ్చిసేతురా
పూవులగుత్తులఁ గొని పూఁచి యేల వేసేవే
నీవిభుఁడై తేనే మే నిన్నందు రమ్మనెనా ॥చెల్లఁ॥ 494

బౌళి

బౌనయ్య మంచివాఁడవౌదువు నీవు
నేనలుగా మద్దండాలు సేయనేర్చుకొంటివి ॥పల్లవి॥

మొనసి చుట్టమవంటా మొక్కవచ్చినపతివి
వానర నీతోడఁ పైఁ గూచుండుమనేవు
మనిపిచ్చి నీవాదేమాటలు వినేదాని
పెనఁగుచుఁ జన్నులే పిసికేవు నీవు ॥బౌన॥

1. తయ్య+ఆల='తయ్యాల' వ్యావహారికము.

చూపుల వేడుక నిన్నుఁ జూడవచ్చినదాని
కాఁపురాలు సేయుచుంటాఁ గాఁతాళించేవు
యేపుమీర నిన్ను సుద్దు లిట్టె యడిగేటిదాని
చేపట్టి మోవెల్లా గంటిసేసేవు నీవు ॥ఔన॥

చేరి నీచెనకులకు సిగ్గువడేటిదాని
కూరిమితోఁ గాఁగిలించుకొనుచునేవు
యీరీతి శ్రీవేంకటేశ యేలితి పొదుగు[1]దాని
కేరుచుఁ నవ్వఁగా గిలిగించేవు నీవు ॥ఔన॥ 495

వరాళి

ఏఁటికే యింతేసిపంతా లితవితోను
తాటించి నీవలపులు దాఁచనేలే నీవు ॥పల్లవి॥

కొండవంటిమగవాఁడు కొంగుపట్టి తియ్యఁగాను
అందుకాచి లోఁగేవు అదేమే నీవు
దండువెళ్ళి మదమఁడు దాడివచ్చి వుండఁగాను
గుండె రాయిగాఁ జేసుకొనేవేమే నీవు ॥ఏఁటి॥

విడువరానిచుట్టము వేడుకతో నవ్వఁగాను
అడఁకువ సిగ్గువడే వదేమే నీవు
పెదలిదిక్కున వచ్చి పెండ్లి విడిఘుండఁగాను
గదుసవై చన్నులేల కప్పేవే నీవు ॥ఏఁటి॥

వేడుకకాఁడైన శ్రీవేంకటేశుఁడు గూడఁగా
ఆదేవు తెక్కులమాట లదేమే నీవు
మేదెపుమేనవావి మెదఁ గాఁగిలించుకోఁగా
యీడ విప్వేరగు లందే విదియేమే నీవు ॥ఏఁటి॥ 496

1. ఈ స్థలమున రేకు దుంతవడినది.
త్రిగీతగంస్థలమున దాగా చిలుమెక్కుటచే వేమూహించినది.

రామక్రియ

వేగమే రాఁగదవయ్య వెంఁదిఁ జూతువుగాని
జాగులేల వేవేవు నరముఁదవు నీవు ॥ పల్లవి ॥

తలపోఁతలనె కొంతతడవు పొద్దులువుచ్చు
చెలికత్తెలతో కొంత వేపు పొద్దులువుచ్చు
చిలుకలకుఁ జదువుచెప్పి కొంతపొద్దువుచ్చు
వెలసి విన్నుఁబాసినవిరహాన మగువ ॥ వేగ ॥

నీమీఁదిపాటలు వాడి నెమ్మిఁ కొంతపొద్దువుచ్చు
దీమసాన పిగ్గులనే తేరి కొంతపొద్దువుచ్చు
ఆముకొన్న ఆసలనే అటు కొంతపొద్దువుచ్చు
వేమరు విన్నుఁబాసినవిరహానఁ దరుణి ॥ వేగ ॥

యెదురుచూపులనే ఇంటఁ గొంతపొద్దువుచ్చు
కదిసేటికోరికలఁ గడుఁ గొంతపొద్దువుచ్చు
ఇదివో శ్రీవేంకటేశ ఇంతలో వచ్చి కూడితి
వెదకీఁ జల్లారినవిరహాన వనిత ॥ వేగ ॥ 497

బౌళి

నా మొగము చూచి యెంతనవ్వేవు నీవు
కామినిచేఁతలెల్లాఁ గమఁగొనరాదా ॥ పల్లవి ॥

పన్నక వినయాలెల్లా పచారించుకొని నీకు
విన్నపాలు వేసే నాకె వినరాదా
చన్నులమీఁది పయ్యద జారఁ దోసుకొంటాను
నన్నులనే సోఁకిచూపీఁ జవిగొనరాదా ॥ నా ॥

అతివేడుకతోడుత నట్టె వేళగాచుకొని
సతి పాదాలొత్తవచ్చీఁ జాఁచరాదా
మతిఁ దలపోసుకొంటా మర్మములు గరఁగఁగ
రతులకు నాసపడీ రారాదా లోనికి ॥నామొ॥

గుట్టుతోడఁ దమకము గుబ్బతిలు కొనఁగాను
అట్టె నీకు విడెమిచ్చీ నందుకోరాదా
గట్టిగా శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
చుట్టమాయఁ దానూ దయఁజూచఁగరాదా ॥నామొ॥ 498

రేకు 1294 దేశాక్షి

తానూఁ బైపైనే వున్నది తమితో నీకూటమికి
యీనటన లేమినేర్చె నెంతవేసాలాఁడి ॥పల్లవి॥

వాడివట్టి తియ్యఁగాను వొయ్యనే పెనఁగి నీతో
పడఁతి లేఁతసిగ్గులపగటుతోను
వొడఁబరచఁగ విన్న నొద్దని తోయఁగలేక
విడుసాగిల నెలఁగు నేరుపుతోఁ బెంచీని ॥తానూఁ॥

చన్నులు చేత నంటఁగ సగము గుంపించీని
సన్నలనే కొంగ బొమ్మజంకెనతోను
వున్నతిఁ గాఁగిలించఁగా నోపననఁజాలక
కన్నులు మూసి మోనానఁ గమ్మి పైనొరగీని ॥తానూఁ॥

లాలించి మోవియీవగా లలి నొద్దుకొనరాక
తేలించి మోముచూచి వాతెర చూపీని
వోలివెట్టి నన్నుఁగూడి వొద్దికై శ్రీవేంకటేశ
యీలీలఁ దన్ను నేలఁగా వింపులు నెరపీని ॥తానూఁ॥ 499

ఆహిరి

ఎన్నిదలఁపోఁతలది యెంతయెమ్మెలాఁడి ఇది
కన్నులారా దీనిగుట్టు గంటివా వోయి ॥ పల్లవి ॥

అందమై కాఁగిట నీపై నంటవలెనంటాను
పొందుగఁ గస్తూరి మేనఁ బూసుకొన్నది
యెందుఁ దనరాక నీవెఱఁగవలెనంటాను
అందెలు బావాలతోడ నదివో వచ్చినది ॥ ఎన్ని ॥

తతి వీడెమిచ్చితేను తాఁకవలెనంటాను
అతివాఁడిగాఁ జేసు కదెవున్నది
రతివేళ విరులెల్లా రాలవలె నీపైనంటా
జతనానఁ దురిమెను జాజులు సంపెఁగలు ॥ ఎన్ని ॥

తనపై నీచూపులు తగులవలెనంటాను
కొనబుగా సింగారించుకొని వున్నది
యెనసితివి శ్రీవేంకటేశ ఇంతలో నన్ను
తను నేలవలెనంటా దండ నిలుచున్నది ॥ ఎన్ని ॥ 500

గౌళ

చన్నులు చిన్నవై తేనే సాదవా నీవు
నన్న యెఱఁగ వదేమే సరసునితోను ॥ పల్లవి ॥

చెక్కుచెయ్యాలపెట్టేవే సిగ్గులేల పెంచేవే
అక్కరతో విడెము నీకాతఁ డియ్యఁగా
చిక్కనేల పెనఁగేవే చిఱునవ్వేమి నవ్వేవే
మక్కువ విన్నఁజెనకేమగనితోను ॥ చన్ను ॥

చెమరించే వదియేమే చెలులమాటలకనేతే
తమితో నాతఁడు నిన్నుఁ దడవఁగాను
అమర నీవేపాతేతే ఆనలు పెట్టఁగనేతే
సముకాన వేఁడుకొనే జాణపతితోను ॥ చన్ను ॥

పయ్యెదేల బిగించేవే పాపడేల దువ్వేవే
దయ్యాన నాతఁడు నేస చల్లఁగాను
పొయ్యనే మొక్కఁగనేతే పాదఁబొటింపి యేతే
చెయ్యారా నిన్నుఁ గూడె శ్రీవేంకటేశుఁడును ॥ చన్ను ॥ 501

సాళంగనాట

అవధరించవయ్యా అట్టె యిలకాలము
తవిలి సేవలుసేసీఁ దరుణి నీకు ॥ పల్లవి ॥

నెలఁతచెమటలే పన్నీటి మజ్జనము నీకు
తళుకుఁబయ్యెదకొంగు తడియొత్తు
కలికినవ్వులే కప్పురకాపు నీకు
పొలుపొందఁ జూపులే పుణుఁగుకాపు ॥ అవ ॥

మగువయంగరాగమే మంచిచంద్రగావిదట్టి
తగుఁగాఁగిటిచేతులే తమ్మిపూవులు
చిగురుఁబెదవులే శ్రీతులసీదళములు
మొగి రతిచెనకులే మునుకొన్నసొమ్ములు ॥ అవ ॥

అలమేలుమంగ తానే యక్కునుండేదేవులు
పలుకులే వేదమంత్రపాటలు
యెలమి శ్రీవేంకటేశ యెంచి చూచితే నీకు
జలజాక్షిసరసాలు సకలసంపదలు ॥ అవ ॥ 502

సాళంగం

ఇన్నాళ్లవలెఁ గాదు యిప్పుడు నీభావము
చిన్నారిపొన్నారినోరఁ జెప్పవయ్యా సుద్దులు ॥ పల్లవి ॥

యింతి యెవ్వతైనా వచ్చి యీడ నీకు నిచ్చెనో
వింతవుంగరము నీవేల మన్నది
చెంతనుండి యాపె నీకు సేవలేమైనాఁ జేసెనో
కాంతుఁడ నీపచ్చడానఁ గదువన వున్నది ॥ ఇన్నా ॥

యెంచరానిచుట్టము నీకెవ్వతైనా యిచ్చెనో
మించులవుంజాలదండ మెడ నున్నది
కంచముపొత్తు గలసి కాఁపురాలు సేసెనో
మించునీచెక్కుల నంటి మెరసీఁ గాటుకలు ॥ ఇన్నా ॥

వన్నెలాఁడి యెవ్వతైనా వాడికై నీకిచ్చెనో
చెన్నగుబాహాపురి నీచేత నున్నది
ఇన్నిటా శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
యెన్న నాసొమ్ములే కావా యెఱిఁగితి నేను ॥ ఇన్నా ॥ 503

పాడి

నాకు విన్నుఁ జూచిచూచి నవ్వు వచ్చీని
యేకతాన నన్నేలితి వేమిచెప్పేదయ్యా ॥ పల్లవి ॥

తొయ్యలియొక్కొతకుఁ గండువ చెప్పుతుండఁగాను
వొయ్యనే వేరొకతె నీవొద్దికి వచ్చె
చెయ్యార వితొకటిడఁ జెట్టొకతై మొలచె-
వియ్యెడ నీవలపిదె యేమని చెప్పేదయ్యా ॥ నాకు ॥

పేరుకొని యొకతెను ప్రియముతోఁ బిలువఁగా
మారుపేరుదొకతె నెమ్మది నూఁకొనె
కోరినదొకటుండఁగాఁ గొసరు వేరొకటాయ
యీరీతి నీభాగ్యము లేమిచెప్పేదయ్యా ॥ నాతు ॥

గక్కన వేరొకతెను కలయ సన్న సేసితే
నక్కన శ్రీదేవి నిన్ను నవ్వె కూడెను
యొక్కొకటి మొక్కఁగాను మంచి దీవెనొకటాయ
యిక్కడ శ్రీవేంకటేశ యేమిచెప్పేదయ్యా ॥ నాతు ॥ 504

రేకు 1295 భైరవి

చిత్త మెఱఁగక పతిసేవ లేమిసేయుమనే-
వత్తుక యాతని నన్నీ నడిగి రావే ॥ పల్లవి ॥

చెప్పరానిమాఁటలకుఁ జెవులొగ్గఁబోతేను
కుప్పవడి తమకమే గుబ్బతిలును
ముప్పిరివవ్వులు సారె మూటగట్టఁబోతేను
చిప్పిలుఁజెమటలే చిందఁజొచ్చును ॥ చిత్త ॥

పిలువనిపేరటముపెండ్లికిఁ బోతేను
నిలువున నివ్వెరగులే నిండఁజొచ్చును
బలిమి చుట్టరికాలు పచారించఁబోతెను
వులివచ్చివలపులే వుమ్మగిలును ॥ చిత్త ॥

వొక్కమాఁటె సరసాన వొడిగట్టఁబోతేను
మొక్కలముతోఁ బోఁకముడి వీడును
యిక్కడ శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
కక్కసించి కూడితే కాయమే పందవును ॥ చిత్త ॥ 505

ఆహిరినాట

వేవేలకు నొకటే విన్నప మిదే
చేవదేరె వలపులు చిత్తగించవయ్యా ॥పల్లవి॥

వూరనూర నూఁటలాయ నువిదకుఁ జెమటలు
కోరికలై తేఁ బెద్దకొండలాయను
కారుకొని తమకము గంపలకొలఁదులాయ
చేరవచ్చి మగువనుఁ జిత్తగించవయ్యా ॥వేవే॥

చెప్పఁజెప్పఁ గొత్తలాయ చెలిచెక్కుటిచింతలు
ముప్పిరిగొన్నయాసలు మోపులాయను
కప్పి నీసుద్దులు వినఁ గడుఁదరితీపులాయ
చిప్పిల మాఁటాడి యింతిఁ జిత్తగించవయ్యా ॥వేవే॥

చూడఁజూడ సొంపులెక్కె సుదతిమోముకళలు
వేడకలైతే వెల్లావిరులాయను
యీడనె శ్రీవేంకటేశ యేలితివి మన్నించి
చేడె నీకు దేవులాయఁ జిత్తగించవయ్యా ॥వేవే॥ 506

లలిత

జవ్వనము నీమేన జడిగొనివున్నది
చివ్వనఁ జేయి మీఁదుగాఁ జెవకి పైకొనవే ॥పల్లవి॥

సిగ్గులెంత పెంచినాను చిత్తము గరఁగినా
అగ్గలము గొసరితే నాస దీరీనా
దగ్గరి కొలిచితేనే తవిలివుట్టీనా
తగ్గులేనివేడుకతోఁ గాఁగిలించుకొనవే ॥జవ్వ॥

కన్నులఁ జూచితేనే కలసినట్టయ్యీనా
సన్నలఁ బొద్దువుచ్చితే సంతోసా లవునా
మిన్నక నవ్వితేనే మేనుమేను సోఁకీనా
చన్నుల నొరసి మోపి చవిచూడఁగదవే ॥ జవ్వ ॥

సంగడిఁ గూచుండితేను జంటలయ్యీనా పొందు
ముంగిటిమాఁట తెన్నైనా మోచీనా వావి
యింగిత మెఱిఁగి కూడె నిదె శ్రీవేంకటేశుఁడు
అంగవించి యేపొద్దూఁ బాయకవుండఁగదవే ॥ జవ్వ ॥ 507

హిందోళం

ఆసగించియున్నదాని నలయించనేఁటికే
పాసి వుండలేకుండితే బత్తిసేయవయ్యా ॥ పల్లవి ॥

మునుకొని యాపె వచ్చి ముందర నిలుచున్నది
ననుపు గలిగితేను నవ్వవయ్యా
వినయముతో నీకు విన్నపాలకు లాచీ
పని గలిగితే [1]మాటపలు కాడవయ్యా ॥ ఆస ॥

గుట్టుతోడ నీపొందులగుఱుతులెల్లాఁ జెప్పీ
చుట్టమైతే నాపెదిక్కు చూడవయ్యా
నెట్టుకొని సారె నిన్ను నేరుపున సొలసీని
అట్టె నీకు హితవైతే నాదరించవయ్యా ॥ ఆస ॥

నియతానఁ జేరిచేరి నీకుఁ బాదాలొత్తవచ్చె
ప్రియమైతే మంచముపైఁ బెట్టుకోవయ్యా
నయాన శ్రీవేంకటేశ నన్నుఁ గూడితి విన్నిటా
క్రియ గలితే నాపెపైఁ గేలు చాఁచవయ్యా ॥ ఆస ॥ 508

1. మాటపలుకు=తాను మొదట పల్కరించుట మాట, అడిగినదానికి బదులిచ్చుట వలుకుగా ఈనుడికారము పుట్టియుండవచ్చు.

దేసాళం

నీవిచ్చినచనవెల్లా నెరపీఁ దాను
యీవలఁ దనయాసోద మింకా నెంతగలదో ॥ పల్లవి ॥

కొసరికొసరి నిన్నుఁ గొమ్మ నీతో మాటలాడి
మురిసమురిసనవ్వులనే మోవిచూపీని
విసవిస నేతెంచి విడెము చేతికిచ్చెను
యెసఁగ తనయాసోద మింకా నెంతగలదో ॥ నీవి ॥

కందువలు చూపిచూపి కన్నుసన్నలు సేసి నీ-
ముందరికి వచ్చి నీకు మొక్కు మొక్కీని
విందువలె సారెసారె విన్నపాలు నీకుఁ జెప్పి
యిందరిలోఁ దనయాస యింకా నెంతగలదో ॥ నీవి ॥

వుడివోనివేడుకతో నూడిగాలెల్లాఁ గావించి
నిడువాలుఁజూపులు నీపైఁ జల్లీని
అడరి నన్నేలితివి అన్నిటా శ్రీవేంకటేశ
యెడయనితనయాస యింకా నెంతగలదో ॥ నీవి ॥ 509

మాళవి

తానిదె నేవిదె తగులై వున్నారము
అనవెట్టి యీతగవు లడుగరే యాతని ॥ పల్లవి ॥

చనవుగలుగుచోట సరసములాడవచ్చు
నమవుగలుగుచోట నవ్వవచ్చును
మనసుఁగానరాదీక మతకానుండేవానిఁ
జెనకఁగవచ్చునటె చెప్పరే వోచెలులు ॥ తాని ॥

బత్తిగలిగితే మాఁటప్పలుకు లాడఁగవచ్చును
చిత్తగించితే సేవసేయవచ్చును
కొత్తనేసుకొవి లోలో గుట్టుతోడనుండేవాని
హత్తి పట్టవచ్చునటె ఆడరే వోచెలులు ॥తాని॥

ప్రేమము నెలకొంటేను పెనఁగులాడఁగవచ్చు
కామించె నీ(చేటి?)వేళ నొక్కటిగావచ్చు
వేమారు శ్రీవేంకటాద్రివిభుఁ డిట్టె నన్ను నేలె
అమాఁటాడవచ్చునటె యనరే వోచెలులు ॥తాని॥ 510

రేకు 1296 ముఖారి

మగవానితో బలిమి మగువల కమరునా
వెగటులేక యిట్టె వినయమే సేయవే ॥పల్లవి॥

కొంగువట్టి తీసితేను కొప్పు గదువెడజారె
వుంగరాన కొడిసితే నూర్పులు రేఁగె
చెంగటఁ బెనఁగితేను చెమటలు మేనఁ జిందె
సంగడి నాతనితోను సాము లెంత సేసేవే ॥మగ॥

కదుఁ జెనకఁబోతేను కంకణాలు వాఁగఁజొచ్చె
తడవి తిట్టఁగఁబోతేఁ దగదొట్టెను
తడవుగా నవ్వఁగాను తలకెక్కె వలపులు
యెడయక యిందులో నీ వెందుకయ్యేవే ॥మగ॥

నాఁటఁగ గాఁగిలించఁగా నడుమఁ జన్నులు చిక్కె
మాటున రతిసేయఁగా మతి గరఁగె
యీటున శ్రీ వేంకటేశుఁ డితనిపొం దింతసేసె
చీటికిమాటికి నీక సిగ్గులేల పెంచేవే ॥మగ॥ 511

సామంతం

మేలుమేలు నీభాగ్యము మెరసె విందరిలోన
యీలీల నెందరినైనా నేలవయ్యా నీవు ॥ పల్లవి ॥

జక్కవచన్నులయాపె సన్నపునడిమియాపె
చుక్కబొట్టుతో నిన్నుఁజూచేయాపె
వెక్కసపుముంగరాపె వింతసింగారాలయాపె
యెక్కడఁ గలిగె నీకు నింతటివారొయ్యారి ॥ మేలు ॥

గొప్పకన్నులాపె కొమరెప్రాయపుటాపె
కప్పురపునోరఁ జెప్పె కత నీకాపె
కొప్పునిక్కఁబెట్టినాపె గుడిగొన్నసొమ్ములాపె
యెప్పుడు నిన్నుఁ బెండ్లాడె ఇంతిచేఁతలాఁడి ॥ మేలు ॥

చిన్నిపెదవులయాపె చెలువపుఁజెక్కులాపె
చెన్నగుచేతుల సేవసేసీ నీకాపె
ఇన్నిటా శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
యెన్నఁడు నీపొందు సేసె నీముద్దులకలికి ॥ మేలు ॥ 512

బౌళి

ఎంతజాటుఁదనముల దీచెలియ
వింతవింత సింగారాల వెలసీఁ జెలియ ॥ పల్లవి ॥

ముంగిట నీముందరను మురిసేనంటానేమో
చెంగావిచీరఁ గట్టెఁ జెలియ
చెంగట నీతో సొము సేసేనంటానేమో
సంగతిగాఁ గస్తూరి చల్లుకొనెఁ జెలియ ॥ ఎంత ॥

వన్నెలు వెట్టుక నిన్ను వలపించేనంటానేమో
కన్నులఁగాటుక వెట్టీఁ గదుఁ జెలియ
సన్నలనే నీకింత చవిచూపేనంటానేమో
నున్ననిపెదవులను నోరూరించీఁ జెలియ ॥ఎంత॥

మనసు గరఁచి నిన్ను మరిగించేనంటానేమో
వనుపు సేసుక నీతో నవ్వీఁ జెలియ
యెనసితి విటు నన్ను యిన్నిటా శ్రీవేంకటేశ
తననేరుపులూఁ గొంత తాఁ జూపీఁ జెలియ ॥ఎంత॥ 513

పళవంజరం

నెఱజాణతనములనేరుపరి యీతఁడు
ఎఱకరిఁబెట్టకే కరఁగించఁగదవే ॥పల్లవి॥

చలము లేమిటికే సరసములాడేవేళ
సొలసి వినయములే చూపఁగరాదా
పెలుచుఁదనములేలే బెరసియుండేవేళ
వెలలేనివగవులు వెదచల్లఁగదవే ॥నెఱ॥

పంతములేఁటికే మాటవలుకు లాడేవేళ
చెంతనుండి ప్రియములే చెప్పఁగరాదా
వింతలు సేయఁగనేలే వేడుకఁ బెనకేవేళ
సంతసానఁ బొందులెల్లా జరపఁగఁగదవే ॥నెఱ॥

బింకెన లేమిటికే సన్నలు వేసేవేళ
పొంకపుకాఁగిట నిట్టె పొదుగరాదా
అంకెల శ్రీవేంకటేశుఁ డన్నిటాను నిన్ను నేలె
కంకణాలచేతులనుఁ గాఁగిలించఁగదవే ॥నెఱ॥ 514

రామక్రియ

తిట్టితేనే యెగ్గుగాక తేఁకువతో నాతనికి
చుట్టరికము చూపితే సొంపుగాదా నీకు ॥ పల్లవి ॥

మచ్చికతో నీవిభుఁడు మాఁటలు నీతో నాడఁగా
మెచ్చితే నేమాయెనే మేలుగాదా
ముచ్చట నాతఁడు నాపె మోహములు చల్లఁగాను
వచ్చి వద్దఁగూచుండితే వాడికగాదా ॥ తిట్టి ॥

పువ్వుల వేసి యాతఁడు పొందు నాతోఁ జేయఁగాను
నవ్వితే నేమాయనే న్యాయమేకాదా
వువ్విళ్లూర నాతఁడు నావాడిమీఁదఁ గూచుండఁగా
చివ్వనఁ గొప్పువెట్టితే సింగారముగాదా ॥ తిట్టి ॥

పీడెమిచ్చి నన్నాతఁడు వెసఁ గాఁగిలించుకోఁగా
కూడితే నేమాయనే వేడుకేకాదా
యీడనె శ్రీవేంకటేశుఁ డిటు నిన్ను నన్నుఁ గూడె
వూడిగాలు నేఁ జేసితే నీడుజోడుగాదా ॥ తిట్టి ॥ 515

ఆహిరి

నెట్టన దర్మపుణ్యాలు నీచేతివి
గట్టిపెండ్లికొడుకవు కానిమ్మనవలెను ॥ పల్లవి ॥

సారెసారె విన్ను నాకె సాకిరులే యడిగేవి
చేరి నీవెఱిఁగినంత చెప్పవయ్యా
పోరచివచ్చినయట్టిపొత్తులమగవాఁడవు నీ-
వేరితిఁ జెప్పినా మాకు వి(ని?)య్యకొనవలెను ॥ నెట్టి ॥

నిక్కినిక్కి యప్పటిని నీమొగము చూచీని
పక్కన నాపెను వొడబరచవయ్యా
యెక్కుడుగా దొల్లె నీవు యిద్దరాండ్లమగడవు
వొక్కమాటే సంతోసాన నొడబడవలెను ॥ నెట్ట ॥

కొత్తకొత్తమొరగులు గొంగువట్టి తీసీని
చిత్తగించి సన్నలైనా జేయవయ్యా
సత్తుగా శ్రీవేంకటేశ సరివారిమగడవు
హత్తి కూడితివి నిన్ను సట్టె మెచ్చవలెను ॥ నెట్ట ॥ 516

రేకు 1297 రామక్రియ

నీవెఱగవా తగవు నెఱజాణ విన్నిటాను
కోవిదుడ దాతడు వి న్నెగ్గులుపట్టకున్నాను ॥ పల్లవి ॥

వెక్కసాన నీవతవి వెంగెములాడినందుకు
చెక్కునొక్కి వేడుకొనజెల్లునే నీకు
గక్కన బెనగగాను కాలుదాకినందుకు
చక్కసాగిలి మొక్క సంగతౌనె ॥ నీవె ॥

జడికొన్నకాతాళాన జంకించినందుకు
వొడివట్టి పిలువగా నుచితమౌనె
కడుగరకుచూపుల గసరి చూచినందుకు
విడెమిచ్చి బుజ్జగించ వివరమౌనె ॥ నీవె ॥

కులికికులికి నీవు గుబ్బలనొత్తినందుకు
అలపుదీర మోవియ్యనందమౌనె
తెలిపి శ్రీవేంకటేశు దేవులవయినందుకు
వలసినరీతుల నవ్వగ వావౌనె ॥ నీవె ॥ 517

శంకరాభరణం

ఉత్తమనాయకురాలి కోట యిదియేకాదా
చిత్తగించి నీసేవ సేయించుకోవయ్యా ॥పల్లవి॥

యెల్లవారిలోనా నేరాలెంచఁగఁజాలక నిన్ను
చల్లనిచూపులనే సాదించీని
పల్లదానఁ బెనఁగుతా బలిమిచూపఁజాలక
వొల్లనే కొసరుతా విన్నొడిపట్టీని ॥ఉత్త॥

మనసు నాటఁగ నిన్ను మాటలాడఁజాలక
నసుపుసేసుక నీతో నవ్వు నవ్వీని
వెనకుచు నిన్నుఁ గడుసిగ్గువరచఁజాలక
మొనగోరు సోఁకకుండా మొక్కు మొక్కీని ॥ఉత్త॥

చలముల నీతోను సాదించఁజాలక
కలపుకోలుఁదనానఁ గాఁగిలించీని
చెలి నేలితి విన్నిటా శ్రీవేంకటేశ్వర
సొలయఁజాలక రతిఁ జొక్కించీని ॥ఉత్త॥ 518

లలిత

పతితోడి చలములు పడఁతులకేఁటికే
యితవు దెలుసుకోవే యీడేరుఁ బనులు ॥పల్లవి॥

పెంచిపెంచి వెంగేలు పెక్కుమారు లాడుకంటే
మంచిమాఁటొకటాడితే మతి గరఁగు
పంచమంది బీరముతో బదలుటకంటెను
ఇంచుక మొక్కు మొక్కితే నీడేరుఁ బనులు ॥పతి॥

పొట్టలు వెట్టుక లోలో సుసురుసురనుచుంటే
చుట్టరికమే పాటైనా సుకము దక్క
వెట్టయైనవిరహాన వేగినంతా వేగుకుంటే
యెట్టైనాఁ బంతమిచ్చితే నిదేమఁ బనులు ॥పతి॥

తలవంచుక సిగ్గులు తవ్వుకొంటా నుండుకుంటే
మొలకనవ్వు నవ్వితే మొగమోటలా
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలోనె విన్నుఁ గూడె
ఇల నీసేవలనే యీడేరెఁ బనులు ॥పతి॥ 519

## శ్రీరాగం

ఏమి నోము నోచినదో యీయింతి
కామించి కన్నులారఁ గంటిమి నీపొందులు ॥పల్లవి॥

చిత్తగించి విన్నుఁ జూచి సిగ్గువడీ నిదివో
కొత్తపెండ్లికూఁతురు యీకొమ్మ గాఁబోలు
మొత్తమి నీమాట విని మునిమునినవ్వు నవ్వీ
జొత్తైనతొల్లిటినీచుట్టము గాఁబోలును ॥ఏమి॥

అగపడి సరసములాడితే సమ్మతించీని
తగిననీమేనమఱఁదలు గాఁబోలు
పగటున నీవుగప్పేపచ్చడము గప్పుకొనీ
అగమెఱఁగని నీకు చనవరి గాఁబోలు ॥ఏమి॥

పానరఁ బానుపుమీఁద నుండి నీపాదములొత్తీ
ఓనసి వూడిగమాపె యీకె గాఁబోలు
వను నేలితివి ముందే నంటున శ్రీవేంకటేశ
విన్నుఁ జెనకీఁ దానూ నేస్తము గాఁబోలు ॥ఏమి॥ 520

వరాళి

ఓపితే నీచిత్తము నే నున్నదై విన్నవించితి
చేపట్టి యేలుము నీసేవ నేసేదానను ॥ పల్లవి ॥

జవళినాగుబ్బలకుఁ జాఁచేవు చేతులు
నవకా లింతేకాని నావవిగట్లు
కవగూడి పిసికితేఁ గరఁగ నెంతైనాను
తవిలి పెనఁగితే మీఁదఁ దెచ్చువెరుగును ॥ ఓపి ॥

చుట్టిచుట్టి పిఱుఁ దేమిచూచేవు నీకన్నులను
పట్టవసగావు పెద్దబందికండ్లు
వొట్టి పైకి దీముకొంటే మంగిటితోఁ గళదాఁకు
వట్టిమాఁటు లిగిరించేవలపులచేఁగలు ॥ ఓపి ॥

మొఱఁగెఱఁగి నామోవి కేఁటికి నోరూరేవు
మఱఁగేల కొమరాఁకమావిపండు
గుఱిగా శ్రీవేంకటేశ కూడితివి నన్ను నేఁడు
తిఱితీపులెల్లా నిందు దాఁచుకొనేనెంపు ॥ ఓపి ॥ 521

బౌళి

కోడెకత్తెవు కొమ్మ నీకు నేఁ జెప్పితి
రూడితో[1] నీచేఁతలే నేరుచుకోవే చెలియా ॥ పల్లవి ॥

చుట్టరికము గలితే పొలయఁగవచ్చును
మొట్టనెదుట నుండితే వింపుపుట్టును
గట్టిగాఁ గొంతపెనితేఁ గాఁపురము లీడేరు
నెట్టుకొన్నబుద్ధు లివి నేర్చుకోవే చెలియా ॥ కోడె ॥

1. రూడితోన్ + ఈచేఁతలే

చనవు మిక్కుటమైతే సరసములు చెల్లును
మనసు లేకములైతే మాట లింపౌను
నమపులు దొరకితే నాటుకొనుఁ బ్రియములు
యెనసేటినీతు లివి యెంచుకోవే చెలియా ॥ కోడె ॥

చేరి చెనకఁజొచ్చితే సెలవుల నవ్వు మించు
కోరినట్టె వచ్చితేను గూడఁగఁదగు
యీరీతి శ్రీవేంకటేశుఁ డిన్నిటాను విన్ను నేలె
పేరడిగుణా లివి పెంచుకోవే చెలియా ॥ కోడె ॥ 522

రేకు 1298 దేశాక్షి

మెలుఁత కెప్పుడు నీవు మేలువాఁడవు
తలఁపులో నిఁక దయదలఁచఁగరాదా ॥ పల్లవి ॥

కన్నుల నీకు మొక్కెఁ గాంత; వద్దఁగూచుండి
విన్నపాలు సేసుకొని వేఁడుకొనెను
నన్నలనే మోవిచూపె చనవు చేకొని యిఁక
మన్నించి లోవికేఁగి మాటలాడరాదా ॥ మెలుఁ ॥

వాడికతోఁ జెక్కునొక్కి వలపు నీకెరిఁగించె
పీడెము చేతికిచ్చి వేఁడుకొనెను
జోడగుచన్నుల నొత్తి చొక్కుచుఁ దెరవేసుక
యీడనైనా సేవలు సేయించుకోరాదా ॥ మెలుఁ ॥

కొలువులు నీకుఁ జేసె కూరిమిఁ బ్రియాలు చెప్పె
వెలయఁగఁ గాఁగిలించె(చి?) వేఁడుకొనెను
పిలిచి ఇందాఁకా నీతోఁ బెనఁగె శ్రీవేంకటేశ
తలపుమూసక రతిఁ దనియించరాదా ॥ మెలుఁ ॥ 523

హిజ్జిజి

పతి యిష్టుడై తేనే సంసారఫలము
కతలెన్ని సేయుండే కలసే నో చెలియా ॥ పల్లవి ॥

చెప్పినబుద్ధులు విని చిత్తములోన మెలఁగి
తప్పక సేవసేసేది తరుణి
ముప్పిరి వినయులోన ముచ్చటలచ్చటలాడి
యొప్పుడూఁ గాచుకుండేది ఇల్లాలు ॥ పతి ॥

నోపిక గలిగి పతి కొడఁబడ బత్తి చూపి
కాఁపురము సేసేది గరితె
యేపున వహించుకొని యింటిపను లేమరక
చేపట్టుగుండమైనది సేసపాలమగువ ॥ పతి ॥

యిచ్చకమెఱిఁగి తనయిలువరుస నెరపి
విచ్చుఁ బతిఁగూడినదే నెరవాది
హెచ్చి యీపూ శ్రీవేంకటేశుఁడూ దాంపివట్టు
అచ్చపుదురాలం నెక్కుడైనదే వనిత ॥ పతి ॥ 524

ఆహిరి

పతికరుణే దిక్కు పదివేలకుమ నాకు
రతుల నాయాసోదాల రచ్చసేసినటవే ॥ పల్లవి ॥

అరిదినాకోరికలే యాతనిపైఁ గారఁగాను
మరుఁ దేమి సేసునే మగువలాల
సొరిదిఁ దప్పకచూచేవాఁడే తగిలేఁగాక
విరులతానమైతే వెనఁ దాఁకీననే ॥ పతి ॥

కుందువ నావలపులే కడుఁ దమిరేఁచఁగాను
చందురుఁ డేమిసేసునే సకియలాల
చిందిననాతలఁపులే జిగురువలె నంటఁగా
గందము దాసటమై కమ్ముకొనీనటవే ॥పతి॥

మలసి యాడించేయెదమాటలే ఇంత సేయఁగా
చిలుక లేమిసేసునే చెలియలాల
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలో వచ్చి నన్నేలె
చలువపన్నీరు మరి సాదించీనటరే ॥పతి॥ 525

పాడి

చెప్పవచ్చితిమి నీకు చెలఁగి యీమేలుసుద్ది
తప్పదు మీకిద్దరికే తగుఁదగునయ్యా ॥పల్లవి॥

చిలుకపలుకులది చేరఁదేపికన్నులది
నెలఁత యొక్కతె యిది నీకే తగును
విలువఁగొప్పతోడిదిందుమోముకళలది
నిచుచున్న దల్లదివో నిక్కిచూడవయ్యా ॥చెప్ప॥

పిడికెఁడునడుమి(ము?)ది పిక్కటిల్లుగుబ్బలది
పిడువాలుఁజూపులది నీకే తగును
కడుఁజక్కనిది హంసగతులనడపులది
పొడచూపె నల్లదివో పొందుసేయువయ్యా ॥చెప్ప॥

చిగురుఁబెదవులది చిన్నారిపాదములది
నిగనిగమేనిది నీకే తగును
నిగిడి శ్రీవేంకటేశ నీవే వచ్చికూడితివి
నగరిలో నున్నదది నన్ను మెచ్చవయ్యా ॥చెప్ప॥ 526

మేఁచబౌళి

ఎంతవేగిరకత్తె వే యేమే నీవు
చెంతనుండి వలపులఁ జిమ్మిరేఁచరాదా ॥ పల్లవి ॥

అట్టె పానుపుపై నుండి(దే?)యాతవి నన్నుఁ జూచి
వొట్టీల పెట్టుకొనేవే వువిదా
యెట్టనెదుటఁ గూచుండి యేపున మాటమాటల
చుట్టరికము గలితేఁ జూపిచెప్పరాదా ॥ ఎంత ॥

మగఁడు వన్నవ్విటాను మన్నించఁగాఁ జూచి
మొగము వంచుకొనేలే ముదితా
నగుతా నాతవితోను నయములెల్లాఁ జూపి
తగవు గలిగితేను తెలఁపించరాదా ॥ ఎంత ॥

చెలఁగి నన్నుఁగూడిన శ్రీవేంకటేశునిఁ జూచి
బలిమిఁ బైకొననేలే పడఁతీ
వెలయఁ బొందుసేసి వేళలు గాచుకవుండి
వలపు గలిగితేను వడ్డించుకోరాదా ॥ ఎంత ॥ 527

గౌళ

ఎవ్వతికిఁ జెప్పేఁదమ్మ యెదలోనిమర్మము
యివ్వటిల్లి లోగింత నెరజాణఁ డితఁడు ॥ పల్లవి ॥

మెలుఁత కెవ్వతెకో మేలువాఁడు గాఁబోలు
చలువగాఁ బన్నీట మజ్జనమాడీని
కలయఁగ మేనఁ బచ్చకప్పురము మెత్తుకొని
తలఁపులోనివిరహతాపమెల్లా నారను ॥ ఎవ్వ ॥

అప్పటి శైత్యోపచారా లందుకుఁగాఁ జేయఁబోలు
గుప్పకొనీఁ దులసిచిగురుదండలు
యెప్పుడూ నాలవట్టము లిరుమేలాఁ జేకొనీని
చిప్పిలువలపుల ముంచినవెట్ట దీరను ॥ ఎవ్వ ॥

కూరిమి చలిమందులకొరకుఁగానే కాఁబోలు
కోరి చలువరాళ్లకొండ నున్నాఁడు
యీరీతి శ్రీవేంకటేశుఁ డిందిరతోఁ గూడినాఁడు
తారనిరతులజాణతనములు మీరను ॥ ఎవ్వ ॥ 528

రేకు 1299 ధన్నాసి

విన్నకన్నవారికెల్లా వెరగయ్యీని
చిన్నదాన వెంతేసిచేఁతలు సేసేవే ॥ పల్లవి ॥

చిన్నిచిన్నినగవులు నెలవులఁ జిందుకొంటా
సన్నపుబెళుఁగులను సాదించుకొంటా
కిన్నెరమీఁటులు మీఁటి గిలిగించుకొంటాను
ఇన్నేసివిధాలఁ బతి నెంత యెలయించేవే ॥ విన్న ॥

పాఁగినగుబ్బలు సారె పయ్యదను మూసుకొంటా
మాఁగినమోవి చూపి మలసుకొంటా
కాఁగేఁదేపిపిరుఁదులఁ గడుమురుసుకొంటాను
వీఁగ కితవిముందర వేసా లెంత సేసేవే ॥ విన్న ॥

చేరఁదేపికన్నులను చెలరేఁగి చూచుకొంటా
కూరిమి మాటలలోనే కొసరుకొంటా
యీరీతి శ్రీవేంకటేశు వింతసేసి కూడితివి
మేరతో నన్నితఁ దేలె మేకు లేమిచూపేవే ॥ విన్న ॥ 529

నారాయణి

తెలియఁజెప్పితి మీకెతెరఁగెల్లా విదె నీకు
తలఁపునఁబెట్టుకొని దయఁజూడు మికను ॥పల్లవి॥

నెలఁత వేగిసంతాను నీతోడికలలె కను
నలువంకా మరి సగినాలు చూచును
చెలుల నీవద్ది కంపి చేరి సుద్దు లడుగును
చెలియభాగ్యము నీచిత్త మికను ॥తెలి॥

భామ నీపైఁ బదాలుచెప్పు నుపమలు దలఁచు
అముక పటాన నీరూపటు వా(వ్రా?)సును
నేమాన మేడలెక్కి నీనగరు చూచి మొక్కు
యేమనేము యిన్ని నీవే యెఱుఁగుదు వికను ॥తెలి॥

ఇంతి పానుపుపై నుండి యెదురులుచూచు నీకు
చెంత నీవున్నాఁడవని చెనకి నవ్వు
ఇంతలో శ్రీవేంకటేశ ఇట్టెవచ్చి కూడితివి
పంతమెల్లా యీడేరె పాయకుండు మికను ॥తెలి॥ 530

గౌళ

కంటిమే యిన్నాళ్లకు మీకాఁపురాలు కన్నులారా
జంటలై మీకోరికలు సతమాయఁగదరే ॥పల్లవి॥

మొలకనవ్వుల మీరు మోములు చూచుకోఁగా
తెలిసెనే మీపొందులు తెల్లమిగాను
చలివాసి మీలోన సరసము లాడుకోఁగా
తెలిసెనే సభలో మీవేడుకలెల్లాను ॥కంటి॥

పగటున మీ౯ద్దరు పానుపుపైఁ గూచుండఁగ
నెగడెనే యీకొత్తలు నేఁ డింతటాను
వెగటులేక మీరు విడెము లందుకోఁగా
తగులై మేఖోగా లీడఁ దరితీపులాయనే ॥ కఁటి ॥

శ్రీవేంకటేశుఁడు నీవు చెలఁగి పెండ్లాడఁగాను
చేవదేరెనే మీచేఁతలెల్లాను
మోవులసన్నల మీరు ముచ్చట లాడుకోఁగా
వేవేలై నిలిచెనే మీవినోదములెల్లాను ॥ కంటి ॥ 531

లలిత

ఎంతలేదు యివిఁగొన్ని యేఁటికి మీతచ్చనలు
ఇంతయు నెరిఁగితిమి ఇఁక మన్నించరయ్యా ॥ పల్లవి ॥

పొద్దువోక మీరెంతేసి బొమ్మల జంకించుకొన్నా -
నిద్దరూ నొక్కటేకాక యెరవయ్యేరా
వుద్దండాన నప్పటిని వాడివట్టి పెనఁగినా
పెద్దకారిలకేకాక బిరుదు లెక్కించేరా ॥ ఎంత ॥

గారసి మీరెంతేసి వాట్లు నెట్టుకొనినా
సరసము లింతేకాక ఛలపట్టేరా
గొరబై మీలోమీరు కొచ్చికొచ్చి చూచుకొన్నా
తరితీపు లింతేకాక తప్పులు వట్టేరా ॥ ఎంత ॥

సంతాన మీరెంతేసిచేపట్లకుఁ జేరినాను
దొంతిఁ గాఁగిటికేకాక దొమ్మిసేసేరా
చెంత మమ్ము నేలితివి శ్రీవేంకటేశుఁడ నేఁడు
యింతి యీకె కొసరుఁగా కింకాఁ గొత్తలయ్యేరా ॥ఎంత॥532

ప్రతిలో గీతలుగలవి చిలుకుచే అస్పష్టములు.

మధ్యమావతి

ఏఁటిబుద్ధులు చెప్పేరే ఇంతులాల
మాఁటువెట్టి కాతవికే మారుమాట చెప్పరే ॥ పల్లవి ॥

మంతనాన వారిద్దరూ మాటలాడుకొనఁగాను
దొంతివలపు దోమటిదొడుకఁగాను
వింతగా నాతనికి నే విడెమెట్లా నిత్తునే
చెంతనుండి వూడిగాలు సేయ నెట్ట వచ్చునే ॥ ఏఁటి ॥

పానుపుపై నుండి తాము పచ్చిదేర నవ్వఁగాను
ఆనుక లోలో సరసాలాడఁగాను
పీనుల సిగ్గువడక వినవెట్టు దగునే
పానివట్టుకొని యెట్టు పాదము లొత్తుదునే ॥ ఏఁటి ॥

తిగిమించ నొందొరులు చెనకి పెనఁగఁగాను
నిగిడి సిగ్గు దమకు నిందుకోఁగాను
తగ శ్రీవేంకటేశుఁడు తానే వచ్చి నన్నుఁ గూడె
తగిలి యప్పటి నెట్టు తమకము రేఁతునే ॥ ఏఁటి ॥ 533

పాడి

తానే వచ్చి నన్ను నేలీ దయదలఁచి
కామక చేతికియ్యరే కాంతలాల ॥ పల్లవి ॥

మన్నించి వావులు చెప్పి మావారి నొడఁబరచి
కన్నెనాఁడే పెండ్లాడెఁ గాంతుఁడు దానె
నన్ను గడు మరిగించె నమ్మికమాటలాడి
విన్నవించరే యీ సుద్ది వెలఁద(దుః)లాల ॥ తానే ॥

ముచ్చటకుఁ జెలినంపి ముద్దుటుంగరము విచ్చి
వచ్చి మాయింటికి నేఁగీ వరుసఁ దానె
ఇచ్చె నాకు సొమ్ములెల్లా ఇవె నామేన నున్నవి
యెచ్చరించరే మీరు ఇంతులాల ॥ తానే ॥

మెలుపున నవ్వి నవ్వి మెచ్చిమెచ్చి కాఁగిలించి
కలనె శ్రీవేంకటఘనుఁడు దానె
తిలకించి తొల్లె కూడె తెరమఱఁగిఁకనేల
తలఁపించరే మీరు తరుణులాల ॥ తానే ॥ 534

రేకు 1300 మాళవిగౌళ

పొగడవసముగాదు పూవి యీతవిగుణాలు
మొగము చూచి చూచి మొక్కేనే నేను ॥ పల్లవి ॥

వేడుకకత్తెలతోడివెడవెడనవ్వులు
వూడిగాలవారితోడివాడఁబాటులు
వాడవనితలతోడివరుసజాణతనాలు
యేడ నేర్చుకొన్నాఁడే యీతఁడు తాను ॥ పొగ ॥

కొలువుకాంతలమీఁదిగుదిగొన్నచూపులు
వెలయాండ్లతో నాదేవినోదములు
వలచివచ్చినయట్టివారిపొందులు
చలపట్టి యెన్నఁడు సాదించెనే తాను ॥ పొగ ॥

చేరి వున్నవారితోడఁ జేనేటిపన్నులు
కోరి యలమేలుమంగకూటములు
యీరీతి శ్రీవేంకటేశుఁడేలిననాతో మెచ్చులు
కూరిమి నెట్టు గడించుకొనెనే తాను ॥ పొగ ॥ 535

సాళంగం

ఏమి సేసేవో చూతము యెవ్వరు బలువో మీ రా
నా మొగము చూచి నీవు నవ్వులు నవ్వేవు ॥ పల్లవి ॥

మించి మించి తేనెగారే మోవినే మాటలాడి
పంచమందే యాపె విన్ను భ్రమయించెఁగా
కొంచెముగా నవ్వి పెద్దకొప్పు నీకు జూపిచూపి
వంచనతో నీకు మొక్కి వలపించెఁగా ॥ ఏమి ॥

పట్టెఁ దేసిగుబ్బలపై పయ్యదించక జారించి
బెట్టుగా సరసాలాడి బెల్లించెఁగా
గుట్టుతోఁ దప్పకచూచి గోర సోఁక విదెమిచ్చి
చుట్టపుఁదనాల విన్నుఁ జొక్కించెఁగా ॥ ఏమి ॥

చెయ్యారా నన్నులసేసి నేసలు నీపైఁ జల్లి
తియ్యఁదనాలఁ దెప్పలఁ దేలించెఁగా
ఇయ్యెడ శ్రీవేంకటేశ యీకె యలమేలుమంగ
నెయ్యాన నన్నేలితివి నీ కప్పణ ఇచ్చెఁగా ॥ ఏమి ॥ 536

ధన్నాసి

అలమేలుమంగపతి యన్నిటా జాణఁ డితఁడు
ఇల మీచుట్టరిక మిరవాయనుండీ ॥ పల్లవి ॥

పుంకించి కృష్ణుఁడు పుట్టు గొట్టీ
వేంకటాద్రిపురవీథులను
మంకుగొల్లెతలు మరి మీరు పెనఁగితే
సుంకించి మానాలు సోఁకీనుండీ ॥ అల ॥

పాలు వెరుగు వారపట్టీ గోవిందుఁడు
సోలిఁ గోనేటియాచుట్టులను
ఆలించి గొల్లెత లటు మీరు సొలసితే
చేలకొంగు లంటితే సిగ్గయ్యీనుండీ ॥ అల ॥

చేకొని వెన్నలు జుట్టి శ్రీవేంకటేశుఁడు
వాకైనవిధిమీఁదివాకలను ?
కాకరిగొల్లెతలు కాఁగిలించి పట్టేరు
యేకమైతివి మీగుట్టు లెరిఁగీనుండీ ॥ అల ॥ 537

లలిత

[1]సోబనము సోబనము చూడరే పేరటాండ్లు
ఆదిలక్ష్మీదుఁడు మందే యవతరించినాఁడు ॥ పల్లవి ॥

జనియించెఁ గృష్ణుఁడు సతమాయ ధర్మములు
జననీజనకులకు సంతోసమాయ
ననిచి యశోదానందగోపులు వెంచేరు
వొనర నందరికిని వొక్కమనసాయ ॥ సోబ ॥

నాలుగుచేతులవాఁడు నల్లనిమేనివాఁడు
మేలిమిసంకుఁజక్రాల మించినవాఁడు
కోలుముందుగాఁ గంసునిగుండెదిగులైనవాఁడు
వోలార్చరే యిందరికి నొక్కమనసాయను ॥ సోబ ॥

కోరికె లీడేరెను గోపికలకెల్లను
తేరి కరుణించి మనదిక్కు చూచీని
గారవపులమేల్మంగపతి శ్రీవేంకటేశు-
నూరడించరే యిందరి కొక్కమనసాయను ॥ సోబ ॥ 538

---

1. ఇది అధ్యాత్మభావయుతోవిది.

కేదారగౌళ

ఇద్దరిఁ గూరిచితిమి యేము చెలికత్తెలము
పొద్దు కొకకొత్తలుగా భోగించరయ్యా ॥ పల్లవి ॥

ప్రేమముతో నేసపాలపెండ్లికూఁతు రిదె వచ్చె
ఆముకొని సరసములాడవయ్యా
ఆమనిసిగ్గులతోడ నదె తెరలో నున్నది
చేముట్టి సేవలెల్లాఁ జేయించుకోవయ్యా ॥ ఇద్ద ॥

మక్కువతో నీమేనమరఁద లిదివో వచ్చె
చక్కఁగాఁ బాదా లీకెపై జాఁచవయ్యా
వెక్కసానఁ దమకించి వేడుకతో నున్నది
గక్కనఁ దప్పక మొగము చూడవయ్యా ॥ ఇద్ద ॥

అరుదై శ్రీవేంకటేశ అలమేలుమంగ వచ్చె
బెరసి రతుల నిట్టె పెనఁగవయ్యా
గరిమ వేళగాఁచి నీకాఁగిటిలోనే వున్నది
సరికిబేసికి నీవు చవవియ్యవయ్యా ॥ ఇద్ద ॥ 539

ఆహిరి

తా నెప్పుడూ నావాఁడే తవనొమ్మ నే నిదివో
పూని చుట్టరికా లీడఁ బొదిపి చెప్పవేలే ॥ పల్లవి ॥

వులివచ్చిప్రియముల నొడఁబరచఁగనేలే
వలచినయటువంటివనితలము
తలఁపులఁ దలఁపులు తారుకాణలై యుండఁగా
యెలమిఁజెలుల చేతియెడమాట లేలే ॥ తానె ॥

తగవులఁ బెట్టిపెట్టి తమకమురేఁచనేలే
మొగమిచ్చలెనసివముదితలను
చిగురుమోవి నవ్వులు చిమ్మిరేఁగియుండఁగాను
తగువైనపొందు లిఁకఁ దడవఁగనేలే ॥ తానె ॥

చేఁగదేర వినయపుచేఁతలు సేయఁగనేలే
కాఁగిటిలోనుండేటికాంతలను
దాఁగ కలమేల్మంగను తాను శ్రీవేంకటేశుఁడు
వీఁగక నన్నేలె నిఁక వింతసేయనేలే ॥ తానె ॥ 540

శ్రీః శ్రీః శ్రీః

# 1-వ అనుబంధము.

## అకారాదిగ రాగ-సంకీర్తనసంఖ్యా సూచి

| రాగములు | సంకీర్తన సంఖ్యలు. |
|---|---|
| అమరసింధు | .... 73, 223 |
| ఆందోళి | .... 212, 469 |
| ఆహిరి | .... 11, 16, 23, 33, 71, 72, 101, 123, 126, 142, 150. 151, 186 192, 200, 209, 219, 230, 272, 284, 292, 302, 343, 346, 359, 378, 387, 406, 430, 481, 500 516, 525, 540 |
| ఆహిరినాట | .... 315, 424, 437, 506 |
| కన్నడగౌళ | .... 24, 205, 268, 290, 391, 428, 472, 476 |
| కాంబో(భో)ది | ... 40, 61, 100, 108, 115, 124, 145, 170, 199, 202, 210, 281, 306, 342, 356, 358, 411, 436, 456, 461, 482 |
| కురంజి | .... 191, 351, 475 |
| కేదారగౌళ | .... 85, 263, 396 492, 539 |
| గంభీరనాట | .... 431 |
| గుండక్రియ | .... 99, 245 |

| రాగములు | సంకీర్తన సంఖ్యలు |
|---|---|
| గుజ్జరి | .... 65 |
| గౌళ | .... 162, 166, 179, 187, 215, 221, 225, 246, 270, 299, 337, 357, 443, 446, 462, 501, 528, 581 |
| ఛా(చా)యానాట | .... 361 |
| తెలుఁగుఁగాంబోది | .... 54, 81, 90, 282, 317. |
| తోండి | .... 296, 487 |
| దేవక్రియ | .... 349 |
| దేవగాంధారి | .... 59, 244, 293, 330, 457 |
| దేశా(సా)ళి | .... 19, 229, 297, 417, 499, 523 |
| దేశి | .... 15, 161 |
| దేసాళం | .... 4, 35, 70, 116 131, 208, 227, 255, 262, 291, 337, 392, 403, 421, 445, 484, 509 |
| ధ(ద)న్నా(శి)సి | .... 92, 307, 413, 529, 537 |
| నాగవరాళి | .... 368 |
| నాట | .... 46, 185, 458 |
| నాదరామక్రియ | .... 45, 114, 120, 156, 174, 181, 251, 287, 316, 326, 371, 404, 419, 455, 464, 494 |
| నారాయణి | .... 220, 288, 354, 530, |

| రాగములు | | సంకీర్తన సంఖ్యలు |
|---|---|---|
| నీలాంబరి | .... | 400 |
| పడ(డి)(ళ)మంజరం | .... | 193, 293, 311, 418, 438, 514 |
| పాడి | .... | 2, 9, 38, 78, 89, 110, 143, 153, 158, 171, 189, 194, 206, 224, 237, 257, 266, 279, 309, 333, 348, 360, 369, 379, 394, 399, 414, 444, 459, 483, 504, 526, 534 |
| పూర్వగౌళ | .... | 198, 362 |
| బౌళి (భవళి) | .... | 17, 18, 22, 47, 49, 64, 69, 74, 104, 106, 119, 122, 147, 160, 164, 183, 188, 228, 240, 249, 294, 320, 328, 345, 375, 380, 409, 429, 468, 480, 495, 498, 513, 522 |
| భల్లాటి | .... | 278 |
| భూపాలం(ళం) | .... | 412 |
| భైరవి | .... | 8, 27, 98, 105, 108, 125, 175 267, 324, 405, 442, 460, 505 |
| మంగళకౌసి(శి)క | .... | 96, 132, 235, 260, 312, 374 407, 434, 488. |
| మధ్యమావతి | .... | 301, 319, 352, 336, 426, 533. |

| రాగములు | సంకీర్తన సంఖ్యలు |
|---|---|
| మలహరి | ... 129, 146 |
| మాళవి | .... 144, 168, 510 |
| మాళవిగౌళ | .... 83, 149, 152, 247, 274, 344, 347, 376, 398, 423, 449, 465, 467, 491, 535 |
| ముఖారి | 5, 7, 29, 51, 58, 68, 94, 97, 107, 109, 117, 128, 134, 140, 154, 167, 250, 322, 332, 370, 397, 420, 441, 479, 511 |
| మేచబౌళి | .... 62, 336, 527 |
| మేఘరంజి | .... 350 |
| రామక్రియ | .... 21, 48, 60, 127, 136, 168, 184, 207, 234, 254, 261, 265, 280, 283, 318, 329, 341, 365, 372, 384, 390, 410, 422, 427, 497, 515, 517 |
| రీతిగౌళ | .... 241, 401 |
| లలిత | .... 56, 67, 75, 141, 165, 178, 182 213, 216, 222, 232, 236, 278, 303, 358, 393, 415, 433, 439, 450, 489, 507, 519, 532, 538 |
| వరాళి | .... 39, 48 55, 82, 86, 137, 169, 218, 226, 243, 271, 285, |

| రాగములు | సంకీర్తన సంఖ్యలు |
|---|---|
| | 321, 364, 381, 385, 416, 447, 496, 521 |
| వసంతం | .... 10 |
| వసంతవరాళి | .... 6, 190, 277, 335 |
| వేళావళి | .... 3, 138, 355 |
| శంకరాభరణం | .... 30, 53, 79, 87, 93, 130, 180, 253, 269, 313, 333, 377, 453, 463, 477, 486, 518 |
| శ్రీరాగం | .... 14, 31, 41, 76, 88, 91, 155, 157, 242, 258, 276, 295, 310, 328, 395, 408, 425, 451, 473, 520 |
| శుద్ధదేశి | .... 252, 471 |
| శుద్ధవసంతం | .... 34, 102, 113, 172, 238, 304, 478, 493 |
| సామంతం | .... 1, 12, 18, 25, 32, 36, 37, 44, 50, 57, 63, 80, 111, 118, 135, 139, 159, 178, 201, 217, 231, 248, 259, 289, 308, 340, 378, 382, 402, 435, 448, 466, 512 |
| సామవరాళి | .... 195, 305 |
| సాళంగం | .... 34, 52, 77, 127, 133, 176, 214, 286, 503, 536 |

| రాగములు | | సంకీర్తన సంఖ్యలు |
|---|---|---|
| సాళంగనాట | .... | 28, 26, 95, 112, 177, 289, 264, 275, 814, 881, 867, 889, 440, 470, 502 |
| సింధురామక్రియ | .... | 197, 211, 884 |
| సౌరాష్ట్రం | ... | 42. 148 208 256, 368. 888, 454. 474 |
| హిందోళం | .... | 196, 452, 485, 508 |
| హిందోళవసంతం | .... | 204, 800, 866, 888, 482. 490 |
| హిజ్జిజి | .... | 20. 288. 825, 889, 524 |

# 2-వ అనుబంధము

## అకారాదిగ సంకీర్తన రాగ సంఖ్యా సూచి


| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| అంగననాసల | కన్నడగౌళ | 391 |
| అంతకోపుదు | లలిత | 75 |
| అంతయు | దేసాళం | 35 |
| అంతలో | సింధురామక్రియ | 197 |
| అందరికొక్క | సామంతం | 63 |
| అందుకేపో | ముఖారి | 140 |
| అందుకేమి | వరాళి | 43 |
| అందుకేమి | వేళావళి | 3 |
| అందుకేమే | ముఖారి | 107 |
| అందుకేవెర | నాదరామక్రియ | 464 |
| అందులోనే | ఆహిరి | 11 |
| అక్కలాల | భైరవి | 8 |
| అటనివిన్న | దేశి | 161 |
| అతఁడు నన్ను | పాడి | 237 |
| అతనికి బుద్ధి | దేవగాంధారి | 244 |
| అతిరాజసపు | సాళంగనాట | 440 |
| అతిరాజసపు | రామక్రియ | 427 |
| అన్నిటాజాణ | దేవగాంధారి | 330 |
| అన్నియుఁదన | నీలాంబరి | 400 |
| అన్నియు మరఁదె | ముఖారి | 51 |
| అప్పటనుండి | లలిత | 179 |
| అప్పటినేల | ఆహిరి | 346 |

| పంక్తి త్రవమొదలు | రాగము | పంక్తి త్రవసంఖ్య |
|---|---|---|
| అప్పుడుగాని | బౌళి | 380 |
| అప్పుదేమందు | లలిత | 216 |
| అప్పుదేమనే | మాళవిగౌళ | 274 |
| అమ్మరో | సాళంగనాట | 331 |
| అలమేలు | ధన్నాసి | 537 |
| అల్లవారే | సాళంగనాట | 389 |
| అవధరించ | సాళంగనాట | 502 |
| అవధారు | గౌళ | 462 |
| అవుఁగాము | శ్రీరాగం | 14 |
| ఆఁటదాన | గుజ్జరి | 65 |
| ఆఁటదాని | కాంబోది | 199 |
| ఆఁడుజన్మ | ముఖారి | 128 |
| ఆఁపరాదు | తెలుఁగుఁగాంబోది | 317 |
| ఆకెకు నీకుఁదె | వరాళి | 169 |
| ఆకెనేల | తోండి | 296 |
| ఆకెవద్ద | వరాళి | 218 |
| ఆదరో | మంగళకౌసిక | 96 |
| ఆదేనంటా | సామంతం | 139 |
| ఆతఁడెంత | వేళావళి | 355 |
| ఆతఁడే | ముఖారి | 322 |
| ఆతఁడేమి | పాడి | 279 |
| ఆతనికి | బౌళి | 147 |
| ఆనతియ్యఁగద | శంకరాభరణం | 53 |
| ఆనతీవయ్యా | నాదరామక్రియ | 371 |
| ఆనతీవయ్యా | దేసాళం | 282 |
| ఆయనాయ | హిందోళం | 452 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఆయనాయ | హిందోళవసంతం | 432 |
| ఆలనట | సాళంగనాట | 95 |
| అలికి | వరాళి | 226 |
| ఆసగించి | హిందోళం | 508 |
| ఆసలం బెట్టి | ఆహిరి | 209 |
| ఇంకం బాయు | వేళావళి | 138 |
| ఇంక నీచిత్త | ఆహిరి | 186 |
| ఇంకనేమి | శంకరాభరణం | 377 |
| ఇంకనేల | శంకరాభరణం | 338 |
| ఇంకనేలే | పాడి | 9 |
| ఇంకానీ | ఆహిరి | 16 |
| ఇంతానేల | అమరసింధు | 223 |
| ఇంచుకంతా | కన్నడబంగాళం | 472 |
| ఇంచుకంతా | శ్రీరాగం | 276 |
| ఇంతకంటె | ముఖారి | 134 |
| ఇంతకమును | రామక్రియ | 234 |
| ఇంతకోపితే | కేదారగౌళ | 492 |
| ఇంతవిన్నం జేసి | బౌళి | 429 |
| ఇంత నీ | నాదరామక్రియ | 455 |
| ఇంత వలచి | రామక్రియ | 163 |
| ఇంతి నీచెలువ | కాంబోది | 342 |
| ఇంతి నీసింగార | లలిత | 433 |
| ఇంతిభాగ్య | సామంతం | 308 |
| ఇంతివుపచార | దేసాళం | 116 |
| ఇంతులం గంటేం జా | నాట | 46 |
| ఇంతులాల | భైరవి | 442 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇందరముఁబై | ఆహిరినాట | 315 |
| ఇందరి | బౌళి | 323 |
| ఇందాఁకా | శ్రీరాగం | 157 |
| ఇందాఁకా | సామంతం | 495 |
| ఇందునే | రామక్రియ | 48 |
| ఇక్కువై స | దేసాళం | 208 |
| ఇటువంటి | ఆందోళి | 469 |
| ఇటువలె | మధ్యమావతి | 319 |
| ఇట్టె నాపెఁజేసి | ధన్నాసి | 413 |
| ఇట్టె వాక | పాడి | 379 |
| ఇతరకాంతలు | కన్నడగౌళ | 476 |
| ఇది దానెఱఁగఁదా | గుండక్రియ | 99 |
| ఇదివో దంపతు | శంకరాభరణం | 477 |
| ఇది యెంత గబ్బి | దేసాళం | 227 |
| ఇది యెంతగర్వి | దేసాక్షి | 229 |
| ఇదియేచాలు | నాదరామక్రియ | 120 |
| ఇదివో | సాళంగం | 77 |
| ఇద్దరిఁగూరిచి | కేదారగౌళ | 539 |
| ఇద్దరికిఁజెలు | వసంతవరాళి | 277 |
| ఇద్దరికోరిక | దేసాళం | 445 |
| ఇద్దరితో | శుద్ధవసంతం | 493 |
| ఇన్నాళ్ళవలె | సాళంగం | 503 |
| ఇన్నిటా | హిందోళవసంతం | 300 |
| ఇన్నియుఁదప | సాళంగం | 133 |
| ఇప్పుడుదయ | సాళంగం | 286 |
| ఇప్పుడుమ | బౌళి | 18 |

| కీర్తనమొదలు | రాగము | కీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇప్పుడెట్టు | శుద్ధవసంతం | 172 |
| ఇప్పుడేల | గౌళ | 246 |
| ఇరుగుపొరుగు | లలిత | 278 |
| ఇల్లాండ్లము | సామంతం | 448 |
| ఈడనేల | మాళవిగౌళ | 152 |
| ఉండనుండఁదరి | కాంబోది | 66 |
| ఉత్తమనాయకు | శంకరాభరణం | 518 |
| ఉన్నముద్దు | అహిరి | 126 |
| ఉమ్మడి | ధన్నాసి | 307 |
| ఊరకుండవయ్యా | భైరవి | 125 |
| ఊరకుండవే | దేసాళం | 4 |
| ఊరకుండవే | కాంబోది | 281 |
| ఎంచి చూచి | సామంతం | 248 |
| ఎంత కెంత | భైరవి | 267 |
| ఎంతగట్టు | పాడి | 194 |
| ఎంత చన | దేశాక్షి | 297 |
| ఎంత జాణ | హిజ్జిజి | 339 |
| ఎంతజాణుఁదన | బౌళి | 513 |
| ఎంతటి చిత్తిణో | నాదరామక్రియ | 174 |
| ఎంతటి జాణ | నాదరామక్రియ | 419 |
| ఎంతనమ్మ | మేఘరంజి | 350 |
| ఎంతవిచెప్పు | అహిరి | 373 |
| ఎంతవి చెప్పే | సాళంగనాట | 367 |
| ఎంతవివొగడ | బౌళి | 188 |
| ఎంత వేరుచు | పాడి | 394 |
| ఎంత నేరుపే | నాదరామక్రియ | 326 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎంత పని | మాళవిగౌళ | 491 |
| ఎంత ప్రియము | సాళంగనాట | 264 |
| ఎంత బాఁతి | మాళవిగౌళ | 344 |
| ఎంత మందె | ఆహిరినాట | 424 |
| ఎంత మోహ | సామంతం | 289 |
| ఎంత యాఁక | పాడి | 257 |
| ఎంత అట్టడి | ముఖారి | 479 |
| ఎంత లేదునీ | దేసాళం | 255 |
| ఎంతలేదు యివీఁగొన్ని | లలిత | 532 |
| ఎంతె వేదు లే | గౌళ | 166 |
| ఎంతె వే దెవ్వ | పాడి | 224 |
| ఎంతె వడి | గౌళ | 225 |
| ఎంత వలచి | సింధురామక్రియ | 211 |
| ఎంత వేగిర | మేఁచబౌళి | 527 |
| ఎంతె వేడుకో | గౌళ | 299 |
| ఎంత వోరుచు | రామక్రియ | 283 |
| ఎంతె సింగారించే | శంకరాభరణం | 130 |
| ఎందరిఁ బెండ్లాడే | మాళవిగౌళ | 398 |
| ఎందరు గావలె | పూర్వగౌళ | 362 |
| ఎందాఁకా | బౌళి | 164 |
| ఎందాఁకా | కాంబోది | 466 |
| ఎందుండి | ఆహిరి | 343 |
| ఎందుఁ దెచ్చు | హిజ్జిజి | 326 |
| ఎందుకైనాఁ జెప్పే | ముఖారి | 109 |
| ఎందు నేరుచు | తోండి | 487 |
| ఎందు వొయ్యే | గౌళ | 357 |

| కీర్తన మొదలు | రాగము | కీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎక్కడఁ దెచ్చి | లలిత | 165 |
| ఎక్కడఁ దెచ్చు | దేసాళం | 291 |
| ఎక్కడ పరాకు | గౌళ | 327 |
| ఎక్కడలేవి | హిందోళం | 196 |
| ఎక్కడికేఁగితి | వరాళి | 39 |
| ఎక్కువ తక్కువ | సాళంగనాట | 112 |
| ఎగ్గోతప్పో | కాంబోది | 100 |
| ఎగ్గానో | కేదారగౌళ | 85 |
| ఎటువంటి | మధ్యమావతి | 426 |
| ఎట్టుండునో | మాళవిగౌళ | 347 |
| ఎట్టుగడపేవో | ముఖారి | 29 |
| ఎదుట నుండ | శుద్ధదేశి | 252 |
| ఎదుట నున్నాఁడు | కాంబోది | 40 |
| ఎదుటనే | రామక్రియ | 265 |
| ఎదుటనేవున్న దాన | సామంతం | 118 |
| ఎదురు చూచి | కన్నడగౌళ | 205 |
| ఎదురుబడి | పాడి | 459 |
| ఎన్నఁడు | శుద్ధదేశి | 471 |
| ఎన్నఁడు జాణె | అహిరి | 71 |
| ఎన్నఁడు నేరుచు | లలిత | 439 |
| ఎన్నఁడు నేరుచు | శ్రీరాగం | 408 |
| ఎన్నటి చుట్టరిక | హిందోళవసంతం | 204 |
| ఎన్నాళ్లనుండి | సాళంగనాట | 177 |
| ఎన్ని జాణతనా | సాళంగం | 214 |
| ఎన్ని దలపోఁతల | అహిరి | 500 |
| ఎన్ని నేరుచు | శంకరాభరణం | 523 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎప్పుడుగూడే | పాడి | 389 |
| ఎప్పుడు వత్తు | నాదరామక్రియ | 287 |
| ఎమ్మెలుసేయఁగఁటో | శ్రీరాగం | 31 |
| ఎఱఁగ జెప్పితి | వరాళి | 381 |
| ఎఱిఁగించవే | నాదరామక్రియ | 156 |
| ఎఱుఁగుదు | శ్రీరాగం | 451 |
| ఎవ్వరికిఁ జెప్పఁడమ్మ | గౌళ | 528 |
| ఎవ్వరికిఁ దెలుసు | బౌళి | 160 |
| ఎవ్వరికి మోహించి | శ్రీరాగం | 258 |
| ఎవ్వరు చెప్పి | హిందోళవసంతం | 366 |
| ఎవ్వరూ నేమి | ముఖారి | 370 |
| ఎవ్వరెట్టుండి | హిజ్జిజి | 20 |
| ఏఁటికివెరవ | లలిత | 67 |
| ఏఁటిక శిరసు | కన్నడగౌళ | 128 |
| ఏఁటికే | వరాళి | 496 |
| ఏఁటి బుద్ధులు | మధ్యమావతి | 533 |
| ఏకతాన | పళవంజరం | 298 |
| ఏచేఁతకేచేఁత | సామంతం | 37 |
| ఏడనుండి | లలిత | 222 |
| ఏ తపము | నాదరామక్రియ | 316 |
| ఏమంచిదాన | అహిరి | 230 |
| ఏమని చెప్పఁగ | కాంబోది | 170 |
| ఏమని చెప్పే | అహిరి | 142 |
| ఏమని పొగడ | సాళంగనాట | 314 |
| ఏమని విన్న | శ్రీరాగం | 295 |
| ఏమనువో | పాడి | 348 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఏమయ్యా | ముఖారి | 332 |
| ఏమయ్యీనో | సామంతం | 36 |
| ఏమిగడించు | రీతిగౌళ | 241 |
| ఏమిచెప్పేమిఁక | అహిరి | 150 |
| ఏమిచెప్పేవు | మంగళకౌశిక | 374 |
| ఏమి చేసినాఁజేసె | కాంబోది | 124 |
| ఏమిసవ్వులు | బౌళి | 375 |
| ఏమి సేరుచు | సౌరాష్ట్రం | 388 |
| ఏమిసేసుచు | అహిరి | 192 |
| ఏమినోమునోఁచె | శంకరాభరణం | 269 |
| ఏమినోము నోచి | శ్రీరాగం | 520 |
| ఏమిమాట | మంగళకౌశిక | 312 |
| ఏమి సేతునా | అహిరి | 359 |
| ఏమి సేతునే | అహిరి | 430 |
| ఏమి సేయు | సాళంగం | 52 |
| ఏమి సేసి | అహిరి | 292 |
| ఏమి సేసు | గుండక్రియ | 245 |
| ఏమి సేసు | అహిరి | 200 |
| ఏమి సేసే | బౌళి | 320 |
| ఏమి సేసే | సాళంగం | 536 |
| ఏమే వట్టి | శుద్ధవసంతం | 478 |
| ఏల కాచు | బౌళి | 480 |
| ఏల పరాకు | నాగవరాళి | 368 |
| ఏల పిలిచేవు | దేవగాంధారి | 293 |
| ఏల పెనఁగు | ముఖారి | 164 |
| ఏల లోఁగేవే | బౌళి | 409 |

| పంక్తి ప్రథమమొదలు | రాగము | పంక్తి ప్రథమసంఖ్య |
|---|---|---|
| ఏల వొడ్డించు | అందోళి | 212 |
| ఐవవవి | ముఖారి | 58 |
| ఒక్కమవమున | లలిత | 182 |
| ఒక్కొక్క సతి | మలహరి | 146 |
| ఓపితే నీ | వరాళి | 521 |
| ఓయమ్మ | బౌళి | 69 |
| ఓయమ్మ | శంకరాభరణం | 93 |
| ఔఁగాదన | తెలుఁగుఁగాంబోది | 81 |
| ఔనయ్యా మంచి | గౌళ | 179 |
| ఔనయ్యా మంచి | కాంబోది | 145 |
| ఔనయ్యా మంచి | బౌళి | 495 |
| ఔనయ్యా | పాడి | 143 |
| కంటిమిదె | లలిత | 236 |
| కంటిమి నీ | హిందోళవసంతం | 383 |
| కంటిమే | గౌళ | 591 |
| కంటివచే | సామంతం | 466 |
| కంటివిగా | నాట | 458 |
| కంతువి | సాళంగం | 34 |
| కంమగుంమ | ముఖారి | 97 |
| కంమవ | సింధురామక్రియ | 334 |
| కట్టఁగడ | రామక్రియ | 422 |
| కడఁగడు | ముఖారి | 397 |
| కడుఁబెలుచు | సామంతం | 12 |
| కవికరించఁగ | పాడి | 444 |
| కన్నదే | నాదరామక్రియ | 114 |
| కమ్మలనే | రామక్రియ | 127 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| కలవిలేనివి | సౌరాష్ట్రం | 42 |
| కలివోసివ | శంకరాభరణం | 30 |
| కానీకానీ | బౌళి | 345 |
| కానీలేవే | ఆహిరి | 123 |
| కానీవయ్యా | రామక్రియ | 318 |
| కామినియప్పట | కురంజి | 475 |
| కామిమలాల | సాళంగం | 121 |
| కొంకుకొనరెల్లాఁదేరె | కన్నడగౌళ | 24 |
| కొంగువట్టి | భైరవి | 98 |
| కొంత నిలుపఁగ | మాళవిగౌళ | 83 |
| కొత్తగావచ్చి | సామంతం | 178 |
| కొత్తపెండ్లో | వసంతవరాళి | 190 |
| కొనరమ్మ | సామవరాళి | 305 |
| కోదెకత్తెవు | బౌళి | 522 |
| కోదెవయసు | బౌళి | 228 |
| కోపమింతలో | శ్రీరాగం | 76 |
| కోపముగాదు | ముఖారి | 68 |
| గాదిదెగూయ | ధన్నాసి | 92 |
| గుట్టుతోడ | దేవక్రియ | 349 |
| గుదిగొన్నతమి | శంకరాభరణం | 313 |
| చతురుశైన | శ్రీరాగం | 395 |
| చన్నులు | గౌళ | 501 |
| చాలదా | శ్రీరాగం | 88 |
| చాలుఁజాలు | వరాళి | 82 |
| చిట్టకపు | భల్లాటి | 273 |
| చిత్తగించ | పాడి | 169 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| చిత్తమెఱుఁగక | భైరవి | 505 |
| చిత్తానఁబెట్టు | అహిరి | 284 |
| చిత్తిణిగుణము | పాడి | 171 |
| చూచితినే | శ్రీరాగం | 473 |
| చూచితిరా | హిజ్జిజి | 233 |
| చూచివేడుకాయ | సామంతం | 231 |
| చూడరమ్మ | సామంతం | 135 |
| చూడవే | రామక్రియ | 329 |
| చూడవేడుక | రామక్రియ | 365 |
| చూడవే నాదిక్కు | ముఖారి | 117 |
| చూతము | గౌళ | 270 |
| చెప్పఁగదవే | సామంతం | 382 |
| చెప్పఁగదే | పాడి | 399 |
| చెప్పఁగల | శ్రీరాగం | 310 |
| చెప్పకురే | వసంతవరాళి | 6 |
| చెప్పనీవే | పాడి | 110 |
| చెప్పరాదు | దేసాళం | 484 |
| చెప్పరాని | రీతిగౌళ | 401 |
| చెప్పరే | సామంతం | 402 |
| చెప్పవచ్చితిమి | పాడి | 526 |
| చెప్పవయ్య | దేసాళం | 131 |
| చెప్పవయ్యా | మాళవిగౌళ | 465 |
| చెప్పవే అ | సామంతం | 259 |
| చెప్పవేనాతో | పళవంజరం | 418 |
| చెప్పితి విప్పుడే | లలిత | 213 |
| చెప్పితేఁ దెచ్చే | పాడి | 158 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| చెప్పినట్టు | ఆహిరి | 406 |
| చెప్పినవారి | మేఁచబౌళి | 62 |
| చెప్పిపంప | ఆహిరి | 72 |
| చెమటలు | రామక్రియ | 280 |
| చెలఁగియప్పుడు | సౌరాష్ట్రం | 474 |
| చెల్లఁబో | నాదరామక్రియ | 494 |
| చెల్లవిచేఁతలు | దేసాళం | 70 |
| చెలి నీవు | బౌళి | 249 |
| చెలి మమ్ముఁజెప్ప | మేఁచబౌళి | 336 |
| చెలియ నీకుఁదగి | వరాళి | 447 |
| చెలియనీవడుగ | లలిత | 232 |
| చెలియ నీవెన్న | భూపాళం | 412 |
| చెలియరో | కాంబోది | 202 |
| చెలియరో | కన్నడగౌళ | 290 |
| చెలియరో | కాంబోది | 358 |
| చెలియనేనే | కాఁబోది | 306 |
| చెలియా | కాంబోది | 461 |
| చెలియా వేగ | శ్రీరాగం | 328 |
| చెలివిన్న | పాడి | 153 |
| చెలులము | కాంబోది | 411 |
| చెలులాల | ఆహిరి | 101 |
| చెలువుఁద | తెలుఁగుఁగాంబోది | 54 |
| చెల్లుబడి | బౌళి | 74 |
| చెల్లునమ్మ | సామంతం | 217 |
| చేకొవియూపె | సామంతం | 340 |
| చేకొవివూడిగము | మాళవిగౌళ | 467 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| చేకొలఁది | లలిత | 141 |
| చేతులారాఁజేఁత | శంకరాభరణం | 79 |
| చేరియాతనికి | గౌళ | 443 |
| జత్తాఇత్తమై | శ్రీరాగం | 242 |
| జనులాల | సాళంగనాట | 239 |
| జవ్వనము | లలిత | 507 |
| జవ్వనవనముల | తెలుఁగుఁగాంబోది | 90 |
| తక్కక యావరింతు | ఆహిరి | 219 |
| తగవైనపను | నాదరామక్రియ | 251 |
| తత్తరించనేఁటికి | కన్నడగౌళ | 268 |
| తనకునాకుఁ బనులు | శ్రీరాగం | 91 |
| తననేరుచు | బౌళి | 104 |
| తప్పులెంచేనా | భైరవి | 460 |
| తరుణిసీతలఁపు | తెలుఁగుఁగాంబోది | 282 |
| తరుణి భాగ్యము | భైరవి | 175 |
| తలఁచుకో | గౌళ | 187 |
| తానటనేనట | శుద్ధవసంతం | 102 |
| తానిదెనేవిదె | మాళవి | 510 |
| తామనాతో | మాళవిగౌళ | 149 |
| తానూఁబైపైకే | దేశాక్షి | 499 |
| తానెప్పుడూ | ఆహిరి | 540 |
| తానేతడవిన | పాడి | 78 |
| తానేవచ్చి | పాడి | 534 |
| తామొకరి | బౌళి | 17 |
| తిట్టితేనే | రామక్రియ | 515 |
| తెలియఁజెప్పితి | నారాయణి | 530 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| తెలివిచెప్పరే | ఆహిరి | 387 |
| దంటమనసు | శుద్ధవసంతం | 84 |
| దక్కినంతే | వరాళి | 55 |
| దయగలవాఁడ | ముఖారి | 94 |
| దొడ్డదొర | పాడి | 38 |
| దొరసిపీ | మాళవిగౌళ | 423 |
| నడివిడి | శుద్ధవసంతం | 304 |
| ననునేమి | లలిత | 303 |
| నన్నువింత | వరాళి | 271 |
| నమ్మికలియ్య | సౌరాష్ట్రం | 363 |
| నవ్వువచ్చీ | అమరసింధు | 73 |
| నాకు నిన్నుఁజూచి | పాడి | 504 |
| నాటకము | దేసి | 15 |
| నాతిరో ముంజేతి | శంకరాభరణం | 453 |
| నాతోనేమి | పాడి | 266 |
| నాపైబత్తి | దేసాళం | 392 |
| నా మొగము | బౌళి | 498 |
| నాయకుండు | వసంతవరాళి | 335 |
| నిందువిధానము | మాళవిగౌళ | 376 |
| నిచ్చకల్యాణము | మాళవిగౌళ | 247 |
| నిచ్చనిచ్చ | మలహరి | 129 |
| నిద్దిరించఁబొద్దు | వరాళి | 86 |
| నిన్నాతఁడు | శంకరాభరణం | 180 |
| నిన్నుఁబీవెఱఁగ | సామవరాళి | 195 |
| నిన్ను నేమనఁగల | రామక్రియ | 21 |
| నిన్నునేమీ | ఆహిరి | 151 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| నీకతఁడు | గౌళ | 215 |
| నీకు వలచిన | హిందోళవసంతం | 490 |
| నీచిత్తమెట్టు | శ్రీరాగం | 425 |
| నీచేతిలోని | అహిరి | 28 |
| నీపాదే సరసము | బౌళి | 183 |
| నీపాపమా | బౌళి | 122 |
| నీమగఁడిందరి | బౌళి | 294 |
| నీమనసు | ముఖారి | 7 |
| నీమనవెఱఁగుదు | సామంతం | 159 |
| నీమహిమో | శ్రీరాగం | 155 |
| నీరుకొలఁది | ముఖారి | 250 |
| నీవంటివారమే | సామంతం | 80 |
| నీవన్నిటా | దేసాళం | 421 |
| నీవల్లనే | శంకరాభరణం | 463 |
| నీవిచ్చినచవ | దేసాళం | 509 |
| నీవిచ్చిన | అహిరినాట | 437 |
| నీవునాకు | బౌళి | 47 |
| నీవుసేసిన | రామక్రియ | 184 |
| నీవెంత సిగ్గు | భైరవి | 324 |
| నీవెఱఁగవా | రామక్రియ | 517 |
| నీవేమిటాస | వరాళి | 321 |
| నీవేల తిట్టేవు | సాళంగనాట | 275 |
| నీవేల సిగ్గు | వరాళి | 137 |
| నీవొయ్యారి | మధ్యమావతి | 301 |
| నెట్టనదర్మ | అహిరి | 516 |
| నెరజాణతన | శంకరాభరణం | 514 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| నెరజాణవు ఇవి | శంకరాభరణం | 486 |
| నెరజాణవు కదు | లలిత | 393 |
| నేమ నీవు | ముఖారి | 167 |
| నేనూ సంతోషించు | శుద్ధవసంతం | 238 |
| నేనేల యలిగే | దేసాళం | 337 |
| నేరుపకు వయ్యా | పాడి | 206 |
| నేరుపరి | నారాయణి | 354 |
| నేరుపరివౌదువు | మంగళకౌసిక | 235 |
| పచ్చిగాఁ గానఁగ | సాళంగనాట | 26 |
| పట్టకురా | సాళంగనాట | 23 |
| పట్టవదే | పాడి | 2 |
| పఱెఁదేపి | కురంజి | 351 |
| పదఁతి నీవు | సౌరాష్ట్రం | 148 |
| పతికరుణే | ఆహిరి | 525 |
| పతితోడి | లలిత | 519 |
| పదరి నీకిష్టె | పాడి | 414 |
| పవిగల దింకాఁ ఐచర | నాదరామక్రియ | 45 |
| పసిఁడిచీర | బౌళి | 64 |
| పాలుగారీ | దేవగాంధారి | 59 |
| ప్రాణనాయకుఁడు | శ్రీరాగం | 41 |
| పిలుపించుకొన | రామక్రియ | 390 |
| ప్రియమంత | కాఁబోది | 482 |
| ప్రియమైనైనా | బౌళి | 119 |
| పొగడవసము | మాళవిగౌళ | 535 |
| పొత్తులవలపు | ముఖారి | 441 |
| పొద్దువోక | భైరవి | 27 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| పొద్దువోక | సామంతం | 32 |
| పొద్దువోని | మంగళకౌశిక | 132 |
| పొద్దువోని | మంగళకౌశిక | 488 |
| పొరుగుపోర | నారాయణి | 280 |
| బట్టబయలు | నారాయణి | 220 |
| బలురాజస | రామక్రియ | 136 |
| బలువుకొలఁది | శుద్ధవసంతం | 113 |
| బెరసిపెండ్లి | గౌళ | 162 |
| బోనమువట్టు | ఆహిరి | 302 |
| భామతో నీ | రామక్రియ | 254 |
| మంచితనము | లలిత | 353 |
| మంచిదాన | లలిత | 489 |
| మగవాఁడు | హిందోళం | 485 |
| మగవానితో | ముఖారి | 511 |
| మమ్ము నేల | బౌళి | 22 |
| మరునిసంపద | కాంబోది | 356 |
| మర్మములే | సామంతం | 57 |
| మఱవరే | ఆహిరి | 33 |
| మాకాపని | బౌళి | 49 |
| మాకేల దాఁచేవే | ముఖారి | 5 |
| మాఁటలనే | సామంతం | 111 |
| మాతోమాఁట | రామక్రియ | 60 |
| మానరమ్మ | కాంబోది | 61 |
| మానవే | కాంబోది | 115 |
| మామననేల | సౌరాష్ట్రం | 203 |
| మాముందర | పూర్వగౌళ | 198 |
| మిక్కిలిజాణ | పళవంజరం | 438 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| మీరేల పదరేరే | పాడి | 483 |
| ముందరనేఁటి | భైరవి | 105 |
| ముగుదముగుద | వసంతం | 10 |
| మూరెఁడుగొప్ప | నాదరామక్రియ | 404 |
| మెలుఁతకెప్పుడు | దేశాక్షి | 523 |
| మేటివేంకటేశు | మధ్యమావతి | 952 |
| మేడిపంటిబోన | సామంతం | 25 |
| మేలుమేలు నీగుణాలు | మంగళకౌశిక | 407 |
| మేలుమేలు నీ నేరుపు | పళవంజరం | 311 |
| మేలుమేలు నీభాగ్యము | సామంతం | 512 |
| మేలుమేలుసతులెల్లా | మాళవి | 144 |
| మేలుమేలుసాము | కురంజి | 191 |
| మేలుమేలే నీ | రామక్రియ | 372 |
| మేలుమేలే నీ | దేశాక్షి | 417 |
| మేలే నీయగ్గలిక | ఛాయానాట | 361 |
| రతుల యెంగిలి | రామక్రియ | 261 |
| రమణుఁడట | శంకరాభరణం | 87 |
| రావయ్యా లోనికి | కేదారగౌళ | 396 |
| వట్టి కుచ్చితమా | కేదారగౌళ | 265 |
| వట్టిగుట్టు | సామంతం | 201 |
| వట్టిజోలిఁబొర | ఆహిరి | 481 |
| వత్తలూరి | బౌళి | 106 |
| వద్దనకురే | సామంతం | 50 |
| వద్దనేమా | సాళంగనాట | 470 |
| వద్దనేమా | రామక్రియ | 384 |
| | సౌరాష్ట్రం | 454 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| వరుసతో | గౌళ | 221 |
| వలదనేమా | గౌళ | 446 |
| వలపు గంపఁబెట్టి | మాళవిగౌళ | 449 |
| వలపఁగ | బౌళి | 468 |
| వాతరొట్టు | రామక్రియ | 341 |
| వింటిమిదిగో | వరాళి | 385 |
| వింటివటె | లలిత | 450 |
| విచ్చలవిడై | మధ్యమావతి | 386 |
| విననేమి | దేశాక్షి | 19 |
| వినవయ్యా | వరాళి | 416 |
| విన్నకన్న | ధన్నాశి | 529 |
| విన్నవించరే | ఆహిరి | 272 |
| విన్నవించవలె | సామంతం | 1 |
| విన్నవించితి | పాడి | 309 |
| విన్నవించితిమి | లలిత | 56 |
| వివరించి చెప్ప | సౌరాష్ట్రం | 256 |
| వీఁపుగాన | ముఖారి | 420 |
| వీదుల వీదుల | బౌళి | 240 |
| వెగ్గళపుఁగూరి | నాట | 185 |
| వెనకఁజేతువు | సామంతం | 13 |
| వెఱగే మనకు | సామంతం | 44 |
| వెలఁదిచందము | వరాళి | 285 |
| వెలయనా | దేవగాంధారి | 457 |
| వెలలేవి | మంగళకౌశిక | 260 |
| వెలిఁదోఁచే | కాంబోది | 103 |

| సంకీర్తన మొదలు | రాగములు | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| వేఁటలాడి | కాంబోది | 210 |
| వేగమే రాఁగద | రామక్రియ | 497 |
| వేగిరించ | పాడి | 360 |
| వేడుక కాఁడ | నాదరామక్రియ | 181 |
| వేడుకయ్యాఁ బలుక | పాడి | 333 |
| వేరేనేము | దేసాళం | 493 |
| వేవేలకు | ఆహిరినాట | 506 |
| వేవేలు నీ | వరాళి | 243 |
| వేవేలు సతులు | మంగళకౌసిక | 434 |
| శిరసుండఁగా | వరాళి | 364 |
| శిరసేల | సామంతం | 378 |
| సతియిట్టె | హిజ్జిజి | 524 |
| సరసుఁడ | లలిత | 415 |
| సరుసఁగూచుండ | పళవంజరం | 193 |
| సరిమేలుగలిగితే | సాళంగం | 176 |
| సింగారించు | మాళవి | 168 |
| సిగ్గిరిపెండ్లి | భైరవి | 108 |
| సిగ్గువడ్డ | కాంబోది | 436 |
| సుదతులు | పాడి | 89 |
| సుద్దులేమి | రామక్రియ | 207 |
| సేయనీవే | గంభీరనాట | 431 |
| సేసవెట్టి | భైరవి | 405 |
| సోబనము | లలిత | 538 |
| హత్తి నీకె | రామక్రియ | 410 |

# 3-వ అనుబంధము

## సందిగ్ధ పదసమీక్ష

[ తాళ్లపాకకవులవాఙ్మయములో అపూర్వపదరాశి గొప్పది. ప్రత్యేకముగ ఈపని గొప్పగ సాగవలసియున్నది. దానికుపస్కార- కముగ ఈసంపుటములో నాదృష్టికి వచ్చినకొన్ని పదములను లఘు- వుగ చర్చించితిని. నిఘంటువుల కెక్కనివీ, ఎక్కినా అన్యార్థములందు ప్రయోగింపబడినవీ, వ్యాకరణమును పట్టి చూచేవి, ఇతర భాషా నిఘంటుప్రసిద్ధములు మాత్రమే. ఇందు చర్చింపబడినవి.]

1. ఉడిబడి వారు: పాట 121.

ఉడి + బడి + వారు=ఉపద్రవమైన పద్ధతి కలవారు, ఉడి= To burst to crack, to split, to brake ఇత్యాదిగా కిట్టెల్. బడి = పద్ధతి. ఉపద్రవమైనపద్ధతిగలవారు కావచ్చు. తాత్పర్యార్థము దుర్జనులు. అట్టివారిని పాలింపడు అని ప్రకరణార్థము.

2. కెదటుచు: పాట. 2

కెదఱు (కన్నడం), to scatter, to expand ఇత్యాదిగా కిట్టెల్ దానిసన్నిహితరూపము కావచ్చు. వ్యాపించి చెలరేగి ఇత్యాది పటికవతల వున్నవారిని ఇవతల వున్నవారు గిలిగించితే అది అం దూరము వ్యాపించునా? అని కావచ్చు.

3. కొనరంటలు: పాట 3.

'కొనలు + అంటలు' అని రెండుపదములసంధిరూపమ వి ప్తరికుట్టునపుడు ఒక ఆకు నుండి ఇంకొక ఆకుకు విడాకులు

లించి ఒకరు కుట్టుదురు. ఆ పూర్తి కుట్టుపని మరియొకరు చేయుదురు. అంటలు వేయుట అని, కొనలంటించుట అని దీని వ్యవహారము కలదు. ఆవిడాకు కొన మొదలు కుట్టియుండుటచే కదలకుండును. తరువాతపని సులభము. అట్లనే ప్రకృతము రెండు భావములు తగులు కొని వీడరాకున్నవి అని, భావము కావచ్చు

## 4. కొమరాకమాని పండు: పాట 521

కొమరు + ఆకు + మాను + పండు. యౌవ్వనము నిలుపుకున్న మానిపండు కావచ్చు.

## 5. గరబులు: పాట 90

గరవు = to draw the whole towards oneself; to take any or seize all సర్వాకర్షణ అని కిట్టెల్. అదియే 'గరబు' కావచ్చు. కౌగిలింతతో సర్వము నాకర్షించుట అని ప్రకరణభావమునకు సరిపోవుచున్నది.

## 6. చింద్రికె: పాట 39

ఇది 'చంద్రిక' యొక్క రూపము వ్యవహారమున 'చెంద్రికె' అయి వ్రాతలో పొరబాటున 'చింద్రికె' అని పడినదేమో. అర్థమూ అదే.

## 7. పడితళించు: పాట 345

పడి_త్తళ్ =పరవశము ఇత్యాదిగా తమిళము. అదియే ఇది కావచ్చు.

8. మెనకులు: పాట 101

మెనకు=ఎనచు, మెత్తజేయు ఇత్యాదిగా సూని. దాని ఛాయార్థమే నలచుట, బాధించుట, ఇత్యాదిగా ప్రకరణమునుబట్టి ఊహింపవచ్చు. మనసు నొప్పించెడి వాదులాటలు కావచ్చు. ఇంకా విచారింపవలసియున్నది.

9. మెరవణివి: పాట 405

మెరవణి = ఊరేగింపు. 'మెరవణివి' అని వ్యక్తిపరముగా నిర్దేశించుట వింత. 'మెరవణి' శబ్దఛాయార్థమే 'అందగెరిగినవాఁడు' అని కావచ్చు.

10. మేసులన్ : పాట 62

'మేయు' ధాత్వర్థమే అనుభవించు అనుభాయ్యార్థముగ మారినట్లున్నది.

మేసులన్=అనుభవములతో అని కావచ్చు.

11. వినయపు విత్తరాలు : పాట 323

విత్తరాలు, 'బిత్తరాలు' కు రూపాంతరము కావచ్చు ఇట్లే 417 పాటలో కూడ.

12. పెరబడివారము : పాట 108

పెఱ=to narrow, confinement ఇత్యాదిగా కిట్టెల్, నీదగ్గర చిన్న వారము అని ప్రకరణమున అర్థము కావచ్చు. చేరునకు మూల రూప మిదియేనేమో.